ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

WWW.VAARTHA.COM
శ్రీకాకుళం

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం
fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
18-11-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 287 పేజీలు: 16 వెల: 6.50

# నిద్రలోనే.. అగ్నికి ఆహుతి

సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో ఘోర ప్రమాదం

డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొని బస్సుకు నిప్పు

రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన తెలంగాణ సర్కారు

మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్, మజ్లిస్ ఎమ్మెల్యే సహా ఉన్నతాధికారుల బృందం సౌదీకి

మృతుల్లో పలువురికి అక్కడే అంత్యక్రియలు



## హైదరాబాద్ వాసులు 45 మంది సజీవ దహనం

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన 45 మంది సజీవ దహనం అయ్యారు. హైదరాబాద్ వాసులు ప్రయాణిస్తున్న బస్సు భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున ఒంటి గంటన్నర సమయంలో డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో అందులోని ఇంధనం ఒక్కసారిగా బస్సుపై పడడం, బస్సులో ప్రయాణిస్తున్న వారు గాఢ నిద్రలో వుండడంతో నిమిషాల వ్యవధిలో కాలిపోయారు. ఈ ప్రమాదంలో ఒకరు తప్పించుకోగా >>2

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరి శిక్ష

ఐసిటి సంచలన తీర్పు

2024 అల్లర్లలో 1400 మంది మృతికి కారకురాలుగా నిర్ధారణ

ఢాకాలో అల్లర్లు.. భద్రత పెంపు

హసీనాను అప్పగించాలని భారత్‌ను కోరిన బంగ్లాదేశ్

ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితం: హసీనా



**ఢాకా/న్యూఢిల్లీ, నవంబరు 17:** బంగ్లాదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తూ,ఆదేశ మాజీప్రధాని షేక్ హసీనాకు అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ (ఐసిటి) మరణశిక్ష విధించింది. ఆమెపై దాఖలైన హత్యానేరం కేసుల్లో ఈ మేరకు తీర్పు వెలువరించింది. నిరసనల అణిచివేతకు హసీనాప్రభుత్వం ఫైర్‌ఆర్మ్స్, హెలికాప్టర్లు సహా మారణాయుధాలను మోహరించిందని, ఫలి >>2

## సచివాలయ ఉద్యోగుల అంతర్ జిల్లా బదలీలపై సర్కార్ ఉత్తర్వులు జారీ

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అంతర్ జిల్లా బదిలీలపై ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించి స్పౌజ్ గ్రౌండ్స్ పై ఇంటర్ డిస్ట్రిక్ ట్రాన్స్ ఫర్ కు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. డిసిప్లినరీ, ఏసీబీ కేసులు ఉన్నవారికి ట్రాన్స్ ఫర్లకు అనర్హులుగా తెల్చి చెప్పింది.క్లియర్ వేకెన్సీ ఉన్నప్పుడు మాత్రమే ట్రాన్స్ ఫర్ జరుగుతుందని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.ట్రాన్స్ ఫర్లు రిక్వెస్ట్ బేసిస్ మీద మాత్రమే.ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన హజ్‌బెండ్/వైఫ్ ఇద్దరిలో ఒకరు ప్రభుత్వ ఉద్యోగి కావాలి.ప్రైవేట్ ఉద్యోగి అయితే స్పౌస్ గ్రౌండ్స్ వర్తించదు.ట్రాన్స్ ఫర్ యూనిట్ ఖాళీలు స్పష్టంగా డిక్లేర్ చేస్తారుడిసిప్లినరీ/ఏసీబీ కేసులు ఉన్నవారికి అర్హత లేదని తెలిపారు.తప్పనిసమేరిట్ ర్యాంక్ ఆధారంగా సీనియారిటీ లిస్టులు తీసుకుంటారు.పోర్టల్ ద్వారా అప్లై ప్రొవిజనల్ సీనియారిటీ ఆబ్జెక్షన్స్ ఫైనల్ లిస్టు శాఖా సెక్రటరీలు ఇంటర్ డిస్ట్రిక్ ట్రాన్స్ ఫర్ ఆర్డర్లు ఇస్తారు. తరువాత కౌన్సిలింగ్‌లో సెక్రటేరియట్ అలాట్ ట్రాన్స్ ఫర్ స్వయంకృత రిక్వెస్ట్ కనుక టీఎ,డీఏ ఇవ్వరు.

# రేపు సుఖీభవ రెండోవిడత

అర్హులైన రైతులకు రూ.7వేల నగదు

46 లక్షల మందికి లబ్ధి

కౌలురైతులలకూ ప్రయోజనం

కడప జిల్లా కమలాపురంలో నిధులు విడుదల చేయనున్న సిఎం చంద్రబాబు



**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులందరికి రూ.20వేల నగదు ప్రయోజనాన్ని తమ ప్రభుత్వం అందిస్తోందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.రాష్ట్రాన్ని సాంకేతిక విజ్ఞాన రంగాల్లోను, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తూ వ్యవసాయాన్ని మరింత బలిష్టమైన ఆర్థిక వనరుగా తీర్చిదిద్దుతున్నారు. ఈనెల 19న అన్నదాత సుఖీభవ రెండో విడత నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోందని వివరించారు. ఈమేరకు సీఎంవో కార్యాలయం సవివరంగా ప్రకటన విడుదల చేసింది.కడప జిల్లా కమలాపురంలో నిర్వహించే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఈ నిధులను విడుదల చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా అదేరోజు పీఎం కిసాన్ నిధులు విడుదల చేయనుంది. కేంద్రం రూ.2వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. అన్నదాత సుఖీభవ కింద రెండో విడతలో మొత్తం 46 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.

రైతుకు ఆర్థిక భరోసా కల్పించటం, సాగుకు ప్రభుత్వం నుంచి సాయం అందించేందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా పీఎం కిసాన్ అన్నదాతా సుఖీభవ పథకాన్ని అమలు చేసిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగా ఒక్కో రైతుకు మూడు విడతల్లో ఏడాదికి 20వేల రూపాయల నగదు వారి ఖాతాలో జమ కానుంది. ఏడాదికి కేంద్రం ఇచ్చే రూ.6 వేల సాయంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.14 వేలు ఇవ్వనుంది. మొదటి, రెండో విడతల్లో 5 వేలు చొప్పున, మూడో విడత 4 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. కేంద్ర ప్రభుత్వ కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా ప్రతి సంవత్సరం మూడు విడతల్లో 6 వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాత్లాల్లో జమ అవుతుందన్నారు. నాలుగు నెలలకోసారి మొదటి విడుత ఏప్రిల్ జూలై, రెండో విడత ఆగస్టు నవంబర్, మూడో విడత డిసెంబర్ నుంచి మార్చిలోపు రూ.2 వేల చొప్పున జమ అవుతున్నాయి. కుటుంబంలో ఒకరికి మాత్రమే అన్నదాతా సుఖీభవ పథకం వర్తిస్తుంది. వెబ్‌ల్యాండ్‌లో రైతు ఆధార్ నంబర్ తప్పుగా ఉంటే రెవెన్యూ అధికారులను సంప్రదించి సరి చేసుకోవాలి. జాబితాలో రైతు పేరు లేకపోయినట్లయితే వ్యవసాయ కేంద్రాల్లో సహాయకులను సంప్రదించాలని అధికారులకు సూచించారు.భూయజమాని చనిపోతే పరిశీలన సమయంలో వారిని జాబితాల నుంచి తిరస్కరించారు. వారసులకు పాసుపుస్తకాల జారీలో జాప్యం జరుగుతోంది.న్యాయపరమైన వివాదాలు, వెబ్‌ల్యాండ్‌లో నోషనల్ ఖాతాలు (పట్టా నంబరు ఇవ్వనివి)గా నమోదైన వాటిని తిరస్కరించారని వివరించారు.సాగు భూమికి ఆధార్ అనుసంధానంలో తప్పులు జరిగాయి. వీటిని తహసీల్దార్లకు పంపారు. అక్కడ ఇంకా సమస్య పరిష్కారం కాలేదు. నెలకు రూ.20 వేల కంటే ఎక్కువ జీతం పొందే ఉద్యోగులు తాజా, మాజీ ప్రజాప్రతినిధులు అర్హులు కారు. ఆక్వా సాగు, వ్యవసాయేతర అవసరాలకు వాడే భూములకు పథకం వర్తింపజేయలేదు. 10 సెంట్లలోపు భూమి కలిగినవారూ అనర్హులే. భూమి ఉన్న మైనర్లు కూడా అర్హులు కాదు. ఈకేవైసీ చేయని కేసులకు ప్రయోజనాలు అందలేదు. మరోవైపు రాష్ట్రంలోని కొందరు రైతులకు అన్ని అర్హతలు ఉన్నా అన్నదాత సుఖీభవ పథకం సొమ్ము జమ కావటం లేదు. పలు జిల్లాలో వేల మంది రైతులకు సాంకేతిక సమస్యలతో పథకం ఫలాలు అందలేదు. ఈకేవైసీ, బ్యాంకు అకౌంట్‌లకు ఆధార్ అనుసంధానం కాకపోవడం, కొందరి ఖాతాలు వాడకంలో లేకపోవడం వంటి కారణాలతో ఈ పథకానికి దూరమవుతున్నారు. వీరికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందన్నారు. సమస్యలు సవరించుకున్న పత్రాలు సమర్పించిన వారికి అవకాశం కల్పించనున్నారు. అర్హత నిబంధనలకు భిన్నంగా ఉన్నవారికి తప్పించి నిబంధనల పరిధిలో అర్హులైన అందరికి అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుందన్నారు.కౌలు రైతులకు ఈ పథకం పరిధిలో ప్రయోజనం కల్పిస్తామన్నారు. వ్యవసాయ బలోపేతం ద్వారానే పారిశ్రామిక రంగం అభివృద్ధి >>2

## విశాఖ ఉక్కు ప్రైవేటుపరం లేదు: ప్రభుత్వం

**విజయవాడ,నవంబరు 17,ప్రభాత వార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. తమ ప్రభుత్వం ఈ సంస్థను ప్రైవేటీకరణ చేయడం లేదని, ప్రగతివైపు ప్రస్థానం సాగిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పలు పర్యాయాలు స్పష్టం చేసారు. ఇదే అంశాన్ని ఉటంకిస్తూ ఏపీ ప్రభుత్వం అధికారికంగా కీలక ప్రకటన చేసింది. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది.ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యులర్‌లో యాజమాన్యం పేర్కొన్నట్లు కార్మిక సం >>2

# నేడు సిఎం, రేపు ప్రధాని

సత్యసాయి జయంతి వేడుకలకు రాక

హిల్‌వ్యూ స్టేడియంలో ప్రధాని ప్రసంగం

విద్యుత్‌కాంతుల్లో వెలిగిపోతున్న పుట్టపర్తి



విద్యుత్ కాంతుల్లో వెలిగిపోతున్న పుట్టపర్తి

**అనంతపురం, నవంబరు 17 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో భగవాన్ శ్రీసత్యసాయిబాబా 100వ జయంతి వేడుకల్లో భాగంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇతర అతిరథ మహారథులు ఎందరో పాల్గొననున్నారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోదీ పుట్టపర్తికి వస్తుండటం హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 19వ తేదిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీభగవాన్ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల్లో భాగంగా పుట్టపర్తిలోని హిల్‌హ్యూ స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించనున్నారు. సత్యసాయి సెంట్రల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతియేటా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తుంటారు. అయితే శ్రీభగవాన్ >>2

## ఐపిఎస్ సంజయ్ బెయిల్ పిటిషన్‌ను ఎసిబి కోర్టు డిస్మిస్

**విజయవాడ,నవంబరు 17,పభాతవార్త ప్రతినిధి:** ఐపీఎస్ అధికారి సంజయ్ బెయిల్ పిటీషన్‌ను విజయవాడ ఏసీబీ కోర్టు డిస్మిస్ చేసింది. సంజయ్ బెయిల్‌ను కోర్టు డిస్మిస్ చేయడం ఇది మూడోసారి. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డీజీ,సీఐడీ ఏడీజీగా పనిచేసిన సమయంలో సంజయ్ అక్రమాలకు పాల్పడ్డారన్న కేసులో అభియోగాలు ఎదుర్కొంటూ జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. తొలిసారి దాఖలు చేసుకున్న బెయిలు పిటీషన్‌ను సెప్టెంబరు 18న కోర్టు తోసిపుచ్చింది. అక్టోబర్‌లో సంజయ్ మరోసారి బెయిల్ పిటీషన్ దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరపున న్యాయవాది బెయిల్ ఇవ్వద్దని వాదించారు. దీంతో రెండోసారి కూడా బెయిలు పిటీషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. తాజాగా మరోసారి ఆయన బెయిల్ పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఏసీబీ కోర్టు పిటీషన్‌ను తోసిపుచ్చింది.



సోమవారం కర్నూలులో జరిగిన సంప్రదింపుల కమిటీసమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి మనోహర్‌లాల్

# పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహం

దేశవ్యాప్తంగా 224 గిగా వాట్ సామర్థ్య ప్రాజెక్టులు:కేంద్రమంత్రి మనోహర్ లాల్

**కర్నూలు, నవంబరు 17, ప్రభాతవార్త :** పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు (పీఎస్ పీలు) మిగులు గ్రీన్ పవర్‌ను నిల్వ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని.. వాటికి ప్రోత్సాహం ఇస్తామని కేంద్ర విద్యుత్ మంత్రి మనోహర్ లాల్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా పిన్నాపురం గ్రీన్కోప్రాజెక్టులో విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో పిఎస్‌పిల అభివృద్ధి, వాటి అవసరం, భవిష్యత్ అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. దేశవ్యాప్తంగా 224గిగా వాట్ల సామర్థం ఉన్న పీఎస్పీలను గుర్తించినట్లు సమావేశంలో వెల్లడించారు. ప్రస్తుతం సుమారు 7 గిగావాట్ సామర్థంతో పది ప్రాజెక్టులు పనిచేస్తుండగా, మరో 12 గిగా వాట్‌ల ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. అదనంగా, 78గిగా వాట్ల సామర్థంతో 56 ప్రాజెక్టులు >>2

# అన్నమయ్య ప్రాజెక్టును ఆదుకోరా?



నాలుగేళ్లు గడిచినా సాగని పునర్నిర్మాణం

40 మంది జల సమాధిని విస్మరిస్తున్న వైనం

రక్షణ కట్టలకు నేటికీ దిక్కులేని పరిస్థితి

**రాజంపేట, నవంబరు 17 ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో 40 మందిని జల సమాధిచేసిన అన్నమయ్య ప్రాజెక్టు జల విలయానికి నేటికీ నాలుగేళ్లు. ప్రాజెక్టు పునర్ నిర్మాణానికి దిక్కులేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణం కోసం నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సుల అమలుకి నిర్దిష్ట వ్యవధి లేదు.అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణం విషయంలో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలుకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.నిపుణుల కమిటీ సిఫార్సులు అమలు చేసేందుకు జిల్లా జల వనరుల శాఖకు పైసా నిధులు కూడా కూడా నిధులు విడుదల చేయలేదు. ఇప్పుడు వరద వచ్చినా అన్నమయ్య ప్రాజెక్టు పరివాహక గ్రామాలు అంతే సంగతి.ఎందుకంటే జల విలయం >>2

## ఇడి విచారణకు మళ్లీ అనిల్ అంబానీ గైర్హాజరు

5లో

## 12 నుండి చెన్నై-నరసాపురం వందేభారత్ సేవలు

6లో

# నిద్రలోనే..అగ్నికి ఆహుతి



హాజ్ యాత్రకు బయలుదేరిన కుటుంబం(ఫైల్)

>> అతన్ని ఆసుపత్రిలో చేర్పించారు. మృతుల్లో విద్యానగర్, బహదూర్‌పురా, బజార్‌ఘాట్, మల్లేపల్లి వాసులే ఎక్కువగా వున్నారు. ఇందులో విద్యానగర్‌కు చెందిన ఒకే కుటుంబం వాసులు 18 మంది మరణించారు. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు వున్నారు. కాగా ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేయడంతో పాటు మృతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. మైనా రిటీ శాఖ మంత్రి అజారుద్దీన్‌తో పాటు మజ్లిస్ ఎంఎల్ఎ, ఆ శాఖ ఉన్నతాధికారులతో కూడిన బృందాన్ని, వీరి వెంట బాధిత కుటుంబం నుంచి ఇద్దరేసి చొప్పున సౌదీకి పంపేందుకు సర్కారు నిర్ణయించింది. కాగా మృతుల్లో పలువురికి సౌదీలోనే అంత్య క్రియలు నిర్వహించాలని వారి బంధువుల సూచనల మేరకు ప్రభుత్వం నిర్ణయించింది. >> తెలంగాణ వాసులను రోడ్డు ప్రమాదాలు వెంటాడుతూనే వున్నాయి. నెల రోజుల క్రితం కర్నూలు, 15 రోజుల క్రితం చేవెళ్లలో జరిగిన ఘోర రో డ్డు ప్రమాదాలను మరువక ముందే హైదరాబాద్‌కు చెందిన 45 మందిని సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో జరిగిన మరో రోడ్డు ప్రమాదం కబళించింది. ముస్లింలకు పవిత్ర స్థలం అయిన మక్కా దర్శనం కోసం ఈ నెల తొమ్మిదవ తేదీన హైదరాబాద్ నుంచి 46 మందితో కూడిన ఓ బృ ందం నాలుగు ట్రావెల్స్ ఏజెన్సీల ద్వారా ఆ దేశానికి వెళ్లింది. వీరంతా మక్కా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి ఉమ్రా కు రోడ్డు మార్గంలో బయలు దేరారు. అందరు ఒకే బస్సులో ఉమ్రాకు వస్తుండగా మదీనాకు 25 కిలో మీటర్ల దూరంలో వీరు ప్రయాణిస్తున్న బ స్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీ కొంది. తెల్లవారు జామున చుట్టూర చీకటిగా వున్న ప్రాంతంలో బస్సు డ్రైవర్ ఏమరపాటుగా వున్న సమ యంలో జరి గిన ఈ ఘోర ప్రమాదం నుంచి తప్పించుకునేం దుకు బస్సులో వున్న వారు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. బస్సు ఏసిది కావడం, తలుపులు మూసి వుండడం, అత్యవసన ద్వారం తెరుచుకోక పోవడం, ఇదే సమయంలో డీజిల్ ట్యాంకర్‌లోని ఇంధనమంతా బస్సుపై పడడంతో నిమిషాల వ్యవధిలో బస్సుకు మంటలు అంటుకున్నాయి. దీంతో బస్సులోని ప్రయాణీకులు అంతా నిమిషాల వ్యవధిలో సజీవ దహనం అయ్యారు. కాగా ఈ ఘటనలో షోయబ్ అనే వ్యక్తి తప్పించుకుని బయటపడి దీనిపై హైదరాబాద్‌లోని తమ కుటుంబీకులకు చెప్పడంతో ఈ ప్రమాదం విషయం వెలుగు చూసింది. కాగా ప్రమాదం విషయం తెలిసిన వెంటనే సౌదీ సర్కారు హుటాహుటిన అధికారులను రంగంలో దించి మంటల్లో చిక్కుకున్న బస్సుపై ఫైర్ ఇంజన్ల ద్వారా నీటిని చల్లి మంటలను ఆర్పింది. అంతకు ముందే తప్పించుకున్న షోయబ్‌ను ఆసుపత్రికి తరలించింది. అతను కోలుకుంటు న్నాడు. ఈ ఘటనలో చనిపోయిన వారి మృతదేహాలను స్థానిక ఆసుపత్రి మార్చ్యురీలో భద్రపరిచారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారిలో నగర ంలోని విద్యానగర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి నసీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది వున్నారు. వీరి తరువాత బహదూర్‌పురాకు చెందిన ఐదుగురు వున్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన వారి వివరాలను హజ్ కమిటీ ప్రకటించింది. మృతుల్లో ఇర్ఫాన్ అహ్మద్, హుమేరా నంజీన్. సబియా సుల్తానా, హందాన్, ఐజాన్, నసీరుద్దీన్, ఉమైజా, మరియం ఫాతిమా, షేక్ జైనుద్దీన్, మెహ్‌రిష్, మహమ్మద్, రిదా తాజీన్, ఉజైరుద్దీన్, అక్తర్ బే గం, అనీస్ ఫాతిమా, అమీనా బేగం, సారా బేగం, సలీం, షబానా బేగం, హుజైఫా జాఫర్, రిజ్వానా బేగం, సలావుద్దీన్, ఫరానా సుల్తానా, తాస్మి యా తాహ్రీన్, సనా, అబ్దుల్ ఖాదర్, గౌసియా బేగం, షెహనాజ్, మహమ్మద్ అలీ, రహమత్ బీ, రహీం వున్నీసా, మహమ్మద్ షోయబ్, రయీస్ బేగం, షహెజాన్, సారా మహమూద్, మహమ్మద్ మంజూర్, జహీన్ బేగం, ఫరీన్ బేగం, షౌకత్, జకియా, పర్వీన్ బేగం, మస్తాన్, సోహైల్, మ హమ్మద్ మౌలానా, షిరాహత్తిలు వున్నారు.

**అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి వెళుతున్న ప్రత్యేక బృందం**

ఇదిలావుండగా సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదంపై సమాచారం అందగానే రాష్ట్ర సర్కారు వేగంగా స్పందించింది. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి వెంటనే మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్‌తో పాటు ఆశాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో సంప్రదించి సచివాల యంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయించారు. మృతుల కుటుం బాలకు వెంటనే సమాచారం ఇవ్వాలని హజ్ కమిటీని సిఎం ఆదేశించారు. అజారుద్దీన్‌తో పాటు మైనారిటీ శాఖ ఉన్నతాధికారులతో కూడిన ఒక బృందాన్ని సౌదీ అరేబియాకు పంపాలని సిఎం ఆదేశిం చారు. మృతుల కుటుంబాలకు ఐదేసిఇ లక్షల రూపాయల న ష్ట పరిహారం ప్రకటించారు. సౌదీ అరేబియా వెళ్లే బృందంలో మృతుల కుటుంబం నుంచి ఇద్దరిని తీసుకువెళ్లాలని ఆదేశించారు. ఈ ఘటనపై నాం పల్లిలోని హజ్ భవన్ అధికారులు వెంటనే స్పందించి మృతుల కుటుంబాలతో మాట్లాడారు. సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి ప్రమాదంపై వివరాలు సేకరిం చారు. మృతుల కుటుంబ నుంచి సౌదీ అరేబియా వెళ్లాలనుకునే వారికి పాస్‌పోర్టు వుంటే వెంట నే తమతో సంప్రదించాలని, పాస్‌పోర్టు లేకుంటే దీనికోసం వెంటనే దరఖాస్తు చేయాలని హజ్ భవన్ అధికా రులు తెలిపారు. కాగా మృతుల్లో పలు వురికి సౌదీలోనే అంత్యక్రియలు జరగనున్నాయి, విద్యానగర్‌కు చెందిన నసీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది ఈఘటనలో చనిపోవడం తెలిసిందే. వారి కుటుంబీకుల విజ్ఞప్తి మేరకు చనిపోయిన వారిమృతదేహాలకు అక్కడే అంత్యక్రియలు చేయ నున్నారు. మిగతా వారి విషయంలో వారి కుటుంబీకుల అభిప్రా యాలను హజ్ భవన్ అధికారులు సేకరిస్తున్నారు.

## సౌదీ ప్రమాదంపై ప్రధానిమోడీ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ,నవంబరు 17:**సౌదీఅరేబియాలోజరిగిన ఘోర ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతినివ్యక్తంచేసారు. మృతుల కుటుం బాలకుసానుభూతి తెలిపారు. గాయపడినవారు సత్వరమే కోలు కోవా లనిప్రార్థించారు. రియాద్‌లోని ఎంబసీ,జెడ్డాలోని కాన్సులేట్ లుఅవస రమైన సాయం అందిస్తున్నాయని మోడీ సోషల్‌మీడియాలో పోస్టుచేసారు.



హసీనాకు ఉరిశిక్ష ప్రకటించడంతో సోమవారం ఢాకాలో అల్లర్లు చెలరేగిన దృశ్యం

# షేక్ హసీనాకు ఉరి శిక్ష

>> తంగా పెద్దఎత్తున హింస చెలరేగి, మారణహోమం జరిగిందని న్యాయమూర్తి పేర్కొన్నారు. హసీనాకు, దక్షి ణ ఢాకా మున్సిపల్ కార్పొరేషన్‌కు మధ్య జరిగిన సంభాషణలను కూడా ఆయన చదివి వినిపించారు. ప్రజలను రజాకార్లుగా, ప్రభుత్వ వ్యతిరేకులుగా ముద్రవేసి హింసను హసీనా రెచ్చగొట్టారని, ఆమెపై అభియోగాల నిర్ధారణకు తగిన ఆధారాలున్నాయని చెప్పారు. జులై 14న మీడియా సమావేశంలో కూడా అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. నిరసనకారులపై ప్రాణాంతక ఆయుధాలు ఉపయోగించేలా షేక్ హసీనా పోలీసులు, సైన్యాన్ని ఆదేశించారని మరో న్యాయమూర్తి తీర్పులో ప్రస్తావించారు. గాయపడినవారికి వైద్యం అందించేందుకు కూడా ఆమె నిరాకరించారని తెలిపారు. షేక్ హసీనా అధికారంలో ఉండేందుకు బలప్రయోగం చేశారని పేర్కొన్నారు. తీర్పు ఇవ్వడంలో ఏదైనా ఆలస్యం జరిగితే క్షమించాలని కోరారు. ఇదే కేసులో బంగ్లాదేశ్ మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌కు కూడా మరణ శిక్ష విధించిన ప్రత్యేక ట్రైబ్యునల్, అప్పటి పోలీస్ చీఫ్ చౌధురి అబ్దుల్లాకు ఐదేళ్ల కారాగార శిక్ష విధించింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్లు నిర్ధారిస్తూ సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది.

తీర్పు నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో ముఖ్యంగా రాజధాని ఢాకాలో హై అలర్ట్ ప్రకటించారు. ఎవరైనా వాహనాలు తగలబెట్టేందుకు, బాంబులు విసిరేందుకు ప్రయత్నిస్తే వారిని కాల్చివేయాలంటూ ఢాకా పోలీస్ చీఫ్ షేక్ మహమ్మద్ సజ్జత్ అలీ ఆదేశాలు జారీ చేశారు. ఇక తీర్పు నేపథ్యంలో ఐసిటి చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు. విద్యార్థుల ఆందోళనతో పదవీచ్యుతురాలైన షేక్ హసీనా గత ఏడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్ వీడి భారత్‌కు వచ్చారు. అప్పటి నుంచి ఒక రహస్య ప్రదేశంలో ఉంటున్నారు. ఐసిటి తీర్పుపై బంగ్లాదేశ్‌లోని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. దీనిని ఒక 'చారిత్రక తీర్పు'గా అభివర్ణించింది. మరోవైపు, ఈ తీర్పును షేక్ హసీనా తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని ఆరోపించారు. రాయిటర్స్‌తో ఆమె మాట్లాడుతూ.. "ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక కాని, ఎలాంటి చట్టబద్ధత లేని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కీలుబొమ్మ ట్రైబ్యునల్ ఈ తీర్పు ఇచ్చింది. కోర్టులో నా వాదన వినిపించుకోవడానికి నాకు సరైన అవకాశం ఇవ్వలేదు. సరైన ఆధారాలను నిష్పక్షపాతంగా పరిశీలించే నిజమైన న్యాయస్థానం ముందు నాపై వచ్చిన ఆరోపణలను ఎదుర్కోవడానికి నేను భయపడను' అని ఆమె స్పష్టం చేశారు.

భారత్- బంగ్లాదేశ్ మధ్య ఉన్న అప్పగింత ఒప్పందం ప్రకారం షేక్ హసీనా, అసదుజ్జమాన్ ఖాన్‌లను తమకు అప్పగించాలని యూనస్ సర్కార్ భారత ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు రాయిటర్స్ వార్తా సంస్థ ఒక కథనాన్ని ప్రచురించింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం గతంలో చేసిన అభ్యర్థనలపై భారత్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఈ కీలక పరిణామంపై భారత విదేశాంగ శాఖ ఆచితూచి స్పందించింది. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును పరిగణనలోకి తీసుకున్నట్టు ఒక ప్రకటనలో పేర్కొంది. "పొరుగు దేశంగా, బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలకు భారత్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. ఆ దేశంలో శాంతి, ప్రజాస్వామ్యం, సుస్థిరత నెలకొనాలని కోరుకుంటున్నాం. ఈ లక్ష్యం కోసం సంబంధిత వర్గాలతో నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తాం' అని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ ప్రకటన ద్వారా భారత్ ఏ పక్షం వహించకుండా తటస్థ వైఖరిని ప్రదర్శించింది.

## విశాఖ ఉక్కు ప్రైవేటుపరం లేదు: ప్రభుత్వం

>> ఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకొచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్,అక్టోబర్ నెలల్లో తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి.నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజ మాన్యం చెబుతోందని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీచేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేస్తు న్నారు. నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నారు. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.

## పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు ప్రోత్సాహం

>> ప్రణాళికాబద్ధంగా వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. సౌరశక్తి లేని సమయాల్లో నిల్వ విద్యుత్ అవసరాన్ని తీర్చడంలో పి ఎస్ పిలు కీలకమని మంత్రి పేర్కొన్నారు. పి.ఎస్.పి జలాశయాల్లో బాష్పీభవన నష్టాలను తగ్గించేం దుకు తేలియాడే సౌర విద్యుత్ ప్రాజెక్టులను ప్రాయోగిక పరిష్కారంగా అమలు చేయాలని సూచించారు. పిఎస్‌పిల అభివృద్ధిలో వేగం కోసం స్థల కేటాయింపు, నీటి కేటాయింపు, అనుమతుల వేగవంతం వంటి వాటిలో రాష్ట్ర ప్రభుత్వాలు చురుకుగా వ్యవహరించాలని కోరా రు. గ్రీన్ ఎనర్జీ సెస్, నీటి పన్నులు, రిజర్వాయర్ లీజు ఫీజుల ఉపసంహరణపై రాష్ట్రాలతో చర్చించాలని కమిటీ సభ్యులను మంత్రి అభ్యర్థిం చారు. పి ఎస్ పిల వేగవంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక విధాన కార్యక్ర మాలు చేపట్టింది. సైట్ కేటాయింపు మార్గదర్శ కాలు, ఉచిత విద్యుత్ మరియు స్థానిక ప్రాంత అభివృద్ధి నిధిలో మినహాయింపులు, 2028 జూన్ 30లోగా అనుమతులు పొందిన ప్రాజెక్టు లకు 25 సంవత్సరాల పాటు ఐ ఎస్ టి ఎస్ ఛార్జీల మాఫీ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించారు. అదనంగా, మౌలిక సదుపాయాల అభివృద్ధికి బడ్జెట్ మద్దతు కల్పించడంతో పాటు పి ఎస్ పి నిల్వ సామర్థ్య సేకరణకు టారిఫ్‌ఆధారిత పోటీ బిడ్డిం గ్ మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. పి ఎస్ పిల పర్యావరణ ప్రభావాలు, వాటి తక్కువ ప్రభావితత, అలాగే గాలిసౌర శక్తితో సమన్వయం వంటి అంశాలను కూడా కమిటీ చర్చించింది. పి ఎస్ పిల వల్ల పునరుత్పాదక ఎనర్జీ వినియోగం మరింత విస్తరిస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. సహాయ విద్యుత్ మంత్రి శ్రీపాద యెస్సో నాయక్ మాట్లాడుతూ, పిన్నాపురం 1680 మెగావాట్ల పి.ఎస్.పిలోని ఎనిమిది యూనిట్లు, టెహ్రీ 500 మెగావాట్ల పి.ఎస్.పి విజయవంతంగా ప్రారంభం కావడం కేంద్రం-రాష్ట్రాలు-పి ఎస్ యులు-ప్రైవేట్ రంగం మధ్య బలమైన సమన్వయాన్ని సూచి స్తుందని పేర్కొన్నారు. దేశంలో గ్రీన్ ఎనర్జీ నిల్వ సామర్థ్యాన్ని పెంచడంలో పి ఎస్ పిల పాత్ర మరింత కీలకమవుతున్న నేపథ్యంలో, ఈ సమావేశం భవిష్యత్ చర్యల దిశను స్పష్టంగా సూచించిందని అధికారులు తెలిపారు.

## సౌదీ దుర్ఘటనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ దిగ్భ్రాంతి

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో తెలంగాణకు చెందిన పలువురు ఉమ్రా యాత్రికులు మరణించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాజకీయ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సహా పలువురు నేతలు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. "పవిత్ర ఉమ్రా యాత్రలో తెలంగాణకు చెందిన మన సోదర సోదరీమణులు మరణించారన్న వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. మదీనా సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో 42 మంది భారతీయులు మరణించడం హృదయ విదారకమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నానని తెలిపారు.మంత్రి నారా లోకేశ్ సౌదీ అరేబియా దుర్ఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మైనారీ సంక్షేమశాఖా మంత్రి ఫరూక్ ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసారు. మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి స్తున్నాను. ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రార్థనలు ఉంటాయి" అని జగన్ పోస్ట్ చేశారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతదేహాలను గౌరవప్రదంగా స్వదేశానికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని షర్మిల కోరారు.

# నేడు సీఎం, రేపు ప్రధాని

>> సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహించడం ఒక ఎత్తైతే, జయంతి ఉత్సవాలకు ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరవుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ నెల 19వ తేదిన ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేక విమానంలో పుట్టపర్తి ఎయిర్ పోర్టుకు చేరుకుని పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసాయి బాబా సమాధిని సందర్శిస్తారు. తదనంతరం పుట్టపర్తిలోని హిల్‌హ్యూ స్టేడియంకు చేరుకుని శ్రీ సత్యసాయి విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు, భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ చేతులు మీదుగా పలు పథకాలను ఆవిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలియవచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మహిళా విద్యార్థినీలకు ఉపయోగపడే విధంగా ఒక స్కీంను ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అదే విధంగా కొంత మంది రైతులను ఎంపిక చేసి పాడి ఆవులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని కూడా ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం తరుపున శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను ప్రతిష్టగా తీసుకుని నాణ్యాలు, స్టాంపులు ఆవిష్కరించే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లా పర్యటనలో ప్రధాని నరేంద్రమోదీ చేతులు మీదుగా ఏం కార్యక్రమాలు చేపడతారు, ఏ పథకాలు ఆవిష్కరిస్తారన్నది ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు పర్యటనలకు సంబంధించి కూడా అధికారికంగా పర్యటన వివరాలను ప్రకటించాల్సి ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 18వ తేదిన (మంగళవారం) సాయంత్రం పుట్టపర్తికి చేరుకునే అవకాశం కనిపిస్తోంది. బుధవారం ఉదయం పుట్టపర్తి ఎయిర్‌పోర్టులో ప్రధాని నరేంద్రమోదీకి స్వాగతం పలకనున్నారు విఐపిల అధికారుల పర్యటన వివరాలను గుట్టుగా ఉంచడం గమనించ దగ్గ విషయం. ఇదిలా ఉండగా శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల్లో భాగంగా పుట్టపర్తి విద్యుత్ దీపాలతో వెలిగిపోతోంది. జిల్లా మంత్రులు సత్యకుమార్ యాదవ్, సవితమ్మ, పయ్యావుల కేశవ్, ఎంపిలు బికె.పార్థసారధి, అంబికా లక్ష్మినారాయణ తదితరులు సత్యసాయి బాబా జయంతి వేడుకలు విజయవంతానికి సన్నాహాలు చేస్తున్నారు.ఈ నెల 23వ తేదిన భగవాన్ సత్యసాయిబాబా జయంతి ఉంది. ఆరోజు కూడా సీఎం చంద్రబాబునాయుడు ఇతర ముఖ్యులు పాల్గొనే అవకాశం ఉంది. శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోమవారం అధికారులు, ప్రజా ప్రతినిధులతో పుట్టపర్తిలో సత్యసాయి జయంతి వేడుకలపై సమీక్ష నిర్వహించారు.

## గవర్నర్, డి సీఎం కూడా నేడు పుట్టపర్తికి రాక

**పుట్టపర్తి, నవంబర్ 17, ప్రభాతవార్త :** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య, హెచ్ ఆర్ డి, ఐటి ఎలక్ట్రానిక్‌శాఖామంత్రి నారా లోకేష్ లు మంగళవారం పుట్టపర్తి రానున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి. మంగళవారం మధ్యాహ్నం 3:30 గంటలకు రాజ్ భవన్‌నుండి గవర్నర్ బయలుదేరి అక్కడి నుండి ప్రత్యేక విమానంలో సాయంత్రం 5 :20 గంటలకు పుట్టపర్తి శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి చేరుకున్నట్లు తెలియజేశారు.

సాయంత్రం ఐదున్నర గంటలకు ప్రశాంతి నిలయం శ్రీనివాస అతిథి గృహంకు చేరుకొని రాత్రికి అక్కడే బస చేయనున్నట్లు తెలిపారు. అలాగే డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సాయంత్రం నాలుగు గంటలకు విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి 05: 20 గంటలకు సత్యసాయి విమానాశ్రయం చేరుకుంటారని తెలిపారు.

ఆయన శ్రీనివాస అతిథి గృహంలో బస తెలియజేశారు. మంత్రి నారా లోకేష్ మధ్యాహ్నం 3:30 గంటలకు హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నుంచి బయలుదేరి ప్రత్యేక పుట్టపర్తి విమానాశ్రయానికి సాయంత్రం 5:20 గంటలకు చేరుకున్నట్లు తెలిపారు.

ఆయన పుట్టపర్తి రూరల్ పరిధిలోని కప్పల బండ గ్రామంలో ఏపీఐఐసీ లేఔట్ సందర్శించనున్నట్లు తెలియజేశారు. వీరు 19వ తేదీన ప్రధానమంత్రి పర్యటనలో పాల్గొంటారని అధికార వర్గాలు తెలియజేశాయి.

# రెండోవిడత

>> సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆదాయంలో 35 శాతం ప్రాథమిక రంగం నుంచే వస్తుందనడం ద్వారా వ్యవసాయ ప్రాధాన్యతకు మరోసారి నిదర్శనం లభించిందని చెప్పారు. వ్యవసాయ రంగంలో జరుగు తున్న విప్లవాత్మక మార్పులతో ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఫామ్ మెకనై జేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ల విని యోగం రైతుల ఖర్చులను భారీగా తగ్గించి, లాభదాయకతను పెంచుతోందని వివరించారు. రసాయనాలు లేని సహజ వ్యవసాయ ఉత్పత్తు లకు గల డిమాండ్ పెరుగుతుండటంతో, సహజ వ్యవసా యాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తొమ్మిదేళ్ల క్రితం ముందుచూపుతో వ ప్రవేశపెట్టిన న్యాచురల్ ఫార్మింగ్, నేడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిందని అచ్చెన్నాయుడు గుర్తుచే శారు. వ్యవసాయ రంగంలో పెట్టుబడి ఖర్చులు తగ్గించడం, మార్కెటింగ్ సదుపాయాలు మెరు గుపరచడం తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఉందని మంత్రి పేర్కొన్నారు. రైతుల ఆదా యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించే ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యతనిస్తున్నట్లు తెలిపారు.

## వారం - వర్జ్యం

18-11-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
త్రయోదశి ఉ.7.12
స్వాతి పూర్తి, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.11.19-1.07
దు.ఉ.8.30-9.15, 2) రా.10.06-10.51
శుభసమయం : సా.5.30-6.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఇతరులను నమ్మి ముఖ్యమైన కార్య క్రమాలను అప్పగించకండి. వ్యవహరించండి. రుణవత్తిడుల నుండి బయటపడతారు.

**వృషభం:**సమయస్ఫూర్తితో వ్యవహరించి లాభ పడతారు.ధనలాభం.జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మిథునం:** గత అనుభవాల పాఠాలు శ్రమ లేకుండా మిమ్మలను ముందుకు నడిపిస్తాయి. సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కర్కాటకం :** కోర్టు కేసుల నుండి బయట పడతారు.వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.నూతన కార్యక్రమాల చేపడతారు.

**సింహం:**పాత మిత్రలను కలిసి ఆనందంగా గడుపుతారు. సాంకేతి విద్యావకాశాలు లభిస్తాయి. ఉద్యోగయత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** దీర్ఘకాలిక ఋణాలు వసూలవుతాయి. అరుదైన ఆహ్వానాలు అందుతాయి. దూర ప్రాంతాల నుండి సంతోషకరమైన వార్తలు అందుకొంటారు.

**తుల :** మీ శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తారు. స్థిరాస్తి వృద్ధి చెందుతుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**వృశ్చికం:**స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ది పొందు తారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శ్రమకు తగిన ఫలితాలు పొందుతారు.

**ధనుస్సు:**ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లాభిస్తాయి.భూవివాదాలు తీరి లబ్ది పొందుతారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మకరం:**సమస్యలు తీరి ఊరట చెందుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. సోదరులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం:** దూరప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి.స్థలాలు క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మీనం :** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు.దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అన్నమయ్య ప్రాజెక్టును ఆదుకోరా?

>>తర్వాత నేటికీ గ్రామాలకు రక్షణ ఇచ్చే జగతి కట్టలకు మరమ్మతులే లేవు. ఇది అన్నమయ్య ప్రాజెక్టు దారుణ పరిస్థితి.

2021 రాత్రి ఒక్కసారిగా అన్నమయ్య ప్రాజెక్టుకు చెయ్యేరు వరద పోటెత్తింది .లక్షల క్యూసెక్కుల వరద తన్నుకు వచ్చింది. 40 మందిని జల సమాధి చేసింది. ఊర్లకు ఊర్లు మునిగిపోయాయి. వందల ఎకరాల భూములు ఇసుక మేటలు అయ్యాయి. గ్రామాలు తుడిచిపెట్టుకుపోయాయి. జగన్ హయాంలో రెండున్నర సంవత్సరాల పాటు ప్రాజెక్టును పట్టించుకోలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఒకటిన్నర సంవత్సరం దాటినా ఇంకా పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదు. ఫలితంగా రైతులు అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.వైసిపి హయాంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కూటమి ప్రభుత్వం మరలా అనుమతి ఇస్తేనే చేపడతామని అధికారులకు స్పష్టం చేశారు. అందుకు కారణం రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హాయంలో చేపట్టిన ప్రాజెక్టుల పనులలో 25 శాతం పనులు కూడా పూర్తి కాకుంటే సంబంధిత ప్రాజెక్టు పనులను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో నిపుణుల కమిటీ సిఫార్సులను అమలు చేసేందుకు ప్రభుత్వ అనుమతి కోరుతూ ప్రాజెక్టు అధికారులు నివేదిక పంపారు. నిపుణుల కమిటీ జూలై నెల 13న ప్రాజెక్టును పరిశీలించింది. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చైర్మన్, కేంద్ర జల సంఘం చీఫ్ ఇంజనీర్ రమేష్ కుమార్ నేతృత్వంలో కమిటీ ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించింది. ఆయనతోపాటు జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జి ఎస్ ఐ)మాజీ డైరెక్టర్ రాజు,సిఇ సిడిఓ విజయ భాస్కర్, హైడ్రాలజీ గేట్ల నిపుణుడు సత్యనారాయణ, కడప ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ శ్రీరామచంద్రమూర్తి(గత నెల 30న పదవి విరమణ చేశారు) ఉన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని వారి వెంట తీసుకువెళ్లారు. స్వయంగా డిజైన్లను పరిశీలించారు. ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో ఉన్న డిజైన్లను పరిశీలించారు. అన్నిటినీ పరిశీలించిన తర్వాత ప్రాజెక్టుకు వస్తున్న వరద నీటి ఉధృతిని తట్టుకునేలా డ్యామ్ ను నిర్మించాలని, గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పలు అంశాలను పరిగణలోకి తీసుకొని అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణం గాలి మరియు భూకంపం వచ్చినా తట్టుకునే స్థాయిలో నిర్మాణం పనులు చేపట్టాలని, అందుకు ప్రాజెక్ట్ నిర్మాణాల్లో చాలా అరుదుగా ఉపయోగించే కోర్ వాల్ పద్ధతిలో ఎర్త్ డ్యామ్ నిర్మాణాన్ని చేపట్టాలని నిపుణుల కమిటీ మధ్యంతర నివేదికలో స్పష్టం చేసింది. సాంప్రదాయ రాక్ ఫిల్మ్ నిర్మాణం వైపు కూడా నిపుణుల కమిటీ ఒక దశలో మొగ్గుచూపింది. తుంగభద్ర డ్యాం గేట్లు మొరాయించిన నేపథ్యంలో ఇక్కడ కూడా గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అన్నమయ్య ప్రాజెక్టు గేట్ల పటిష్టతకు కూడా చర్యలు చేపట్టాలని నిపుణుల కమిటీ ప్రభుత్వానికి పంపింది. అయితే వచ్చిన చిక్కల్లా గతంలో టెండర్లు పిలిచిన ప్రకారం కాకుండా పనులు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సుల ఆధారంగా పనులు చేపట్టాల్సి ఉంది. ఈ సిఫార్సులు అమలు చేయాలంటే ప్రభుత్వ అనుమతి అనివార్యం. ఎందుకంటే గత ప్రభుత్వ హాయాంలో బ్యారేజీ నిర్మాణం ప్రతిపాదనతో 787 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచారు. తాజాగా బ్యారేజ్ ప్రతిపాదనను నిపుణుల కమిటీ పక్కన పెట్టింది. ఈ నేపథ్యంలో జలవనరుల శాఖ జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పుడున్న కమిటీ సిఫార్సు చేసిన పనులు చేపట్టేందుకు దయాఫ్రమ్ వాల్ పరిస్థితి ఎలా ఉందో కనుక్కోవడం, గేట్ల పటిష్టత తెలుసుకొనేందుకు వివిధ పరీక్షలు చేపట్టాల్సి ఉంది. ఈ పనులు చేపట్టిన తర్వాత ఫలితం తెలుసుకుని నిపుణుల కమిటీకి పంపాల్సి ఉంది. తర్వాతనే ప్రాజెక్టు పునర్నిర్మాణం విషయంలో పక్కాగా నిర్ణయం తీసుకునేందుకు అవకాశం ఉంది.

18-11Pg3exHMNWJQECKT.qxd:18-11Pg3exHMNWJQECKT.qxd 1/1/02 6:51 AM Page 1



# వైకుంఠ ద్వార దర్శనంలో స్థానికులకు అవకాశమిస్తారా?

## - టోకెన్లు ఆఫ్‌లైన్‌లోనే ఇవ్వాలంటున్న భక్తులు



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాల్లో తిరుమల ఆలయంలో వైకుంఠద్వారం తెరచి భక్తులకు కల్పించే దర్శనాల్లో స్థానికులకు ప్రాధాన్యతనిస్తారా అనే ప్రశ్నలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. గతంలో ఐదేళ్ళక్రిందట వరకు రెండురోజులు మాత్రమే (48గంటలు)వైకుంఠద్వారాలను తెరచి వుంచి దర్శనం చేయించే సందర్భంలో ఎలాంటి టోకెన్లు, టిక్కెట్లు లేకున్నా సరాసరి భక్తులను నేరుగా తిరుమలకు అనుమతించి వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్ లు నిండితే నారాయణగిరి ఉద్యానవనాలు, ఆ తరువాత ఔటర్‌రింగురోడ్డుమీదుగా భక్తులను క్యూలైన్లలో అనుమతించేవారు. అందుకు తగ్గట్లు భక్తులకు కూడా తిరుమలలోనే సకల సౌకర్యాలు కల్పించి నిరంతరాయంగా అల్పాహారం, అన్నప్రసాదాలు, మంచినీరు.కాఫీ, పాలు పంపిణీ చేసిన సందర్భాలు ఉన్నాయి. అంతేగాక తిరుపతిలోనే కేవలం 60వేల వరకు ఎస్ఎస్‌డి టోకెన్లు స్థానికులకు మాత్రమే జారీచేసేవారు. బయటి వ్యక్తులు ఎవరూ కూడా తిరుపతికి చేరుకునేవారు కాదు. గత ఐదేళ్ళుగా వైకుంఠద్వార దర్శనాలను పదిరోజులు చేయడం, ఎలాంటి దర్శన టిక్కెట్, టోకెన్ లేని భక్తులను తిరుమలకు అనుమతించడం లేదు. పైగా రోజువారీ టోకెన్లు కూడా ఆయారోజుల్లో జారీచేయక ఒకేదఫాగా వరుసగా టోకెన్లు జారీచేసే విధానం వల్ల కూడా పరిస్థితి గందరగోళంగా మారుతుంది. ఇందుకు ఈ ఏడాది జనవరి 8న తిరుపతిలో జరిగిన విషాద ఘటనలే నిదర్శనం. అయితే ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు 25వేల వరకు జారీచేసేవారు. ఇతర దర్శనాలన్నీ రద్దుచేసేవారు. అప్పట్లో చక్కటి ప్రణాళికలతో టిటిడి అధికారులు చిన్నపాటి లోటుపాటులేకుండా భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించిన సందర్భాలు ఎక్కువ. ఇప్పుడు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు కొనసాగిస్తుండటంతో డిసెంబర్ 30,31తేదీల్లో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలకు స్థానికులకు మాత్రమే టోకెన్ అవకాశం కల్పించడం మంచిదని భక్తులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో అందుకున్న వాళ్ళు ఆ రెండురోజులు తిరుమలకు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు ఉండవనేది టిటిడి వర్గాల్లో కూడా వినిపిస్తున్న వాదనలు. 2026 జనవరి 1 నూతన ఆంగ్ల సంవత్సరం సెంటిమెంట్ ఉండటంతో భక్తులు ఆన్‌లైన్‌లోనే ముందుగా టోకెన్‌లు అందుకునే వీలు కల్పించాలని సూచనలు వస్తున్నాయి. జనవరి 8వతేదీ వరకు కొనసాగే వైకుంఠద్వార దర్శనాలను ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో ఏరోజుకారోజు ముందుగా జారీ చేస్తే భారీగా భక్తులు చేరుకునే వీలుండదు. పైగా రద్దీని కట్టడిచేసే అవకాశం కలుగుతుంది. మరీ టిటిడి అధికారులు ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ కొంత అనుభవం ఉండటంతో స్థానికులకోసం కేటాయించిన వైకుంఠద్వార దర్శనాలు ఆ రెండురోజులు వారికే ఇప్పించేలా చూడాలని కోరుతున్నారు. ఏకంగా ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేస్తే సామాన్యభక్తులు, స్థానికులు వైకుంఠద్వార దర్శనాలకు దూరమై సమస్య మరింత జఠిలంగా మారుతుందనేది వినిపిస్తోంది.

# పోక్సో కేసులో ముగ్గురు అరెస్ట్

**తిరుపతి,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఓ బాలిక(12)ను అపహరించి ఆపై మాయ మాటలతో అత్యాచారంచేసిన ముగ్గురు నిందితులను ఫోక్సో కేసు క్రింద తిరుపతి పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం సాయంత్రం ఈ కేసు వివరాలను తిరుపతి తూర్పు పోలీసులు తెలిపారు. నగరంలోని ఈస్ట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని 12ఏళ్ళ బాలికను చంద్రగిరి శ్రీనివాసమంగాపురంకు చెందిన రోహిణి అనే మహిళ మాయమాటలు చెప్పి నమ్మించింది. ఈనెల 12వతేదీ నుండి బాలిక కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే బాలికను ఎవరు తీసుకెళ్ళారనే విషయాలను సాంకేతికంగా ఆరాతీసి రోహిణి బాలికను తీసుకెళ్ళి తమ్ముడు మల్లికార్జునకు అప్పగించింది. బాలికను మల్లికార్జున అనే బాలు, అతని స్నేహితుడు గుణశేఖర్ అనే గుణ పీలేరుకు తీసుకెళ్ళి బాలికపై అత్యాచారం చేసినట్లు పోలీసులు సమాచారం సేకరించారు. దీంతో ముగ్గురిపై ఫోక్సో కేసు నమోదు చేసి అరెస్ట్‌తో రిమాండ్‌కు తరలించినట్లు సిఐ శ్రీనివాసులు తెలిపారు. కాగా అమ్మాయిల తల్లిదండ్రులు పిల్లల వ్యవహారం, నడవడికపై నిఘా ఉంచాలన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవలో విశ్వేశ్వరప్రసన్నతీర్థస్వామి



**తిరుమల,నవంబర్ 17ప్రభాత˜వార్తప్రతినిధి:** కార్తీకమాసం చివరిసోమవారం ఉదయం ఉడిపి ఫెజావర్‌మఠం పీఠాధిపతి విశ్వేశ్వరప్రసన్నతీర్థస్వామి శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. స్వామివారికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్‌రామకృష్ణ ఆలయమర్యాదలతో మహద్వారం వద్ద స్వాగతం పలికారు.స్వామి ఆలయంలోపలకు చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకులమండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుచానూరులో పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి ఆనం



**తిరుపతి,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** సిరులతల్లి పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం తన అదృష్టమని రాష్ట్రదేవాదాయశాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకొచ్చే అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులు విశేషంగా వచ్చే అవకాశం ఉందని, మెరుగైన సౌకర్యాలు, వాహనసేవలు దర్శనం కల్పించేలా చూడాలన్నారు. సోమవారం సాయంత్రం మంత్రి ఆనంరామానారాయణరెడ్డి పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని భక్తితో ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ స్వాగతం పలికి పట్టువస్త్రాలను ఆలయంలోపలకు చేర్చారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు మంత్రి అందుకున్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి : ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడు కొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు పూర్వ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్‌వి రవీంద్రన్ తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి న్యాయమూర్తి ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలు సంతోషంగా ఉండాలి: జస్టిస్ వినోద్‌కుమార్



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశంలోని తెలుగుప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం వేకువజామున సుప్రభాతం సేవలో చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.వినోద్‌కుమార్, ఉదయం విఐపి బ్రేక్‌లో ఎంఎల్‌సి ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఇన్ఫోసిస్ అధినేత్రి, సుధానారాయణమూర్తిలు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ ధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాష్ట్రపతి పర్యటనలో అత్యంత భద్రతా ఏర్పాట్లు



**తిరుమ,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము రెండురోజుల తిరుపతి,తిరుమల పర్యటనకు ఈనెల 20వతేదీ విచ్చేస్తున్నారు. 0వతేదీ సాయంత్రం తొలుత తిరుచానూరుకు చేరుకుని శ్రీపద్మావతిఅమ్మవారిని దర్శించుకోనున్నారు. అనంతరం తిరుమలకు చేరుకుని ఆ రాత్రి బసచేస్తారు. 21వతేదీ వేకువజామున స్వామివారి అభిషేకసేవలోపాల్గొనే అవకాశం ఉంది. రాష్ట్రపతిపర్యటనలో ప్రముఖులు కూడా వచ్చే అవకాశం ఉన్నందున భద్రత పరంగా అత్యున్నతస్థాయిలో ఉండేలా చూస్తున్నారు. ఆలయ పరిసరాల్లో మానిటరింగ్, సిసికెమెరా పర్యవేక్షణ, యాక్సెస్‌కంట్రోల్, బారికేడింగ్, సున్నితమైన ప్రాంతాల్లో అదనపు సిబ్బంది వంటి అంశాలను కట్టుదిట్టంగా అమలుచేయాలని అధికారులు నిర్ణయించారు. ఆలయ పరిసరాల్లో రాష్ట్రపతితోబాటు ప్రముఖులు తప్ప మరెవరికీ అనుమతిఉండదనేది కూడా సూచించారు. ఏరియా డామినేషన్,రోప్‌పార్టీ, బిడి టీమ్ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వైద్యబృందాలు అగ్నిమాపకశాఖ అత్యవసరం స్పందన విభాగాలు అందుబాటులో ఉండాలన్నారు. రాష్ట్రపతి పర్యటనపై సోమవారం సాయంత్రం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వేంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సంయుక్తకలెక్టర్ మౌర్య, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, రామకృష్ణ, ఎస్‌బి డిఎస్పీ వెంకటనారాయణ, సిఐ మద్దయ్యాచారి. డిఎస్పీలు కె.విజయశేఖర్, రామకృష్ణమ ఆచారి, భక్తవత్సలం,ప్రసాద్ ,తిరూచానూరు ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్, విఎస్ఒ గిరిధర్ తదితరులు పరిశీలించారు.

## నూతన సంవత్సరంలోనే 'సంబరాల ఏటిగట్టు'చిత్రం

### - శ్రీవారి సేవలో మెగానటుడు సాయిధరమ్‌తేజ్



**తిరుమల,నవంబర్17ప్రభాతవార్తప్రతినిధి:** వచ్చే ఏడాదిలో తన వివాహం ఉంటుందని, చక్కని సినిమాలు మంచి జీవితం ఇచ్చిన భగవంతునికి భక్తితో వినయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశానని మెగా కుటుంబంలోని సినీనటుడు సాయిధరమ్‌తేజ్ చెప్పారు. 2026 రానున్న కొత్తసంవత్సరంలో కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆశీస్సులు కోరుతూ దర్శనం చేసుకున్నానన్నారు. వచ్చే ఏడాదిలో తాను నటించిన "సంబరాల ఏటిగట్టు"చిత్రం విడుదలవుతుందని తెలిపారు. ప్రేక్షకులు,అభిమానులు ఆదరిస్తారని భావిస్తున్నానన్నారు. సంబరాల ఏటిగట్టు చిత్రాన్ని రోహిత్ కెపి తెరకెక్కిస్తున్నారని చెప్పారు. ఐశ్వర్యలక్ష్మి కథానాయిక.తన జీవితంలో చాలా ముఖ్యమైన సినిమా ఇదని అన్నారు. అందరి అంచనాల్ని అందుకునేలా చిత్రంలో కష్టపడుతున్నానని తెలిపారు. సోమవారం ఉదయం చిత్రబృందంతో కలసి నటుడు ధరమ్‌తేజ్ ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం నైవేద్యవిరామసమయంలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారులు వేదాశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయిధరమ్‌తేజ్ ఫోటోలు దిగేందుకు భక్తులు ఉత్సాహం చూపారు.

# డిసెంబర్‌లో అమరావతి బాలోత్సవం

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో '8వ పిల్లల పండుగ అమరావతి బాలోత్సవం డిసెంబర్ 9,10,11 తేదీలలో జరుగుతుంది. మొగల్‌రాజపురం సిద్ధార్థ కళాశాలలో బాలోత్సవం ప్రధాన కార్యదర్శి ఆర్ కొండలరావు ఈ విషయాన్ని వెల్లడించారు, నగరంలోని బాలోత్సవ్ భవన్‌లో బాలోత్సవం 2015 పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఆర్ కొండలరావు మాట్లాడుతూ. ˜పర్యావరణాన్ని కాపాడుకుందాం.. మంచి గాలి కోసం, మంచి జీవితం కోస్గం అనే "థీమ్" ముందుకు తెస్తూ ఈ బాలోత్సవాన్ని జరుపుతున్నామని తెలిపారు. పోటీల సందర్భంగా ఇచ్చే అంశాలలోను, నిర్వహణలోనూ పర్యావరణం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. తరగతి గదిలో సిలబస్, పరీక్షలు, మార్కులు ఒత్తిడిలో ఉన్న విద్యార్థులు చదువుతో పాటుగా ఇతర అంశాలలో వారి ప్రతిభను, శక్తి సామర్థ్యాలు ప్రదర్శించే వేదికగా బాలోత్సవం జరుగుతుందని తెలిపారు. అకడమిక్, కల్చరల్ అంశాలలో 60 పోటీలు జరుగుతాయని, విద్యార్థులు 2వ తరగతి నుండి 10వ తరగతి వరకు సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో పాల్గొంటారని చెప్పారు. విజయవాడ నగరం, ఎన్‌టిఆర్ జిల్లా, కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లా, ఏలూరు జిల్లాల పరిధిలోని 200 పాఠశాలల నుండి 15000.

# కల్తీనెయ్యిలో వేగంగా సాగుతున్న దర్యాప్తు!

## - వైవి పిఎ చిన్నఅప్పన్నను సుదీర్ఘంగా విచారించిన సిట్

**తిరుపతి,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా జరిగిన కీలక పరిణామంలో సూత్రధారుల పాత్ర తేల్చేందుకు సిబిఐ సిట్ అధికారులు దర్యాప్తు వేగంగా సాగిస్తున్నారు. ఇప్పటికే కీలకవ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సిట్ బృందం రిమాండ్ రిపోర్టుల్లోని ఆధారాల మేరకు మరింత వేగంగా ముందుకు కదులుతున్నారు.2020-2024 మధ్యకాలంలో తిరుమలకు ఆవునెయ్యికి బదులు కల్తీనెయ్యి సరఫరా చేయడంలో పలు డెయిరీలకు సామర్థ్యం లేకున్నా...అసలు పాలు సేకరణ, ఆపై వెన్నతీసి నెయ్యి తయారుచేయడం వంటి యంత్రాలు లేకున్నా టిటిడికి నెయ్యిని మాత్రం సరఫరాచేయడం పెద్ద సంచలనం కలిగించింది. ఇప్పుడు ఈ వ్యవహారంలో అసలు సూత్రధారులను పట్టుకునే ప్రయత్నంలో టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను నెల్లూరు జైలు నుండి ఐదురోజుల కస్టడీకి సోమవారం తీసుకున్నారు. నెల్లూరు జైలునుండి తీసుకువచ్చిన అతనిని ముందుగా సోమవారం ఉదయం తిరుపతి రుయా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేయించారు. అనంతరం ఆయనను తిరుపతిలోని సిట్ తాత్కాలిక కార్యాలయంకు తీసుకువచ్చి లోతైన విచారణ మొదలుపెట్టారు. ఈ ఐదురోజులు పాటు విచారణలో గతంలో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉన్న డెయిరీలు నెయ్యిని సరఫరా చేసేందుకు మీ పాత్ర ఎంతవరకు ఉన్నది,కనీసం నెయ్యి సరఫరా చేయడంలో అర్హత లేకున్నా మీరు వారితో జరిపిన సంభాషణలకు ఎవరి ప్రోద్బలం చేశారు,వారితో మాట్లాడమని ఎవరు చెప్పారనే ప్రశ్నలు సోమవారం సిట్ అధికారులు చిన్నఅప్పన్నను అడిగి వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. టిటిడితో ప్రమేయం లేకున్నా ఎలా వారితో మాట్లాడారు అనేది ఇప్పుడు కీలకంగా రాబట్టిన సమాధానంగా తెలిసింది. బోలేబాబాడెయిరీతోబాటు ఏఆర్ డెయిరీ,వైష్ణవి డెయిరీ, ప్రీమియర్‌అగ్రిఫుడ్స్‌తో ఒప్పందంతో భారీగా కమీషన్లు 50లక్షల వరకు రాబట్టాలని చెప్పిందెవరు, మీ బ్యాంకు ఖాతాల్లో లావాదేవీలోల్ల 4.50కోట్ల రూపాయలు ఉండటం ఎక్కడిది,ఎవరి నుండి ఆ నగదు లావాదేవీలు జరిగాయని అడిగి సమాచారం సేకరించారు.అయితే అప్పన్న కొన్ని ప్రశ్నలకు నోరు మెదపలేదని తెలిసింది. అంతేగాక మీ పేరున ఉన్న 14వరకు స్థలాలు, ప్లాట్లు ఎక్కడ నుండి కొనుగోలు చేశారు, డబ్బులు ఎవరు ఇచ్చారు, మీ వెనుక కథ నడిపిందెవరని లోతైన విచారణ చేపట్టడంతో అప్పన్న మౌనంగా ఉన్నారని తెలిసింది. టిటిడి కొనుగోలు జిఎంతో మాట్లాడాలని ఎవరు చెప్పారు, ఎంత భారీ మొత్తంలో ఆస్తులు, నగదు ఎక్కడదనే కోణంలో తొలిరోజు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టేందుకు చేసిన ప్రయత్నంలో సిట్ అధికారులు అనుకున్న స్థాయిలో సమాధానాలు రాలేదని సమాచారం. కాగా ఈనెల 21వతేదీ వరకు చిన్నఅప్పన్న సిట్ కస్టడీలో ఉండనుండటంతో 19,20తేదీల్లో సిట్ అధికారులు హైదరాబాద్‌లోని వైవి సుబ్బారెడ్డి ఇంటికి వెళ్ళేందుకు రంగం సిద్ధంచేసుకుంటున్నారు. వైవికి సంబంధించి కల్తీనెయ్యి వ్యవహారంలో ఇంకొన్ని ఆధారాలు



సేకరించేందుకు చూస్తున్నారు.అప్పన్న ఇచ్చే సమాచారం ఆధారంగా వైవిని విచారణ చేయాలని చూస్తున్నారు.

అంతేగాక కల్తీనెయ్యి టెండర్లు, సరఫరా వ్యవహారంలో ఆయనకే కీలకమనేది సిట్ భావిస్తోంది. 2020వ సంవత్సరం నుండి 2024జూన్‌నెల వరకు కల్తీనెయ్యి సరఫరా చేసిన కుట్రలో ఇంకా సిట్ దర్యాప్తు కొనసాగుతోంది.


# అందరి సహకారంతో సత్యసాయి శతాబ్ది ఉత్సవాలు

## - శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి ఆర్.జె.రత్నాకర్

**శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** శతజయంతి ఉత్సవ ఏర్పాటులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్, సత్య సాయి సేవా సంస్థలు, సత్యసాయి విద్యాసంస్థల్లోని పూర్వ విద్యార్థులు, భక్తులు, సాధారణ ప్రజలు ఎవరికి తోచిన రీతిలో వారు సమిష్టి గా శతాబ్ది ఉత్సవాల విజయవంతం కొరకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి ఆర్. జె .రత్నాకర్ పేర్కొన్నారు. సోమవారం భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది వేడుకలలో గ్లోబల్ భాగస్వామ్యం విస్తరించిందని,ప్రపంచవ్యాప్తంగా భగవాన్ సత్యసాయి ప్రేమ ప్రతిధ్వనిస్తోందన్నారు . ఫిజీ ఐలాండ్లో నిర్వహించిన శోభాయాత్ర నుంచి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వద్ద భక్తులు స్వామి చిత్రపటాన్ని తీసుకెళ్లడం, న్యూయార్క్స్ టైమ్స్ స్క్వేర్ వరకు స్వామి ప్రదర్శనలు జరుగుతుండడం చూస్తే ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎలా స్పందిస్తున్నారో ఇట్టే అర్థమవుతుందన్నారు. భారతదేశంలోని మెట్రో రైళ్లలో సైతం స్వామి సందేశాలు ప్రసారం అవుతున్నాయని, భగవాన్ సత్యసాయిబాబా బోధనలైన ˜లవ్ ఆల్ సర్ ఆల్"... ˜హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్"... అనే సత్యసాయి సందేశం ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులను ప్రేరేపిస్తున్నదన్నారు. సత్య సాయి శతజయంతి వేడుకలు పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో మహద్భావంగా ప్రారంభమయ్యాయని, దేశ విదేశాల నుండి భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నడంతో సందడి సందడి నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి ఒక ప్రత్యేక మంత్రుల కమిటీని నియమించడం జరిగిందన్నారు. ఈ ఉత్సవాలు విజయవంతం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం మంత్రులతోను, ప్రభుత్వ యంత్రాంగం తో నిత్యం సమీక్షిస్తూ ఉత్సవాల విజయవంతానికి ప్రత్యేక చొరవ చూపడం.

# సంక్షేమ హాస్టళ్లలో మంచినీరు కలుషితమవుతుంటే, వార్డెన్లు ఏంచేస్తున్నారు?

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్



ఆర్టీజీఎస్ ద్వారా హాస్టల్స్ పనితీరును సమీక్షిస్తున్న విజయానంద్

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ హాస్టళ్లలో వరుస అవాంచనీయ సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి, హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు అంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్టీజీఎస్‌లో సోమవారం పబ్లిక్ పర్ సెప్షన్ పైన, వివిధ శాఖల పనితీరుపైన సమీక్ష నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలు అస్వస్థతకు గురైన అంశాన్ని ఆయన ఈ సమావేశంలో ప్రస్తావించి అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసలు సంక్షేమ హాస్టళ్లలో ఏం జరుగుతోంది అంటూ ఆయన అధికారులను ప్రశ్నించారు. వరుస సంఘటనలు జరుగుతుంటే కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు. హాస్టళ్లలో పరిశుభ్రత, శుచికరమైన భోజనం, విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి గురించి పట్టించుకోకుండా వారు ఇంకేం పనిచేస్తున్నారని ప్రశ్నించారు. వార్డెన్లు ఏం పట్టించుకోరా? ఇంత బాధ్యతారాహిత్యంగా పనిచేస్తుంటే చర్యలు తీసుకోకుండా మీరేం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. హాస్టళ్లలో ప్రతి రోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదన్నారు. నీటి పరీక్షలకు చేయించడానికి ప్రతి చోటా సదుపాయాలున్నాయని వాటిని ఎందుకు ఉపయోగించుకోవడం లేదన్నారు.

# లండన్ మ్యూజియంలో అమరావతి శిల్ప సంపదను తెచ్చేందుకు చర్యలు

## - కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్



గజేంద్రసింగ్ షెకావత్‌తో అమరావతి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జాస్తి

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** లండన్ బ్రిటిష్ మ్యూజియంలో అమరావతి శిల్ప సంపదని తెప్పిచ్చేదానికి కేంద్రం శరవేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వెల్లడించారు. ఢిల్లీలోని కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తో అమరావతి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు భేటీ అయ్యారు ఈ మేరకు కేంద్ర మంత్రి నివాసంలో ఆయన కార్యాలయంలో కలిసి ఇటీవల భారత విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి పియూష్ శ్రీవాస్తవ నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వచ్చిన లేఖ ను కేంద్ర మంత్రి కి అందజేస్తూ ఒక వినతి పత్రాన్ని ఇచ్చారు ఈ సందర్భంగా కేంద్రమంత్రిని తిరుమల శ్రీవారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు ఆంధ్రప్రదేశ్లోని ప్రాచీన వారసత్వ కట్టడాలు అభివృద్ధికి లండన్ మ్యూజియంలో ఉన్న అమరావతి అపురూప శిల్ప సంపద గురించి చర్చించారు కేంద్ర విదేశాంగ శాఖ, కేంద్ర సాంస్కృతిక శాఖ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చెందిన అపురూప శిల్ప సంపదని భారతదేశానికి తీసుకువచ్చే దానికి శరవేగంగా చర్యలు తీసుకుంటున్నందుకు కేంద్రమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు ఢిల్లీలో డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖ త్వరగా చర్యలు తీసుకొని కేంద్ర విదేశాంగ శాఖ అదనపు కార్యదర్శి అడిగిన వివరాలను పంపాలన్నారు.

# ఐ బొమ్మ నిర్వాహకుడి అరెస్ట్‌పై పోలీస్ కమిషనర్ సజ్జనార్‌కు డిసిఎం పవన్ కల్యాణ్ అభినందనలు



**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** చలనచిత్ర పరిశ్రమను ఆర్థికంగా దెబ్బతీస్తున్న పైరసీ వెబ్‌సైట్లు " ఐబొమ్మ," "బప్పం" టీవీ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులను, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న పైరసీపై ఉక్కుపాదం మోపడం స్వాగతించదగ్గ పరిణామమని ట్వీట్ చేశారు. "సినిమా పైరసీ ముఠాను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీ సజ్జనార్ కి అభినందనలు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలను విడుదలైన రోజునే ఇంటర్నెట్ లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహా యజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు.

# గిరిజ తెగలు స్వచ్ఛమైన మనస్సుకు, సంస్కృతికి వారసులు

## వైద్య, ఆరోగ్య మంత్రి సత్య కుమార్

**విజయవాడ, నవంబర్ 17:** రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎస్టీ కమిషన్ నూతన ఛైర్మన్ గా భాద్యతలు చేపట్టిన సోళ్ల బొజ్జి రెడ్డికి, మరియు కమిషన్ సభ్యులుగా భాద్యతలు చేపట్టిన జీ. సునీత, కే. లక్ష్మి ్మ, కే. సాయిరాం, కే. మల్లేశ్వర రావు, వెంకటప్ప లకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తారని దృఢంగా విశ్వసిస్తున్నానన్నారు. షెడ్యూల్డు కులాలు మరియు తెగల సంక్షేమానికి అన్ని విధాల ఛైర్మన్, సభ్యులు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందన్నారు.

వార్త

అందరూ నిన్ను అవమానిస్తున్నప్పుడు వినయంగా ఉండడం మంచిది కాదు. కాని అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా ఉండడం మాత్రం చాలా అరుదైన విషయం.

-సెయింట్ బెర్నార్డ్

# పైరసీ 'బొమ్మ' లాటకు తెరపడింది !

సజావుగా సాగుతున్న సినీ వినోద వ్యాపారాన్ని అమాంతం మింగేసి సినీ జీవులకు బతుకు తెరువు లేకుండా చేయడమూ సమాజ విద్రోహంగానే భావించాలి. ఇప్పుడదే జరిగింది. ఓ చిన్న ముఠా అంతర్జాతీయ మోసానికి పాల్పడి పైరసీ భూతాన్ని సమాజం మీదకు వదిలిపెడితే దానికి బాలీవుడ్, హాలీవుడ్, టాలీవుడ్ సైతం చిత్రసీమ యావత్తూ 37 వేల కోట్లు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఈ భూతాన్ని ఎలాఎదుర్కోవాలో తెలియక గత కొన్ని సంవత్సరాలుగా చిత్రసీమ విలవిల్లాడింది.ఇలా పైరసీని ప్రైవసీ దారిలో నడిపించి దాదాపు 20 కోట్లు గడించిన దొంగ పోలీసులకు దొరికిపోయాడు. ఎన్ని కోట్లు ఆర్జించినా ఆ నిందితుడు ఇప్పుడు కటకటాల్లో ఊచలు లెక్కించక తప్ప లేదు. విశాఖపట్నంకు చెందిన ఇమ్మడి రవి పోలీసుల చేత చిక్కాడు. తనకున్న సర్వర్లు ద్వారా 21వేల సినిమాలలో ఎవరికీ తెలియనీకుండా హ్యాకింగ్ చేయగలిగాడంటే జనం నివ్వెరపోయారు.ఎట్టకేలకు ఐబొమ్మ పైరసీకి తెరపడింది. అతి చిన్న వయసులోనే సినీ డిజిటల్ నేర సామ్రాజ్యాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకుని బొమ్మలాట ఆడించిన నింది తుడు చేతికి చిక్కాక సినీ నిర్మాతలు కాస్తంత ఊపిరి పీల్చుకున్నారు. తన నెట్వర్క్‌తో కొత్త సినిమా విడుదలైన కొన్నిగంటల్లోనే పైరసీ జరిగిపోతుంది. తాను సొంతంగా ఒక్క సినిమాను కూడా హ్యాక్‌చేయ లేదు. రికార్డు చేయ లేదు. మూవీ రూల్జ్, తమిళ్ వన్ సహా మరికొన్నిపైరసీ వెబ్‌సైట్‌ల నుంచి అప్‌లోడ్ అయిన సినిమాలనే హెచ్‌డి వెర్షన్‌లోకి రికార్డు చేసి నిమిషాల్లోనే సినీ ప్రేక్షకులకు అందించేవాడు. ఇవన్నీ రెండో కంటికి తెలియడనుకోవ డంలోనే దొరికిపోయాడు. ఎంత తెలివైన నేరస్థుడేనా ఎక్కడో చిన్నతప్పుతో దొరికిపోతాడనుకునే దానికి ఇదే నిదర్శనం. అందుకేనేమో 'దమ్ముంటే నన్నుపట్టుకోండి!?' అని పోలీసులకే సవాల్ విసిరాడు. కానీ ఓ బెట్టింగ్ యాప్ చేసిన చెల్లింపులు ఈతడిని పట్టేశాయి. శుక్రవారం హైదరాబాద్‌లో తన ఫ్లాట్లో ఉండగా పైరసీ మాస్టర్‌మైండ్ రవిని పోలీసులు అరెస్ట్ చేశారు. 35 బ్యాంకు ఖాతాల్లోని రూ.3కోట్ల రూపాయలను ఫ్రీజ్ చేశారు. ఎన్నో హార్డ్ డిస్కు, కంప్యూటర్లు, పైరసీ కేసెట్లు స్వాధీ నం చేసుకున్నారు. ఒంటరిగా కరేబియన్ దీవులలో నివసిస్తూ ఐ.బొమ్మకు అనుబంధంగా చాలా ప్రాక్సీ వెబ్సైట్లకు అనుసంధానం చేసి ఉచితంగా కొత్త సినిమాలు చూపించేవాడు. అలా నెమ్మదిగా వారి దృష్టిని బెట్టింగ్ యాప్‌ల వైపు మళ్లించడం అతని హాబీ. ఒక్క తెలుగు చిత్రసీమకే సాలీనా దాదాపు 27వేల కోట్ల మేరకు నష్టం కలిగించిన ఈ పైరసీ వ్యవహారంలో ఎవరికీ దొరక్కుండా ఐపి నంబర్లు, అవి ఉన్న లోకేషన్స్‌ను మార్చి చూపడంలో అతనికి ఉన్న మేధాశక్తి అపూర్వం. అందుకే ఆరు నెలల పాటు సైబర్ క్రైమ్ పోలీసులకు పట్టుబడ కుండా దాక్కోగలిగాడు.నెలకు కనీసం 35 లక్షల మందికి పైగా ఐబొమ్మ వెబ్సైట్ ద్వారా కొత్త సినిమాలు వీక్షిస్తుంటారు. అతని నెట్వర్క్‌కు అతనే బాస్ అయినందున వెంటనే పట్టుకోలేకపోయారు. సినిమా విడుదలైన గంటల వ్యవధిలోనే పైరసీ కాపీని బయటకు వచ్చేసేది. అందుకు తగిన ఏర్పాట్లు, తమిళనాడులోని ఇద్దరి ద్వారా కథ నడిపించేవాడు. ఈ నేపథ్యంలో సినీ పరిశ్రమ పెద్దల ఫిర్యాదుతో పోలీసులు 89 వెబ్సైట్లపై కేసు నమోదు చేశారు. ఇంతకు ముందు థియేటర్లలో సినిమాలు రికార్డు చేస్తూ సర్వర్లను హ్యాక్ చేస్తున్న ఐదుగురు కీలక నిందితులను ఆరెస్ట్ చేశారు.ఐబొమ్మ నెట్వర్క్ దేశవ్యాప్తంగా ఉన్నదని, గతంలో బీహార్, ఉత్తరప్రదేశ్ ఐబొమ్మ ఏజెంట్లను అరెస్ట్ చేశారు. ఐబొమ్మలో బెట్టింగ్ యాప్‌ల ప్రకటనల ద్వారా కూడా రవి కోట్లాది రూపాయలు సంపాదించినట్టు పోలీసులు గుర్తించారు. బెట్టింగ్ యాప్స్ కేసు దర్యాప్తులోకొన్ని అకౌంట్స్ వివరాలలో ఐబొమ్మతో జరిపిన లావాదేవీలు బయటపడ్డాయి.వీటి ఆధారంగా పోలీసులకు కూపీ లాగగా ఐబొమ్మ గుట్టురట్టయింది.అతనికి ఐబొమ్మ, బప్పమ్, ఐవిన్ టీవీల పేర్లతో పైరసీకి పాల్పడుతుంటాయి. కరీబియన్ దీవుల్లోని సెయింట్ నేవీ దేశపు పౌరసత్వం ఉంది. ఆ దేశమే ఈ వ్యవహారాన్ని నడపడంతో తన్నెవరూ కనిపెట్టలేరని అనుకుని ఉంటాడు. అశ్వినీ కుమార్, కిరణ్ కుమార్ వంటి హ్యాకర్లకు తనకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు ఇచ్చిన సొమ్ము నుంచి సినిమాకు 30వేలనుంచి లక్ష రూపాయల వరకు చెల్లించేవాడు. హ్యాక్ అయిన కంటెంట్‌ను నిమిషాల వ్యవధిలోనే తన వెబ్సైట్లకు అప్లోడ్ చేయగలగడం అతని నైపుణ్యం.అయితే సినీవర్గాలు తమ సినిమా పైరసీ కాకుండా హైలెవల్ సెక్యూరిటీ కోసం డిజిటల్ సర్వర్లలో భద్రపర్చుకుంటారు. కానీ ఆసర్వర్లను కూడా హాక్ చేయగల సత్తాఉంది. రవి కూడా ఒక సర్వర్నే నమ్ముకోకుండా మరో పది సర్వర్‌లను ముందు జాగ్రత్తగా నిర్వహించేవాడు. ఒకవేళ ఐబొమ్మ మూతపడితే ప్రత్యామ్నాయంగా వాడుకునేందు కు మరో 65 మిర్రర్ వెబ్సైట్లను సిద్ధం చేసుకున్నట్టుగా పోలీసులు గుర్తించారు. ఈ మొత్తం వ్యవహారం చూస్తే దొంగ ఎప్పటికైనా దొరికిపోతాడన్న వాస్తవం తెలుపుతోంది.దేశంలో ఇతరప్రాంతాల్లో కూడాఇలాంటి పైరసీ కార్యకలాపాలు ఉన్నాయి. వాటిని కూడా సమూలంగా నాశనం చేస్తే తప్ప పరిశ్రమ బతకదు.రవిని ఆరాతీయగా తనవద్దనున్న 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్‌ల డాటాని కూడా డార్క్ వెబ్‌సైట్‌లకు అమ్ముకున్నట్లు పోలీసులు కనుగొన్నారు. అయితేఅలాంటి సమాచారం చేరకూడని వారికి చేరితే నష్టం కలుగుతుందని, పైరసీ సినిమాలకు దూరంగా ఉండాలని పోలీసుల హెచ్చరికలను గమనంలోకి తీసుకోవాల్సిందే!

మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే మీరు ఓటమికి గురికానేరారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.



వినోబా భావే

కష్టానికీ, సుఖానికీ మూలం భావన, భావనకి మూలం మనస్సు. కనుక మనస్సును నియంత్రించుకోవాలి.



వివేకానందుడు

## ప్రజావాక్కు



### బిఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ!

తెలంగాణ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం తర్వాత అనివార్యమైన జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసింది. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆఖండ మెజార్టీతో విజయంసాధించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి పెద్ద పరీక్షగా భావించారు. ఈ విజయం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వానికి, కాంగ్రెస్ అమలు చేస్తున్న 'ఆరు' గ్యారెంటీలకు ప్రజల నుంచి లభించిన ఆమోద ముద్రగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇప్పటికైనా బీ.ఆర్.ఎస్ తమవైఫల్యాలను గుర్తించి, ప్రజలకు దగ్గరయ్యేలా,బలమైన ప్రజాసమస్యలపై పోరాడేలా తమవిధానాలను మార్చుకోకపోతే, 2028సార్వత్రిక ఎన్నికలకు ముందే తెలంగాణ రాజకీయాల నుండి ప్రాధాన్యతను కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### నాణ్యత లోపిస్తున్న అల్పాహార భోజనం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అందించే అల్పాహారం రెండు పూటలా భోజనానికి చెల్లించే ధర రూపాయల 72రూపాయలు.మెనూ అమలుచేయాలని ఉన్నా అమలు చేయడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. రోగులు ఈ ఆహారం అయిష్టంగా తింటున్నారు.ఉదయం అల్పాహారంలోఇడ్లీ,ఉప్మా,పాలు బ్రేడ్,కిచిడీ రోజువారికి అందించాలి. ఖచ్చితంగా భోజనంతో పాటు గుడ్డు ఉండాలి. అనంతరం పప్పు సాంబారు, పెరుగు లేదా మజ్జిగ ఇవ్వాలి, ఒక రోజుకి ఇచ్చే రూ.72గిట్టుబాటు కాకపోవడం వల్ల ఈ సమస్య వస్తుందని కాంట్రాక్టర్లు వాపోతున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### సైనిక్ స్కూళ్ల సంఖ్య పెంచాలి

సైనిక్ స్కూల్‌లు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 2 చోట్ల ఉన్నాయి. అందులో ఒకటి వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్‌నగర్‌లో గిరిజన సైనిక్ స్కూల్ ఉంది. మరొకటి కరీంనగర్‌జిల్లాచొప్పదండి మండలంరుక్మా పూర్‌లో షెడ్యూల్డ్ క్యాస్ట్ సైనిక్‌స్కూల్ ఉంది. ఇదే తరహాలో బాలికలకు, వెనుకబడిన తరగతులకు, మైనారిటీ వారికి ఒక్కొక్క సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

- రాపాక రవీందర్, జనగాం

### సుప్రీం సూచనను సమర్థించాలి

సుప్రీంకోర్టు ఈ మధ్య హైకోర్టులకు కింద కోర్టులకు ఓ సూచన చేయడం జరిగింది. ఏమంటే కోర్టులలో కేసులు ఏ రోజు ఫైలు చేయడం జరిగింది, ఎన్నివాయిదాలు ఏకారణం చేత వేయబడింది, ఎప్పుడు ఎంతకాలనికి తుది తీర్పు యివ్వబడింది మొదలైన సమాచారం ఎప్పటికప్పుడు సుప్రీంకోర్టుకు నివేదిక పంపాలని కోరింది. దీనివల్ల అనవసర కాలాయాపన ఎందుకయిందో తెలుస్తుంది. కోట్లకేసులు దశాబ్దాలుగా కోర్టుల్లో పేరుకుపోయాయి. అసలు చట్టంలోనే లా ఆఫ్ లిమిటేషన్ ఉన్న మాట మరుగున పడేశారు. అమెరికా వంటి దేశాలలో సివిల్, క్రిమినల్ కేసులు ఓ కాలపరిమితిలో పరిష్కారం అవుతాయట. చూద్దాం సుప్రీం చేసిన ఈ కొత్త సూచన ఎంత వరకు పాటిస్తారో. కేంద్ర ప్రభుత్వం కూడా సుప్రీం సూచనను సమర్థించాలి.

- ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### ట్రంప్ సుంకం ప్రపంచ మార్కెట్లకు ఊరట

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన కీలక నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో చర్చనీయాంశమైంది. 200కు పైగా ఆహార ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ప్రపంచ మార్కెట్లకు తాత్కాలిక ఉపశమనం కలిగించే చర్యగా భావిస్తున్నారు.సుంకాల తగ్గింపు వల్ల అమెరికాలోకి వచ్చే ఆహార ఉత్పత్తుల ధరలు తగ్గేఅవకాశం ఉంది. ఇదినేరుగా వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చడమే కాక, రీటైల్ రంగంలో పోటీని పెంచి, నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందుబాటులోకిరావడానికి మార్గం సుగమం చేస్తుంది. ముఖ్య ఆహార విభాగాల్లో ఈ మార్పు కనిపించనుంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### పదివేలతోనే గెలుపు

బీహార్ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం ఎన్నికల ముందు మహిళల అకౌంట్లో పదివేల రూపాయలు వేయడం వలన జరిగిందని చెప్పవచ్చు. ఈ రోజుల్లో ఓటర్లు ప్రత్యక్షంగా డబ్బులు ఇస్తేనే ఓట్లు వేస్తున్నారు. పార్టీమీద అభిమానం కాదు. కాంగ్రెస్ మీద ద్వేషం అంతకన్నా కూడా కాదు. కాంగ్రెస్ ఇప్పుడు డబ్బులు ఇచ్చే స్థితిలో లేదు. ఓట్ చోరీ జరిగిందని, ప్రతి ముఖ్యమైన సీసీటీ ఫుటేజులను ఎలక్షన్ కమిషన్ దాచేసిందని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రజాస్వామ్యంలో సామాన్యుడు ఓటు ప్రభుత్వాధినేతలను నిర్దేశిస్తుంది.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# దేశ రాజకీయాలకు బీహార్ ఎన్నికలు దిక్సూచి?

**కాంగ్రెసు ముఖ్యనాయకత్వం ఇంకా భావిలో కప్ప మాదిరే ఆలోచన చేస్తే కుదరదేమో! ఏదో ఒక రోజున అసలు సిసలైన నాయకత్వానికి ఆ పార్టీ పగ్గాలు ఇస్తేనే, మరొక ఎన్నికలలో అధికారం మీద ఆశలు పెట్టుకోటానికి అవకాశం లభిస్తుందా! కాదని, అర్బన్ నాయకత్వాన్ని వదలకుండా ఉంటే అంతే సంగతులు అని ప్రజలు అన్నా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. తెలంగాణ విషయంలో కాంగ్రెసు-రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని కొన్నాళ్లైనా బలహీనపర్చకుండా ఉంటేనే, పార్టీకి మనుగడ ఉంటుంది. అంతేకాని కాంగ్రెసులో కుమ్ములాటలు జన్మహక్కుగా భావిస్తే ఓటమి కూడా వారి జన్మహక్కు అవుతుంది. మనదేశ రాజకీయాలు వైవిధ్యభరితంగా ఉన్నా ఇంతవరకూ ప్రజలు ఇష్టమైన పార్టీలనే ఓట్ల ద్వారా పాలనకు అర్హుల్ని చేస్తున్నారు. ఆ విషయంలో మాత్రం ఏకత్వం ప్రతిబింబిస్తున్నది.**



రావులపాటి సీతారాంరావు

నిన్నటి బీహార్ అసెంబ్లీ ఎన్నికలను విశ్లేషిస్తే కొన్ని వాస్తవాలు గమనంలోకి తీసుకోక తప్పదు. సానుకూల విషయం ఏమిటంటే ఓటర్లు సుస్థిరంగా ఉండే ప్రభుత్వానికే పట్టం కట్టారు. కేంద్రంలో కానీ, రాష్ట్రాలలో కానీ ఏకపక్ష పాలన అంటే ఒకే పార్టీ అధికారంలోకి రావటం ఇప్పట్లో జరిగేపని కాదని తేలిపోయింది. కూటముల ప్రభుత్వాలు, రాష్ట్రాలలో కేంద్రంలో రాజ్యం ఏలక తప్పదని ఈ దేశ ఓటర్లు తీర్పు ఇచ్చారు. మినహాయింపులు ఇక్కడో, అక్కడో (తెలంగాణ అనుకున్నా సిపిఐ, ఎఐయంయం-ఓవైసీ పార్టీలు కాంగ్రెస్‌కు బై ఎలక్షన్‌లో మద్దతు పలికాయి) ఉన్నాయి కానీ కొట్టొచ్చేట్లు గమనించదగ్గ పరిణామాలు కానేకావు. మోడీ అప్రతిహతంగా ప్రధానమంత్రిగానే కాకుండా రాజకీయ నాయకుడిగా తన ప్రభావాన్ని అత్యంత ప్రతిభావంతంగా (దక్షిణాది రాష్ట్రాలలో కాదు) ఎన్నికలలో చూపిస్తున్నారు. అది సుస్థిర పాలనకు ఒక సానుకూల అంశంగా లెక్కలోకి తీసుకోవచ్చు. ఓటర్లు ప్రలోభాలకు లొంగినట్లు బయటకు కనపడ్డా, ఓటింగ్ విషయంలో మాత్రం తామునచ్చిన, మెచ్చిన పార్టీకో కూటమికో, గంపగుత్తుగా సహాయసహకారాలు అందిస్తున్నారు. ఇది ఒక సానుకూల పరిణామంగా ప్రజాస్వామ్యంలో ప్రజల అభీష్టాన్ని నిలబెట్టేదిగా చెప్పుకోవచ్చు. అయితే ఏకాభిప్రాయం దేశంలో పార్టీల మధ్య అనేక సమస్యల్లో కుదరక పోవచ్చు కానీ, ఇతర దేశాలతో మన దేశం కారణాంతరాల వల్ల సఖ్యత సాధించటంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పుడు ప్రతిపక్షాలు తమ వంతు సహాయ సహకారాలు అందించటం తప్పనిసరి. గత కాలంలో అలాంటి సఖ్యత రాజకీయ పార్టీలలో కనపడేది. ప్రస్తుతం ఆ ముఖ్యమైన అవగాహన కానరావటం లేదు. పైగా అధికారం అనేది తమ పార్టీకే ఎల్లకాలం ఉండాలనే ఆలోచన ప్రతిపార్టీలోనూ బలంగా కనపడుతున్నది. ఇతర దేశాల ప్రభుత్వాలు మన దేశాన్ని కించపరుస్తున్న సంఘటనల్లో కూడా అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు ఏకాభిప్రాయ దృక్పథం కనపర్చటం లేదు. ఇలాంటి దిగ్భ్రాంతికర పరిణామం ప్రజలకూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా మంచిదికాదు. అధికారంలోకి రావాలని ప్రతిపార్టీ కోరుకోవటంలో తప్పు లేదు కానీ, ఎల్లకాలమూ తమ పార్టీయే అధికారంలో ఉండాలి, అందుకోసం ఎంతకైనా తెగిస్తాం, దేశం నష్టపోయినా సరే అదే పద్ధతిని పాటిస్తాం అని అధికారంలో ఉన్న పార్టీలు అనుకుంటే ప్రజాస్వామ్యం మూణ్ణాళ్ల ముచ్చటే అవుతుంది. పాకిస్థాన్ దేశం పడుతున్న అవస్థలు చూస్తూనే ఉన్నాం. పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక లాంటివి పాలనను సాగించలేక, కుదురైన ప్రజాస్వామ్య పద్ధతులను అవలంబించలేక సతమతమవుతున్నాయి. మనదేశంలో ఏమాత్రం ఆ విధమైన దురదృష్ట మార్పులకు చోటిస్తే గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, పటేల్, ఆజాద్ లాంటి గొప్పనాయకులు స్వాతంత్ర సముపార్జన తర్వాత లౌకిక పాలనకు కన్న



కలలు కల్లలుగా మిగిలి పోయే ప్రమాదం ఉంది. అందుకే ఆ ప్రమాదం రాకముందే విజ్ఞతతో, హేతుబద్ధ ఆలోచనతో, విభిన్న దృక్పథాలు పార్టీలపరంగా ప్రతిబింబించినా, ప్రజాస్వామ్య పరధుల్లోనే, నియంతృత్వ పోకడలను అధిగమించి అన్నిపార్టీలు, ప్రజల సహకారంతో దేశాభివృద్ధికి సుస్థిరత్వానికి బాటలు వేసినప్పుడు భారత్ తన ప్రత్యేకతను అంతర్జాతీయంగాకోల్పోదు. అస్థిరతకు తావివ్వని పరిస్థితులను అధికారపార్టీ కల్పించక తప్పదు. ఒకటికి పదిసార్లు, అన్ని పార్టీలను ముఖ్యమైన విషయాలలో కలుపుకొని పోయేందుకు ప్రయత్నించక తప్పదు. మన రాజ్యాంగంలో 'సెక్యూలర్' అన్న పదం ప్రత్యేకంగా చేర్చటానికి మనసా వాచా ఆ సిద్ధాంతాన్ని మన ప్రజలూ, నాయకులూనమ్మినందువల్లనే, అన్ని ధర్మాలనూ, మతాలనూ సిద్ధాంతాలనూ, గౌరవిస్తూనే, ఏక త్రాటిపై దేశాన్ని నడిపించేందుకు మన రాజ్యాంగంలో ప్రత్యేకంగా కొన్ని నిర్దిష్టమైన మౌలిక సూత్రాలను చట్టాల లో, ప్రకరణలలో పొందుపర్చటం జరిగింది. తు.చ తప్ప కుండా ప్రజల కోసం ప్రజాస్వామ్య పద్ధతులు పరిఢవిల్లటానికి, వాటిని అమలుపర్చాల్సిన నైతిక బాధ్యత ప్రజా ప్రతి నిధులూ, పార్టీలపై ఉన్న విషయాల్ని ప్రక్కకు నెట్టేసి, మా యిష్టమొచ్చిన రీతిలో పాలన సాగిస్తాం అని అను కుంటే పొరుగు రాజ్యాల పరిస్థితే మనకు సంభవించవచ్చు. బీహార్ ఎన్నికలు, ఎంతవరకు కరెక్టో కాని, కుల ప్రాబల్యా నికి ఈసారి పెద్దపీట వేసినట్లులేదు. లాలూ ప్రసాద్ లాంటి వారు గణనీయంగా ఓట్లు సాధించినా, కుల పరంగా సీట్లు తెచ్చుకోవటంలో విఫలమయ్యారు. కాంగ్రెసు పార్టీ పెద్ద రికాన్నికాదని, ముఖ్యమంత్రి పదవి తమకే కావాలని పట్టు పట్టిన తేజస్వీ యాదవ్ చివరకు ప్రజల మెప్పును పొందలేక తోడబుట్టిన వారిని కూడా దూరం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణలో కానీ, ఆంధ్రప్రదేశ్‌లో కానీ, చివరకు బీహార్‌లో కూడా తోబుట్టువులు (ఆడపిల్లలు) విలపిస్తూతమ సొంత కుటుంబాన్ని కాదనే పరిస్థితి ఏర్పడిందంటే అధికార వ్యామోహం కుటుంబాలను ఎంతగా క్షుద్ర రాజకీయాలకు బలి చేస్తుందో ఈ ఉదాహరణలు చెప్పకనే చెబుతున్నాయి. పరిపాలనా దక్షత అవసరమని బీహార్,ఎ.పి ఎన్నికలు నిరూపిస్తున్నాయి. కాంగ్రెస్ ముఖ్యమైన పార్టీగా ఉన్న మహా ఘట్ బంధన్‌కూ, ఎన్.డిఏ కూటమికి నాయకత్వ విధానాన్ని నిర్ణయించుకోవటంలో స్పష్టత ఓటర్లు గమనించి ఓట్లు వేస్తున్నారు.ఏపిలో కూటమిలోని ప్రధాన నాయకుడు చంద్రబాబు నాయుడు అంటే బిజెపిలోని నాయకులలోని కొందరికి గిట్టకపోయినా ఆయనకే పగ్గాలు ఇవ్వక తప్పలేదు. ప్రజాభిప్రాయాన్ని ఆవిధంగా గౌరవించక తప్పలేదు. బీహార్ లోనూ నితీష్‌కుమార్ పరిపాలనాదక్షతను, బిజెపికి ఎన్నికలలోసీట్లు ఎక్కువ సాధించినా, కాదనలేని పరిస్థితి. సి.యం పదవి ఆయనకే కట్టబెట్టక తప్పలేదు.కాంగ్రెసు ముఖ్యనాయకత్వంఇంకా భావిలో కప్పమాదిరే ఆలోచనచేస్తే కుదరదేమో! ఏదో ఒక రోజున అసలు సిసలైన నాయకత్వానికి ఆ పార్టీ పగ్గాలు ఇస్తేనే, మరొక ఎన్నికలలో అధికారం మీద ఆశలు పెట్టుకోటానికి అవకాశం లభిస్తుందా! కాదని, అర్బన్ నాయకత్వాన్ని వదలకుండా ఉంటే అంతే సంగతులు అని ప్రజలు అన్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. తెలంగాణ విషయంలో కాంగ్రెసు- రేవంత్‌రెడ్డినాయ కత్వాన్ని కొన్నాళ్లైనా బలహీనపర్చకుండా ఉంటేనే, పార్టీకి మనుగడ ఉంటుంది. అంతేకాని కాంగ్రెసులో కుమ్ములాటలు జన్మహక్కుగాభావిస్తే ఓటమి కూడా వారి జన్మహక్కుఅవుతుంది. మన దేశ రాజకీయాలు వైవిధ్యభరితంగా ఉన్నా ఇంతవరకూ ప్రజలు ఇష్టమైన పార్టీలనే ఓట్ల ద్వారా పాలనకు అర్హుల్ని చేస్తున్నారు. ఆ విషయంలో మాత్రం ఏకత్వం ప్రతిబింబిస్తున్నది. •

# భవిష్యత్తుపై సోషల్ మీడియా ప్రభావం ఎంత!

తరిగోపుల నారాయణస్వామి

సామాజిక మాధ్యమాలు ఆధునిక ప్రపంచంలో మనిషి జీవితంలో అనివార్య భాగంగా మారిపోయాయి. ఒకే క్షణంలో ప్రపంచం నలుమూలల నుంచి సమాచారాన్ని అందించగల ఈ వేదికలు వ్యక్తుల ఆలోచనలను, అభిరుచులను, జీవనశైలిని ప్రభావితం చేస్తున్నాయి. ప్రతి సంఘటన, ప్రతి అభిప్రాయం, ప్రతి స్పందన ఇప్పుడు ప్రజల ముందుకు వేగంగా చేరే పరిస్థితి నెలకొంది.సామాజిక మాధ్యమాలు వినియోగదారులకు అభ్యాసం, అవగాహన, సమాచార వినిమయానికి విస్తృతమైన అవకాశాన్ని కల్పిస్తున్నాయి. విద్యార్థులకు పాఠ్య సమాచారాన్ని తెలుసుకునే అవకాశాలు పెరగడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు, కొత్త నైపుణ్యాలపై అవగాహన కూడా పొందే వీలుంది. ఈ వేదికలు సృజనాత్మకతను ప్రపంచానికి చాటుకునేందుకు మంచి సాధనమయ్యాయి. మన సమాజంలో సామాజిక చైతన్యాన్ని పెంచడంలో కూడా ఈ మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.వివిధ సమస్యలపై ప్రజల్లో చర్చలు, స్పందనలు, పరిష్కారాలపై ఆలోచనలు ఉద్భవించడం సామాజిక మాధ్యమాల కారణంగానే సాధ్యమైంది. ఎన్నో సేవా కార్యక్రమాలు, రక్తదాన పిలుపులు, విపత్తు సమయంలో సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయి. రోజువారీ వార్తలు, ప్రభుత్వ పథకాలు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన సమాచారాన్ని చాలా మంది మొబైల్‌లోనే తెలుసుకోవడం ఆలవాటైపోయింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా ఈ వేదికలు జ్ఞాన ద్వారాలను తెరిచి పెట్టాయి. ప్రపంచం చిన్నదై చేతిలోకి వచ్చేసిన సమాజం ఇది. అయితే ఈప్రయోజనాలతో పాటు అనేక అనర్థాలు కూడా పెరుగుతున్నాయి.అపోహలు,అసత్య ప్రచారాలు, వదంతులు సామాజిక మాధ్యమాల్లో వేగంగా వ్యాపించి సమాజంలో గందరగోళాన్నిసృష్టిస్తున్నాయి.నిజం, అబద్ధం మధ్య తేడా తెలియక చాలామంది తప్పుడు సమాచారాన్ని నమ్మేపరిస్థితి ఏర్పడుతోంది. అనవసర వాదోపవాదాలు, వ్యక్తిగత దూషణలు కూడా పెరుగుతూ మానవ సంబంధాల బలహీనతకు దారితీస్తున్నాయి. పిల్లలు, యువత చదువుపై దృష్టిని కోల్పోయి ఎక్కువ సమయం ఫోన్లలో గడపడం ఒక పెద్దసమస్యగా మారింది. మానసిక ఆరోగ్యం



పై కూడా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. గోప్యతకు సంబంధించిన సమస్యలు కూడా తీవ్రమవుతున్నాయి. వ్యక్తిగత వివరాలను అందరితో పంచుకోవడంవల్ల భద్రతా సమస్యలు తలెత్తే అవకాశాలు పెరుగుతున్నాయి. ఫోటోలు, వీడియోలు,వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. సమయ వృథా అనేది సామాజిక మాధ్యమాల వల్ల ఉద్భవిస్తున్న మరో పెద్దసమస్య. రోజులో కొద్దిసేపు మాత్రమే ఉపయోగించాలని అనుకున్నవారు గంటల తరబడి అర్థరహిత స్క్రోలింగ్‌లో మునిగిపోతున్నారు. ఇదివారి పనితీరుపై, వ్యక్తిగత జీవితంపై ప్రభావం చూపుతోంది. ఈ మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు తప్పనిసరి. ఎలాంటి సమాచారాన్ని చూసినా వెంటనే నమ్మకుండా ధృవీకరించుకునే అలవాటు పెంపొందించుకోవాలి. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదు. గోప్యతా నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు. పిల్లలు, యువత వినియోగాన్ని తల్లిదండ్రులు పర్యవేక్షించడం అత్యవసరం. చదువుకు, అభ్యాసానికి సహకరించే రీతిలో ఈ వేదికలను వినియోగించే అలవాటు పెంచాలి. సమయ పరిమితి పెట్టుకుని ఉపయోగించడం మంచిది. ప్రతికూల ప్రభావాలకు దూరంగా ఉండేలా అవగాహన పెంపొందించాలి. సరైన అవగాహనతో, సానుకూల దృష్టితో ఈ వేదికలను ఉపయోగించడం నేటి తరానికి అత్యంత అవసరం. సమాజానికి ఉపయోగపడే సమాచారం, సృజనాత్మక ఆలోచనలను పంచుకోవడం ద్వారా మనం ఈ మాధ్యమాలను సద్వినియోగం చేసుకో వచ్చు. ఈ వేదికలను ఉపయోగించే సమయంలో మన భావోద్వేగాలను, స్పందనలను నియంత్రించడం కూడా చాలా ముఖ్యం. కోపంతో, ఆవేశంతో, ఆలోచించకుండా ఇచ్చే స్పందనలు అనవసర సమస్యలకు దారితీస్తాయి. ప్రశాంతంగా, పరిశీలనతో వ్యవహరించడం మంచి అలవాటు. సామాజిక మాధ్యమాల్లో మన మాటలకు బాధ్యత ఉందనే విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. మనం పంచే ప్రతి సమాచారం మరెంతో మందిని ప్రభావితం చేయగలదు. కాబట్టి నిజాయితీ, నైతికత, సానుకూలతతో వ్యవహరించడం సమాజానికి మేలు చేస్తుంది. భవిష్యత్తులో సామాజిక మాధ్యమాలు మరింత ప్రభావం చూపే అవకాశం ఉంది. అందువల్ల వాటి వినియోగంలో విజ్ఞానంతో, సంయమనంతో ఉంటేనే ప్రయోజనాలను పొందగలుగుతాం. సరికొత్త ప్రపంచంలో సరికొత్త ఆలోచనలకు ఇవి వేదికలు కావాలి. •

# వన్యమృగ సంరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగన భట్ల

జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్ర స్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులులు మనగడను ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది. 1972 నవంబర్ 18వ తేదిన భారత జాతీయ జంతువుగా పెద్దపులిని స్వీకరించారు.ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణ కొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రీయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరుకు బరువు ఉంటుంది. సుమారు 5 మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటి మీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు. పెద్దపులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమతుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్ని రకాల జంతువులుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతోకూడిన దట్టమైన అడవి అయ్యి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. మన దేశంలో రాయల్ బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి (పాన్థెర టైగ్రిస్) ఫెలిడే కుటుంబానికి చెందినది. పాన్థెరా తరగతికి చెందిన నాలుగు పెద్ద పిల్లులలో ఇది ఒకటి. భారతదేశం ప్రపంచంలో కెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో ఎక్కువ శాతం భారత దేశంలోనేఉన్నాయి. పూర్వకాలంలో పులులు ఎక్కువగా వుండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరువైంది అనటంలో ఎటువంటి సందేహం లేదు. పులులను వేటాడటానికి, స్మగ్లింగ్ చేయటానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవిగా భావి



స్తున్నారు. పులిలో ఔషధగుణాలు వున్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు వున్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవు. పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయటం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మెడలో వేసుకోవటం రాచరికానికి హోదాగా భావించేవారు. మొఘల్ చక్రవర్తులలో అక్బర్‌కు పులుల వేట అంటే చాలా ఇష్టం. పులుల్ని వేటాడటం అనేది రాచరికపు హుందాతనానికి దర్పణంగా భావించేవారు. జానపద సాహిత్యంలో రాజకుమారుల వీరత్వాన్ని తెలపాలంటే, శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. రాజులు, జమీందారులు పూర్వం వేటను వినోదంగా భావించేవారు. గ్రామాల్లోకి వచ్చే పులులను వేటగాళ్లు కాపుకాసి మట్టుబెట్టేవారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవటం వలన, ఇలాంటి వేటల వలన కారణాలు ఏమైతేనేం నేడు పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులి మన జాతీయ జంతువు. పూర్వ పు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీదా, మిలటరీ చిహ్నాలుగానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయాదేశాల మస్కట్‌లుగా కూడా రూపొందిస్తునారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల, వేట గాళ్ల వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరంలో లెక్కల ప్రకారం 3200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్ద సైజుఅడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి యుంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమా రు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు. సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నో రకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలననే పులుల సంరక్షణ చాలా ఆవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి. భారత్, నేపాల్, టర్కి భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచ వ్యాప్తంగా పులులు లక్ష దాకా ఉండేవి. పులులు అధికంగా జీవిస్తున్న దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉన్నది. మన దేశంలో పలు 47అభయారణ్యాలు ఉన్నాయి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టింపైంది. 2006లో 1,411గా ఉన్న వీటి సంఖ్య, 2010లో 1,706గా ఉన్న పులుల సంఖ్య 2014 నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకు పైగా పెరిగింది. 2014లో అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో పులుల సంఖ్య 68కాగా, 2018 నాటికి ఏపీ,తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కుచేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నాయి. పెద్ద పులులు గతంలో దట్టమైన అరణ్యాల్లోనే ఉండేవి. మను షుల జాడ ఉంటే మకాం మార్చేవి. కొన్నాళ్లుగా పులుల సంతతి పెరుగుతోంది. అదే సమయంలో అటవీ విస్తీర్ణం తగ్గుతోంది. ఈ క్రమంలో ఆవాసం కోసం అటవీ శివారు ప్రాంతాలకు అంటే జనావాసాల సమీపానికి పులులు వచ్చేస్తున్నాయి.అడవుల పెంపకంపై దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. •

18-11Pg5.qxd:18-11Pg5.qxd 1/1/02 6:14 AM Page 1



# మళ్లీ నితీషే సీఎం

## 20న బీహార్ కొత్త ప్రభుత్వం ఏర్పాటు

## ఆర్జేడి శాసనసభా పక్షనేతగా తేజస్వి ఎన్నిక



**పాట్నా, నవంబరు 17:** బీహార్‌లో 20వ తేదీన కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ నేతృత్వంలోనే సర్కార్ ఏర్పాటు కాబోతున్నదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ సోమవారం ప్రకటించారు. మరోవైపు సిఎం నితీష్‌కుమార్ అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై ప్రస్తుత అసెంబ్లీని రద్దు చేయాలని కోరుతూ తీర్మానం ఆమోదించారు. అనంతరం సిఎం పదవికి రాజీనామా చేసి గవర్నర్ అరిఫ్ మొహమ్మద్ ఖాన్‌కు అందజేశారు. నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని నితీష్‌కుమార్‌ను గవర్నర్ కోరారు. ఇదిలా ఉండగా, ఎన్‌డిఎ భాగస్వామ్య పక్ష ఎమ్మెల్యేలతో మంగళవారం సిఎం నితీష్ సమావేశం కానున్నారు. ఈ భేటిలో ఎన్‌డిఎ శాసనసభాపక్ష నేతగా నితీష్‌కుమార్‌ను ఎన్నుకోనున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్ జైస్వాల్ తెలిపారు. ఇదిలా ఉండగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో హెచ్‌ఎఎం అధ్యక్షుడు జితిన్‌రామ్ మాంజీ సమావేశమై మంత్రివర్గ కూర్పుపై చర్చించారు. ఎన్‌డిఎ మరో భాగస్వామ్య పార్టీ ఆర్‌ఎల్‌డి చీఫ్, రాజ్యసభ సభ్యుడు ఉపేంద్ర కుష్వాహ కూడా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో భేటీ అయి, కేబినెట్ కూర్పుపై సమాలోచనలు జరిపారు. తేజస్వి యాదవ్ ఆర్‌జెడి శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన ఆర్‌జెడి ఎమ్మెల్యేల సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో 10శాతం సీట్లు(25) సాధించిన ఆర్‌జెడి ప్రతిపక్షంగా గుర్తింపు దక్కనుంది. బీహార్ అసెంబ్లీ కొలువుదీరిన తర్వాత ప్రతిపక్ష నేతగా ఆర్‌జెడి అగ్రనేత తేజస్వి యాదవ్‌ను గుర్తింపుపొందనున్నారు. రాఘోపూర్ స్థానంలో తేజస్వి యాదవ్ 14,532 ఓట్లతో బిజెపి అభ్యర్థి సతీష్ కుమార్‌పై విజయం సాధించిన విషయం తెలిసిందే.

### ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమే..

# దుశ్చర్యలకు దిగితే సిన్మా చూపిస్తాం

### పాకిస్థాన్‌కు ఆర్మీచీఫ్ తీవ్రస్థాయి హెచ్చరికలు



**న్యూఢిల్లీ, నవంబరు 17:** దాయాది పాకిస్థాన్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ ఏడాది మేలో నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల ట్రైలర్ మాత్రమేనని అన్నారు. దాయాది ఏదైనా దుశ్చర్యలకు పాల్పడితే గట్టి గుణపాఠం చెప్పేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఆయన తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఉపేంద్ర ద్వివేది ఈ సందర్భంగా మాట్లాడారు. 'ఆపరేషన్ సిందూర్ 88 గంటల్లో ముగిసిన ట్రైలర్ మాత్రమే. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులకైనా మేం సిద్ధంగా ఉన్నాం. పాక్ అవకాశం ఇస్తే పొరుగుదేశంతో బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలో దాయాదికి మేము నేర్పిస్తాము' అని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ ప్రజల శ్రేయస్సు, పురోగతిపై దృష్టి పెడుతుందని జనరల్ ద్వివేది తెలిపారు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తుందన్నారు. ఉగ్రవాదులకు మద్దతిచ్చే దేశాలతో చర్చలు ఉండవని తేల్చి చెప్పారు. ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తూ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని దాయాది పాక్‌కు జనరల్ ఉపేంద్ర ద్వివేది గట్టిగా హెచ్చరించారు.

# ఇడి విచారణకు మళ్లీ అనిల్ అంబానీ గైర్హాజరు



**న్యూఢిల్లీ, నవంబరు 17:** రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీ మరోసారి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) విచారణకు గైర్హాజరయ్యారు. ఫెమా కేసులో ఇడి ముందు ఈ నెల 14న విచారణకు రావాల్సి ఉండగా.. ఆయన హాజరు కాలేదు. విడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతునని ఇడిని అభ్యర్థించారు. ఆయన విజ్ఞప్తిని తిరస్కరించిన ఇడి.. సోమవారం (17)న విచారణకు హాజరుకావాలంటూ రెండోసారి సమన్లు జారీ చేసింది. సోమవారం సైతం అనిల్ అంబానీ విచారణకు దూరంగా ఉన్నారు. చెప్పిన తేదీకి విడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతానని ఇడికి మరోసారి తెలియజేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అనిల్ అంబానీకి మరోసారి సమన్లు జారీ చేస్తారా? లేదా? అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. బ్యాంకులను మోసం చేసిన మనీ లాండరింగ్ కేసులో అనిల్ అంబానీకి ఇడి సమన్లు జారీ చేసింది. ఆగస్టులో కూడా ఇదే కేసులో అనిల్‌ను సుమారు 10 గంటలపాటు ఇడి ప్రశ్నించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) నుంచి రూ. 2,929 కోట్ల రుణం తీసుకున్న రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఆర్‌కామ్), మనీ లాండరింగ్‌కు పాల్పడిందనేది ఆరోపణ. ఆగస్టు 21న కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఇడి విచారణ కొనసాగుతోంది, ఈ కేసులో సిబిఐ ఇప్పటికే ముంబయిలోని అంబానీ ఇంటితోపాటు పలు చోట్ల సోదాలు నిర్వహించింది.

## ఓటర్ జాబితాల సవరణను స్వాగతించిన అసోం సిఎం

**గువాహతి, నవంబరు 17:** అసోం రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఆదేశించింది. తుది ఓటర్ల జాబితాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 10న ప్రచురిస్తామని వెల్లడించింది. ఈ ప్రత్యేక సవరణ జనవరి ఒకటి వరకు చేపట్టాలని అసోం ప్రధాన ఎన్నికల అధికారులకు ఈసీ సూచించింది. అసోం సిఎం హిమంత బిశ్వ శర్మ రాష్ట్రంలో ప్రత్యేక సవరణ నిర్వహించాలన్న ఈసీ నిర్ణయాన్ని స్వాగతించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. జనవరి ఒకటి వరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ నిర్వహించాలన్న ఈసీ నిర్ణయాన్ని అసోం ప్రభుత్వం స్వాగతిస్తోందన్నారు. ఇది అర్హత ఉన్న పౌరులందరికీ స్పష్టమైన, అప్‌డేట్ చేసిన ఖచ్చితమైన ఓటరు జాబితాను సిద్ధం చేయడంలో సహాయపడుతుందన్నారు. ఈ సవరణ పారదర్శకంగా, సకాలంలో పూర్తయ్యేలా ఎన్నికల సంఘానికి ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. వచ్చే ఏడాది అసోం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇదిలా ఉండగా అక్టోబర్‌లో కేంద్ర ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రెండోదశ 'సర్' కోసం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, తుది ఓటర్ల జాబితా ఫిబ్రవరి 7న ప్రచురించనున్నారు.



## ఆత్మాహుతి బాంబర్ సహచరుడి విచారణ

# శ్రీనగర్‌లో పొలిటికల్ సైన్స్ గ్రాడ్యుయేట్ డ్యానిష్ అరెస్టు

**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడుపై జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. కశ్మీరీ ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ నబీ సహ కుట్రదారుడు అమీర్ రషీద్ అలీ కీలక విషయాలు వెల్లడించాడు. అంతేకాకుండా డాక్టర్ ఆదిల్ రాథర్, డాక్టర్ ముజఫర్ గనైతో సహా ఇతర నిందితుల విచారణ ఆధారంగా శ్రీనగర్ పోలీసులు పొలిటికల్ సైన్స్ గ్రాడ్యుయేట్ డానిష్‌ను అరెస్ట్ చేశారు. డాక్టర్ ఉమర్ పేలుడు పదార్థాలు ఉన్న వాహనాన్ని ఢిల్లీలోని రద్దీగా ఉండే ప్రదేశంలో, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో వదిలిపెట్టి వెళ్లాలని కుట్ర పన్నినట్లుగా అధికారులు తెలిపారు. ఆత్మాహుతి బాంబర్ కోసం అన్వేషన జైష్ ఏ మహ్మద్‌తో ముడిపడి ఉన్న అంతర్రాష్ట్ర ఉగ్రవాద నెట్‌వర్క్‌పై దర్యాప్తులో ప్రమాదకరమైన కొత్త కోణం వెలుగులోకి వచ్చినట్లయ్యింది. డానిష్ విచారణ ఆధారంగా 2021లో టర్కీకి వెళ్లిన డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ ఘనీ వైట్‌కాలర్ టెర్రరిస్ట్ మాడ్యూల్ సభ్యుడు డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ ఘనీతో కలిసి డాక్టర్ ఉమర్ తీవ్రవాదం వైపు వెళ్లాడని అక్కడ జైష్ ఏ మహ్మద్ భూగర్భ గ్రౌండ్ కార్యకర్తను కలిశాడు. ఈ అనుమానితుల ప్రొఫైల్ 20 సంవత్సరాల కిందట నియంమించబడిన ఉగ్రవాదుల ప్రొఫైల్ నుంచి భిన్నంగా ఉంది. 2000వ సంవత్సరం నుంచి 2020 వరకు ఉగ్రవాద సంస్థలు ఇప్పటికే ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్న యువతపై దృష్టి సారించాయి. జైళ్లలో పెద్ద సంఖ్యలో యువత పెద్ద సంఖ్యలో యువత తీవ్రవాదానికి గురయ్యారు. ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు దాడిలో డాక్టర్ ఒమర్ నబీ 30 నుంచి 40 కిలోగ్రాముల పేలుడు పదార్థాలను ఉపయోగించారు. ఇప్పటివరకు జరిగిన దర్యాప్తులో పేలుడులో అమ్మోనియం నైట్రేట్ ఉపయోగించినట్లు నిర్ధారించారు. పేలుడును మరింత శక్తివంతం చేయడానికి అమ్మోనియం నైట్రేట్‌తో పాటు ఇతర పేలుడు పదార్థాలను ఉపయోగించారని అనుమానిస్తున్నారు. అమ్మోనియం నైట్రేట్‌తో ఏ రసాయనాలను ఉపయోగించారో తెలుసుకోవడానికి దర్యాప్తు కొనసాగుతోంది. కారు వెనుక భాగంలో పేలుడు పదార్థాలు నిల్వ చేసినట్లు అనుమానిస్తున్నారు. డాక్టర్ ఒమర్ నబీ కారు హుడ్‌కు డిటోనేటర్‌ను అమర్చి, కారు వెనుక భాగంలో నిల్వ చేసిన పేలుడు పదార్థాలను పేల్చడానికి దాన్ని ఉపయోగించారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. రెండు రోజుల కిందట పార్కింగ్ స్థలంలో 3.29 గంటల పాటు ఉమర్ బస చేసిన సమయంలో పేలుడు పదార్థాలను తయారు చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఒంటరిగా పేలుడు పదార్థాలను తయారు చేశాడా మరెవరైనా సహాయం అందించారాఅన్న విషయం తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందు కోసం దర్యాప్తు సంస్థలు మొత్తం ప్రాంతం నుంచి డంప్ డేటాను సేకరించాయి. దర్యాప్తు సంస్థలు సంఘటన స్థలం నుంచి 40కిపైగా నమూనాలను సేకరించాయి. డిటోనేటర్ హుడ్ కింద ఉన్న బ్యాటరీకి అనుసంధానించినట్లుగా అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలం నుంచి పలు సన్నని వైర్లను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ ఎన్‌సీఆర్, హర్యానాలోని దాదాపు 5వేల సీసీటీవీ కెమెరాల సహాయంతో దర్యాప్తులు పేలుడు తర్వాత దాదాపు 500 నుంచి 600 మీటర్ల వ్యాసార్థంలో ఐ20 కారు ముక్కలను స్వాధీనం చేసుకున్నాయి. ఏ రకమైన పేలుడు పదార్థం కారును చిన్న ముక్కలుగా విరిచిందో తెలుసుకోవడానికి వారి ఫోరెన్సిక్ దర్యాప్తు జరుగుతోంది. ఢిల్లీ, హర్యానా, జమ్మూ కశ్మీర్, యూపీలోని వివిధ ప్రాంతాలలో దర్యాప్తు బృందాలు నిరంతరం దాడులు జరుపుతున్నాయి. ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడులో మరణించిన ఆటో డ్రైవర్ బిలాల్ అహ్మద్ పోస్టుమార్టం ఇంకా పెండింగ్‌లోనే ఉంది. జమ్మూ కశ్మీర్‌లోని గందర్బాల్‌లో నివసించే బిలాల్ కుటుంబం ఎస్‌ఎస్‌పీ ద్వారా ఢిల్లీ పోలీసులను సంప్రదించి ఢిల్లీకి వస్తామని చెప్పింది. ఈరిక్షా డ్రైవర్ అయిన బిలాల్ వస్తువులను వదిలి ఎర్రకోటకు తిరిగి వస్తుండగా పేలుడులో గాయపడ్డాడు. చికిత్స పొందుతూ గురువారం మరణించాడు. అదే సమయంలో ఆత్మాహుతి బాంబర్ దాడి చేసిన డాక్టర్ ఒమర్ నబీ మృతదేహంలోని పలు ముక్కలు మార్చురీకి తరలించారు.

మృతదేహాన్ని డీఎన్‌ఏ ద్వారా గుర్తించారు. భద్రతా బలగాలు అతని కుటుంబాన్ని ప్రశ్నిస్తున్నాయి.

> **పేలుడులో ఆటోడ్రైవర్ బిలాల్ మృతి, మృతదేహంకోసం ఇప్పటికీ రాని కుటుంబీకులు**
>
> **ఆత్మాహుతిబాంబర్ చేయిని భద్రపరిచిన అధికారులు**

# పశ్చిమబెంగాల్ రాజ్‌భవన్‌లో తనిఖీలు



> **ఆయుధాలు, మందుగుండు సామగ్రి నిల్వ చేశారంటూ గవర్నర్‌పై టిఎంసి ఎంపి కల్యాణ్ ఆరోపణలు!**

**కోల్‌కతా, నవంబర్ 17:** పశ్చిమ బెంగాల్ రాజ్‌భవన్ ప్రాంగణంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని నిలువ చేశారంటూ టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ చేసిన ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. వీటిని తీవ్రంగా పరిగణించిన గవర్నర్ సివి ఆనంద్‌బోస్ సోమవారం రాజ్‌భవన్‌లో భద్రతా సిబ్బందితో తనిఖీలు చేయించారు. 'ఆయుధాలు, మందుగుండు సామగ్రిని నిలువ చేశారా? అని గుర్తించేందుకు కోల్‌కతా పోలీసులు, కేంద్ర బలగాలు, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కూడిన బృందానికి గవర్నర్ బోస్ నేతృత్వం వహించారు. అని ఓ అధికారి తెలిపారు. ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కొనసాగుతోంది. ఎన్నికల ప్రక్రియను ప్రక్షాళన చేసేందుకు ఎస్‌ఐఆర్ ఎంతో అవసరమని శనివారం గవర్నర్ వ్యాఖ్యానించారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే గవర్నర్, రాజ్‌భవన్‌ను టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ లక్ష్యంగా చేసుకున్నారు. రాజ్‌భవన్ లోపల బిజెపి నేరస్థులకు గవర్నర్ ఆశ్రయం కల్పించారు. వారికి బాంబులు, తుపాకులు సమ కూర్చారు అని తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో గవర్నర్ ఉత్తర బెంగాల్‌లో తన పర్యటనను కుదించుకుని రాజ్‌భవన్‌కు తిరిగి వచ్చారు. ఈ క్రమంలోనే తని ఖీలకు నేతృత్వం వహించారు. సోదాల కోసం రాజ్‌భవన్ ప్రాంగణాన్ని ఖాళీ చేయించారు. పోలీస్ అవుట్‌పోస్ట్ వద్ద కూడా సిబ్బందిని మోహరించారు. వివిధ విభాగాల అధికారులు కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గవర్నర్ వెంట జర్నలిస్టులతో పాటు ప్రముఖులు ఉన్నారు. ఇదంతా ప్రత్యక్ష ప్రసారం చేయించారు అని సంబంధిత అధికారి తెలిపారు. బెనర్జీ ఆరోపణలపై చట్టపరమైన అభిప్రాయం కోరినట్లు గవర్నర్ బోస్ ఇప్పటికే తెలిపారు. మరోవైపు ఈ వ్యవహారంపై కోర్టులో పోరాటానికి సిద్ధంగా ఉన్నానని, తనను బెదిరిం చలేరని ఎంపి కల్యాణ్ బెనర్జీ స్పష్టం చేశారు.

# ఉగ్రవాద గ్రూపులకు మద్దతు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు

### పాక్‌ను హెచ్చరించిన భారత్ సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ, నవంబర్ 17:** పాకిస్థాన్‌కు భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది తీవ్ర హెచ్చరికలు చేశారు. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో వ్యవహరించే విషయంలో భారత ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్న ఉగ్రవాద గ్రూపులకు మద్దతును కొనసాగిస్తే పాక్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉగ్రవాద ముఠాలను ఎగదోయడం మానుకోకుంటే ఆ దేశ అస్థిత్వమే ప్రమాదంలో పడుతుందన్నారు. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ ప్రజల పురోగతి, శ్రేయస్సుపై దృష్టి పెడుతుందని, తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే, దీటుగా స్పందిస్తుందని జనరల్ ద్వివేది అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌లో ఉగ్రవాద స్థావరాల ఉనికి గురించి ప్రపంచానికి ఆధారాలు అందించామన్నారు. చర్చలు, ఉగ్రవాదం ఎన్నటికీ కలిసి సాగవని రక్తం, నీరు కలిసి ప్రవహించబోవని పాక్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. ప్రస్తుతం బ్లాక్‌మెయిల్ భయపడే స్థితిలో భారత్ లేదని శత్రువులను ఎదుర్కోవడానికి దేశంలోని నేతలంతా ఒక్కతాటిపై పని చేస్తున్నారన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో పరిస్థితి మెరుగుపడిందన్నారు. ఇంతకు ముందుతో పోల్చితే దేశమైన చైనాతో భారత్ సంబంధాలు బలపడుతున్నాయన్నారు.

## ఢిల్లీపేలుళ్లకు నేపాల్‌నుంచి సెకండ్‌హ్యాండ్‌ఫోన్ల కొనుగోలు

### ఏడు ఫోన్లు, 18 సిమ్‌కార్డులు వినియోగం

**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఢిల్లీ పేలుళ్ల కుట్రదారులు సెకెండ్ హ్యాండ్ ఫోన్లను ఉపయోగించినట్లు తేలింది. కుట్రదారులు పొరుగుదేశం నేపాల్‌లో ఏడు సెకెండ్ హ్యాండ్ ఫోన్లను కొనుగోలు చేసి దాదాపు 17 సిమ్ కార్డులను ఉపయోగించినట్లు తేలింది. అందులో ఆరు సిమ్ కార్డులను ఉత్తరప్రదేశ్ కాన్పూర్‌లోని బెకాన్‌గంజ్ అడ్రెస్‌తో తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. సంబంధితకు సిమ్ కార్డుకు ఇచ్చిన ఆధారాల ఆధారంగా భద్రతా అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు. వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌లో పలువురు వైద్యులను అదుపులోకి తీసుకున్నారు.

# కాంగో రాగి గనుల్లో కుప్పకూలిన వంతెన

## 32 మంది మృతి, మరికొందరికి గాయాలు

**కిన్షాసా(కాంగో), నవంబరు 17:** ఆఫ్రికా దేశం కాంగోలో ఘోర ప్రమాదం జరిగింది. రాగి గనిలో వంతెన కుప్పకూలింది. దీంతో 32 మంది మృతి చెందారు. కాంగోలోని లువాలాబా ప్రావిన్స్‌లోని కలాండో సైట్‌లో రాగి గని ఉంది. ఈ మైనింగ్ సైట్‌లో వందలమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఈ క్రమంలో మైనింగ్ వద్ద కాల్పుల శబ్దం వినిపించడంతో ఇరుకైన వంతెనపై కార్మికులు ఒక్కసారిగా పరుగులు తీశారు. దీంతో అది కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదం ఇప్పటివరకు సుమారు 32 మంది చనిపోయారని మైనింగ్ ఏజెన్సీ తెలిపింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. కాంగోలో ఈ ఏడాది జరిగిన అతిపెద్ద మైనింగ్ ప్రమాదాల్లో ఒకటిగా నిలిచింది. 49 మంది మరణించారని, మరో 20 మంది దవాఖానాలో చికిత్స పొందుతున్నారని, వారి పరిస్థితి విషమంగా ఉందని రాయిటర్స్ వర్గాలు పేర్కొన్నాయి. కాంగోలో మైనింగ్ గని ముఖ్యమైన జీవనాధారం.

దాదాపు 15 లక్షల నుంచి 20 లక్షల మంది ఈ గని ద్వారా ఉపాధి పొందుతున్నారు. పరోక్షంగా లక్షలాది దీని మీద ఆధారపడి బతుకుతున్నారు. అయితే కనీస భద్రతా చర్యలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ ప్రమాదానికి సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది

# సంక్షిప్తంగా..

## పాక్‌లోఉవ్వెత్తున నిరసనలు



**ఇస్లామాబాద్, నవంబరు 17:** పాకిస్థాన్‌లో ఇటీవల ఆమోదం పొందిన 27వ రాజ్యాంగ సవరణ తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపుతోంది. ఈ సవరణకు వ్యతిరేకంగా సింధ్ ప్రావిన్స్‌లో నిరసనలు వెల్లువెత్తాయి. పాకిస్థాన్ అవామీ తెహ్రీక్ (పీఏటీ), దాని మహిళా విభాగం సింధియానీ తెహ్రీక్ (ఎస్టీ) ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. కార్పొరేట్ ఫార్మింగ్, సింధు నదిపై కొత్త కాలువలు, సింధ్ వనరుల దోపిడీని నిరసిస్తూ కార్యకర్తలు వీధుల్లోకి వచ్చి తమ గళం వినిపిస్తున్నారు. జైల్ రోడ్ నుంచి స్థానిక ప్రెస్ క్లబ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏటీ అధ్యక్షుడు వసంద్ థారీ మాట్లాడుతూ, 27వ సవరణ ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని అభివర్ణించారు. ఈ సవరణ ద్వారా పాలకులు రాజ్యాంగాన్ని వక్రీకరించి, ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.

## భార్య లగేజీలో బాంబు ఉందని భర్త బెదిరింపులు




**డల్లాస్, నవంబరు 17:** అమెరికాలో ఓ ప్రయాణికుడు సృష్టించిన కలకలంతో యునైటెడ్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. డాలస్ నుంచి షికాగో వెళ్తున్న విమానంలో తన భార్య లగేజీలో బాంబు ఉందని ఓ వ్యక్తి సిబ్బందికి చెప్పడంతో తీవ్ర గందరగోళం నెలకొంది. అప్రమత్తమైన పైలట్, విమానాన్ని వెంటనే దారి మళ్లించారు. ప్రయాణికుడి హెచ్చరికతో విమానాన్ని మిస్సౌరీలోని సెయింట్ లూయిస్ లాంబెర్ట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం 8:40 గంటల సమయంలో సురక్షితంగా దించేశారు. సమాచారం అందుకున్న వెంటనే ఎమర్జెన్సీ సిబ్బంది, బాంబ్ స్క్వాడ్ బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ప్రయాణికులందరినీ కిందకు దించి, లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

## ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై వెనక్కి తగ్గిన ట్రంప్



**వాషింగ్టన్, నవంబరు 17:** అమెరికాను కుదిపేసిన సెక్స్ కుంభకోణం ఎప్‌స్టీన్ ఫైల్స్‌కు సంబంధించిన విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యూ టర్న్ తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన ఫైల్స్‌ను బహిర్గతం చేసే బిల్లుకు మద్దతు ఇవ్వాలని హౌస్ రిపబ్లికన్లను కోరారు. దీన్ని ఇంతకుముందు వ్యతిరేకించిన ఆయన.. ఇప్పుడు నిర్ణయాన్ని మార్చుకోవడం అమెరికాలో సంచలనంగా మారింది. 'దాయడానికి ఏమీ లేదు' అని ట్రంప్ ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. రిపబ్లికన్ పార్టీ విజయాల నుంచి దృష్టి మరల్చడానికే 'రాడికల్ లెఫ్ట్ డెమోక్రాట్'లు సృష్టించిన తప్పుడు ప్రచారం అని ఎప్‌స్టీన్ ఫైల్స్ కేసును ఉద్దేశించి అన్నారు. రిపబ్లికన్లు మళ్లీ అమెరికా ప్రయోజనాలపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు.

## వ్యవస్థీకృత లోపాలవల్లే ఎగుమతుల సంక్షోభం

**కరాచి, నవంబరు 17:** పాకిస్థాన్ ఎదుర్కొంటున్న ఎగుమతుల సంక్షోభం తాత్కాలిక సమస్య కాదని, దశాబ్దాలుగా పేరుకుపోయిన లోతైన వ్యవస్థాగత లోపాల ఫలితమని ప్రపంచ బ్యాంకు తీవ్రంగా హెచ్చరించింది. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలంటే తక్షణ సంస్కరణలు చేపట్టాలని సూచించింది. ప్రపంచ బ్యాంకు తన తాజా నివేదికలో పాకిస్థాన్ బలహీనమైన ఎగుమతులకు గల కారణాలను విశ్లేషించింది. అస్థిరమైన విధానాలు, వక్రీకరించిన మార్కెట్లు, సంస్కరణలను అమలు చేయడంలో నిరంతర వైఫల్యమే ప్రస్తుత దుస్థితికి కారణమని స్పష్టం చేసింది. 1990లలో పాక్ జీడీపీలో ఎగుమతుల వాటా 16 శాతంగా ఉండగా, 2024 నాటికి అది కేవలం 10 శాతానికి పడిపోయిందని నివేదిక పేర్కొంది. ఇదే సమయంలో భారత్, బంగ్లాదేశ్, వియత్నాం వంటి దేశాలు ఎగుమతుల్లో గణనీయమైన వృద్ధిని సాధించాయని గుర్తుచేసింది.

# సిఎంతోపాటు ప్రముఖ నటుల నివాసాలకు మళ్లీ బాంబు బెదిరింపులు



**చెన్నై,నవంబరు 17:** తమిళనాడులో ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని ఆకతాయిలు మరోసారి రెచ్చిపోయారు. సీఎం ఎంకే స్టాలిన్‌తో పాటు ప్రముఖ నటులు అజిత్ కుమార్, అరవింద్ స్వామి, ఖుష్బూ నివాసాల్లో బాంబులు పెట్టినట్లు ఆదివారం రాత్రి ఈమెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. ఈ హెచ్చరిక ఈ మెయిల్ డీజీపీ కార్యాలయానికి కూడా రావడంతో పోలీసులు తక్షణమే అప్రమత్తమయ్యారు. ఈమెయిల్ సమాచారం అందిన వెంటనే, బాంబు నిర్వీర్యక దళాలు రంగంలోకి దిగాయి. సీఎం స్టాలిన్, ముగ్గురు నటుల నివాసాలకు ఏకకాలంలో చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. గంటలపాటు సాగిన సోదాల్లో ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అదంతా ఉత్తిదేనని తేలింది. దీంతో అధికారులు, కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. నటుడు అజిత్ కుమార్‌కు బాంబు బెదిరింపు రావడం వారం రోజుల్లో ఇది రెండోసారి కావడం గమనార్హం. గత వారం కూడా చెన్నైలోని ఇంజంబాక్కంలో ఉన్న ఆయన నివాసానికి గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు కాల్ వచ్చింది. ఇటీవల కాలంలో చెన్నైలో ఇలాంటి బెదిరింపులు ఎక్కువయ్యాయి. కొద్ది రోజుల క్రితం నటుడు అరుణ్ విజయ్ ఇంట్లో, సంగీత దర్శకుడు ఇళయరాజా స్టూడియోలో బాంబులు పెట్టామని ఇలాగే బెదిరింపులు రాగా, అవి కూడా ఆకతాయిల పనేనని తేలింది. వరుస ఘటనలపై పోలీసులు సీరియస్‌గా దృష్టి సారించారు. బెదిరింపు ఈమెయిల్స్ పంపిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నారు. తమిళనాడులోని పలువురు ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాలకు గత కొన్నిరోజులుగా వరుస బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్, ప్రముఖ నటులు త్రిష, నయనతార, ప్రభు, రజినీకాంత్, ధనుష్, ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా స్టూడియోస్, బీజేపీ ప్రధాన కార్యాలయానికి, డీజీపీ ఆఫీసుకి, రాజ్‌భవన్, చెన్నైలోని అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, థాయిలాండ్, శ్రీలంక, సింగపూర్ కార్యాలయాలకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఈ మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. చెన్నైలోని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ నివాసానికి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. అయితే, అవన్నీ నకిలీ బెదిరింపులు.

18-11P g6exHMNWJQE.qxd:18-11P g6exHMNWJQE.qxd 1/1/02 6:15 AM Page 1





## భీమవరంలో హిందూ వనవిహార్

**ఇటువంటి కార్యక్రమాలు ఆధ్యాత్మికతను పెంచుతాయి**

**కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**

భీమవరం, నవంబర్ 17 ప్రభాతవార్త: భీమవరం పట్టణంలోని ప్రకృతి ఆశ్రమం తోటలో ఆదివారం హిందూ వన విహార్ కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ఘనంగా జరిగింది. కార్తీక మాసం పవిత్రతను, హిందూ ధార్మిక జీవన మౌలిక సిద్ధాంతాలను భవిష్యత్ తరాలకు అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కన్వీనర్ మంతెన రామచంద్రరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కార్తీక మాసంలో కుల ప్రాంతాలకు అతీతంగా, హిందూ ధర్మానికి చెందిన జీవన మౌలిక సిద్ధాంతాలను, వన భోజనాల విశిష్టతను భవిష్యత్ తరాలకు అందించాలనే పవిత్ర సంకల్పంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని కొనియాడారు. సమాజంలో సౌభాగ్యాన్ని, సమిష్టి సంస్కృతిని పెంపొందించడానికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. తాడేపల్లి శివ కేశవ పీఠం వ్యవస్థాపకులు మాతా శివానంద సరస్వతి తమ అనుగ్రహ భాషణం ద్వారా హిందూ ధర్మ విశిష్టతను తెలియజేశారు. ఆర్.ఎస్.ఎస్. ఆంధ్ర ప్రాంత ప్రచారక్ విజయదిత్య ప్రధాన వక్తగా పాల్గొని హిందూ కుటుంబ వ్యవస్థ యొక్క విలువను, పరస్పర సహాయ సహకారాల ఆవశ్యకతను వివరించారు. హిందూ కులాలుగా విడిపోకుండా ఐక్యతగా ఒకే కుటుంబంగా కలిసిమెలిసి ఉండాలని అన్నారు. అంతకుముందు ఈ వన విహార్ కార్యక్రమంలో కార్తీక దామోదర పూజా కార్యక్రమంతోపాటు హిందూ సంస్కృతి సంప్రదాయాలను తెలిపే విధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ, తోట గంగరాజు, సీనియర్ నాయకులు సుభాష్ రాజుతో పాటు పార్టీలు, కులాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొని వనభోజనాలను స్వీకరించారు.



## శ్రీకాళహస్తీశ్వరాలయానికి పోటెత్తిన భక్తజనం

శ్రీకాళహస్తి, నవంబరు 17 ప్రభాతవార్త: కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్త జనం పోటెత్తారు. ఆలయం భక్తులతో కిటకిట లాడింది. వరుస సెలవులతో భక్తుల తాకిడి పెరుగుతుంది. ఎటు చూసినా భక్త జనమే అన్నట్లు మారింది. సన్నిధివీధి అంతా జనమయంగా మారింది. ఓ వైపు కాలినడకన వచ్చే భక్తులు మరో వైపు వాహనాల రద్దీతో కిటకిట లాడింది. సోమవారం సుమారు 40వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం. రాహుకేతుదోష నివారణ పూజలు ఆరువేలకు పైగా జరిగాయి. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలకు భక్తులు కదలి వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

### 19న స్వర్ణమ్మ హారతులకు ఏర్పాట్లు

శ్రీకాళహస్తి, నవంబరు 17 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో ఈ నెల 19న స్వర్ణమ్మ హారతులకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వివరిస్తూ ఇదో చారిత్రాత్మక సంఘటన, ఈ ఏడాది స్వర్ణముఖి నదిలో నిండుగా నీళ్ళున్నాయని, కట్టుదిట్టమైన ఏర్పాట్లుకు ఆదేశించామన్నారు. అయితే తుపాను హెచ్చరిక కొంత ఆందోళన కల్గిస్తుందన్నారు. కానీ చుట్టుపక్కల గ్రామాల నుంచి, పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి మహిళా భక్తులు విశేషంగా హాజరయ్యే కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లుకు ఆదేశించామన్నారు.

### స్వర్ణమ్మకు పుష్కరాలే...

సాధారణంగా నదులకు 12 సంవత్సరాలకొకమారు పుష్కరాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే జీవనది స్వర్ణముఖి నదికి ప్రతి ఏడాది పుష్కరాలే అన్నట్లు నిర్వహించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసారని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వివరించారు. వేలాది మంది తరలి వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా హారతులివ్వటానికి తిలకించటానికి అవకాశం కల్పిస్తామని చెప్పారు. కార్తీక మాసంలో నదిలో దీపం వెలిగించాలన్న మహిళల మనోభావాలకు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు.

## డిసెంబర్ 31 వరకు ఇస్రో బెలూన్ ప్రయోగాలు

సచివాలయం, నవంబరు 17 ప్రభాతవార్త: టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, అణుశక్తి శాఖ మరియు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 31 వరకు శాస్త్రీయ బెలూన్ ప్రయోగాలు నిర్వహిస్తున్నామని హైదరాబాద్ టిఐఎఫ్ఆర్ సైంటిస్ట్ డాక్టర్ టి.వెంకటేశ్వరరావు తెలిపారు. శాస్త్రీయ బెలూన్ ప్రయోగాలు పూర్తయిన అనంతరం పరికరాలు బెలూన్ నుండి విడిపోయి రంగుల ప్యారాషూట్లతో నెమ్మదగా భూమి పైకి వస్తాయన్నారు. గాలుల దిశను బట్టి ఇవి హైదరాబాద్ నుండి 200 నుంచి 350కిమీ దూర ప్రాంతాల్లో పడే అవకాశం ఉందన్నారు. విశాఖపట్నం, హైదరాబాద్, షోలాపూర్ ప్రాంతాల్లో దీని పరిధి వ్యాపించే అవకాశం ఉందన్నారు. పాలిథిన్ పదార్థంతో తయారైన ఈ బెలున్ల వ్యాసం 50 నుంచి 85మీటర్ల వరకు ఉంటుందన్నారు. ఇవి ఇసీఐఎల్ ప్రాంతంలోని టిఐఎఫ్ఆర్ బెలూన్ ప్రయోగ కేంద్రం నుంచి రాత్రి 8 నుంచి ఉదయం 6.30గంటల మధ్య హైడ్రోజన్ వాయువుతో నింపి వదులుతారన్నారు. ఇవి 30కిమీ నుంచి 42కిమీ ఎత్తు వరకు చేరి శాస్త్రీయ పరికరాలతో ప్రయోగాలు నిర్వహిస్తాయన్నారు. ఆయా పరికరాలు ఏపిలోని తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, శ్రీకాకుళం, విజయనగరం, వైఎస్సార్ కడప, విశాఖపట్నం జిల్లాల్లో పడవచ్చన్నారు. ఆయా ప్యారషూట్లలో ఉన్న శాస్త్రీయ పరికరాలు సున్నితమైనవి కావున వాటిని తాకడం, పగలగొట్టడం చేయరాదన్నారు. వాటిని గుర్తించిన వెంటనే సమీప పోలీస్‌స్టేషన్, పోస్టాఫీస్ లేదా జిల్లా అధికారులకు సమాచారం అందించాలన్నారు. తగిన సమాచారం అందించిన వారికి తగిన బహుమతి, ప్రయాణ ఖర్చులు చెల్లిస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఈ బెలూన్లు గుర్తించే అవకాశం ఉన్నందున విస్తృతంగా ప్రచారం చేయాలని టిఐఎఫ్ఆర్ సైంటిస్ట్ టి.వేంకటేశ్వరావు తెలియజేశారు.

# గిరిజనులు సంస్కృతికి వారసులు

- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్
- రాష్ట్ర ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్‌గా సోళ్ల బొజ్జిరెడ్డి, సభ్యులు ప్రమాణ స్వీకారం



విజయవాడ, నవంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: గిరిజన తెగలు స్వచ్ఛమైన మనస్సుకు, సంస్కృతికి వారసులని వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ అన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్‌గా సోళ్ల బొజ్జి రెడ్డి, సభ్యులు సోమవారం ఆర్ అండ్ బి బిల్డింగ్స్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో గిరిజన సంస్కృతీ, ఆచారాలతో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ అభినందన సభ నిర్వహించారు. ఈ సభను ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం రాష్ట్ర ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్‌గా భాధ్యతలు చేపట్టిన సోళ్ల బొజ్జిరెడ్డికి, కమిషన్ సభ్యులుగా భాధ్యతలు చేపట్టిన జీ.సునీత, కే.లక్ష్మి మ్మ, కే.సాయిరాం, కే.మల్లేశ్వర రావు, వెంకటప్పలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేస్తారని దృఢంగా విశ్వసిస్తున్నానన్నారు. షెడ్యూల్డు కులాలు మరియు తెగల సంక్షేమానికి అన్ని విధాల చైర్మన్, సభ్యులు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన దుశ్చర్యలను, దుష్ట సంస్కృతిని గుర్తు చేసుకోవాలని అప్పుడే భవిష్యత్తులో అటువంటి దుశ్చర్యలు మళ్ళీ పునరావృతం కాకుండా కాపాడుకునే అవకాశం కలుగుతుందన్నారు. షెడ్యూల్డు కులాలు, తెగలను, వెనుకబడిన తరగతుల వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్లపై ఉందన్నారు. దాదాపు 7 శాతం జనాభా కలిగిన ఎస్టీలకి ఒక ప్రత్యేకమైన మంత్రిత్వ శాఖ ఉండాలని కూడా ఎప్పుడూ ఎవరూ ఆలోచించలేదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1999లో ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో కేంద్రంలో స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పాయ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి షెడ్యూల్ కులాలకు ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసారన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్, వికసిత భారత్ నిర్మాణంలో గిరిజనులు ముఖ్య భూమిక వహించాలనే సంకల్పంతో గిరిజనుల అభివృద్ధికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచారన్నారు. 2013-14లో కేవలం రూ. 4,200 కోట్లు బడ్జెట్ కేటాయింపులు ఉంటే 2025-26కి రూ.14,956 కోట్లు పెరిగిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్యం, గృహాలు,మరుగుదొడ్లు, ఆస్పత్రుల నిర్మాణాలు చేయడం ద్వారా గిరిజనుల జీవన ప్రమాణాన్ని పెంచి వారి పిల్లలకి ఉద్యోగ భవిష్యత్తు కల్పించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ మాట్లాడుతూ తాను బొజ్జిరెడ్డి మంచి మిత్రులమని, ఒక రాజ్యాంగ బద్ధ పదివిని బొజ్జి రెడ్డిని వరించడం సంతోషకరమైన విషయమన్నారు. షెడ్యూల్డ్ కులాల మరియు తెగల పరిరక్షణ, హక్కుల కోసం తాము ఎన్నో పోరాటాలు చేశామని, ఎస్సీ కమిషన్ మరియు ఎస్టీ కమిషన్ సమన్వయంతో వ్యవహరిస్తేనే ఆయా కులాలు మరింత అభివృద్ధి సాధించే అవకాశం ఉందన్నారు.

శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్ర ఎస్టీ కమిషన్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సోళ్ల బొజ్జి రెడ్డికి, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. షెడ్యూల్డ్ తెగల పరిరక్షణకు సోళ్ల బొజ్జిరెడ్డి నిరంతరం శ్రమిస్తూ ఉంటారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సరైన వ్యక్తికి సరైన భాధ్యతలు అప్పగించారన్నారు. శాసనసభ సభ్యులు మిరియాల శిరీష మాట్లాడుతూ తామందరం ఇప్పటివరకు కూడా ఆదివాసీల అభివృద్ధి కోసం మాత్రమే కృషి చేస్తున్నామని ఇకపైన కూడా ఎస్టీ కమిషన్ సహాయ సహకారాలతో ఏజెన్సీ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేలా కార్యకమాలను చేపడతామని తెలిపారు. నూతన చైర్మన్ బాధ్యతలు చేపట్టిన బొజ్జి రెడ్డికి కమిషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేసారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్. జవహర్, ఎస్సీ కమిషన్ సెక్రటరీ చిన్న రాములు, ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ సదా భార్గవి, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బంది, గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జనవరి 12 నుండి చెన్నై-నర్సాపురం వందే భారత్ సేవలు ప్రారంభం

- అమృత్ భారత్ స్టేషన్ పథకంలో జిల్లాకు అదనంగా రూ.47.31 కోట్ల నిధులు మంజూరు
- నర్సాపురం నుండి అరుణాచలం ఎక్స్‌ప్రెస్ రెగ్యులరైజేషన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్
- కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ వెల్లడి



భీమవరం, నవంబరు 17 ప్రభాతవార్త: దేశంలోనే తొలి సారిగా లూప్ లైన్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నడిపేందుకు అనుమతి లభించిందని, జనవరి 12 నుండి చెన్నై నుండి నర్సాపురం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. సోమవారం భీమవరంలోని విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెన్నై నుండి విజయవాడ వరకు నడిచే వందే భారత్ రైలును నర్సాపురం వరకు పొడిగిస్తూ ఉత్త ర్వులు వచ్చిన వారం రోజుల్లోనే ప్రారంభించా లని భావించామని అయితే కొన్ని సాంకేతిక ఇబ్బందులు, ఆ రైలుకు ముందస్తు రిజర్వేషన్ల ప్రయాణికులు చేయించుకోవడం వల్ల జనవరి 12 నుండి నర్సాపురం నుండి వందే భారత్ నడపడానికి నిర్ణయించామని కేంద్ర మంత్రి వివరించారు. ప్రధాన మంత్రి అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా జిల్లాలోని తాడేపల్లి గూడెం, భీమవరం, నర్సాపురం రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం ఇప్పటికే మంజూరైన 95.44 కోట్ల రూపాయల పనులతో పాటు, తాను అదనంగా ప్రతి పాదనలు పంపి మరో 47.31 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించానని శ్రీనివాస వర్మ తెలిపారు. భీమవరం జంక్షన్, ఆకివీడు రైల్వే స్టేషన్లలో ఫిబ్రవరి చివరి నాటికి లిఫ్ట్ నిర్మాణ పనులు పూర్తవు తాయని తెలిపారు. అలాగే వీరవాసరం, అత్తిలి రైల్వే స్టేషన్లలో కూడా లిఫ్టు నిర్మించాలని ప్రతిపాదన పంపక అధికారులు సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. పనులన్నీ వేగంగా పూర్తి చేయాలని రైల్వే అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నర్సాపురం నుండి అరుణాచలం వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలును రెగ్యులర్ చేయడానికి రైల్వే అధికారులు అంగీకరించారని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. విశాఖపట్నం- వారణాసి ఎక్స్‌ప్రెస్ నర్సాపురం వరకు పొడిగింపు, పగటిపూట నర్సాపురం నుండి విశాఖకు ఒక ఎక్స్‌ప్రెస్ ట్రైన్. నర్సాపురం నుండి బెంగళూరుకు రెగ్యులర్ రైలు, సికింద్రాబాద్-విశాఖపట్నం వందే భారత్‌కు తాడేపల్లిగూడెంలో హాల్ట్. ఈ ప్రతిపాదనలన్నీ త్వరలోనే కార్యరూపం దాల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు.



## రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

**ఎంపి పుట్టా మహేష్ కుమార్**

ఏలూరు, నవంబరు 17 ప్రభాతవార్త: నిధుల సమస్య ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్ల సమస్యపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారని, ప్రాధాన్యతా క్రమంలో రోడ్ల పనులు చేపడుతున్నామన్నారు ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్. జంగారెడ్డిగూడెం- ఏలూరు మధ్య రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. జంగారెడ్డి గూడెం నుంచి ఏలూరు వెళ్ళేవాళ్ళు కొయ్యలగూడెం మీదగా తిరిగి వెళ్తున్న పరిస్థితుల్లో, న్యూ డెవలప్మెంట్ బ్యాంకు నిధులతో 6 కిలోమీటర్ల మేర చేపట్టిన బిటి రోడ్డు నిర్మాణ పనులకు ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ రోడ్డుపై పూర్తి నిరక్ష్యం వహించారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక, అధికారులతో, కాంట్రాక్టు కంపెనీతో మాట్లాడి పనులు మొదలు పెట్టామన్నారు. ప్రస్తుతం మొదటి దశలో జంగారెడ్డిగూడెం నుంచి దేవులపల్లి వరకు ఒక వర్క్, దేవులపల్లి నుంచి తడికలపూడి వరకు ఇంకో వర్క్‌గా పనులు చేయనున్నారు. ప్రస్తుతం రోడ్డు చాలా అధ్వానంగా ఉంది. తాజాగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం పట్ల చింతలపూడి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపి పుట్టా మహేష్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, ఇతర నేతలు పాల్గొన్నారు.

# చిత్తూరులో మ్యాంగో బోర్డు

- మ్యాంగో పల్ప్‌పై జిఎస్టీని తగ్గించాలి
- మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సమీక్షలో మ్యాంగో పల్ప్ ఫ్యాక్టరీ యజమానులు
- కేజీపై రూ.8 చెల్లింపులు కష్టం
- తేల్చిచెప్పిన పల్ప్ ఫ్యాక్టరీలు
- ఏ మేరకు ధర చెల్లిస్తారో కలెక్టర్‌కు ప్రతిపాదించాలన్న ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరు, నవంబరు 17 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లాలోని మామిడి పల్ప్ ఫ్యాక్టరీలు రైతులకు షాక్ ఇచ్చాయి. ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా చేసి ఐదు నెలలు కావస్తున్నప్పటికీ ఫ్యాక్టరీలు ఇప్పటి వరకు మామిడి రైతులకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించలేదు. ప్రభుత్వం కేజీ మామిడిపై ఫ్యాక్టరీలు రూ.8 చెల్లించాలని ఆదేశించింది. అలాగే ప్రభుత్వం మామిడి రైతుకు కేజీపై రూ.4 ప్రోత్సాహక ధర చెల్లింపులు ఇప్పటికే పూర్తి చేసింది. ఈ మేరకు ప్రభుత్వం కేజీపై రూ.4 చొప్పున జిల్లాలోని మామిడి రైతులకు రూ.183 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. మామిడి రైతులకు పల్ప్ ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన చెల్లింపులపై సోమవారం కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఎఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్‌కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఫ్యాక్టరీలు రైతులకు చెల్లించాల్సిన చెల్లింపులపై క్లారిటీ రాలేదు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి రైతుల క్షేమం దృష్టిలో వుంచుకుని ఫ్యాక్టరీలు దాతృత్వంతో ధరలు చెల్లించాలన్నారు. ఫ్యాక్టరీలు ఒక నిర్దేశిత సమయం నిర్ణయించుకుని ఆ మేరకు రైతులకు చెల్లించాల్సిన చెల్లింపులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ పల్ప్ ఫ్యాక్టరీలకు మామిడి రైతులకు మామిడి సరఫరా చేసి ఐదు నెలలు కావస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్దేశించిన ధరను మాత్రం ఫ్యాక్టరీలు ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. ఫ్యాక్టరీలు రైతులకు ఒక కేజీపై ఏ మేరకు ధర చెల్లించాలనుకుంటున్నాయి! ఏ తేదీల్లో రైతులకు చెల్లింపులు చేస్తారనే విషయాలను సమగ్రంగా వివరణ ఇవ్వాలన్నారు. అలాగే ప్రభుత్వం ఆదేశించిన మేరకు కేజీపై రూ.8 చెల్లించడానికి వీలు లేని పక్షంలో మామిడి రైతులకు కేజీకి ఏ మేరకు ధర చెల్లిస్తారనే విషయంపై ఫ్యాక్టరీలు కలెక్టర్‌కు ప్రతిపాదించాలన్నారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఈ మామిడి సీజన్‌లో 2.40 లక్షల మెట్రిక్ టన్నుల మామిడిని రైతులు పల్ప్ ఫ్యాక్టరీలకు సరఫరా చేశారన్నారు. మామిడి రైతులకు ప్రభుత్వం ఇప్పటికే ఒక కేజీపై రూ.4 ప్రోత్సాహక ధరను వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసిందన్నారు. ఫ్యాక్టరీలు కేజీ మామిడికి రూ.8 చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించిందని, అయితే ఇప్పటి వరకు ఏ ఒక్క ఫ్యాక్టరీ రైతుకు ఈ మేరకు ధర చెల్లించలేదన్నారు. జిల్లాలో కొన్ని పల్ప్ ఫ్యాక్టరీలు తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరిలో చెల్లిస్తున్న ధరల కంటే తక్కువగా మామిడి రైతులకు చెల్లిస్తున్నా యన్నారు. మామిడి ధరలపై ఫ్యాక్టరీ యాజమా నులు, మామిడి రైతులు పరస్పర సహకారంతో ముందుకు వెళ్ళాలన్నారు. ఈ సమావేశంలో పల్ప్ ఫ్యాక్టరీల యాజమానులు సైతం తమ బాధలు వెళ్ళకక్కారు. యూరోపియన్ దేశాల్లో దిగుమతి సుంకాలు అధికం కావడంతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అలాగే మ్యాంగో పల్ప్‌పై జిఎస్టీని తగ్గించాలని, జిల్లాలో మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మామిడి రైతులకు పల్ప్ ఫ్యాక్టరీలు ప్రభుత్వం ఆదేశించిన మేరకు కేజీకి రూ.8 చెల్లింపుపై క్లారిటీ లభించకపోగా, ఏ మేరకు ధర చెల్లించాలని భావిస్తున్నారో కలెక్టర్‌కు ప్రతిపాదించాలని చెప్పడంతో జిల్లాలోని మామిడి రైతులకు కేజీపై రూ.8 ధర అమలు జరిగేలా కన్పించడం లేదని రైతులు భావిస్తున్నారు.

## పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ**

విజయవాడ, నవంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: పత్తి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అత్యంత పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీ శ చెప్పారు. రాష్ట్రంలో వాణిజ్యపరంగా అత్యంత గుర్తింపు ఉన్న నందిగామ పత్తి కొనుగోలు కేంద్రాన్ని(సీసీఐ) ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు డాక్టర్ జి,లక్ష్మీశ పరిశీలించారు. సోమవారం నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రారంభమైన పత్తి కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీ శ మాట్లాడుతూ... 2025-26 పత్తి సీజన్ కు కేంద్ర ప్రభుత్వం 8,110 రూపాయల కనీస మద్దతు ధరను నిర్ణయించిందని చెప్పారు. తేమ శాతం 8, అంతకన్నా తక్కువ ఉన్న పత్తికి ఈ ధర లభిస్తుందని చెప్పారు. 8 శాతం నుంచి 12 శాతం వరకు పెరిగిన ప్రతి శాతానికి ఒక శాతం చొప్పున మద్దతు ధర తగ్గుతుందని చెప్పారు. పత్తి అమ్మకానికి రైతు సేవ కేంద్రానికి ఆధార్, పట్టాదారు పాసుపుస్తకంతో వెళ్లి నమోదు చేసుకోవాలని సూచించారు. "కపాస్ కిసాన్" యాప్ ద్వారా పత్తి అమ్మకం స్లాట్ బుక్ చేసుకోవచ్చని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 400 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసినట్లు చెప్పారు. నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంచాలకులు (ఆర్జెడి) కే.శ్రీనివాసరావు, ఏడి డి. రాజాబాబు, సిసిఐ కొనుగోలు దారు ఎం.వెంకటేశ్వర నాయక్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారించండి

**- పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్లపై అవగాహన పెంపొందించండి**

**ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఇలక్కియ**

విజయవాడ, నవంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖ అర్జీలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సోమవారం స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం జేసీ ఇలక్కియ మాట్లాడుతూ.... పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్ సేవలు పారదర్శకంగా అందించాలని, అవగాహన కల్పించాలని చెప్పారు. ఫ్లోచార్టు ప్రకారం దరఖాస్తుల ప్రక్రియ గ్రామ సచివాల యాల్లోని డిజిటల్ అసిస్టెంట్ల నుంచి ప్రారంభమయ్యేలా డివిజన్, మండల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా, పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, అదే సమయంలో అర్జీదారుడికి సంతృప్తికర పరిష్కారం లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. లక్ష్మీ మ్మనరసింహం, జడ్పీ సీఈవో కే.కన్నమ నాయుడు, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్స్ ప్రిలిమ్స్‌కు ఉచిత కోచింగ్

**బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.లక్ష్మీదేవి**

విజయవాడ, నవంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షకు ఉచిత శిక్షణ కావాలనుకునే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపి బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.లక్ష్మీ మ్మదేవి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన డిగ్రీ పూర్తిచేసిన బిసి, ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు అర్హులని, బయోడేటాతో పాటు రెండు ఫొటోలు, విద్య, కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాల నకళ్లను అటెస్టేషన్‌తో దరఖాస్తుకు జతచేసి ఈ నెల 25వ తేదీలోపు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారిత అధికారి, డోర్ నెం.7421/5, అశోక్‌నగర్, పండరీపురం, రోడ్డు నెం.8, విజయవాడ 52007లో నేరుగా అందజేయాలని సూచించారు. స్క్రీనింగ్ టెస్ట్ ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపిక జరగనుందని.. ఎంపికైన అభ్యర్థులకు గొల్లపూడిలోని బిసి భవన్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణ కాలంలో ఉచిత బస, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 99668 49937, 86888 55255, 95050 94349 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని లక్ష్మీ మ్మదేవి పేర్కొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు ఉచిత ఉపకరణాలు పంపిణి

**సమగ్ర శిక్ష ఏపీసీ ఎం.రజనీకుమారి**

విజయవాడ, నవంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్‌టిఆర్ జిల్లాలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు అయిదు ప్రాంతాల్లో ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాలు నిర్వహించనున్నట్లు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.రజనీకుమారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్లలోపు ఉండి, సదరం సర్టిఫికెట్ ఉన్న, పాఠశాలలో నమోదైన విద్యార్థులు అర్హులని తెలిపారు. పూర్తి వివరాల కోసం తమ మండల భవిత కేంద్రాల్లోని ఐఈఆర్‌పిలను సంప్రదించవచ్చన్నారు. విజయవాడ అర్బన్‌కు సంబంధించి ఈ నెల 18న ఎంకే బేగ్ హైస్కూల్లో శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 19న మైలవరం లక్కిరెడ్డి హానిమిరెడ్డి హైస్కూల్లో, ఈ నెల 20న తిరువూరు నియోజకవర్గంలోని కంభంపాడు జెడ్‌పిహెచ్ఎస్‌లో శిబిరాలు ఉంటాయన్నారు. ఇదేవిధంగా ఈ నెల 21న నందిగామ జెడ్‌పిహెచ్ఎస్, నవంబర్ 22న జగ్గయ్యపేట నియోజకవర్గంలోని చిల్లకల్లు జెడ్‌పిహెచ్‌లో శిబిరాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఆయా నియోజకవర్గాల పరిధిలోని వారు శిబిరాలను సద్వినియోగం చేసుకొని అలిమ్కో ద్వారా ఉచితంగా ఉపకరణాలు పొందేందుకు తగిన ధ్రువీకరణపత్రాలతో పేర్లు నమోదు చేయించుకోవాలని రజనీకుమారి తెలిపారు.

18-11P g7exHMNWJQE.qxd:18-11P g7exHMNWJQE.qxd 1/1/02 6:21 AM Page 1



# మన్యం క్వారీల లీజుల్లో బినామీలదే హవా!

## ఏడాదిన్నరగా అనధికారికంగా ఈదులబయలులో నల్లరాయి క్వారీ తవ్వకాలు

- నాలుగుక్వారీలకు మాత్రమే అనుమతులు
- ఈదులబయలు క్వారీకి అనుమతులు లేవు
- జిల్లా మైనింగ్ అధికారి ఆనంద్ స్పష్టీకరణ



పాడేరు/ జి.మాడుగుల, నవంబరు 17 ప్రభాతవార్త: అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో అక్రమ క్వారీ తవ్వకాలు అధికమయ్యాయి. బినామీలు పేరుతో క్వారీల అనుమతులు పొందుతూ గనులు భూగర్భ శాఖ అధికారులు నిబంధనలు మేరకు ఇచ్చిన అనుమతులను మించి మరీ మైనింగ్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటు పర్యావరణానికి ముప్పు కలిగిస్తూ.. మైనింగ్ అధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తూ.. అక్రమంగా మైనింగ్ చేస్తూ ఖనిజ సంపదను కొల్లగొడుతున్నారు. మన్యంలోని జి.మాడుగుల మండలం పరిధిలోని స్వింగర్భ పంచాయితీ జి.నిట్టాపుట్టులో అక్రమంగా నల్లరాయి తవ్వకాలు అధికమయ్యాయి. పెద్ద ఎత్తుబినామీలు అక్రమ క్వారీ తవ్వకాలు చేస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తూ.. పర్యావరణానికి తూట్లు పొడిస్తున్నారు. కాగా.. ఏజెన్సీలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గిరిజనులకు మాత్రమే క్వారీల లీజులు ఇవ్వాల్సి ఉంది. అయితే మైదానం ప్రాంతానికి చెందిన బడా మైనింగ్ డాన్‌లు గిరిజనేతరులు స్థానిక అమాయక గిరిజనులకు డబ్బులు ఎరగా చూపి గిరిజనుల పేర్లతో వివిధ మైనింగ్ క్వారీలను లీజుకు దక్కించుకొని కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఏజెన్సీలో ఏ క్వారీ లీజులను పరిశీలించినా లీజు స్థానిక గిరిజనుడుడైనా దాని వెనుక డబ్బులు పెట్టుబడులు అన్నీ బినామీలదే అనేది బహిరంగ రహస్యం. ఏజెన్సీలో నల్లరాయి క్వారీలు లీజుకు పొందిన బినామీలు అనుమతులకు మించి తవ్వకాలు విస్తరించి బ్లాస్టింగ్ లకు పాల్పడుతూ అటవీ శాఖ అధికారులను సైతం మైనింగ్ గ్యాంగ్ బురిడీ కొట్టిస్తున్నారు. ఏజెన్సీలో రిజర్వు ఫారెస్ట్ భూముల్లో త్రవ్వకాలు జరుగుతున్నా మైనింగ్, అటవీ, రెవెన్యూ అధికారులు సైతం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. దీంతో అధికారులు బినామీ దారులకు ఈ అక్రమ మైనింగ్‌కు వత్తాసు పలుకుతున్నారా? లేదా మైనింగ్ మాఫీయా వద్ద రాజీ పడుతున్నారా అంటూ పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అమాయక గిరిజనులను డబ్బులు ఎరగా వేసి వారి పేర్లతో గనులు భూగర్భ శాఖ (మైనింగ్ జియాలజీ శాఖ) నుంచి అనుమతులు పొందుతూ క్వారీ తవ్వకాలు చేపడుతూ అధికారులు ఇచ్చిన అనుమతులు కంటే అదనంగా అక్రమ తవ్వకాలు చేస్తూ పర్యావరణానికి ముప్పు వాటిస్తున్నారు. దీనికి ఉదాహరణగా జి.మాడుగుల మండలం స్వింగర్భపంచాయితీ జి.నిట్టాపుట్టు నల్లరాయి తవ్వకాలకు గిరిజనుడు పేరిట బినామీలు గనులు, భూగర్భ జలాల శాఖ (మైనింగ్, జువాలజీ) నుంచి లీజుకు పొందారు. దీంతో జి.నిట్టాపుట్టు నల్లరాయి క్వారీ తవ్వకాలు పెద్దఎత్తున బ్లాస్టింగ్ చేస్తూ యధేచ్ఛగా క్వారీ పనులు నిర్వహిస్తూ ఉన్నారు. ఈ నల్లరాయి క్వారీ తవ్వకాలు వలన సుమారు వంద అడుగులు లోతుగా క్వారీ ఏర్పడటంతో వర్షాలు కారణంగా క్వారీలో నీరు నిల్వ ఉండి ప్రమాదకరంగా మారడంతో ఆ నీటిలో పశువులు పడి మృత్యువాత పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ క్వారీలో నల్లరాయి తవ్వకాలు కోసం పెద్ద ఎత్తున బ్లాస్టింగ్‌లు చేస్తుండటంతో చుట్టుప్రక్కల గ్రామాల గిరిజనులు భయాందోళనకు గురవుతూ ఉంటున్నారు. గతంలో ఈ క్వారీ కారణంగా పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని క్వారీ నిలుపుదల చేసి రక్షణ కల్పించాలని కోరుతూ అప్పటి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి క్వారీ పరిసర ప్రాంత గిరిజనులు ఫిర్యాదు చేయగా క్వారీ తవ్వకాలు నిలుపుదల చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించగా అప్పట్లో క్వారీని అధికారులు నిలుపుదల చేసారు. మళ్ళీ బినామీలు పైరవీలు చేసి క్వారేని తెరిపించి యధేచ్ఛగా తవ్వకాలు, బ్లాస్టింగే స్తూ నల్లరాయి సేకరణ చేస్తూ వస్తున్నారు. అంతేకాకుండా జి.నిట్టాపుట్టు క్వారీకి సమీపంలో ఈదులబయలు రిజర్వు ఫారెస్ట్ అటవీ భూముల్లో సుమారు ఏడాదిన్నరగా అనధికారికంగా అక్రమంగా నల్లరాయి తవ్వకాల జరుగుతున్నాయి. దీంతో పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేస్తూ నల్లరాయిని బినామీలు సేకరిస్తున్నారు. ఈ అనధికార బ్లాస్టింగ్ వలన చుట్టూ ప్రక్కల ఉన్న సింగర్భ పంచాయితీ చుట్టూ ప్రక్కల ఉన్న జి.నిట్టాపుట్టు, ఈదులబయలు, నేరేడువలస తదితర గిరిజన గ్రామాల గిరిజనులు రాత్రి పూట జరుగుతున్న బ్లాస్టింగ్ శబ్దాలతో భయాందోళనకు గురవుతున్నారు. బ్లాస్టింగ్ వలన ఎటునుంచి ఎటుగా ఏ రాయి వచ్చి ఇంటిమీద పడుతుందో.. ఎవరిపై పడుతుందోనని అనుక్షణం భయం గుప్పిట్లో బ్రతుకు తున్నారు. ఈ బ్లాస్టింగ్ వలన ఆయా ప్రాంతాల పంట పొలాలు, త్రాగునీటి వనరులు కలుషితంగా మారి ప్రజలు అనారోగ్యం పాలు అవుతూ వ్యవసాయ భూములు రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొని ఉంది. క్వారీ చుట్టుప్రక్కల ఉన్న ఆయా గ్రామాల గిరిజనులు ఈ క్వారీలు మూసివేసి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్వారీ మూసివేసి న్యాయం చేయాలని గిరిజనుల కోరుతున్నారు.

### ఈదులబయలు అనధికార క్వారీ తవ్వకాలు మా దృష్టికి రాలేదు

**: అల్లూరి జిల్లా మైనింగ్ జియాలజీ అధికారి (ఎఫ్ఏసి) ఏం.ఆనంద్**

జిల్లాలో అనధికార క్వారీలు లేవని, తవ్వకాలు జరగటం లేదని, ఈదులబయలు రిజర్వు ఫారెస్ట్ భూమిలో అనధికార క్వారీ తవ్వకాలు జరుగుతున్నట్టు మాదృష్టికి రాలేదని ఐతే అటవీ శాఖ దానిపై చర్యలు తీసుకోవలసి ఉంటుందని అల్లూరి జిల్లా మైనింగ్ జియాలజీ అధికారి (ఎఫ్ఏసి) ఏం.ఆనంద్ వివరణ ఇచ్చారు. క్వారీల లీజులు గ్రామ సభ ఆమోదం ఉంటేనే తవ్వకాలకు అనుమతి ఉంటుందని ఆయన స్పష్టం చేసారు. ఈదులబయలు క్వారీ తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవని జిల్లా మైనింగ్ అధికారి పేర్కొన్నారు. అయితే ఈ క్వారీపై ఎటువంటి ఫిర్యాదులు కూడా రాలేదన్నారు. పాడేరు ఏజెన్సీలో ప్రస్తుతం నాలుగు క్వారీలు జి. నిట్టాపుట్టు, దేవపాలెం, కొట్నాపల్లి, మఠం క్వారీలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని ఆనంద్ స్పష్టం చేసారు. ప్రతి క్వారీకి 10 సంవత్సరాలు లీజు పొంది ఉంటుందన్నారు. అల్లూరి జిల్లాలో సుమారు 50 క్వారీలు ఉన్నాయని, అయితే ప్రస్తుతం జిల్లాలో 15 క్వారీలు మాత్రమే రన్నింగ్‌లో ఉన్నాయని మిగిలిన క్వారీలు స్థానికులు వ్యతిరేకత, స్థానిక సమస్యలు, కొన్ని రెన్యువల్ లేని కారణంగా క్వారీలు మూసివేసి ఆగిపోయి ఉన్నాయని జిల్లా మైనింగ్ అధికారి ఆనంద్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా సుమారు ఏడాదిన్నర నుంచి ఈదులబయలులో క్వారీ తవ్వకాలు అనధికారికంగా జరుగుతున్నా మైనింగ్ అధికారుల దృష్టికి వెళ్లకపోవడం గమనార్హం.



# వ్యాన్ బోల్తా ఇద్దరు మృతి

అల్లూరు (నెల్లూరు), నవంబరు 17 ప్రభాతవార్త: అల్లూరు మండల పరిధిలోని సింగపేట ప్రాంతంలో సోమవారం ఉదయం సెంట్రింగ్ పనులు చేసుకునే కూలీలు వెళుతున్న ట్రక్కు వాహనం తిరగబడి ఉప్పల సీనయ్య(54), బండ్ల ప్రసాద్(53) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. అల్లూరు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి వివరాల మేరకు కావలి రూరల్ మండలం బట్లదిన్నే గ్రామానికి చెందిన వారు సెంట్రింగ్ పనుల నిమిత్తం సెంట్రింగ్ సామాన్ వేసుకుని అల్లూరు మండలం గోగులపల్లి గ్రామానికి బోలోరో ట్రక్కు వాహనంలో వెళుతుండగా సింగపేట గ్రామంలోనికి వచ్చేసరికి వాహనం యాక్సిల్ రాడ్ విరిగి రోడ్డుకు తగలడంతో వాహనం తిరగబడి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన నలుగురిని చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. మృతి చెందిన వారిని అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్ట్ మాస్టరం నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేశారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మార్చురీలో ఉన్న మృతి చెందిన వారి మృతదేహాలను పరిశీలించారు. శాసనసభ్యులు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ఇద్దరు మరణించడం దురదృష్టకరమని వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రభుత్వ పరంగా ఆ కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు.

# సతీష్‌కుమార్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

**మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య**



విజయవాడ, నవంబరు 17 ప్రభాతవార్త: టిటిడి మాజీ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ కె సతీష్‌కుమార్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుమ్మర (శాలివాహన) సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య డిమాండ్ చేశారు. బిసి శాలివాహన సామాజిక వర్గానికి చెందిన రైల్వే సిఐ, టిటిడి మాజీ అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ కె సతీష్‌కుమార్ మృతిపట్ల ఐలాపురం వెంకయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సతీష్‌కుమార్ మృతిపై తమకు అనేక అనుమానాలున్నాయని, కుట్రపూరితంగా హత్య చేశారని వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని దీనిపై ముఖ్యమంత్రి స్పందించి నిష్పక్షపాతంగా హైకోర్టు జడ్జి చేత సమగ్ర దర్యాప్తు చేయించాలని కోరారు. టిటిడి పరకామణిలో నిజాయితీగల అధికారిగా పేరుపొందిన సతీష్ కుటుంబసభ్యులకు ప్రభుత్వం అండగా ఉండి ఆదుకోవాలన్నారు.

## రూ.15వేల పెన్షన్‌కు అర్హులైన వారు విజయవాడ కొత్త ఆసుపత్రిలో సర్టిఫికెట్లు పొందవచ్చు

విజయవాడ, నవంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: వైద్య కారణాలతో రూ.15,000 పెన్షన్ కు అర్హులైన వారు ప్రతి మంగళవారం కొత్త ఆసుపత్రిలో సర్టిఫికెట్లు పొందవచ్చునని విజయవాడ జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అన్నవరపు వేంకటేశ్వరరావు తెలిపారు, ఈ మేరకు డాక్టర్ అన్నవరపు వేంకటేశ్వరరావు ప్రకటన విడుదల చేసారు. గవర్నమెంట్ జనరల్. హాస్పిటల్‌లో పెరాలసిస్ బెడ్ రిడెన్, తీవ్ర మస్క్యులర్ డిస్ట్రోఫీ కేసులు, యాక్సిడెంట్‌లతో మంచానికే పరిమితమైన (బెడ్ రిడెన్ పేషెంట్లు) కదలలేని వారు ఇంతకు ముందు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్స్ వెంట తీసుకురావాలని తెలిపార. తలసేమియా మేజర్, సికిల్ సెల్ అనీమియా, తీవ్రమైన హిమోఫీలియా, బైలేటరల్ ఎలిఫెంటియాసిస్, తీవ్రమైన కిడ్నీ వ్యాధిగ్రస్థులు, మల్టీ డిఫార్మిటీ లెప్రసీ, కిడ్నీ, లివర్, గుండె మార్పిడి వ్యాధిగ్రస్థులు రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.15,000 పెన్షన్ కొరకు ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వారు ప్రతి మంగళవారం నేరుగా కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి స్పెషలిస్టు డాక్టర్ల పరీక్షలు తరువాత సర్టిఫికెట్లు పొందవచ్చని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ అన్నవరపు వేంకటేశ్వరరావు వివరించారు.

## విశాఖ ఉక్కుపై సిఎం వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు!

**టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

విజయవాడ, నవంబరు 17 పభాతవార్త ప్రతినిధి: విశాఖ ఉక్కును కర్మాగారాన్ని నిలబెట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఇప్పటికే రూ.14వేల కోట్ల ఆర్థిక సాయం అందించాయని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. సిఎం చంద్రబాబు కృషితో కేంద్రం భారీ ఆర్థిక సాయాన్ని అందించిందని దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థకూ ఈ స్థాయిలో సహకారం లభించిన దాఖలాలు లేవన్నారు. సీఐఐ సదస్సులో విశాఖ ఉక్కు కర్మాగారం గురించి సిఎం చంద్రబాబు చెప్పిన మాటలను వైకాపా నాయకులతో కలిసి కొందరు వక్రీకరిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఓ వీడియో విడుదల చేశారు. 'చంద్రబాబు కృషితోనే ఉక్కు కర్యాగారం లాభాల బాటలో నడుస్తోంది. అపోహాలు సృష్టించే ప్రయ్నాలను కార్మికులు, ప్లాంటు సిబ్బంది తిప్పికొట్టాలి' అని శ్రీనివాసరావు కోరారు. నేడు విశాఖ ఉక్కు కర్మాగారం నడుస్తోందంటే అందుకు కూటమి ప్రభుత్వమే కారణమని స్పష్టం చేశారు.' చంద్రబాబు 2000 సంవత్సరంలో రూ.1350 కోట్లు తీసుకొచ్చి అప్పట్లో పరిశ్రమను నిలబెట్టారు ప్లాంటు విషయంలో కార్మికులు, యాజమాన్యం, ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో... ప్రతిపక్షానికి అంతే ఉంది. కార్మికుల్ని భయాందోళనలకు గురిచేసే తప్పుడు ప్రచారాల్ని మానుకోవాలి' అని హితవు పలికారు.

# డిజిటల్ అరెస్ట్‌ల నివారణపై స్పెషల్ ఫోకస్

- సైబర్ నేరగాళ్ళు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేస్తున్నారు
- పాపర్టీ క్రైం నిరోధించడంలో పైచేయి సాధించినా... వైట్ కాలర్ క్రైం, సైబర్ క్రైంలను నిరోధించాల్సి ఉంది
- విజయవాడనగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు



విజయవాడ, నవంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి: సైబర్ నేరాలను అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, నేరగాళ్లు మాత్రం కొత్త ఎత్తులు వేస్తున్నారని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. డిజిటల్ అరెస్ట్ నేరాలను నివారించేందుకు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. సైబర్ సురక్ష అనే స్లోగన్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి.. సైబర్ నేరగాళ్ల ఆట కట్టిస్తామని ఆయన సోమవారం విజయవాడలో ప్రకటించారు. బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, ప్రజల్లో అవగాహన తీసుకొచ్చే విధంగా సైబర్ సురక్షా పేరుతో నెల రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. సైబర్ నేరాలు వివిధ రూపాలలో జరుగుతున్నాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వారి కదలికలపై దృష్టి పెట్టి దొంగలను పట్టుకుంటున్నామని పేర్కొన్నారు. చైన్ స్నాచర్స్, బైక్ దొంగలు, గంజాయికి బానిసలుగా మారి చోరీ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ తరహా చోరీలను అరికడుతున్నామని తెలిపారు. తాము తీసుకున్న చర్యల వల్ల నలభై శాతం నేరాలు తగ్గాయని వివరించారు. ఎప్పుడూ లేని విధంగా 80 శాతం రికవరీతో విజయవాడ పోలీసులు ముందున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను గత ఏడాది కంటే ఈ ఏడాది 92 మందికి తగ్గించగలిగామన్నారు. వీటిపై సిబ్బందికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ చురుగ్గా పనిచేసేలా చేస్తున్నామని వివరించారు. దాతల సహకారంతో ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పది వేల సీసీ కెమెరాలు.. డాష్ బోర్డులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సైబర్ క్రైమ్ నేడు పెను సవాల్‌గా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లితేనే.. ఈ తరహా నేరాలను నిరోధించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. సైబర్ సిటిజన్ అమల్లోకి తీసుకు వచ్చామని, భవిష్యత్తులో మంచి ఫలితాలు ఉంటాయని విజయవాడ నగర సీపీ రాజశేఖర్ బాబు ఆశా భావం వ్యక్తం చేశారు. బ్యాంకర్స్‌తో పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరగాళ్లు కరెంట్ అకౌంట్లు ఏర్పాటు చేసి.. ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. సేవింగ్స్ నుంచి కరెంట్ అకౌంట్‌గా మార్చే ప్రతి ఖాతాను తప్పకుండా పరిశీలించాలని సూచించినట్లు తెలిపారు. ఈ సైబర్ నేరాలపై అవగాహన కోసం ఫామ్ ప్లేట్లు సైతం ముద్రించి.. వారితో చదివించడం ద్వారా అవగాహనకు తీసుకువస్తున్నామన్నారు. అక్కడక్కడా కొంతమంది బ్యాంక్ సిబ్బంది నిరక్ష్యంతో నేరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్టులు చాలా వరకు నిరోధించగలిగామని ఎన్టీఆర్ జిల్లా పోలీసులుగా తాము గర్వంగా చెబుతున్నామన్నారు. సైబర్ ప్రాస్టర్స్‌ను కచ్చితంగా కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నగర సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేశారు. పోలీసుల పరంగా తీసుకునే చర్యల వల్ల నేరగాళ్లు తప్పించుకో కూడదని పేర్కొన్నారు. జీరో టోలరెన్స్ టూ క్రైం, సైబర్ క్రైం అని సీఎం చంద్రబాబు చెబుతుంటారని.. ఎటువంటి పరిస్థితుల్లో డిజిటల్ అరెస్టులు జరగకూడదని పేర్కొన్నారు. నెల రోజుల పాటుసైబర్ సురక్షా అనే కార్యక్రమం తీసుకుని.. దానిని ప్రారంభిస్తున్నామని తెలిపారు. 226 బ్యాంకులలో అవగాహన తీసుకు వచ్చేందుకు 226 టీంలు, బ్యాంకు ఉద్యోగులతో కలిసి.. ఖాతాదారుల్లో మార్పు తీసుకు వస్తామన్నారు. ఉన్నతస్థాయిలో దీనిపై సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికలు కూడా సిద్ధం చేశామని తెలిపారు. ఒక చిన్న అప్లికేషన్ కూడా రూపొందించామని.. దీనిని చదివితే ప్రతి ఒక్కరికీ అర్థమవుతుందని చెప్పారు. ఇన్వెస్టిమెంట్ మోసాలు కూడా బాగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులు ఆసక్తికరంగా చేసే ప్రకటనలు నమ్మి రూ. లక్షల్లో నగదు పోగొట్టుకున్నారని వివరించారు. ఈ ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్ నివారణ కోసం పెద్ద యుద్ధమే చేయాల్సి ఉంటుందన్నారు. వీటిని నివారించేందుకు ఎలా ముందుకు సాగాలనే దానిపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ప్రాపర్టీ క్రైం నిరోధించడంలో పైచేయి సాధించినా.. వైట్ కాలర్ క్రైం, సైబర్ క్రైంలను నిరోధించాల్సి ఉందని పేర్కొన్నారు. అందులో పోలీస్ సిబ్బందికి అన్ని విధాలా శిక్షణ ఇస్తున్నామన్నారు. సైబర్ క్రిమినల్స్‌కు తప్పకుండా ముక్కుతాడు వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాల్ సెంటర్ అరాచకాలపై దృష్టి పెడతామని నగర సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేశారు.

### మంత్రి సత్యకుమార్ పేరుతో నకిలీ టిటిడి లెటర్ల జారీ

**విజయవాడ నగర కమీషనర్‌కు ఫిర్యాదు**

గత కొద్ది రోజులుగా మంత్రి పేరుతో నకిలీ టిటిడి లెటర్లు జారీ చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు కమీషనర్‌కు సోమవారం మంత్రి పిఏ ఫిర్యాదు చేసినట్లు నగర కమీషనర్ రాజశేఖరబాబు తెలిపారు. టిటిడి ఫేక్ లెటర్ల విషయాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయం దృష్టికి బాధితులు తీసుకొచ్చినట్లు తెలిపారు. మంత్రి పేరుతో టిటిడి ఫేక్ లెటర్లు జారీపై దర్యాప్తు చేయాలని కమీషనర్‌ను కోరుతూ ఫిర్యాదు లెటర్‌ను మంత్రి పిఏ అందజేసినట్లు తెలిపారు. కేసును రిజిస్టర్ చేసి దర్యాప్తు చేపడతామని కమీషనర్ రాజశేఖర్ బాబు చెప్పారు. టిటిడి ఫేక్ లెటర్లు ఇచ్చేవారి విషయంలో జాగ్రత్త వహించాలని కమీషనర్ కోరారు. బాధితులు మోసపోవద్దని కమీషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు.

# తయారీ రంగానికి ఊతం

**పరిశ్రమ, ప్రభుత్వ సహకారాన్ని బలోపేతం చేయాలని మంత్రి కొండపల్లి పిలుపు**

సచివాలయం, నవంబరు 17 ప్రభాతవార్త: తయారీ రంగ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపి ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎనా న్నరై సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ద్వారా కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ సహకారంతో నిర్వహించిన 22వ సిఐఐ గ్లోబల్ ఎంఎస్ఎంఈ బిజినెస్ సమ్మిట్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సేవల రంగంలో సంప్రదాయంగా బలంగా ఉన్న భారతదేశం ఇప్పుడు ప్రపంచ తయారీ విలువల గొలుసుకట్టులో తన ఉనికిని విస్తరించాలని నొక్కి చెప్పారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ప్రజాస్వామ్య వినియోగదారు మార్కెట్లలో ఒకటి అని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమ భారత్ లోని వినియోగదారుల అవసరాలను తీర్చగలిగితే అది స్వయం చాలకంగా ప్రపంచానికి సేవ చేయడానికి ఒక వేదికను పొందినట్లేనని అన్నారు. ఎంఎస్ఎంఈ వృద్ధికి తోడ్పడే విధానాలను రూపొందించడానికి ప్రభుత్వ సంస్థలతో మరింత సన్నిహితంగా పనిచేయాలని మంత్రి సిఐఐని కోరారు. ఎఫ్‌టిఏలు (స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు) ప్రపంచ మార్కెట్ లభ్యత అవకాశాల నుండి భారతీయ ఎంఎస్ఎంఈలు గరిష్ట ప్రయోజనం పొందేలా మార్గనిర్దేశం చేయాలని ఆయన అన్నారు. ప్రపంచం చిన్నదై, మరింత అనుసంధానించబడిందని, భారతీయ వ్యవస్థాపకులను ప్రపంచ అవకాశాలకు అనుసంధానించడానికి ఎంఎస్ఎంఈలు సాంకేతికతను వినియోగించుకోవాలని ఆయన అన్నారు. మరింత లోతైన సహకారం కోసం పిలుపునిస్తూ మంత్రి ఇలా అన్నారు. భారతదేశ ఎంఎస్ఎంఈ రంగాన్ని బలోపేతం చేయడానికి, దేశీయ సామర్థ్యాలను విస్తరించడానికి, ప్రపంచ విలువల గొలుసుకట్టును నిర్మించడానికి ప్రభుత్వంతో కలసి మరింత సన్నిహితంగా పనిచేయాలని సిఐఐని అభ్యర్థిస్తున్నానని తెలియజేశారు. మనం కలసి భారత పరిశ్రమ భవిష్యత్తును రూపొందించే శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించవచ్చున్నారు.

### సమ్మిట్ వివరాలు

సిఐఐ 22వ గ్లోబల్ ఎంఎస్ఎంఈ బిజినెస్ సమ్మిట్ 2025ను నవంబర్ 17న న్యూఢిల్లీలోని ది లలిత్ హోటల్లో స్థానికత నుంచి ప్రపంచానికి ఎంఎస్ఎంఈలను స్థిరమైన విలువల గొలుసుకట్టులోనికి చేర్చడం అనే థీమ్‌తో నిర్వహించింది. ఈ సమ్మిట్‌లో డిజిటలైజేషన్, ఆటోమేషన్, ఏఐ, స్మార్ట్ ఫైనాన్సింగ్, రిస్క్ మేనేజ్‌మెంట్ గ్రీన్ ట్రానిస్షన్, మహిళా నేతృత్వంలోని ఎంఎస్ఎంఈల సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడంపై ప్రభావవంతమైన సెషన్లు జరిగాయి. కెనడా హై కమీషన్ ఇన్ ఇండియా మంత్రి ఎడ్ జాగర్, నేషనల్ ఇండస్ట్రీయల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సీఈవో ఎండి రజత్‌కుమార్ సైనీ, సిఐఐ నేషనల్ ఎంఎస్ఎంఈ కౌన్సిల్ చైర్మన్ రాజ్ రతన్ గ్లోబల్ వైర్ లిమిటెడ్ సీఎండి సునీల్ చోర్డియా, సిఐఐ నేషనల్ ఎంఎస్ఎంఈ కౌన్సిల్ కో చైర్మన్ ఫోన్ ఫ్యూర్ కెమికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిఎండి ఎం పొన్నుస్వామి వంటి పలువురు ప్రముఖులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు.

# ఎస్వీయూలో క్యాలిబర్ సదస్సు



తిరుపతి విద్య, నవంబరు 17 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం లైబ్రరీ సైన్స్ అండ్ ఇన్ఫ్లిబ్నెట్ కేంద్రం, గాంధీనగర్ గుజరాత్ సంయుక్త ఆధ్వర్యంలో 17 నుండి నవంబర్ 19 వరకు లైబ్రరీ 2047 డెమోక్రటిజింగ్ క్నొలెడ్జ్ టువర్డ్స్ వికసిత్ భారత్ అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు శ్రీనివాస ఆడిటోరియంలో ప్రారంభమైంది. దాదాపు 8 దేశాల నుండి భారతదేశం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 500 మంది లైబ్రరీ సైన్స్ ప్రొఫెసర్లు, గ్రంథ పాలకులు హాజరైనారు. వివిధ యూనివర్సిటీలకు చెందిన తొమ్మిది మంది ఉపకులపతులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఇన్ఫ్లిబ్నెట్ కేంద్రానికి చెందిన సురభి, ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య నరసింగరావు, శ్రీలంకకు చెందిన యూనివర్సిటీ విసి ఆచార్య కొలిత్ విజె శేఖర్, అంబేద్కర్ యూనివర్సిటీ విసి ఆచార్య విజయ భాస్కరరావు, ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక యూనివర్సిటీ విసి ఆచార్య ఉమా కంజీలాల్, ఇన్ఫ్లిబ్నెట్ డైరెక్టర్ ఆచార్య దేవిక మదల్లి, రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు హాజరయ్యారు. యూనివర్సిటీ విసి ఆచార్య నర్సింగరావు విజ్ఞానం గ్రంథాలయాల నాలుగు గోడల నుండి బాహ్య ప్రపంచంలోనికి వ్యాపించాలని అభిప్రాయపడ్డారు. సమాచారం పట్టణ ప్రాంతం, గ్రామీణ ప్రాంతం అనే తేడా లేకుండా, పేద ధనిక అనే వ్యత్యాసం లేకుండా ప్రజలకు అందుబాటులోనికి వస్తేనే వైజ్ఞానిక ప్రజాస్వామ్యం పది కాలాలపాటు వర్ధిల్లుతుందని తెలిపారు. శ్రీలంక యూనివర్సిటీ విసి విజె శేఖర్ మాట్లాడుతూ శ్రీలంక దేశంలో అనుసరిస్తున్న గ్రంథాలయ పాలసీ గురించి వివరించారు. అంబేద్కర్ యూనివర్సిటీ విసి విజయభాస్కర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజన్ 2047కు అనుగుణంగా సమాచార సేవలు అందించాలని గ్రంథపాలకులకు పిలుపునిచ్చారు. ఇన్ఫ్లిబ్నెట్ డైరెక్టర్ ఆచార్య దేవకి మదల్లి మాట్లాడుతూ తాము దేశంలోని వివిధ యూనివర్సిటీలలో మహాసభలు నిర్వహించి ఏ విధంగా గ్రంథాలయ పాలకులను, గ్రంథాలయ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నామో తెలియజేశారు. యూజీసి విభాగం అయిన ఇన్ఫ్లిబ్నెట్ కేంద్రం సమాచార వ్యాప్తికి అనుసరిస్తున్న వివిధ సాంకేతిక పద్ధతులను సభికులకు వివరించారు. రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ గ్రంథాలయాలు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వినియోగం లేనప్పుడు ఎలా ఉండేవి, ఆ తరువాత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వచ్చిన తర్వాత ఎలా ఉండేవి విశిదంగా తెలిపారు. ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక యూనివర్సిటీ విసి ఆచార్య ఉమా కాంజిలాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పరచుకున్న వికసిత్ భారత్ 2047 కి అనుగుణంగా గ్రంథ పాలకులు, గ్రంథాలయాలు ఎలాంటి పాత్రను పోషించాలో సమగ్రముగా వివరించారు. ఏ దేశంలో అయితే గ్రంథాలయాలు ఆదరణకు, గుర్తింపుకు నోచుకుంటాయో ఆ దేశాలలో అభివృద్ధి ఫలాలు ప్రతిఫలిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాన్ఫరెన్స్ డైరెక్టర్ ఆచార్య సుదర్శనరావు, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య సురేంద్రబాబు, మహాసభ కన్వీనర్ పల్లవ ప్రధాన్ పాల్గొన్నారు.

# జనరేటర్‌లో డెడ్‌బాడీ

## అనంతపురంలో కలకలం



అనంతపురం, నవంబరు 17 ప్రభాత వార్త బ్యూరో: అనంతపురం నగరంలోని సాయి నగర్‌లో జనరేటర్‌లో ఓ మృతదేహం ఉండడం చర్చనీయాంశంగా మారింది. జనరేటర్‌లోకి ఆ వ్యక్తి ఎందుకు వెళ్ళాడు? కారణాలు ఏమిటి అన్నది పోలీసు వర్గాల్లోకి కలకలం లేపింది. అయితే ఒక యాచకుడివి అయి ఉంటుందని, అది పెద్ద సంఘటన కాదని కొట్టి ప్యారేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు, సాయినగర్ మొదటి క్రాస్‌లో గల భారతి హాస్పిటల్ ఎదురుగా గల మహీంద్రా జనరేటర్‌లోకి ఈనెల 8వ తేదీ రాత్రి 7.52 గంటలకు గుర్తు తెలియని వ్యక్తి (వయస్సు సుమారు 55-60 సం,, రాలు) వెళ్ళినట్లు సిసి కెమెరాలలో రికార్డు అయింది. సోమవారం ఉదయం 10 గంటలకు సదరు జనరేటర్ నుంచి దుర్వాసన రావడంతో సాయినగర్ విఆర్‌ఓ రాజారెడ్డి అక్కడికి వెళ్ళి సదరు జనరేటర్ లోపలికి వెళ్ళిన మగ మనిషి మరణించినట్లు ధ్రువీకరించుకొని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారత్‌కు విషమ పరీక్ష





**ఈ నెల 18న ఒమన్‌తో చావో రేవో**

**సెమీ ఫైనల్లోకి పాకిస్థాన్**

**న్యూఢిల్లీ:** ఇండియాపై విజయం సాధించడంతో పాకిస్తాన్ జట్టు ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025 టోర్నమెంట్‌లో సెమీఫైనల్స్‌కు అర్హత సాధించింది. మరోవైపు ఇండియా జట్టు టోర్నమెంట్‌లో నిలబడాలంటే తమ తదుపరి మ్యాచ్‌లో తప్పనిసరిగా విజయం సాధించాల్సి ఉంది. గ్రూప్ బి నుంచి రెండో సెమీఫైనల్ స్థానం కోసం ప్రస్తుతం ఇండియా, ఒమన్, యుఎఇ పోటీపడుతున్నాయి. ఇండియా ఈనెల 18న ఒమన్‌తో కీలకమైన మ్యాచ్ ఆడనుంది. సెమీ ఫైనల్స్‌కు చేరుకోవాలంటే టీమిండియాకు ఇది తప్పక గెలవాల్సిన మ్యాచ్. ఈ మ్యాచ్ ఫలితం, అలాగే యుఎఇ ప్రదర్శన గ్రూప్ బి నుంచి రెండో అర్హత పొందే జట్టును నిర్ణయిస్తాయి. ఇక ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో భాగంగా భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య ఆరో మ్యాచ్ జరిగింది. దోహాలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండియాజట్టు పాకిస్తాన్ చేతిలో ఓటమిని చవి చూసింది. ఈమ్యాచ్‌లో పాకిస్తాన్ 8 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది. టాస్ ఓడిపోయి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య 10 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుటయ్యాడు. ఆ తర్వాత వైభవ్ సూర్యవంశీ, నమన్ ధీర్ కలిసి రెండో వికెట్‌కు 49 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వైభవ్ తన అర్ధ శతకాన్ని కొద్దిలో చేజార్చుకున్నాడు. వైభవ్ 45 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద లాంగ్‌ఆన్‌లో క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఒక దశలో 101/3గా ఉన్న స్కోరు, చివరి 7 వికెట్లకు కేవలం 35 పరుగులు మాత్రమేజోడించి, 136 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో పాకిస్తాన్ కేవలం 2 వికెట్లు కోల్పోయి 14వ ఓవర్‌లోనే సులభంగా లక్ష్యాన్ని ఛేదించి సంచలన విజయం నమోదు చేసింది. పాక్ ఓపెనర్ మాజ్ సాదఖత్ అజేయ అర్ధశతకంతో విజృంభించడంతో భారత్ 8 వికెట్ల తేడాతో ఓటమిని చవిచూసింది. 137 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన పాకిస్తాన్ తరఫున ఓపెనర్ మాజ్ సాదఖత్ కేవలం 47బంతుల్లోనే 79 పరుగులతో అజేయంగా నిలిచాడు. మాజ్ మెరుపు ఇన్నింగ్స్ కారణంగా పాకిస్తాన్ జట్టు లక్ష్యాన్ని కేవలం 13.2 ఓవర్లలోనే ఛేదించింది.



## వింబుల్డన్ ఛాంపియన్‌గా సిన్నర్

### అల్కరాజ్ సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** ఎటిపి వింబుల్డన్ ఛాంపియన్‌గా ఇటాలియన్ జానిక్ సిన్నర్ నిలిచాడు. అల్కరాజ్‌పై 7-6(4), 7-5 తేడాతో విజయం సాధించాడు. ఉత్కంఠభరితమైన సీజన్‌ను అత్యుత్తమ రీతిలో ముగించిన జానిక్ సిన్నర్ తన ఎటిపి ఫైనల్స్ టైటిల్‌ను నిలబెట్టుకోవడానికి ప్రత్యర్థి కార్లోస్ అల్కరాజ్‌ను వరుస సెట్లలో ఓడించాడు. పురుషుల టెన్నిస్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఈ సంవత్సరం జరిగిన ఆరో సమావేశంలో ఫైనల్స్ ట్రోఫీ కోసం రెండవ ర్యాంక్‌లో ఉన్న సిన్నర్ అగ్రస్థానంలో ఉన్న కార్లోస్ అల్కరాజ్‌ను ఖంగుతినిపించాడు. వింబుల్డన్ ఫైనల్‌లో స్పానియార్డ్‌ను ఓడించిన తర్వాత ఈ సంవత్సరం అల్కరాజ్‌పై తన రెండవ విజయంతో సిన్నర్ తన సొంత ఇటాలియన్ అభిమానుల ముందు టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు. కాగా అల్కరాజ్ ఇప్పటికే సంవత్సరాంతపు నంబర్1 ర్యాంకింగ్‌ను దక్కించుకున్నాడు. ఈ సంవత్సరంలోని టాప్ ఎనిమిది మంది ఆటగాళ్ల కోసం జరిగే ఈవెంట్‌లో తన మొదటి ఫైనల్‌కు పోటీపడుతున్నాడు. అల్కరాజ్ ఇప్పటికీ సిన్నర్‌తో తనకెరీర్ సమావేశాలలో 10-6తో ముందంజలో ఉన్నాడు. గత మూడు గ్రాండ్ స్లామ్ ఫైనల్స్‌లో సిన్నర్ మరియు అల్కరాజ్ తలపడ్డారు. ఐదవ సెట్ టైబ్రేకర్‌లో సిన్నర్‌ను ఓడించి అల్కరాజ్ ఫ్రెంచ్ ఓపెన్‌ను గెలుచుకున్నాడు; వింబుల్డన్‌లో సిన్నర్ కొంతవరకు ప్రతీకారంతీర్చుకున్నాడు; తర్వాత అల్కరాజ్‌మళ్లీ యుఎస్ ఓపెన్‌లో అగ్రస్థానంలో నిలిచాడు.

### టోక్యో డెఫ్లింపిక్స్ షూటింగ్‌లో..

## అనూయ, ప్రాంజలికి స్వర్ణం, కాంస్యం

### అభినవ్‌కు రజతం



**న్యూఢిల్లీ:** టోక్యో డెఫ్లింపిక్స్ 2025, ఎయిర్ పిస్టల్ షూటింగ్‌లో భారతదేశానికి మూడు పతకాలు లభించాయి. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో అనూయా ప్రసాద్, ప్రాంజలి ధుమాల్ అగ్రస్థానాలను కైవసం చేసుకుని స్వర్ణం, కాంస్యం సాధించగా, అభినవ్ దేశ్వాల్‌కు రజతందక్కింది. సోమవారం జపాన్‌లోని టోక్యోలో జరిగిన డెఫ్లింపిక్స్‌లో భారత షూటర్ అనయ ప్రపంచ రికార్డుతో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. అనయ 241.1 పాయింట్లతో స్వర్ణం గెలిచి భారత్ నుంచి తొలి మహిళా షూటర్‌గా నిలిచింది. అలాగే ప్రాంజలి 236.8 పాయింట్లతో రజతంతో సరిపెట్టుకోగా, ఇరాన్‌కు చెందిన మహలా సమీ 215.5 పాయింట్లతో కాంస్య పతకం సాధించడంతో భారత్ డబుల్ పోడియంను గెలుచుకుంది. అంతకుముందు అర్హత పోటీలో, ప్రాంజలి 572 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి అర్హత ప్రపంచ రికార్డును కలిగి ఉంది. అనయ 564 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. అలాగే అభినవ్ దేశ్వాల్ కు రజతం లభించింది. ఇప్పటికే జపాన్‌లోని టోక్యోలో జరిగిన పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో అభినవ్ దేశ్వాల్ ప్రపంచ రికార్డుతో ఎయిర్ రైఫిల్ స్వర్ణ పతకాన్ని గెలుచుకోవడం ద్వారా భారతదేశానికి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. డెఫ్లింపిక్స్‌లో అభినవ్‌కు ఇది రెండో రజతం. ఇక పోటీలో ఉన్న మరో భారతీయుడు రుదార్ వినోద్ కుమార్ 549 పాయింట్లతో 12వ స్థానంలో నిలిచాడు. ఫలితంగా డెఫ్లింపిక్స్‌లో భారత్‌కు ఇప్పటివరకు 1 స్వర్ణం, 2 రజతం మరియు ఒక కాంస్యంతో సహా నాలుగు పతకాలను గెలుచుకుంది.



## ఉత్కంఠ పోరులో న్యూజిలాండ్ విక్టరీ

### 7 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌లో న్యూజిలాండ్ శుభారంభం చేసింది. క్రైస్ట్ చర్చ్ వేదికగా జరిగిన తొలి వన్డేలో విండీస్‌పై 7 పరుగుల తేడాతో కివీస్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 269 పరుగులు చేసింది. బ్లాక్ క్యాప్స్ బ్యాటర్లలో డారిల్ మిచెల్ (119) అద్భుత సెంచరీతో చెలరేగగా, డెవాన్ కాన్వే (49) అర్ధ శతకంతో రాణించాడు. టాపార్డర్ బ్యాటర్లు రచిన్ రవీంద్ర (4), విల్ యంగ్ (0) విఫలమయ్యారు. విండీస్ బౌలర్లలో జేడెన్ సీల్స్ 3 వికెట్లు, మాథ్యూ ఫోర్డ్ 2, గ్రీవ్స్, చెజ్ తలా ఒక వికెట్ సాధించారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన వెస్టిండీస్ 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 262 పరుగులే చేయగలిగింది. షెర్ఫాన్ రూథర్‌ఫర్డ్ (55), గ్రీవ్స్ (38), కెవేటన్ షై హోప్ (37), కిసి కార్టి (32), అతనెజ్ (29), రొమారియో షెఫర్డ్ (26) సమిష్టిగా రాణించడంతో గెలిచే స్థితిలో నిలిచింది. కానీ చివరి 12 బంతుల్లో 32 పరుగుల సమీకరణాన్ని సాధించలేకపోయింది. చివరి రెండు ఓవర్లలో కరేబియన్ జట్టు 24 పరుగులు సాధించి ఓటమి పాలైంది. జెమిసన్ కీలక వికెట్లు పడగొట్టగా, హెన్రీ, ఫాక్స్, సాన్‌ట్నర్ తలా ఒక వికెట్ తీశారు.

### ఉమెన్స్ ఛాంపియన్స్..

## చరిత్ర సృష్టించిన ఈస్ట్ బెంగాల్

### ఖాటూన్‌పై 3-1తో విజయం



**న్యూఢిల్లీ:** ఉమెన్స్ ఛాంపియన్స్ లీగ్ 2025లో తొలిసారి భారత్ మహిళల జట్టుగా తూర్పు బెంగాల్ సంచలన రికార్డు నమోదు చేసింది. సోమవారం జరిగిన ఈ మ్యాచ్లఓ బామ్ ఖాటూన్‌పై 3-1 విజయంతో తూర్పు బెంగాల్ విజయం సాధించింది. దీంతో ఎఎఫ్‌సి ఉమెన్స్ ఛాంపియన్స్ లీగ్‌లో మెయిన్‌డ్రా మ్యాచ్‌ను గెలిచిన తొలి భారత జట్టుగా తూర్పు బెంగాల్ నిలిచింది. రెడ్ అండ్ గోల్డ్ బ్రిగేడ్ ఇండియన్ ఉమెన్స్ లీగ్ ఛాంపియన్లుగా పోటీలోకి ప్రవేశించింది. 4వ నిమిషం ప్రారంభంలోనే తూర్పు బెంగాల్ గోల్ చేసింది. టాలిస్మాన్ ఫజిలా ఇక్వాపుట్ కొట్టిన బ్లాక్ షాట్ తర్వాత శిల్కీ దేవి హేమామ్ రీబౌండ్‌ను సద్వినియోగం చేసుకుని ఓపెనర్‌ను గోల్‌గా మార్చింది. క్రియేటర్ నుండి ఫినిషర్‌గా మారిన ఫజిలా ఇక్వాపుట్, బామ్ ఖాటూన్ డిఫెన్స్‌ను దాటి క్లినికల్ లో షాట్ వేసి తూర్పు బెంగాల్ ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. రెండవ అర్ధభాగంలో బామ్ ఖాటూన్ 52వ నిమిషంలో మోనా హామోడి పెనాల్టీని గోల్‌గా మార్చడం ద్వారా ఒక గోల్‌ను వెనక్కి తీసుకుంది. భారత జట్టు అనేక అవకాశాలను సద్వినియోగం చేసుకుంది. చివరకు 88వ నిమిషంలో భీమా గోల్ వచ్చింది, ఈ 3-1 విజయంతో, తూర్పు బెంగాల్ తమ తినీది ఉమెన్స్ ఛాంపియన్స్ లీగ్ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది.

# సెన్సెక్స్, నిఫ్టీల్లో లాభాల దూకుడు..




**ముంబయి, నవంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరో రోజు కూడా లాభాల జోరును కొనసాగించాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, దేశీయంగా కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సోమవారం లాభాలతో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 388.17 పాయింట్లు పెరిగి 84,950.95 వద్ద స్థిరపడింది. మరోవైపు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ సూచీ కూడా 103.40 పాయింట్లు లాభపడి 26,013.45 వద్ద ట్రేడింగ్ ముగించింది. నిఫ్టీకి కీలకమైన సైకలాజికల్ మార్కు కావడం గమనార్హం. సోమవారం ఉదయం సెన్సెక్స్ 84,700.50 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైంది. ట్రేడింగ్ సెషన్ మొత్తం సానుకూలంగానే సాగింది. ఇంట్రాడేలో 84,988.09 వద్ద గరిష్ఠ స్థాయిని, 84,581.08 వద్ద కనిష్ఠ స్థాయిని తాకింది. విశ్లేషకుల ప్రకారం, మిడ్‌క్యాప్ కంపెనీలు రెండో త్రైమాసికంలో అంచనాలకు మించి మంచి ఫలితాలను ప్రకటించడంతో ఇన్వెస్టర్లలో విశ్వాసం పెరిగింది. ఇది మార్కెట్ వృద్ధికి దోహదపడింది. భవిష్యత్తులో కీలకమైన వాణిజ్య ఒప్పందాలు కుదిరితే మార్కెట్ మరింత ముందుకు దూసుకెళ్లే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. సెన్సెక్స్30 షేర్లలో మారుతీ సుజుకి, కొటక్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, టైటన్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పవర్‌గ్రిడ్, ఎల్‌అండ్‌టీ, ఎన్‌టీపీసీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మరోవైపు టాటా మోటార్స్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్ నష్టాలను చవిచూశాయి. దాదాపు అన్ని రంగాల సూచీలు లాభాల్లోనే ముగిశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఆటో, ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది.

## అణువిద్యుత్‌రంగంలోకి ఎన్టీపీసీ మెగా ఎంట్రీ




**న్యూఢిల్లీ, నవంబరు 17:** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ విద్యుదుత్పత్తి సంస్థ అయిన నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ) అణు విద్యుత్ రంగంలోకి ప్రవేశిస్తోంది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 700, 1000, 1600 మెగావాట్ల సామర్థ్యంతో అణు విద్యుత్ ప్రాజెక్టులను స్థాపించడానికి సిద్ధమవుతోంది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు గుజరాత్, మధ్యప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను అన్వేషిస్తున్నట్లు సంస్థ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఆటమిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు (ఏఈఆర్‌బీ) అనుమతించిన ప్రాంతాల్లోనే ఈ ప్లాంట్లను నిర్మించనున్నారు. 2047 నాటికి దేశంలో 100 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా, ఎన్‌టీపీసీ 30 గిగావాట్ల వాటాను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఒక గిగావాట్ సామర్థ్యం గల అణు విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి సుమారు రూ.15,000 కోట్ల నుంచి రూ.20,000 కోట్ల వరకు పెట్టుబడి అవసరమవుతుందని అంచనా. ప్రాజెక్టు ప్రణాళిక దశ నుంచి ఉత్పత్తి ప్రారంభం కావడానికి కనీసం మూడేళ్ల సమయం పడుతుందని సంస్థ భావిస్తోంది. ఈ ప్లాంట్లకు అత్యంత కీలకమైన ముడిపదార్థం యురేనియం సమీకరణపై ఎన్‌టీపీసీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందుకోసం యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో వాణిజ్య, సాంకేతిక ఒప్పందం కుదుర్చుకుంది. విదేశాల్లోనూ యురేనియం ఆస్తుల సమీకరణకు ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం ఎన్‌టీపీసీకి దేశవ్యాప్తంగా బొగ్గు, గ్యాస్, సౌర, జలవిద్యుత్ ప్లాంట్ల ద్వారా 84,848 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉంది. ఇప్పటికే రాజస్థాన్‌లో న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్‌తో కలిసి రూ.42,000 కోట్లతో ఓ అణు విద్యుత్ ప్లాంటును నిర్మిస్తోంది.

# భారీగా క్షీణించిన బిట్‌కాయిన్




**ముంబయి, నవంబరు 17:** ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ సోమవారం భారీగా పతనమైంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వచ్చే నెలలో వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు బలహీనపడటంతో, ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపారు. దీంతో బిట్‌కాయిన్ ధర ఆరు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ట్రేడింగ్‌లో ఒకదశలో 92,971 డాలర్ల వద్దకు పడిపోయిన బిట్‌కాయిన్, ప్రస్తుతం 0.5శాతం నష్టంతో 95,165 డాలర్ల వద్ద కదలాడుతోంది. వారం రోజుల్లోనే బిట్‌కాయిన్ 10శాతానికి పైగా నష్టపోయింది. వరుసగా మూడోవారం కూడా నష్టాలను నమోదు చేసింది. ఈ ఏడాది ఆరంభంనుంచి సాధించిన 30శాతం లాభాలను తుడిచిపెట్టింది. అక్టోబర్‌లో 1,26,000 డాలర్ల రికార్డు స్థాయిని తాకిన ఈ క్రిప్టో కరెన్సీ, ఇప్పుడు అధికారికంగా బేర్ మార్కెట్‌లోకి ప్రవేశించింది. బిట్‌కాయిన్‌తో పాటు ఇతర ప్రధాన కాయిన్లయిన ఇథీరియం, సొలానా, డోజీకాయిన్ కూడా నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. అయితే, ఎక్స్‌ఆర్‌పీ మాత్రం స్వల్పంగా లాభపడింది. యూఎస్‌లో ద్రవ్యోల్బణ భయాలు మళ్లీ పెరగడం, ఫుడ్ ధరలను అదుపు చేసేందుకు సుంకాల కోతపై అధ్యక్షుడు ట్రంప్ సంకేతాలు ఇవ్వడం వంటి అంశాలు మార్కెట్‌ను ప్రభావితం చేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మడ్రెక్స్ సీఈఓ ఎడుల్ పటేల్ మాట్లాడుతూ ధర తగ్గిన ప్రతీసారి పెద్ద ఇన్వెస్టర్లు కొనుగోలు చేస్తుండటం సానుకూల అంశం. 92,700 డాలర్ల వద్ద కొత్త మద్దతువస్తోందని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో లిక్విడిటీ తక్కువగా ఉందని, సంస్థాగత, రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి ఆసక్తి కరువైందని పై42 సీఈఓ అవినాశ్ శేఖర్ అన్నారు.

## రూ.లక్షకోట్ల విలువ దాటేసిన స్టాక్‌బ్రోకరేజి 'గ్రో'


**ముంబయి, నవంబరు 17:** స్టాక్ బ్రోకింగ్ సంస్థ 'గ్రో' పేరెంట్ కంపెనీ బిలియన్ బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ లిమిటెడ్ షేర్లు స్టాక్ మార్కెట్‌లో దూసుకెళ్తున్నాయి. గత వారంలోనే స్టాక్ మార్కెట్‌లోకి ఈ కంపెనీ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. మంచి లాభాలతో లిస్టింగ్ అయిన ఈ స్టాక్ వరుసగా నాలుగో రోజూ భారీ లాభాల్లో దూసుకెళ్తోంది. తమ ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందిస్తోంది. సోమవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఈ స్టాక్ పనితీరు గమనిస్తే జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ 50 ఇండెక్స్‌లో 14.66 శాతం లాభంతో రూ.170.3 వద్ద ట్రేడవుతోంది. ఈ స్టాక్ ఇంట్రాడేలో చూసుకుంటే రూ. 154.15 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ 15 శాతం మేర లాభంతో సరికొత్త 52వారాల గరిష్ఠ ధర రూ. 171.70ని తాకింది. ఆ తర్వాత కాస్త వెనక్కి తగ్గింది. 33.19కోట్ల షేర్లు చేతులు మారినట్లు తెలుస్తోంది. ఈ స్టాక్ లిస్టింగ్ ధరనే 52 వారాల కనిష్ఠ ధరగా ఉంది. అంటే లిస్టింగ్ తర్వాత దూసుకెళ్తూనే ఉంది. ఈ స్టాక్ ఐపీఓ ప్రైస్ బ్యాండ్ రూ. 100 నుంచి చూసుకుంటే 70శాతం మేర లాభాలు అందించింది. అదే లిస్టింగ్ ధర రూ. 112తో పోల్చి చూస్తే 53 శాతం మేర లాభాలు అందించింది. దీంతో ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 1లక్ష కోట్ల మార్క్ దాటింది. బిలియన్ బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ స్టాక్ గత వారం 14 శాతం ప్రీమియంతో స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ అయింది. ఈ ఐపీఓ ఇష్యూ ధర రూ. 100తో పోలిస్తే ఎన్ఎస్ఈఓలో 12 శాతం లాభంతో రూ.112 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. అదే రోజున రూ. 128.85 వద్ద ముగిసింది. ఆ తర్వాత కంపెనీ షేర్లు 53 శాతం మేర పెరిగాయి. రూ. 6,632 కోట్ల నిధులు సమీకరించే లక్ష్యంతో కంపెనీ పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ఐపీఓలో భాగంగా ప్రైస్ బ్యాండ్ రూ. 95 నుంచి రూ. 100గా నిర్ణయించారు. 17 రెట్లకు పైగా సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. 2025 జూన్ నెల నాటికి కంపెనీ 26 శాతం మేర మార్కెట్ వాటాతో ఉంది.

# కాగ్నిజెంట్ నిఘాపై ఉద్యోగుల్లో తీవ్ర నిరసన



**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఐటీ దిగ్గజాలలో ఒకటైన కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ తమ ఉద్యోగుల పని తీరును అతి సూక్ష్మ స్థాయిలో పర్యవేక్షించేందుకు షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఎంపిక చేసిన ప్రాజెక్టుల్లో పని చేసే ఐటీ ఉద్యోగులపై ప్రత్యేక నిఘా పెట్టింది. ఆయా సిబ్బంది ల్యాప్‌టాప్ కార్యకలాపాలు, మౌస్ లేదా కీబోర్డ్ కదలికలు, వారు సందర్శించే వెబ్‌సైట్లపై నిఘా పెట్టేందుకు ప్రత్యేక ప్రోహాన్స్ వంటి వర్క్ ఫోర్స్ మేనేజ్మెంట్ సాఫ్ట్‌వేర్లను ఉపయోగిస్తోందట. ఈ నిర్ణయం వివాదాస్పదంగా మారింది. ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఉద్యోగుల ప్రతి కదలికపై నిఘా పెట్టే నిర్ణయం సరికాదని ఐటీ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్య ఉద్యోగుల వ్యక్తిగత గోప్యతను, స్వేచ్ఛను హరించేదిగా ఉందని, వారిపై కంపెనీకి నమ్మకం లేదని సూచించేదిగా ఉందని పేర్కొంటున్నారు. కాగ్నిజెంట్ అంతర్గత శిక్షణా మాడ్యూళ్ల ప్రకారం ఈ కొత్త నిఘా విధానం ద్వారా ఉద్యోగుల కార్యకలాపాలను కొలిచేందుకు నిర్దిష్ట ప్రమాణాలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. మౌస్ లేదా కీబోర్డ్ కదలికలు లేకుండా 5 నిమిషాలు గడిస్తే ఆ ఉద్యోగి పని చేయడం లేదని పరిగణిస్తారు. అలాగే 15 నిమిషాల పాటు సిస్టమ్ టూల్స్ కదలికలు లేకపోతే సిస్టమ్‌కు దూరంగా ఇతర పనుల్లో నిమగ్నమైనట్లు గుర్తిస్తారు. ప్రోహాన్స్ సాఫ్ట్‌వేర్ వంటి వాటితో ట్రాక్ చేసిన డేటాను ఉద్యోగుల వ్యక్తిగత పనితీరు మదింపు కోసం ఉపయోగించబోమని కాగ్నిజెంట్ చెప్పినట్లు తెలుస్తోంది. మైక్రో ట్రాకింగ్ అనేది ఉద్యోగుల మానసిక ఆరోగ్యం, ఉత్పాదకత, స్వేచ్ఛకు తీవ్రమైన నష్టం కలిగించే చర్యగా విమర్శలు వెల్లువెత్తుతున్న క్రమంలో ఈ మేరకు కంపెనీ స్పందించినట్లు సమాచారం. అయితే, కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయం వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న ఉద్యోగులు నిరంతరం తమపై ఎవరో నిఘా పెడుతున్నారనే ఒత్తిడికి లోనవుతారని ఐటీ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అస్తవ్యస్తమవుతుందని, వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల మధ్య ఉన్న గీత చెరిగిపోతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని ప్రాజెక్టులు, క్రిటికల్ వెబ్‌సైట్లను ట్రాక్ చేయడం ద్వారా వ్యక్తిగత గోప్యత ఉల్లంఘనకు గురవుతుందంటున్నారు. ఉద్యోగులపై నమ్మకం ఉంచకుండా కేవలం ల్యాప్ టాప్ కదలికలను బట్టి వారి పనితీరును అంచనా వేయడం అనేది కార్పొరేట్ నైతికతకు విరుద్ధమని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.

## టిసిఎస్‌కు లేబర్ కమిషనర్ నోటీసులు..




**ముంబయి, నవంబరు 17:** ఐటీ రంగంలో మార్కెట్ విలువ పరంగా అతిపెద్ద కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌కు కష్టాలు ఎదురవుతున్నాయి. త్రైమాసిక ఫలితాల్ని ప్రకటించిన సమయంలో ఉద్యోగుల తొలగింపుపైనా ప్రకటనచేసింది. దాదాపు 2శాతం వరకు ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సంఖ్య సుమారు 20 వేల వరకు ఉందని టెక్‌నిపుణులు అంచనావేసారు. టీసీఎస్ ఉద్యోగుల సంఖ్య మొత్తంగా త్రైమాసికం ప్రాతిపదికన చూస్తే 20 వేల మంది వరకు తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే ఇప్పుడు ఆ సంస్థను చిక్కుల్లో పడేసింది. తమ ఉద్యోగుల తొలగింపు విధానాల కారణంగా వివాదంలో చిక్కుకుంది. ఇప్పుడు పుణె లేబర్ కమిషనర్ నుంచి టీసీఎస్‌కు సమన్లు జారీ అయ్యాయి. ఐటీ ఉద్యోగుల సంఘం అయిన నాస్కెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్‌నుంచి ఎన్నో ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో లేబర్ కమిషనర్ చర్య తీసుకుంది. బాధిత ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు వచ్చినట్లు నైట్స్ పేర్కొంది. గత కొన్నినెలలుగా టీసీఎస్ ఉద్యోగుల నుంచి పెద్దసంఖ్యలో ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. ఫిర్యాదుల్లో ప్రధాన అంశాల విషయానికి వస్తే ఆకస్మిక తొలగింపులు, బలవంతంగా రాజీనామాలు చేయించడం, చట్టబద్ధంగా రావాల్సిన బకాయిల్ని నిరాకరించడం, నియంతృత్వ విధానాలు వంటివి ఉన్నట్లు నాస్కెంట్ వివరించింది. తమకు అందిన డాక్యుమెంటేషన్‌ను సమీక్షించిన తర్వాతే అధికారులకు ఫిర్యాదులు దాఖలు చేసేందుకు ఉద్యోగులకు సహాయం చేసినట్లు నైట్స్ స్పష్టం చేసింది. తాజా పరిణామం ఐటీ రంగంలోని ఉద్యోగుల హక్కులపై చర్చను తిరిగి ప్రారంభించింది. ఇలాంటి సమస్యల్ని ఎదుర్కొంటున్న ఉద్యోగులు అంతా ముందుకు వచ్చి తమ హక్కుల గురించి పోరాడాలని నైట్స్ ప్రోత్సహిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై సెప్టెంబర్ త్రైమాసికంలో దేశంలోని 6 అతిపెద్ద ఐటీ కంపెనీలు అన్నీ కలిపి కేవలం 952 మంది ఉద్యోగుల్ని మాత్రమే చేర్చుకున్నట్లు వెల్లడి అయింది. ఇది అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 77 శాతం తగ్గింది. ఇక్కడ ప్రధానంగా టీసీఎస్‌లోనే ఉద్యోగుల సంఖ్య తగ్గింది. మిగతా 5 కంపెనీలన్నీ కలిపి 20వేల మందికిపైగా నియమించుకున్నాయి. ఇదే సమయంలో సైలెంట్ లేఆఫ్స్ అనే మరో అంశం తెరపైకి వచ్చింది. ఈ సంవత్సరం సుమారు 50వేల మందికిపైగా ఉద్యోగాలు కోల్పోతారని నిపుణులు అంచనా వేస్తున్నారు. పెద్ద, మధ్య స్థాయి టెక్ కంపెనీలు ఉద్యోగుల్ని సైలెంట్‌గా రాజీనామాలు చేయాలని ఇతరత్రా ఉద్యోగాలు చూసుకోవాలని బలవంతం చేస్తున్నట్లు వినిపిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.




## కార్తీకమాసం చివరి సోమవారం.. ఆలయాల్లో పోటెత్తిన భక్తులు

### శోభాయమానంగా దీపాల వెలుగులో శివాలయాలు

విశాఖపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త

కార్తీకమాసం నాలుగో సోమవారం కావడంతో శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. శివనామస్మరణతో భక్తులు ఉపవాసాలు ఉన్నారు. వేకువజాము నుండి ఆలయాల్లో శివునికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అధికారులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు. అభిషేకాల కోసం వచ్చిన భక్తులకు, స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు వేరువేరు క్యూ లైన్ లో ఏర్పాటు చేసి దర్శనాలు ఆలస్యం 10వ పేజీలో



# మన్యంలో జోరుగా నల్లరాయి క్వారీ అక్రమ తవ్వకాలు..!



- -మన్యంలో క్వారీలు లీజుల్లో బినామీలదే హవా..!
- -ఏడాదిన్నరగా అనధికారికంగా జి.మాడుగుల మండలం, ఈదులబయలులో నల్లరాయి క్వారీ తవ్వకాలు
- -మన్యంలో నాలుగు క్వారీలకు మాత్రమే అనుమతులు
- -ఈదులబయలు క్వారీకి అనుమతులు లేవు: జిల్లా మైనింగ్ అధికారి ఆనంద్ స్పష్టీకరణ


(ప్రభాతవార్త-పాడేరు/జి. మాడుగుల)

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలో అక్రమ క్వారీ తవ్వకాలు అధికమయ్యాయి. బినామీలు పేరుతో క్వారీల అనుమతులు పొందుతూ గనులు భూగర్భ శాఖ అధికారులు నిబంధనలు మేరకు ఇచ్చిన అనుమతులను మించి మరీ మైనింగ్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటు పర్యావరణానికి ముప్పు కలిగిస్తూ.. మైనింగ్ అధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తూ.. అక్రమంగా మైనింగ్ చేస్తూ ఖనిజ సంపదను కొల్లగొడుతున్నారు. మన్యంలోని జి.మాడుగుల మండలం పరిధిలోని సింగర్భ పంచాయితీ జి.నిట్టాపుట్టులో అక్రమంగా నల్లరాయి తవ్వకాలు అధికమయ్యాయి. పెద్ద ఎత్తున బినామీలు అక్రమ క్వారీ తవ్వకాలు చేస్తూ.. కోట్లాది రూపాయలు సంపాదిస్తూ.. పర్యావరణానికి తూట్లు పొడిస్తున్నారు. కాగా.. ఏజెన్సీలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గిరిజనులకు మాత్రమే క్వారీల లీజులు ఇవ్వాల్సి ఉంది. అయితే మైదానం ప్రాంతానికి చెందిన బడామైనింగ్ డాన్‌లు గిరిజనేతరు లు స్థానిక అమాయక గిరిజనులకు డబ్బులు ఎరగా చూపి గిరిజనుల పేర్లతో వివిధ మైనింగ్ క్వారీలను లీజుకు దక్కించుకొని కొట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఏజెన్సీలో ఏ క్వారీ లీజులను పరిశీలించినా లీజు స్థానిక గిరిజనుడుడైనా దాని వెనుక డబ్బులు పెట్టుబడులు అన్నీ బినామీలదే అనేది బహిరంగ రహస్యం. ఏజెన్సీలో నల్లరాయి క్వారీలు లీజుకు పొందిన బినామీలు అనుమతులకు మించి తవ్వకాలు విస్తరించి బ్లాస్టింగ్ లకు పాల్పడుతూ అటవీ శాఖ అధికారులను సైతం మైనింగ్ గ్యాంగ్ బురిడీ కొట్టిస్తున్నారు. ఏజెన్సీలో రిజర్వు ఫారెస్ట్ 10వ పేజీలో

### విశాఖలో పెట్టుబడుల పరంపరతో..

## ఊపందుకోనున్న 'రియల్' భూం!

- -సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషితో విశాఖకు త్వరలో దిగ్గజ సంస్థలు
- -ఇప్పటికే గూగల్ డేటా సెంటర్
- -సిఐఐ భాగస్వామ్య సదస్సులో పలు సంస్థలతో ఎంఓయూలు
- -ఐటీ సంస్థల ఏర్పాటుతో ఇక 'రియల్' జోరు



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖలో స్తబ్దతగా వున్న రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకోనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ కృషితో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొస్తున్నాయి. దీంతో.. విశాఖలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మంచిరోజులు వచ్చినట్లేనని పలువురు అంటున్నారు. ప్రస్తుతం మౌలిక సదుపాయాల విస్తరణ, పరిశ్రమల ప్రోత్సాహం, ఐటీ రంగం పరంగా పలు సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. విశాఖలో ఏర్పాటు కానున్న వివిధ సంస్థలు దాదాపుగా ఆనందపురం, భీమిలి, పద్మనాభం, పెందుర్తి తదితర మండలాలపై దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో భూములకు గిరాకీ వచ్చే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు భూములు, ప్లాట్లను కొనేవారి కంటే.. అమ్మేవారే అధికంగా వున్న విషయం తెలిసిందే. అయితే.. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వస్తుండడంతో ఇప్పటికే 'రియల్' రంగం ఊపందుకున్నా.. ఇటీవల రెండు రోజులు పాటు విశాఖలో నిర్వహించిన సిఐఐ భాగస్వామ్య సదస్సుతో ఇక్కడ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చినట్టు తెలుస్తోంది. ఐటీ పరంగా కూడా పలు సంస్థలు ఏర్పాటుకానున్నట్టు తెలుస్తోంది.

**భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో..**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుతో ఆ పరిసర ప్రాంతాల్కైన ఆనందపురం, తగరపువలస ప్రాంతాల్లో భవిష్యత్తులో భూముల ధరలు కాస్త పెరిగినట్టు తెలుస్తోంది. ఆ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే భూ విక్రయాలు జరుగుతున్నాయి. మధురవాడలో ఐటీ రంగం ఊపందుకుంటున్నందున దీని సమీప ప్రాంతాలు కూడా పెట్టుబడులకు అనుకూలంగా ఉన్నాయి. మధురవాడకు సమీపంలో ఉన్న ఎండాడలో కూడా భవిష్యత్తులో భూముల ధరలు విపరీతంగా పెరిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఇక పారిశ్రామిక కేంద్రాలు గాజువాక, కూర్మన్నపాలెంలో కూడా భూముల ధరలు పెరిగే అవకాశం ఉంది. ఉద్యోగవకాశాలు ఎక్కువగా ఉన్నందున నివాస స్థలాలకు 10వ పేజీలో

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు

### ఆలయ ప్రాంగణంలో వేద ఆశీర్వచన మండపం ప్రారంభించిన ఎమ్మెల్యే



విశాఖపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త

దక్షిణ నియోజవర్గ శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతుల వివాహ వార్షికోత్సవ దినోత్సవం పురస్కరించుకొని శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారిని సోమవారం దర్శించుకొన్నారు. అమ్మవారి గర్భాలయంలో పసుపు, కుంకుమ, పలు సుగంధ ద్రవ్యాలతో స్వయంగా ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ అమ్మవారికి విశేష పూజ నిర్వహించి, వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదములు అందజేశారు. అనంతరం ఆలయ ఆవరణలో వేద ఆశీర్వచనం మండపం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆలయ ప్రారంభించారు. త్వరలో జరగనున్న అమ్మవారి మార్గశిర మాసోత్సవములకు సంబంధిం చిన ఏర్పాట్లు పరిశీలించారు. ఈఓ శోభారాణి, ఏఈఓ ఆనంద్, ఈఈ రమణ, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## అక్రమంగా దేశంలో చొరబడ్డ ఇద్దరు బంగ్లాదేశీయులు

### అనకాపల్లి రైల్వే స్టేషన్లో అరెస్ట్ -14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్‌ను విధించిన కోర్టు



అనకాపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త

పాస్ పోర్ట్, వీసా లేకుండా అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన ఇద్దరు బంగ్లాదేశ్‌కు చెందిన వారిని అనకాపల్లి పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అక్రమంగా భారతదేశంలో చొరబడిన ఇద్దరు బంగ్లాదేశీయుల గురించి ఇంటెలిజన్స్ వర్గాల సమాచారం మేరకు ఎస్ఐ కె.సంతోష్ కుమార్, టౌన్ పోలీస్ 10వ పేజీలో

# ఈపీడీసీఎల్‌లో 100 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు



### ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి

విశాఖపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని వినియోగదారులకు 100 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 31 వేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసామని సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఇప్పటివరకు 1,00,026 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన 31,022 రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను గ్రిడ్ కు అనుసంధానించడం జరిగిందని సీఎండీ తెలిపారు. ఏలూరు జిల్లాలో 4,134 మంది వినియోగదారులకు 13,491 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లు, కాకినాడ 3,960 మందికి 12,923 కిలోవాట్లు, విశాఖపట్నం 3,715 మందికి 13,131 కిలోవాట్లు, తూర్పుగోదావరి 3,532 మందికి 11,516 కిలోవాట్లు, పశ్చిమగోదావరి 3,382 మందికి 10,945 కిలోవాట్లు, శ్రీకాకుళం 3,366 మందికి 10,326 కిలోవాట్లు, విజయనగరం 3,279 మందికి 10,242 కిలోవాట్లు, అనకాపల్లి 2,841 మందికి 8,712 కిలోవాట్లు, డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ 1,934 మందికి 6,091 కిలోవాట్లు, 10వ పేజీలో

# ఒక్క ప్రాజెక్టు తెచ్చినట్టు నిరూపించినా రాజీనామా..

### వైసీపీకి గంటా సవాల్



విశాఖపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త

వైసీపీ హయాంలో మొదలు పెట్టి పూర్తి చేసి.. ప్రారంభించిన ఒక్క ప్రాజెక్టు చూపించినా పదవికి రాజీనామా చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సవాల్ చేశారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయిదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కియా వంటి చెప్పుకోదగ్గ ఒక్క కంపెనీని కూడా రాష్ట్రానికి తీసుకు రాలేకపోయిందని చెప్పారు. విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో జరిగిన భాగస్వామ్య సదస్సుతో ప్రపంచమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోందని పేర్కొన్నారు. 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారని.. ఎనర్జీ, ఐటీ, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర 13 కీలక రంగాల్లో రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి మారడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే రూ.20 లక్షల కోట్ల ప్రాజెక్టులు వచ్చాయని చెప్పారు. సీఎం చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ తో రాష్ట్రం పెట్టుబడుల ఆకర్షణలో మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణాలను వెనక్కు నెట్టి.. మొదటి స్థానంలో ఉందన్నారు. గూగుల్, రిలయన్స్, బ్రూక్ ఫీల్డ్ డేటా సెంటర్ల ఏర్పాటు ద్వారా విశాఖకు రూ. 3.50 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని వెల్లడించారు. జగన్మోహన్ రెడ్డి అయిదేళ్ల హయాంలో ఒక్కసారి మాత్రమే పెట్టుబడిదారుల సదస్సును విశాఖలో నిర్వహించారని.. సూటు, బూటు వేసి ఫేక్ ప్రతినిధులతో చేసిన ఉత్తుత్తి ఒప్పందాల బండారాన్ని సోషల్ మీడియా బహిర్గతం చేయడంతో రాష్ట్రం పరువు పోయిందన్నారు. విశ్వసనీయత కలిగిన కంపెనీలు, ప్రతినిధులకు మాత్రమే సీఎం చంద్రబాబు, ఐటీ 10వ పేజీలో

## ఏళ్ల నాటి దివ్యాంగుల కళ.. నెరవేరిన వేళ

### గోపాలపట్నం ప్రభుత్వాసుపత్రిలో "సదరం" లాంచనంగా ప్రారంభించిన గణబాబు


10లో

## 37వ వార్డులో శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ షెడ్‌ను ప్రారంభించిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### రూ.1,39,000 నిధులతో ఆలయ షెడ్ నిర్మాణం పూర్తి -ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేసిన స్థానిక ప్రజలు


10లో

### సిఐఐ భాగస్వామ్య సదస్సులో..

## ఆకర్షణీయంగా నిలిచిన 'గ్రేటర్'

### విశాఖ నగర సుందరీకరణకు ముగ్ధులైన ప్రపంచ దేశాల ప్రతినిధులు -జీవీఎంసీ అధికారులకు, ఉద్యోగులకు, పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక అభినందనలు : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్


10లో

### తప్పుడు డాక్యుమెంట్లతో

## అపార్ట్‌మెంట్ నిర్మాణాలు?


10లో

**అధికారుల బురిడీ కొట్టిస్తున్న కేటుగాళ్లు - మోసపోతున్న అమాయక ప్రజలు - ఆదిలోని నిర్మాణం ఆగితే ప్రజలకు మేలు చేసినట్టే -అధికారులు దృష్టి సారించాలంటున్న ప్రజలు, ప్రజా సంఘాలు**

## ఘనంగా డా.భీమారావు విగ్రహావిష్కరణ

విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త



మహాత్ కాలనీలో డా.భీమారావు, ఎస్సీ సంక్షేమ సేవా సంఘం కమిటీ వారి ఆధ్వర్యంలో రాజ్యాధిక సభ్యులు గొల్ల బాబురావు చేతుల మీదుగా డా.భీమా రావు, విగ్రహ ఆవిష్కరణ చేయగా శిలాఫలకాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు, అలాగే వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ చేతుల మీదుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఈ సభా కార్యక్రమాన్ని సభాధ్యక్షులు రెయ్యి వెంకటరమణ చేతుల మీద ఆరంభించడం జరిగినది. అనంతరం గౌరవ రాజ్య సభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని మతోన్మాదులు అడుగడుగునా రాజ్యాంగాన్ని విస్మరిస్తున్నారు రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన విద్యా వైద్యం ఆరోగ్య రంగంలో ప్రభుత్వ అధీనంలో నడపడం వలన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్లకి ఉద్యోగ అవకాశ వచ్చినవి ఈ బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వచ్చిన ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితిలు ఉన్నాయి. అలాగే గౌరవ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ దళితులకే నాయకుడు కాదని ఆ దేశానికే ముద్దుబిడ్డ అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో విగ్రహ విరాళాధాత ఎద్దు పైడి రాజు గారు, జెవి ప్రభాకర్, భీమ్ సేన మామిడి రవి సిద్ధార్థ, బోనీ శివరామకృష్ణ, మంచా నాగమల్లేశ్వరి, చింతాడ సూర్యం, నేతల ఫోగేష్, పొన్నాడ అప్పారావు మాస్టర్, బుడుమూరు తిరుమల రావు, శ్రీను, రాణి, రత్న, ధర్మావతి, గణేష్, వెంకటరమణ, అప్పలరాజు, భాస్కర్, భీమ్ రావు, ఎస్సీ సంక్షేమ సేవా సంఘం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా దేశంలో చొరబడ్డ ఇద్దరు బంగ్లాదేశీయులు

9వ పేజీ తరువాయి ..

సిబ్బంది కలిసి రైల్వే స్టేషన్ పాత బుకింగ్ కౌంటర్ వద్ద ఇద్దరు వ్యక్తులను (ఒక మగ వ్యక్తి, ఒక మైనర్ బాలిక) అదుపులోకి తీసుకున్నట్లు సిఐ ప్రేమ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విచారించిన అనంతరం అందులో విక్రమ్ అలీ అలియాస్ మహాద్ తయ్యబ్ అను మగ వ్యక్తి ఐదవరకు బంగ్లాదేశ్ నుండి ఎటువంటి పాస్పోర్ట్, వీసా లేకుండా బోర్డర్ దాటి 2012 వ సంవత్సరంలో ఇండియాలోకి చొరబడి ఉత్తరప్రదేశ్ దగ్గర అలీగఢ్ కు చేరుకొని అక్కడే 10 సంవత్సరాలు పాటు నివాసముండి తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కాకినాడ జిల్లా, దుమ్ములపేటకు వచ్చి అక్కడే నివాసం ఉంటున్నాడన్నారు. రెండు నెలల క్రితం బంగ్లాదేశ్ రిఫ్యూజీ క్యాంప్ నివాసి అయిన మైనర్ బాలికను పెళ్లి చేస్తానని నమ్మించి సదరు దేశ బోర్డర్ దాటించి కాకినాడ, దుమ్ములపేట లో ఉన్న తన ఇంటి వద్దకు తీసుకువచ్చి రెండు నెలలుగా బంధించాడని తెలిపారు. సదరు విషయమై అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పోక్సో యాక్ట్ 2012, ఫారినర్స్ యాక్ట్, పాస్పోర్ట్ యాక్ట్ లను అనుసరించి సిఐ ప్రేమ్ కుమార్ మైనర్ బాలికను సంరక్షణ నిమిత్తం హోమ్ కు తరలించి, సదరు మగ వ్యక్తిని కోర్టులో సంబంధిత రికార్డులతో ప్రవేశపెట్టగా 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ ను విధించి విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించడమైనదని తెలిపారు.

## ఒక్క ప్రాజెక్టు తెచ్చినట్టు నిరూపించినా రాజీనామా..

9వ పేజీ తరువాయి ..

శాఖ మంత్రి నారా లోకేష్ సదస్సులో అవకాశం కల్పించారని తెలిపారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నామని సీఈఓ సుందర్ పిచ్చయ్ మూడు నెలల ముందు ప్రకటిస్తే.. వైసీపీ హయాంలోనే దాన్ని తీసుకు వచ్చామని ఆ పార్టీ నేతలు ప్రకటించడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు.

### స్టీల్ ప్లాంట్ రాష్ట్ర ప్రజల భావోద్వేగం

వైజాగ్ స్టీల్ ప్లాంట్ అనేది కేవలం పరిశ్రమ కాదని.. ఆంధ్రుల భావోద్వేగమని, దానిపై రాజకీయం చేయడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని గంటా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థకు నీరు.. కరెంటు వంటి అంశాల్లో రాష్ట్రం రూ.2,600 కోట్ల మినహాయింపు ఇవ్వడమనేది దేశ చరిత్రలో ప్రప్రథమమని చెప్పారు. స్టీల్ ప్లాంట్ అభివృద్ధిలో కార్మికులది ప్రశంసనీయమైన పాత్ర అని పేర్కొంటూ.. కష్ట సమయంలో స్టీల్ ప్లాంట్ ప్రగతికి కఠిన నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కేంద్రం రూ.11,400 కోట్ల ప్యాకేజీ ప్రకటించడం వెనుక సీఎం చంద్రబాబు కృషి ఉందని పేర్కొన్నారు. దేశానికి వచ్చే ప్రతి 3 ప్రాజెక్టుల్లో ఒకటి ఆంధ్రప్రదేశ్ కు వస్తుందని.. రాష్ట్రానికి వచ్చే ప్రతి 3 ప్రాజెక్టుల్లో ఒకటి విశాఖకు వస్తుందన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు పీవీ నరసింహం, లొడగల అప్పారావు, భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, శాఖారి శ్రీనివాస్, గాడు అప్పలనాయుడు, మొల్లి లక్ష్మణరావు, మహంతి శివాజీ పాల్గొన్నారు.

## విశాఖలో పెట్టుబడుల పరంపరతో..

9వ పేజీ తరువాయి ..

డిమాండ్ నెలకొంది. నగర జీవనానికి దూరంగా ప్రశాతంగా వుండాలనుకొనే వారికి పెందుర్తి, సబ్బవరం, కొత్తవలస, బీచ్ రోడ్, రుషికొండ తదితర ప్రాంతాలు అనుకూలంగా ఉన్నాయి. వైజాగ్ భవిష్యత్తులో పుంజుకుంటే ఈ ప్రాంతాల్లో కూడా రియల్ఎస్టేట్ పీక్ స్టేజ్‌కి వెళ్లే అవకాశమున్నట్టు పలువురు అభిప్రాయపడుతున్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్‌లోన్ సెంటర్-1, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీమతి గోవింద్ అనిత రెడ్డి, భర్త: సతీష్ రెడ్డి గోపాల్, ఎల్ఐజి - 127, సెక్టార్-5, ఎమ్‌విపి కాలనీ, ఎల్‌బి కాలనీ, విశాఖపట్నం - 530017. వేరొక చిరునామా: శ్రీమతి గోవింద్ అనిత రెడ్డి, భర్త : సతీష్ రెడ్డి గోపాల్, ఫ్లాట్ నెం.డి, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.65, రామ్స్ ఆర్కేడ్, సి.బి.ఎమ్. కాంపౌండ్ ఏరియా, వాల్తేరు, విశాఖపట్నం - 530017. శ్రీ సతీష్ రెడ్డి గోపాల్, తండ్రి : గోపాల్ రెడ్డి, ఎల్ఐజి - 127, సెక్టార్-5, ఎమ్‌విపి కాలనీ, ఎల్‌బి కాలనీ, విశాఖపట్నం - 530017. వేరొక చిరునామా: శ్రీ సతీష్ రెడ్డి గోపాల్, తండ్రి : గోపాల్ రెడ్డి, ఫ్లాట్ నెం.డి, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.65, రామ్స్ ఆర్కేడ్, సి.బి.ఎమ్. కాంపౌండ్ ఏరియా, వాల్తేరు, విశాఖపట్నం - 530017. (SBI Home Loan A/c No.35785630508)

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.11-08-2025న జారీచేసిన డిమాండ్ నోటీసు (తేది. 27.08.2025 న వార్త మరియు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించబడినది) లో తెలిపిన విధంగా తేది.11-08-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.23,42,154/- (అక్షరాల ఇరవై మూడు లక్షల నలభై రెండు వేల నూట యాభై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.12.08.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.28.10.2025న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.30-10-2025న (వార్త (తెలుగు) మరియు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.11-08-2025 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, వాల్తేరు వార్డు యొక్క టి.ఎస్.నెం.1036, బ్లాక్ నెం.46, ఆమోదవు లే అవుట్ నెం.16/1961 లోని ప్లాట్ నెం.65, సి.బి.ఎమ్. కాంపౌండ్ ఏరియా వద్ద 570 చ॥గ॥లు లేదా 476.59 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 40.7 చ॥గ॥లు లేదా 33.09 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "రామ్స్ ఆర్కేడ్" మొదటి అంతస్తు నందు ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం.103867, అసెస్మెంట్ నెం.41000/626, డి.నెం.9-16-36/4తో గల ఫ్లాట్ నెం.డి యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.65 సి ఆమోదవు లే అవుట్ 16/61, దక్షిణం: 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.59, ఉత్తరం : ప్లాట్స్ 64 మరియు 58ల యొక్క పార్ట్. కొలతలు: తూర్పు : 27.43 మీ॥లు, దక్షిణం : 18.28 మీ॥లు, పడమర: 24.99 మీ॥లు, ఉత్తరం : 19.812 మీ॥లు., మొదటి అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.డి హద్దులు: తూర్పు : కామన్ కారిడార్ మరియు మెట్లు, దక్షిణం : ఎమ్.వెంకటేశ్వరరావు గారి ఫ్లాట్ నెం.ఎ & బి, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : ఫ్లాట్ నెం.సి.

(విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేల్ డీడ్ నెం.3710/2016, తేది.28.05.2016 ప్రకారం కలదు).

తేది: 06-11-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


## కార్తీకమాసం చివరి సోమవారం.. ఆలయాల్లో పోటెత్తిన భక్తులు

9వ పేజీ తరువాయి ..

కాకుండా ఏర్పాట్లు చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అభిషేకాలు చేసిన అనంతరం సాయంత్రం అలంకారంలో ఆ మహాశివుడు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ గంట స్తంభం వద్ద నేతి దీపాలు వెలిగించి కార్తీకమాసం నాలుగు వారాలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన మహిళలు మొక్కలు తీర్చాలంటూ స్వామి వారిని వేడుకున్నారు. ప్రధాన ఆలయాల వద్ద భక్తులకు తోపులాటలు లేకుండా పోలీసులు కూడా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మన్యంలో జోరుగా నల్లరాయి క్వారీ అక్రమ తవ్వకాలు..!

9వ పేజీ తరువాయి ..

భూముల్లో త్రవ్వకాలు జరుగుతున్నా మైనింగ్, అటవీ, రెవెన్యూ అధికారులు సైతం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. దీంతో అధికారులు బినామీ దారులకు ఈ అక్రమ మైనింగ్ కు వత్తాసు పలుకు తున్నారా?లేదా మైనింగ్ మాఫీయా వద్ద రాజీ పడు తున్నారాజి అంటూ పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అమాయక గిరిజనులను డబ్బులు ఎరగా వేసి వారి పేర్లతో గనులు భూగర్భ శాఖ (మైనింగ్ జియాలజీ శాఖ) నుంచి అనుమతులు పొందుతూ క్వారీ తవ్వకాలు చేపడుతూ అధికారులు ఇచ్చిన అనుమతులు కంటే అదనంగా అక్రమ తవ్వకాలు చేస్తూ పర్యావరణానికి ముప్పు వాటిస్తున్నారు. దీనికి ఉదాహరణగా జి.మాడుగుల మండలం సింగర్భ పంచాయితీ జి.నిట్టాపుట్టు నల్లరాయి తవ్వకాలకు గిరిజనుడు పేరిట బినామీలు గనులు, భూగర్భ జలాల శాఖ (మైనింగ్, జువాలజీ) నుంచి లీజుకు పొందారు. దీంతో జి.నిట్టాపుట్టు నల్లరాయి క్వారీ తవ్వకాలు పెద్దఎత్తున బ్లాస్టింగ్ చేస్తూ యధేచ్ఛగా క్వారీ పనులు నిర్వహిస్తూ ఉన్నారు. ఈ నల్లరాయి క్వారీ తవ్వకాలు వలన సుమారు వంద అడుగులు లోతుగా క్వారీ ఏర్పడటంతో వర్షాలు కారణంగా క్వారీలో నీరు నిల్వ ఉండి ప్రమాదకరంగా మారడంతో ఆ నీటిలో పశువులు పడి మృత్యువాత పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ క్వారీ లో నల్లరాయి తవ్వకాలు కోసం పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ లు చేస్తుండటంతో చుట్టుప్రక్కల గ్రామాల గిరిజనులు భయాందోళనకు గురవుతూ ఉంటున్నారు. గతంలో ఈ క్వారీ కారణంగా పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని క్వారీ నిలుపుదల చేసి రక్షణ కల్పించాలని కోరుతూ అప్పటి పాడేరు ఎమ్మెల్యే కొట్ట గుల్లి భాగ్యలక్ష్మికి క్వారీ పరిసర ప్రాంత గిరిజనులు ఫిర్యాదు చేయగా క్వారీ తవ్వకాలు నిలుపుదల చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించగా అప్పట్లో క్వారీని అధికారులు నిలుపుదల చేసారు. మళ్ళీ బినామీలు పైరవీలు చేసి క్వారేని తెరిపించి యధేచ్ఛగా తవ్వకాలు .. బ్లాస్టింగ్చేస్తూ నల్లరాయి సేకరణ చేస్తూ వస్తున్నారు. అంతేకాకుండా జి.నిట్టాపుట్టు క్వారీకి సమీపంలో ఈదులబయలు రిజర్వు ఫారెస్ట్ అటవీ భూముల్లో సుమారు ఏడాదిన్నరగా అనధికారి కంగా అక్రమంగా నల్లరాయి తవ్వకాల జరుగుతున్నాయి. దీంతో పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేస్తూ నల్లరాయిని బినామీలు సేకరిస్తున్నారు. ఈ అనధికార బ్లాస్టింగ్ వలన చుట్టూ ప్రక్కల ఉన్న సింగర్భ పంచాయితీ చుట్టూ ప్రక్కల ఉన్న జి.నిట్టాపుట్టు, ఈదులబయలు, నేరేడువలస తదితర గిరిజన గ్రామాల గిరిజనులు రాత్రి పూట జరుగుతున్న బ్లాస్టింగ్ శబ్దాలతో భయాందోళనకు గురవుతున్నారు. బ్లాస్టింగ్ వలన ఎటునుంచి ఎటుగా ఏ రాయి వచ్చి ఇంటిమీద పడుతుందో.. ఎవరిపై పడుతుందోనని అనుక్షణం భయం గుప్పిట్లో బ్రతుకు తున్నారు. ఈ బ్లాస్టింగ్ వలన ఆయా ప్రాంతాల పంట పొలాలు, త్రాగునీటి వనరులు కలుషితంగా మారి ప్రజలు అనా రోగ్యం పాలు అవుతూ వ్యవసాయ భూములు రైతులు నష్ట పోయే పరిస్థితి నెలకొని ఉంది. క్వారీ చుట్టుప్రక్కల ఉన్న ఆయా గ్రామాల గిరిజనులు ఈ క్వారీలు మూసి వేసి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్వారీ మూసివేసి న్యాయం చేయాలని గిరిజనుల కోరుతున్నారు.

**ఈదులబయలు అనధికార క్వారీ తవ్వకాలు మా దృష్టికి రాలేదు : అల్లూరి జిల్లా మైనింగ్ జియాలజీ అధికారి(ఎఫ్ఏసి) ఏం.ఆనంద్**

జిల్లాలో అనధికార క్వారీలు లేవని,తవ్వకాలు జరగటం లేదని, ఈదులబయలు రిజర్వు ఫారెస్ట్ భూమిలో అనధికార క్వారీ తవ్వకాలు జరుగుతున్నట్టు మాదృష్టికి రాలేదని ఐతే అటవీ శాఖ దానిపై చర్యలు తీసుకోవలసి ఉంటుందని అల్లూరి జిల్లా మైనింగ్ జియాలజీ అధికారి(ఎఫ్ ఏ సి) ఏం.ఆనంద్ వివరణ ఇచ్చారు. క్వారీల లీజు లు గ్రామ సభ ఆమోదం ఉంటేనే తవ్వకాలకు అనుమతి ఉంటుందని అయన స్పష్టం చేసారు. ఈదులబయలు క్వారీ తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవని జిల్లా మైనింగ్ అధికారి పేర్కొన్నారు. అయితే ఈ క్వారీ పై ఎటువంటి ఫిర్యాదులు కూడా రాలేదన్నారు. పాడేరు ఏజెన్సీలో ప్రస్తుతం నాలుగు క్వారీలు జి. నిట్టాపుట్టు, దేవపాలెం, కొట్నాపల్లి, మఠం క్వారీలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని ఆనంద్ స్పష్టం చేసారు. ప్రతి క్వారీకి 10 సంవత్సరాలు లీజు పొంది ఉంటుందన్నారు.అల్లూరి జిల్లాలో సుమారు 50 క్వారీలు ఉన్నాయని అయితే ప్రస్తుతం జిల్లాలో 15 క్వారీలు మాత్రమే రన్నింగ్‌లో ఉన్నాయని మిగిలిన క్వారీలు స్థానికులు వ్యతిరేకత, స్థానిక సమస్యలు, కొన్ని రెన్యువల్ లేని కారణంగా క్వారీలు మూసివేసి ఆగిపోయి ఉన్నాయని జిల్లా మైనింగ్ అధికారి ఆనంద్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా సుమారు ఏడాదిన్నర నుంచి ఈదులబయలులో క్వారీ తవ్వకాలు అనధికారికంగా జరుగుతున్నా.. మైనింగ్ అధికారుల దృష్టికి వెళ్లకపోవడం గమనార్హం.

## ఈపీడీసీఎల్‌లో 100 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు

9వ పేజీ తరువాయి ..

పార్వతీపురం మన్యం 864 మందికి 260 కిలోవాట్లు, అల్లూరి సీతారామరాజు 15 మందికి 48 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లను గ్రిడ్ కు అనుసంధానించామని వివరించారు. ఒక్కసారి పెట్టుబడితో 20 ఏళ్ల వరకు ఇంటికి సరిపడా విద్యుత్ వినియోగించడంతో పాటు, మిగిలిన విద్యుత్ ను గ్రిడ్‌కు పంపించి ఆదాయం పొందే అవకాశాలు ఉండడంపై దీనికి ఆదరణ పెరుగుతోందన్నారు. ఈ పథకాన్ని వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు తమ ఇంటి మిద్దెపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించు కొని విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకొనే అవకాశాన్ని వినియోగించుకోవాలని సీఎండి విజ్ఞప్తి చేసారు. ఈ పథకంలో భాగంగా ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకోవాలనుకొనే వినియోగదారులు తమ ఇంటి పైకప్పుపై కనీసం 100 చదరపు అడుగుల స్థలం కలిగి ఉండాలన్నారు. ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొన్నవారికి 30,000 రూపాయలు, 2 కిలోవాట్లకు 60 వేలు, 3 కిలోవాట్లకు గరిష్టంగా 78,000 రూపాయల వరకు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుకు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ఫోన్ చేయవచ్చని సీఎండి పృథ్వీతేజ్ తెలిపారు.

## తప్పుడు డాక్యుమెంట్లతో..

విశాఖపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త

రోజు ఎక్కడ ఒక దగ్గర మోసం జరుగుతూనే ఉంది. అమాయకమైన ప్రజల మోసపోతున్నారు. కేటుగాళ్ల వల్ల పడి లక్షల రూపాలు మోసపోతున్నారు. వివరాల్లోకెళ్తే అగనంపూడి రెవెన్యూ పరిధిలో 1982లో విజయలక్ష్మి కోఆపరేటివ్ సొసైటీ కింద లే ఓటు వేసి ఉన్నారు. అందులో ఒక రైతు భూమి లే ఓటుకు ఇవ్వలేదు. ఆ రైతు దగ్గర ఒక వ్యక్తి 2017లో భూ రిజిస్ట్రేషన్ చేయించుకొని బ్యాంకులో లోను కూడా తీసుకున్నారు. మరొక వ్యక్తి దొంగ రిజిస్ట్రేషన్ 2014లో పెద్ద గంట్యాడలో రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆంధ్ర బ్యాంకు మెయిన్ బ్రాంచ్ లో కోటి రూపాయల వరకు లోన్ తీసుకొని పరారయ్యాడు. వారిరువురు మధ్య కోర్టులో కేసు నడుస్తుండగా. చాకచక్యంగా ఒక బిల్డర్ అధికారాలను తప్పుదోవ పట్టిస్తూ తప్పుడు రిజిస్ట్రేషన్ లో ప్లాన్ మంజూరు చేయించుకుని అపార్ట్మెంట్ నిర్మిస్తున్నాడు. అధికారులు పూర్తి డాక్యుమెంట్లను పరిశీలించకుండా అనుమతుల మంజూరు చేశారు. నేడు కొందరు సమాచార చట్టంతో దీన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. ఇప్పటికే ఈ అపార్ట్మెంట్లో కొంతమంది ఇల్లులు కొనుక్కున్నారు. రానా రోజుల్లో ఈ కేటుగాళ్ల వల్ల ప్రజలను మోసపోకూడదని ఇలాంటి వ్యక్తుల ల్యాండ్ గ్రాఫింగు కేసులు నమోదు చేసి, ప్రజల ఆస్తులు కాపాడాలని ప్రజలు ప్రజా సంఘాల కోరుచున్నాయి. ఇప్పటికైనా జీవీఎంసీ ఉన్నత అధికారుల స్పందించి ఆదిలోన నిర్మాణం ఆపగలిగితే ప్రజలకు మేలు చేకూరుతుందని పలువురు వాపోతున్నారు. లేనిపక్షంలో ప్రజల కోర్టు చుట్టూ ప్రదక్షిణ చేయవలసి వస్తుందని, రాజకీయ నాయకుల చుట్టూ కూడా తిరగాల్సిన దయనీయ స్థితి వచ్చే ప్రమాదం ఉందని. కావున ఇలాంటి నిర్మాణాలు ఆపగలిగితే ప్రజలకు మేలు చేకూరుతుందని ప్రజా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో లోకయుక్త ఆచరించడానికి సిద్ధమవుతున్న సమాచారం చట్టంలో కార్యకర్తలు అంటున్నారు. ప్రజల మోసగిస్తున్న ఇలాంటి బిల్డర్లపై జీవీఎంసీల ప్రాణాలు మంజూరు చేయకుండా బ్లాక్లిస్టులో పెట్టాలని, వారు కోరుతున్నారు.

## ఏళ్ల నాటి దివ్యాంగుల కళ.. నెరవేరిన వేళ

గోపాలపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త

నిన్నటి వరకు తమ అంగవైకల్యాన్ని నిరూపించుకునేందుకు నానా అగచాట్లు పడిన దివ్యాంగులకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. ఇంతకాలం సదరం ధ్రువపత్రాలను పొందేందుకు నగరంలోని ఆసుపత్రులకు వెళ్లేందుకు వ్యయ ప్రయాసలను ఎదుర్కొన్న పరిసర ప్రాంత దివ్యాంగుల కష్టాలకు తెరపడింది. రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు చొరవ మేరకు గోపాలపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత సదరం (లోకో మోటార్) హెల్త్ క్యాంపు సోమవారం నుంచి ప్రారంభమైంది. క్యాంపుని ప్రారంభించిన సందర్భంగా గణబాబు మాట్లాడుతూ గత ఏప్రిల్ 25వ తేదీన కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో వివిధ ప్రాంతాలలోని పేద దివ్యాంగులు సదరం ధ్రువపత్రాలను పొందేందుకు నానా వ్యయప్రయాసలకు గురవుతున్నారని, గోపాలపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్, విమ్స్ హాస్పిటల్ లో సదరు క్యాంప్ సేవలు మంజూరు చేయాలని సూచించడం జరిగిందని తెలిపారు. కార్పొరేటర్ ఎస్.రాజశేఖర్, ఎముకల వైద్య నిపుణులు బంగారు రాజు, ఆసుపత్రి సూపరింటెండెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సిఐఐ భాగస్వామ్య సదస్సులో..

విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త

నవంబర్ 14, 15వ తేదీలలో విశాఖ వేదికగా జరిగిన 30వ సిఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం అయిందని, అందుకు విశాఖ నగరాన్ని సుందరీకరించి శాశ్వత పద్ధతిన అభివృద్ధి పరిచిన జీవీఎంసీని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రశంసలతో అభినందించారని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ప్రారంభానికి ముందుగా జివిఎంసి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన సి ఐ ఐ భాగస్వామ్య సదస్సు లో 120 పైగా దేశాల ప్రతినిధులు, అతిథులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారని, విశాఖ నగర అభివృద్ధి, సుందరీకరణను చూసి ముగ్ధులై విశాఖ నగరం ప్రపంచ దేశాలను ఆకర్షిస్తుందని వారు ప్రశంసలు కురిపించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జీవీఎంసీకి అందించిన ప్రశంసలు అధికారులకు, ఉద్యోగులకు, పారిశుధ్య కార్మికులకు ఎంతో ఆనందాన్నిస్తూ స్ఫూర్తిని కలిగించాయని, జీవీఎంసీ యంత్రాంగ నిరంతర శ్రమకు ఫలితంగా సమ్మిట్ విజయాన్ని అందించిందన్నారు. జీజీవీఎంసీ అదనప కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన ఇంజనీరు పివివి సత్యనారాయణ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి.వాసుదేవరెడ్డి, డిసిఆర్ ఎస్ శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసిపిలు, ఎసిపిలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## యువతి అదృశ్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఇంటి నుండి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైనట్టు మూడో పట్టణ పోలీసులకు పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసుల సమాచారం మేరకు, చినవాల్తేరు సమీపంలోని రెల్లి వీధిలో నివాసముంటున్న నీలాపు విన్నూత(18) ఈ నెల 10న ఇంటి నుండి బయటికి వెళ్లి అదృశ్యం అయింది. రాత్రి అయినా విన్నూత ఇంటికి చేరకపోవడంతో ఆమె కోసం కుటుంబ సభ్యులు, బంధువులు వెతికారు. యువతి ఆచూకీ తెలియక పోవడంతో కాకినాడలోని నవీన్ కుమార్ పై అనుమానం వ్యక్తం చేస్తూ స్థానిక పోలీసులకు తండ్రి శోభన్ కుమార్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సిఐ పైడయ్య ఆధ్వర్యంలో మూడో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## పాత లావాదేవీలతో మహిళ కిడ్నాప్ -పీఎంపాలెం పోలీసుల అదుపులో నిందితులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పాత పరిచయాలు,ఆర్థిక లావాదేవీల కారణంగా విజయనగరం జిల్లాకు చెందిన ఓ మహిళ కిడ్నాప్‌కు గురైన సంఘటన పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితురాలు చాకచక్యంగా తప్పించుకుని పోలీసులను ఆశ్రయించగా, పీఎంపాలెం పోలీసులు వెంటనే స్పందించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ?పోలీసుల వివరాల ప్రకారం... విజయనగరం జిల్లా సంకల గ్రామానికి చెందిన గల్లి వరపు ప్రమీల (40) ప్రస్తుతం పీఎం పాలెం ప్రాంతంలో నివాసం ఉంటున్నారు.పాత పరిచయాలు,అలాగే రూ.15 లక్షల ఆర్థిక లావాదేవీల విషయంలో గొడవలు ఉన్నాయి. ఈ నెల 16వ తేదీ (ఆదివారం) సాయంత్రం సుమారు 3 గంటల ప్రాంతంలో.. గోపాలపట్నానికి చెందిన పలమర శెట్టి పవన్ (33), శేఖర్ (33). నిందితులిద్దరూ పీఎం పాలెం లోని ప్రమీల ఇంటికి చేరుకున్నారు.వారు ఆమెను పోలీస్ స్టేషన్ కి వెళ్దామని అని చెప్పి నమ్మించి,బలవంతంగా కిడ్నాప్ చేశారు. గోపాలపట్నం ప్రాంతంలోని ఓ ఇంట్లో ఆమెను బంధించి,వితక్షణారహితంగా దాడి చేశారు.నిందితుల దాడితో తీవ్ర భయభ్రాంతులకు గురైన ప్రమీల,వారి నుంచి తప్పించుకోవడానికి "మా ఇంట్లో డబ్బులు ఉన్నాయి, ఇస్తాను" అని చెప్పింది. ఈ మాటతో నిందితుల దృష్టి మళ్లగా,ఆమె ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని వారి చెర నుంచి తప్పించుకోగలిగింది. ?బాధితురాలు వెంటనే పీఎం పాలెం పోలీసులను ఆశ్రయించి జరిగిన విషయాన్ని వివరించింది. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ జి.బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పాత లావాదేవీల కోణంలో కిడ్నాప్ జరిగినట్లు నిర్ధారించుకున్న పోలీసులు తక్షణమే నిందితులు పలమర శెట్టి పవన్, శేఖర్‌లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 37వ వార్డులో శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ షెడ్‌ను..

విశాఖపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త

37 వార్డులో శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం షెడ్‌ను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యేవంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించారు. స్థానిక ప్రజల వినతి మేరకు సుమారు గా 1,39 వేల రూపాయలతో షెడ్ నిర్మాణం చేపట్టి, సోమవారం ప్రారంభించారు. గత ఎన్నో ఏళ్లుగా ఆలయ అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితిలో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన వెంటనే పూర్తి చేసినందుకు స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి స్థానిక ప్రజలు జేజేలు పలికారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నిరంతరం నియోజవర్గం అభివృద్ధి కోసం తన సొంత నిధులతో పాటు ప్రభుత్వం నుంచి కూడా అనేక విధాలు గా అభివృద్ధికి నిధులు వేచ్చిస్తున్నామని, కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచి నియోజకవర్గంలో అనేక పనులు పూర్తి చేసిన విషయాన్ని తెలియజేశారు. జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి, స్థానిక ప్రజలు, యువత, స్థానిక కూటమి నేతలు, వరసిద్ధి వినాయక సేవా సంఘం కార్యవర్గం పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

I, GOLI SRINIVAS S/O GOLI SREERAMULU, previously called GOLI SRINIVASU R/O 50-53-3/2,FLAT NO.1, 5TH FLOOR, MADHURI MAHAL, SEETHAMMADHARA, VIZAG, now changed my name from GOLI SRINIVASU to GOLI SRINIVAS. Henceforth I will be called as GOLI SRINIVAS for all purposes.
(Ro.No.30558)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్-1,పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Email : sbi.05251@sbi.co.in

సంక్షిప్త డిమాండ్ నోటీసు

ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) యొక్క లీగల్ వారసులకు నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా: శ్రీమతి సామల వరలక్ష్మి, భర్త: గున్నదొర సామల (లేటు), డి.నెం.198/80/ఎ, గంటికొర్లం బుచ్చయ్యపేట, విశాఖపట్నం - 531025. ఋణగ్రహీత యొక్క చట్టపరమైన వారసులు: శ్రీ సామల శ్రీకాంత్, తండ్రి: గున్నదొర సామల (లేటు), డి.నెం.198/80/ఎ, గంటికొర్లం, బుచ్చయ్యపేట, విశాఖపట్నం-531025. సామల ప్రసన్న, తండ్రి: గున్నదొర సామల (లేటు), డి.నెం.198/80/ఎ, గంటికొర్లం, బుచ్చయ్యపేట, విశాఖపట్నం-531025.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: SBI Home Loan A/c No.34014630231.
III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.10-11-2025 నాటికి రూ.11,63,637/- (అక్షరాల పదకొండు లక్షల అరవై మూడు వేల ఆరు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.11.11.2025 నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : 10-11-2025. ఎన్‌పిఎ తేది: 08-11-2025
V) ఆస్తి వివరములు: పెందుర్తి సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పెందుర్తి గ్రామం, పట్టా నెం.331, సర్వే నెం.119/10లోని 633.33 చ॥గ॥లు లేదా 529.546 చ॥మీ॥ల స్థలం రెండు ఐటమ్‌లుగా కలవు. ఐటమ్ నెం-1: 500 చ॥గ॥లు లేదా 418.065 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: శ్రీమతి మండవ వాణి గారి భూమి, దక్షిణం: 40 అ॥ల రోడ్డు, పడమర: శ్రీమతి కొమ్మారెడ్డి పద్మశ్రీ గారి స్థలం, ఉత్తరం: శ్రీమతి మండవ వాణి గారి భూమి. కొలతలు: తూర్పు వైపు : 60.0" అ॥లు లేదా 18.28 మీ॥లు, దక్షిణం వైపు : 75'.0' అ॥లు లేదా 22.86 మీ॥లు, పడమర వైపు : 60.0' అ॥లు లేదా 18.28 మీ॥లు, ఉత్తరం వైపు : 75.0" అ॥లు లేదా 22.86 మీ॥లు., ఐటమ్ నెం-2: 133.33 చ॥గ॥లు లేదా 111.481 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 305.55 చ॥గ॥లు విస్తీర్ణం గల కొల్లూరి దేవేంద్ర నాద వరప్రసాదరావు గారి స్థలం , దక్షిణం: 40 అ॥ల రోడ్డు, పడమర: అంబటి వెంకట రమణ మూర్తి గారి స్థలం, ఉత్తరం: శ్రీమతి మండవ వాణి మరియు నావేటి యర్రయ్య గార్ల భూమి. కొలతలు: తూర్పు వైపు : 60.0" అ॥లు లేదా 18.28 మీ॥లు, దక్షిణం వైపు : 20'.0' అ॥లు లేదా 6.09 మీ॥లు, పడమర వైపు : 60.0' అ॥లు లేదా 18.28 మీ॥లు, ఉత్తరం వైపు : 20.0" అ॥లు లేదా 6.09 మీ॥లు.,
పైన తెలిపిన విస్తీర్ణంలో 30.15 చ॥గ॥లు లేదా 25.20 చ॥మీ॥లు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో గల "కాకర్ల క్లాసిక్ హోమ్స్" అను పేరు గల అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తు నందు 833 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో గల స్లాబ్ లెవల్ వరకు నిర్మించిన రెండు బెడ్‌రూమ్‌ల నివాస ఫ్లాట్ నెం.302 ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3715/2014, తేది.14.08.2014 ప్రకారం శ్రీమతి సామల వరలక్ష్మి గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : మెట్లు & వరండా, ఉత్తరం : ఫ్లాట్ నెం.301.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదారులు/ లీగల్ వారసులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీతమ్మధార బ్రాంచ్ (07642), విశాఖపట్నం జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీతలు / హామీదారులు/ లీగల్ వారసుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు / హామీదారులు/ లీగల్ వారసులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 10-11-2025 అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్‌లోన్ సెంటర్-1, పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీ మంతిన రోహిత్ రామ్ కుమార్, తండ్రి : ఎమ్. కమలాకర్ రావు, డి.నెం.52-13-22/5, రేసపువానిపాలెం, స్వర్ణ భారతి స్టేడియం దగ్గర, విశాఖపట్నం - 530013. వేరొక చిరునామా: శ్రీ మంతిన రోహిత్ రామ్ కుమార్, తండ్రి : ఎమ్. కమలాకర్ రావు, ఫ్లాట్ నెం.501, 4వ అంతస్తు, భూలోకమాత టెంపుల్ దగ్గర, శ్రీ సంపత్ ఎన్‌క్లేవ్, భాస్కర్ నగర్ లే అవుట్, మధురవాడ, విశాఖపట్నం - 530041. వేరొక చిరునామా: శ్రీ మంతిన రోహిత్ రామ్ కుమార్, తండ్రి : ఎమ్. కమలాకర్ రావు, ఫ్లాట్ నెం.301, 4వ అంతస్తు, సాయిభాను నరసింహా రెసిడెన్సీ, బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, మిథిలపూరి వుడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం - 530041. (SBI Home Loan A/c No. 43149168251, SBI SURAKSHA Loan A/c No. 43167175993)

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.11-08-2025న జారీచేసిన డిమాండ్ నోటీసు (తేది. 27.08.2025 న వార్త మరియు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించబడినది) లో తెలిపిన విధంగా తేది.11-08-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.49,64,643/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.12.08.2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.28.10.2025న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.30-10-2025న (వార్త (తెలుగు) మరియు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.11-08-2025 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, సమీప డి.నెం.7-44, భాస్కర్ నగర్ లే అవుట్, మధురవాడ గ్రామం, సర్వే నెం.221/10, పట్టా నెం.142, తేది.12-06-81న మధురవాడ పంచాయితీ ద్వారా ఆమోదం పొందిన లే అవుట్ ప్లాట్ నెం.81 లోని 358 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో 35.8 చ॥గ॥లు లేదా 29.928 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "శ్రీ సంపత్ ఎన్‌క్లేవ్" నాల్గవ అంతస్తు నందు 1330 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.501 యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.16, పడమర : 30 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.82, దక్షిణం : 30 అ॥ల వెడల్పు రోడ్డు. కొలతలు : తూర్పు వైపు : 43 అ॥లు లేదా 13.10 మీ॥లు, పడమర వైపు : 43 అ॥లు లేదా 13.10 మీ॥లు, ఉత్తరం వైపు : 75 అ॥లు లేదా 22.87 మీ॥లు, దక్షిణం వైపు : 75 అ॥లు లేదా 22.87 మీ॥లు. నాల్గవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.501 హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : వరండా, లిఫ్ట్ & మెట్లు, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై.

(విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు మధురవాడ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేల్ డీడ్ నెం.8034/2024, తేది.16.07.2024 ప్రకారం కలదు).

తేది: 06-11-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## శివాలయం భక్తులుతో కిట కిట..

మాధవధార, నవంబర్ 17, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం మాధవధారలో వెలసిన భ్రమరాంబక మల్లికార్జున దేవాలయం భక్తులతో కిట కిట లాడినది. కార్తీక నాలుగో సోమవారం పురస్కరించుకొని ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున జలధారలో స్నానం ఆచరించి శివుడుని దర్శనం చేసుకున్నారు. అర్చకులు శ్రీనివాస శర్మ ఏకవర అభిషేకంలు నిర్వహించడం జరిగినది. దేవస్థానం అధికారులు భక్తులుకు కావలసిన ఏర్పాటు చేశారు.

## జీవీఎంసీ జోన్-5కు ఐదు వినతులు

మాధవధార, నవంబర్ 17, ప్రభాతవార్త



జీవీఎంసీ జోన్-5 పరిధిలో గల మాధవధార ఉడా కాలని పి4 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 5 వినతులు వచ్చాయి. లబ్ధిదారులతో జెడ్సి రాము మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వీటిలో టౌన్ ప్లానింగ్,వాటర్ సప్లై, పబ్లిక్ వర్క్స్ సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. వినతులు పరిశీలించి సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు.పిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రతి సోమవారం మాధవధార ఉడా కాలనీ పి-4 కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈఈ పద్మావతి,ఆర్ ఓ బాబురావు,టీపిఓ ప్రవీణ్,సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

## గాజువాకలో ఘనంగా ఐక్యతా మార్చ్



గాజువాక, నవంబర్ 18, ప్రభాతవార్త

కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వశాఖ, మై భారత్ సంస్థ ఆధ్వర్యంలో గాజువాక కూడలి లో ఐక్యతా మార్చ్ ఘనంగా నిర్వహించారు. ధానేష్ అధ్యక్షతన సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, గౌరవ అతిథిగా బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ ఉక్కు మనిషి మాజీ కేంద్ర హెూంమంత్రి, మాజీ ఉప ప్రధాని, భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. అఖండ భారతావని కోసం ఆయన హైదరాబాద్ వంటి 565 సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసారని అన్నారు. కేఎస్ఆర్ మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఐక్యతకు చిహ్నంగా ఆయన విగ్రహాన్ని నర్మదా నది వద్ద నిర్మించారని అన్నారు. 182 మీటర్ల ఎత్తులో నిర్మించారని అన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత పొడవైన విగ్రహం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక టిడిపి ఇంచార్జ్ ఏపిఐఐసి డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, బీజేపీ నాయకులు సిరసపల్లి నూకరాజు, దాడి రమేష్, సోంబాబు, గూటూరు శంకరరావు,ఒమ్మి రంగనాయకులు, కేంద్ర ప్రభుత్వ అధికారులు, ఎన్సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు... పిల్లల అభివృద్ధే సెయింట్ ఆన్స్ సంస్థల ధ్యేయం

గాజువాక,నవంబర్ 18,ప్రభాతవార్త



మహిళలను, పిల్లలను అభివృద్ధి చేయడమే సెయింట్ ఆన్స్ సంస్థల ధ్యేయమని విశాఖపట్నం ఆర్చ్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల స్వర్ణోత్సవ ప్రారంభ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ సెయింట్ ఆన్స్ సంస్థలలో చదువుకున్న ప్రతి ఒక్కరు మానవతా విలువలతో, క్రమశిక్షణతో, సేవా భావంతో జీవించాలని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న సెయింట్ ఆన్స్ సంస్థల సుపీరియర్ జనరల్ సిస్టర్ పౌలినా ఆగస్టిన్ మాట్లాడుతూ సెయింట్ ఆన్స్ కళాశాల గత 50 సంవత్సరాలలో సాధించిన ప్రగతికి గాను అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ప్రొవెన్షియల్ సుపీరియర్ సిస్టర్ శాంద్రీనా, విశాఖపట్నం ఆర్చి డయాసిస్ ఛాన్సలర్ ఫాదర్ డాక్టర్ జాన్ ప్రకాష్, పారిస్ ప్రీస్ట్ ఫాదర్ జీవన్ బాబు, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సన్యాసమ్మ, కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ క్యాస్లిన్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భం గా విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. అనంతరం గత 50 సంవత్సరాలుగా కళాశాలకు ఎన్నో సేవలు అందించిన ప్రముఖులను ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సిస్టర్స్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## 76వ వార్డులో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ



గాజువాక,నవంబర్ 18,ప్రభాతవార్త

జీవీఎంసీ 76వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో వార్డ్ వైకాపా అధ్యక్షులు మంత్రి శంకర్ నారాయణ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సోమవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. గత వైకాపా ప్రభుత్వం లో మాజీ సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాం లో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టారు. వీటి అన్నింటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీపరం చేయాలని చూస్తున్నారని ఇది దారుణం అని అన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి గవర్నర్ కి సమర్పించాలని దాన్లో భాగంగా ఈరోజు 76వవ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో కోటి సంతకాలు కార్యక్రమాన్ని నిర్వహించామనిమంత్రి శంకర నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బ్రహ్మానంద రెడ్డి,శ్రీకాంత్, రేవతి,పిదేవి,నాగు,కే ఏ రామరాజు,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## 86వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

గాజువాక,నవంబర్ 18,ప్రభాతవార్త :



గాజువాక నియోజకవర్గం 86వ వార్డులో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వార్డు వైకాపా అధ్యక్షులు చేగొండి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సోమవారం రాజీవ్ నగర్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వద్ద నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో భూపతిరాజు శ్రీనివాసరాజు, చిట్టి బాలకృష్ణ, శ్రీనివాస్ పట్నాయక్, నాగరాజు, రమణారెడ్డి, వెంకట్రావు, విజయ్, కేబుల్ బుజ్జి,రమణ, షరీఫ్, మున్నా, జగన్,పద్మావతి, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనతో సృజనాత్మక శక్తి...పరిశీలనాశక్తి



గాజువాక,నవంబర్ 18,ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మల్కాపురం శాఖా గ్రంథాలయంలో సోమవారం చిన్నారులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిత్రలేఖన పోటీల వల్ల విద్యార్థులలో సృజనాత్మక శక్తి, పరిశీలనాశక్తి పెరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులను, పాల్గొన్న చిన్నారులను జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అభినందించారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో ప్రముఖుల స్మరణ

ఆనందపురం, నవంబర్ 17, ప్రభాతవార్త:



ఆనందపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ రంగంలో విశేష కృషి చేసిన యస్ఆర్.రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్య ను స్మరించుకొంటూ ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి గ్రంథాలయాధికారి బివిఎస్ అప్పారావు అధ్యక్షత వహించారు. వక్తలు ప్రసంగిస్తూ అయ్యంకి వెంకట రమణయ్య గారు గ్రంథాలయోద్యమం నడిపిన తీరు గురించి, స్థాపించిన గ్రంథాలయ సర్వస్వం పత్రిక, బోటు గ్రంథాలయాల గురించి సభికులకు, బాల బాలికలకు విశదీకరించి చెప్పారు. అలాగే రంగనాథన్ గ్రంథాలయశాస్త్రంలో చేసిన కృషి, గ్రంథాలయ పంచాసూత్రాలు, కోలన్ క్లాఫికేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనాదు నారాయణరావు, పి.పైడిరాజు, కే.కాసులమ్మ పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో శివ నామంతో మార్మోగిన శివాలయాలు



పద్మనాభం, నవంబరు 17, ప్రభాతవార్త

కార్తీకమాసంలో చివరి సోమవారం కావడంతో పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో ఉన్న శివాల యాలు శివ నామం తో మార్మోగాయి. తునివలస, బి.తాళ్ల వలస, కుద్రపల్లి, అనంత వరం, గంధవరం, పెంట, విలాసఖాన పాలెం, మద్ది, రెడ్డిపల్లి, పొట్నూరు పద్మనాభం గ్రామాలలో ఉన్న శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. ఉదయం నుండి భక్తులు శివయ్య దర్శనానికి బారులు తీరారు. శివయ్యకి అభిషేకాలు, పూజలు చేసారు. అలాగే మహిళలు ఆలయంలో దీపారాధన చేసారు.

## రక్త దాన శిబిరానికి విశేషస్పందన



గాజువాక,నవంబర్ 18,ప్రభాతవార్త :

గాజువాక నియోజకవర్గం శ్రీనగర్ లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతి సందర్భంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆధ్యాత్మిక సేవా కేంద్రం వారు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు పాల్గొని రక్త దాతలకు ప్రశంస పత్రాలను అందజేశారు. అపోహలు వీడి యువత రక్తదానంనకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో 72వ వార్డు టీడీపీ అధ్యక్షులు అక్కిన లక్ష్మణరావు,నేతలు తిరుపతయ్య, తేడ్లపు సతీష్ పాల్గొన్నారు.

## గుడిలోవ పుణ్యక్షేత్రానికి భక్తుల తాకిడి..

ఆనందపురం, నవంబర్ 17, ప్రభాతవార్త



కార్తీక మాసం నాలుగో సోమవారం సందర్భంగా ఆనందపురం మండలంలోని గుడిలోవ పుణ్యక్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగింది. వేకువ జాము నుంచే భక్తులు ఇక్కడికి వచ్చి స్థానికంగా ఉన్న పవిత్ర స్నాన ఘట్టంలో అభ్యంగన స్నానాలు ఆచరించారు. అనంతరం నారాయణేశ్వర స్వామి, రంగనాథ స్వామి ఆలయాల్లో ప్రధాన అర్చకుడు కొట్ర కామేశ్వరరావు ఆధ్వర్యంలో భక్తులు తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు, విశేషంగా పంచామృత అభిషేకాలు, అర్చనలు జరిపారు. దాదాపు 5 వేల మంది భక్తులు ఇక్కడకు వచ్చినట్లు దేవాలయ సిబ్బంది తెలిపారు. విశాఖపట్నం ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రుద్రరాజు రామకృష్ణం రాజు బంగి ప్రసాదం (గోధుమ రవ్వ ప్రసాదం) వితరణ చేశారు. సుమారు 3500 మంది భక్తులకు ప్రసాదం అందజేశారు. ఆధ్యాత్మిక భావనతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజ్జి వెంకట్రావు, కాళ్ళ నగేష్,పాసర్ల ప్రసాద్, శ్రీ రంగనాథ నారాయణేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కోరాడ గిరిరాజు, డైరెక్టర్లు ధనియాల సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.



## హరి హర క్షేత్రంలో శివుని ప్రత్యేక పూజలు

గాజువాక,నవంబర్ 18,ప్రభాతవార్త

జీవీఎంసీ 87 వార్డు కణితి గాంధీ బొమ్మ దగ్గర గల కళింగ వీధిలో నూతనంగా నిర్మించిన హరిహర క్షేత్రంలో శ్రీ భువనేశ్వరి దేవి సహిత పంచముఖేశ్వరస్వామివారికి తెల్లవారుజామున 4గం నుండి పంచామృతాలతో అభిషేకములు జరిగాయి. కాళింగ కమిటీ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు పెంట వెంకట కొండలరావు,పెంట రామశర్మ శర్మ, యశ్వంత్ శర్మ పర్యవేక్షణలో జరిగిన ఈ పూజాకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్ కేసులో మృతుల కుటుంబ సభ్యులకు, క్షతగాత్రులకు పరిహారం అందజేత

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా హిట్ అండ్ రన్ కేసులో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షలు, గాయపడిన ఇద్దరు వ్యక్తులకు రూ.50 వేలు చొప్పున రూ.లక్ష పరిహారాన్ని అందజేశారు. విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందే వరకు కావలసిన సహాయం అందజేయడం జరుగుతున్నదనీ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. ఈ సహాయక కేంద్రం తీసుకున్న చర్యల ఫలితంగా, హిట్ అండ్ రన్ కేసులో చనిపోయిన విజయనగరం జిల్లా, ఎస్.కోటకు, చెందిన సమ్మంగి చిన్న భార్య సమ్మంగి. కుమారికి రూ.2 లక్షలు, గాయపడిన గాజువాక, విశ్వేశ్వరాయ నగర్‌కు చెందిన రఘుపాత్రుని వెంకట రమణారావు, బాజీ జంక్షన్‌కు చెందిన పోట్రకొండ బాల రామదాసులకు ఒక్కొక్కరికి రూ.50 వేలు, చొప్పున మొత్తం లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేసినట్టు తెలిపారు. ఇంతవరకు విశాఖపట్నం సిటీ పరిధిలో హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసుల్లో 93 మంది బాధితులకు మొత్తం రూ.75 లక్షల పరిహారం అందజేయడం జరిగిందన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరైనా సహాయం కొరకు, రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నందు గాని, లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793కి గాని సంప్రదించగలరనీ విజ్ఞప్తి చేశారు.

## పాత కణితి శివాలయంలో భారీ అన్న సమారాధన



గాజువాక,నవంబర్ 18,ప్రభాతవార్త

జీవీఎంసీ 87 వ వార్డు పరిధిలోగల కార్తీక మాసం నాలుగో సోమవారం పర్వదిన సందర్భంగా పాత కణితి శివాలయంలో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కణితి గ్రామ కమిటీ సభ్యులు పాల్గొని పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం పాత కణితి శివాలయంలో వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కణితి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎస్ఎస్ విజయరామరాజు కణితి గ్రామ దేవత కమిటీ చైర్మన్ ప్రగడ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ చిత్రాడ సన్యాసిరావు, దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతుని దీపోత్సవానికి యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్యం పనులు

పద్మనాభం, నవంబరు 17,ప్రభాతవార్త



పద్మనాభం పుణ్యక్షేత్రంలో ఈ నెల 19న జరగనున్న అనంతపద్మనాభస్వామి దీపోత్సవంలో బాగంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు ఎండిఒ కె.రూపేష్ పద్మనాభం గ్రామంలో సోమవారం యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య కార్మికులు పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. కుంతీమాధవస్వామి, నారాయణేశ్వర ఆలయాల పరిసర ప్రాంతాలేకాకుండా, అనంతుని కొండ మెట్లవద్ద, గ్రామం, విజయనగరం రోడ్డులో పారిశుధ్యం పనులను చేపట్టి శుభ్రం చేసారు. అలాగే సి.ఐ.శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసులు కొండకి వెళ్లే దారిలోను, కొండ తొలిపావంచా వద్ద ఉన్న గోతులను పూడ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దారికిరుపక్కల జి.సి.పి.తో వెడల్పు చేయించారు. అలాగే వైద్యశిభిరాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాలాడ పద్మనాభం, బుగత సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వరునికి విశేష అభిషేకములు

విశాఖపట్నం, నవంబర్ 17, ప్రభాతవార్త



అస్సాం గార్డెన్స్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయంలో ఆలయ ఈవో డి.సురేష్ బాబా సారధ్యంలో కార్తీకమాసం 4వ సోమవారం సందర్భంగా ఆలయ అర్చకులు జి.భార్గవ శర్మ శైవ ఆగమ సాంప్రదాయంలో ఉమా చంద్రమౌళీశ్వర స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజలు అర్చనలు ఉమా దేవి అమ్మవారికి కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించి ధూప దీప నైవేద్య మంత్రపుష్పములు సమర్పించారు. ఆలయ సన్నిధిలో పూజాది కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులు పంచాక్షరి మంత్రాన్ని పఠిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. వేడుకగా నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ఈవో డి సురేష్ బాబా, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ ఆలయ సిబ్బంది స్థానికులు పరిసర ప్రాంత వాసులే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

### మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

రేపు మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఆలయ సన్నిధానంలో ఉమా చంద్రమౌళీశ్వరునికి సామూహిక మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ పీజిఆర్ఎస్‌కు 135 ఫిర్యాదులు

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత సోమవారం నిర్వహించిన పీజిఆర్ఎస్‌కు 135 ఫిర్యాదులు వచ్చాయి. సిపి బాగ్చి పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని నగర సబ్-డివిజన్ ఏ.సి.పిలు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. సిపి ఫిర్యాదులను పరిశీలిం చి ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## క్రమశిక్షణతో చదువుకుంటే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది

### విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన పెందుర్తి సిఐ కె.వి. సతీష్ కుమార్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

క్రమశిక్షణతో చదువుకుంటే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందనీ పెందుర్తి సిఐ సతీష్ కుమార్ అన్నారు. సోమవారం పెందుర్తి హైస్కూల్ విద్యార్థులకు ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిలతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. విద్యార్థులు అడిగిన ప్రతి ప్రశ్నకు సమగ్రంగా సమాధానమిచ్చారు. ఇన్స్పెక్టర్ ముఖ్యంగా మహిళా రక్షణ, వ్యక్తిగత భద్రత, మత్తు పదార్థాల అనర్థాలు, సైబర్ నేరాలు వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. అపరిచితులతో వ్యక్తిగత విషయాలను పంచుకోవద్దని, అపరిచితుల వాహనాలలో ప్రయాణించవద్దని విద్యార్థినిలకు సూచించారు. స్త్రీలపై జరిగే వేధింపులు, దాడులు, అసభ్య ప్రవర్తనపై చట్టంలో ఉన్న శిక్షలను వివరించారు. ఎవరైనా తమపై దాడి చేసినా, వేధించినా వెంటనే పోలీసులకు లేదా తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని, అందిన సమాచారాన్ని పూర్తిగా గోప్యంగా ఉంచి నేరస్తులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మత్తు పదార్థాల ప్రమాదాలు గంజాయి వంటి మత్తు పదార్థాలను కలిగి ఉండటం, సేవించడం, సరఫరా చేయడం తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. ఇవి విద్యార్థుల భవిష్యత్తును ఎలా దెబ్బతీస్తాయో ఉదాహరణలతో వివరిస్తూ, ఎక్కడైనా ఇటువంటి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాలపై అవగాహన సైబర్ మోసాలు ఎలా జరుగుతాయో, ఏ విధంగా విద్యార్థులు, పెద్దలు మోసపోతున్నారో వివరించారు. ఏ పరిస్థితుల్లోనూ ఓటిపిలు, బ్యాంక్ వివరాలు ఇతరులకు ఇవ్వకూడదని, అనుమానాస్పద లింకులు, సందేశాలు, కాల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఉదాహరణలతో చెప్పారు. అలాగే ఈ విషయంలో తల్లిదండ్రులకు కూడా జాగ్రత్తలు సూచించి అవగాహన కల్పించాలని విద్యార్థినిలను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిలు ఇన్స్పెక్టర్ సూచనలను ఆసక్తిగా విన్నారు. చాలా విషయాలు తెలుసుకున్నామని తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ఆరిలోవ, నవంబర్ 17, ప్రభాతవార్త



జీవీఎంసీ 13వ వార్డు అన్నా క్యాంటీన్ వద్ద గల శానిటరీ వార్డు కార్యాలయంలో తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, టవల్స్, ఏకరూప దుస్తులు వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు చేతుల మీదుగా ఏకరూప దుస్తులుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగుతుందని, వార్డులో పనిచేస్తున్న మహిళా కార్మికులకు ఒక్కొక్కరికి మూడు చీరలు, జాకెట్టు ముక్కలు, రెండు టవల్స్, మగవారికి రెండు జతల ఏకరూప దుస్తులు, రెండు టవల్స్ ఇవ్వటం జరిగిందని, అదేవిధంగా కుట్టుకూలుకు అయిన ఖర్చును కూడా జీవీఎంసీ వారు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు, వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, పార్టీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జి పాత్రికొండ ధర్మారావు, తెలుగు యువత అధ్యక్షులు వడిశెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కోటి సంతకాల సేకరణ



ఆరిలోవ, నవంబర్ 17, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక పదో వార్డు ఎస్ఐజి నగర్‌లో వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో సోమవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. బూత్ కన్వీనర్లు, ఏపీ మాజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, ఎంవిన్ మూర్తి, సారిపిల్లి శ్రీనుతో కలసి గడప గడపకు వెళ్ళి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను పూనుకున్న విధానాన్ని అలాగే వైద్య, విద్య పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం ఈ ప్రభుత్వం దూరం చేస్తున్న విధానాన్ని వార్డు ప్రజలకు వివరిస్తూ సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు వై.కె. జాషువా, మైనార్టీ విభాగం అధ్యక్షులు అబ్దుల్ సయ్యద్ రావుఫ్, ఎస్టీ విభాగం అధ్యక్షురాలు మడకం కుమారి, కార్యవర్గ సభ్యులు మాచర్ల రవికుమార్, రామాయమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో మహా అన్న సమారాధన

ఆరిలోవ, నవంబర్ 17, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు ఆరిలోవ 40 గజాలు,శివాజినగర్ 2 గ్రామంలో వెలసియున్న శ్రీ జ్యోతిర్లింగేశ్వర శివాలయంలో కార్తీక మాసం ఆఖరు సోమవారం సందర్భంగా శివలింగాలకు అన్నాభిషేకం ఆలయ పురోహితుల చే నిర్వహించారు. వేకువజాము నుండే మహాశివుని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ యువ నాయకుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర విచ్చేసి అన్నసమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్య నారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఆలయ కమిటీ సభ్యులు పిల్లి వీర్రాజు, తెలుగు యువత అధ్యక్షులు వడిసెల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కిల్లంశెట్టి శ్రీనివాసరావు, ఓశెట్టి పైడిరాజు, మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి కర్రి మణి, తదితరులు పాల్గొన్నారు.

## అనంతుని కొండమెట్ల కోటి దీపోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు



పద్మనాభం, నవంబరు 17, ప్రభాతవార్త

పద్మనాభం పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి కొండమెట్ల కోటి దీపోత్సవానికి పకడ్బందీగా పోలిసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎసిపి ఎస్.అప్పలరాజు అన్నారు. దీపోత్సవం ఏర్పాట్లుపై సోమవారం రాత్రి కుంతీమాధవస్వామి ఆలయంలో ఏర్పాటు విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్సవానికి లక్షలాది మంది భక్తులు రానున్న సందర్భంగా సుమారు 500 మంది పోలీసులను నియమించినట్లు అన్నారు. అయితే ఉత్సవానికి సింహాచలం,పెందుర్తిల నుండి వచ్చే భక్తులు వాహనాలను మద్దిగ్రామ జంక్షను సమీపంలో ఏర్పాటు చేసిన వాహనాల పార్కులోను, తగరపువస నుండి వాహనాలకి క్వారీవద్ద స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాలలోను, విజయనగరం వైపునుండి వచ్చే వాహనాలకి అర్చకునిపాలెం వద్ద వాహనాల పార్కును ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు.అలాగే ఘాట్ రోడ్డులో ఉత్సవం నాడు ఉదయం నుండి వాహనాల నిషేదమని అన్నారు.భక్తులు మాత్రం ఘాట్ రోడ్డు వెంబడి వెళ్లవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. శ్రీధర్, ఎండిఓ రూపేష్, ఈఓఆర్ డి.రమణ నాయకులు దాము, నాగు, పద్మనాభం పాల్గొన్నారు.

## కోల్డ్ స్టోరేజ్‌లో ఆవు మాంసం నిల్వపై విశ్వహిందూ హిందూ పరిషత్ ఆందోళన

ఆనందపురం, నవంబర్ 17, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలోని గిడిజలా పంచాయితీ దిబ్బడిపాలెం వెళ్లే రూట్లో శ్రీ మిత్ర మెరైన్ కోల్డ్ స్టోరేజీలో ఆవు మాంసం నిల్వచేసి వ్యాపారం చేయడంపై విశ్వహిందూ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆందోళన కార్యక్రమం చెప్పడతారనే సమాచారంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. హైందవ ధార్మిక సంఘాల ప్రతినిధులు అక్కడకి చేరుకునే సరికి సీజ్ చేసారని ప్రసారం జరిగిన కోల్డ్ స్టోరేజీలో సరుకు రవాణా జరుగుతుండటంతో నిరసన కారులు ఆగ్రహం వ్యక్తం చేసి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తరువాత పోలీసులు 5 గురు సభ్యులను లోపలికి వెళ్ళడానికి అనుమతించగా వెళ్లి పరిశీలించారు. అయితే అక్కడ నిల్వకు సంబంధించి సీజ్ చేసిన ఆనవాళ్లు లేనట్లు గుర్తించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాట్లాడుతూ సుమారు 2 నెలలు క్రితం నిల్వ పెట్టి వ్యాపారం చేస్తున్న విషయం బయట పడినా చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందొన్నారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ముఖ్య అనుచరుడు సుబ్రహ్మణ్యం గుప్తాని కాపాడేందుకు ఇలా చేస్తున్నారని స్థానిక పోలీసుల తో కోల్డ్ స్టోరేజీ వ్యవహారం పై ఆరా తీయిస్తే కేసులో కీలకమైన గోవధ ముఠా తప్పించుకునే అవకాశం ఉందని ఈ విషయాన్ని తక్షణమే రాష్ట్ర, జాతీయ దర్యాప్తు సంస్థలకు అప్పగిస్తే నిజం బయటకు వస్తుందన్నారు. ఇప్పటి కైనా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గో మాంసంతో జరుగుతున్న వ్యాపారంపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. లేకుంటే ధర్నాలు, నిరసనలు, రాస్తారోకో, దీక్షలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సమరసత అభియాన్ ఉత్తరాంధ్ర ప్రముఖ్ మీసాల రవీంద్ర, విశ్వ హిందూ పరిషత్ ఆంధ్ర ప్రాంత మందిర, అర్చక పురోహిత్ సురక్ష, ప్రముఖ్ పూడిపెద్ది శర్మ, విశాఖపట్నం ప్రధాన కార్యదర్శి గాడు వెంకటనారాయణ, స్థానిక ప్రతినిధులు తమ్మిన నరసింగరావు, బాలి రవి, దాసు సతీష్, కోరుకొండ మూర్తి, లోకేష్, దుక్క అప్పలరాజు బీజేపీ నాయకులు చక్రవర్తి, ప్రసాద్ పట్నాయక్, ఆనందపురం, పద్మనాభం మండలం అధ్యక్షులు పి విజయ, నారాయణరావు వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

Main tab page 1.0_Main tab page 1.0.qxd 11/17/2025 11:25 PM Page 1






## తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వై.కా.పా నాయకులు

**ఏటపాక: నవంబర్ 17, ప్రభాతవార్త**



ఏటపాక తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు ని మర్యాదపూర్వకంగా రాష్ట్ర యువజన నాయకులు గొల్లపల్లి శివ బాబు మండల వై.కా.పా ఎస్టి విభాగం నాయకులు పెనుబల్లి కోటేశ్వరరావు, సోడే ప్రసాద్, రావు కలిశారు. ఈ సందర్భంగా మండలంలో అసైన్మెంట్ ప్రభుత్వ భూముల్లో ఎప్పటినుంచో అనుభవ దారులుగా ఉన్న గిరిజనులు కు గత ప్రభుత్వం పట్టాలు జారీ చేసి ఉన్నప్పటికీ, ఇంకా కొన్ని దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని వీటితోపాటు ఆర్ వో ఎఫ్ ఆర్ పట్టాలు కూడా పరిష్కరించాలని కోరారు తహసీల్దార్ ను కలిసిన వారిలో కన్నాయిగూడెం వార్డ్ మెంబర్ పెనుబల్లి వెంకటేష్, బట్ట రవికుమార్, ఎంబడి వినోద్ కుమార్, పద్ధం దేవరాజు, పద్దం శేఖర్ తదితరులు ఉన్నారు

## నేడు మండలపరిషత్‌లో ప్రజాప్రతినిధులకు శిక్షణ

**రాజవొమ్మంగి, నవంబరు 17, ప్రభాత వా ర్త**



18 తేదీ మంగళవారం పారిశుధ్య నిర్మూలనపై 19 పంచాయితీల సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయితీ కార్యదర్శులకు మండలపరిషత్ కార్యాలయంలో ఉదయం తొమ్మిది గంటలు నుండి ఐదుగంటలు వరకూ ఒకరోజు శిక్షణ ఉంటుందని ఎంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు తెలిపారు. ప్రతీ పంచాయితీ స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణ ఆంధ్రగా ఉండాలనే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిడిఓ అన్నారు. అన్ని పంచాయితీలకు చెందినవారు తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాలన్నారు.

## పాడేరు శ్రీశ్రీ శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వద్ద మహా అన్న ప్రసాద కార్యక్రమం

**పాడేరు,నవంబర్17, ప్రభాతవార్త**





పాడేరు శ్రీశ్రీ శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి దేవాలయం లో కార్తిక మాసం పురస్కరించుకొని సోమవారం ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ మరియు ఆధ్యాత్మిక సేవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించడం అయినది. సోమవారం ఉదయం 4:00గం. నుంచి ఆలయంలో వచ్చు భక్తులందరికి పాలు, ప్రసాద పంపిణి. మధ్యాహ్నం 12:00గం. నుంచి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట రత్నం, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, కొట్టగుల్లి వెంకటరావు, ఈశ్వ రప్రసాద్, రమేశనాయుడు, పోతురాజు, జి.శివ కుమార్, రాజుబాబు, పి. చిన్న బాలన్న శివరాత్రి శ్రీనివాస్, ప్రభాకర్, బాబురావు శివ, సురేష్, రామకృష్ణ, కొమ్మోజు వెంకటరమణ, మూర్తి, బాలు, నాగు, మోహన్ సత్తిబాబు మరియు మహిళ ఆధ్యాత్మిక సభ్యులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ తెగల కమిషన్ డైరెక్టర్ ప్రమాణస్వీకారం

**- హాజరైన అరకు పార్లమెంట్ కార్యదర్శి పాటి, సీనియర్ నాయకులు కిలారి..**

**ఏటపాక, నవంబర్ 17, ప్రభాతవార్త**



విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ తెగల కమిటీ చైర్మన్ అలాగే డైరెక్టర్ల ప్రమాణ స్వీకారానికి అరకు పార్లమెంట్ కార్యదర్శి పాటి చలపతిరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిలారి .వెంకటేశ్వరరావు హాజరై ఎస్టి కమిటీ డైరెక్టర్ అయిన గొర్లె సునీత ని కలిసి ప్రత్యేకంగా అభినందించారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు స్పాట్ దరఖాస్తులు ఆహ్వానం

**కొయ్యూరు నవంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో 202526 విద్యా సంవత్సరానికి ప్రవేశం కొరకు ఇంటర్ లో ఉత్తీర్ణులైన విద్యార్థినుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్టు ప్రిన్సిపాల్ డా. కె. సుధ ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 17 నుండి 20 వరకు ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కళాశాలలో. బిఏ ఎకనామిక్స్, బీకాం(మేజర్ కంప్యూటర్ అప్లికేషన్స్), బీ.ఎస్సీ మేజర్ ఫిజిక్స్, బీ.ఎస్సీ మేజర్ జువాలజీ, బీ.ఎస్సీ (మేజర్ మ్యాథ్స్, గ్రూప్స్ ఉన్నాయన్నారు. ఈ కళాశాల ఆవరణ లో ఉచిత హాస్టల్ సదుపాయం ఉందని, కళాశాలలో అనుభవజ్ఞులైన ఉపన్యాసకుల బృందం చే బోధన చేయబడుతుందని. ఇంటర్ ఉత్తరులైన విద్యార్థునులు పైన తెలిపిన గ్రూపులకు గాను నేరుగా కళాశాల నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ దరఖాస్తుకు జతపరచవలసిన జిరాక్స్ కాపీలు టీసీ, స్టడీ కండక్ట్ సర్టిఫికెట్, టెన్త్, ఇంటర్, మార్క్స్ లిస్ట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, స్టూడెంట్ ఆధార్, ఫాదర్ ఆధార్, మదర్ ఆధార్, ఈమెయిల్ ఐడి, జాయింట్ అకౌంట్, ఆధార్ లింక్డ్ ఫోన్ నెంబర్, ఫోటోస్ 6 కాపీలు నాలుగు సెట్లు జతపరచాలన్నారు.

## సివిల్స్‌కు ఉచిత శిక్షణకు ధరకాస్తులు స్వీకరణ: విజయ్ కుమార్

**రాజవొమ్మంగి, నవంబర్ 17, ప్రభాత వా ర్త**

సివిల్ సర్వీసెస్ పరీక్షలల్లో వ్రాయడానికి సిద్ధమవుతున్న బిసి, ఎస్టి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఏపీ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాజేశ్వరి తెలిపారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులైన అభ్యర్థి తల్లిదండ్రులకు వార్షిక ఆదాయం రూ. లక్ష మించకూడదన్నారు. అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 25వ తేదీలోగా రాజవొమ్మంగి ప్రభుత్వ బిసి బాలుల వసతి గృహంలో తమ వివరాలను అందజేయగలరని విజయ్ కుమార్ తెలిపారు. ఎంపికైన వారికి బీసీ భవన్ గొల్లపూడి, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లాలలో ఉచితంగా సివిల్ శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్ కు సంప్రదించాలని 8096159542 కోరారు.

# జాతీయ రహదారికి కేటాయించిన భూములు తనిఖీ చేయండి

**- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు,నవంబర్17, ప్రభాతవార్త**



డి గొందూరు, కొంతిలి,పాడేరు బైపాస్ జాతీయ రహదారికి కేటాయించిన భూములు అటవీ, ఉద్యానవన శాఖ, రెవెన్యూ శాఖ కలిసి క్షేత్రస్థాయిలో ఉమ్మడి తనిఖీ చేసి అవార్డు ధర నిర్ణయించవలసినదిగా జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి రెవెన్యూ, జాతీయ రహదారి అథారిటీ అధికారులతో జాతీయ రహదారి నిర్మాణం, పరిహారం చెల్లింపులుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో జాతీయ పరిహారం చెల్లింపులలో లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లింపులు చేయాలని ఆదేశించారు. ప్రాధాన్యతా పరంగా చెల్లింపులు చేయాలని స్పష్టం చేసారు. గత సమావేశంలో పెండింగ్ లో ఉన్న పనులు పై ఆరా తీశారు. రెవెన్యూ భూములకు అటవీ పట్టాలు ఇచ్చిన భూములు త్వరితగత గుర్తించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ భూములతో అటవీ పట్టాలు కలిగిన గిరిజనులకు ప్రత్యామ్నాయం భూములు ఇస్తామని తెలిపారు. భూములు రద్దు ప్రక్రియ పద్ధతి ప్రకారం జరగాలని ఆదేశించారు. పబ్లిక్ నోటీసు ఇచ్చిన తర్వాత త్రీజీ అవార్డ్ తనకి పై తాసిల్దార్లు పై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సివిల్ డిపాజిట్ కేసెస్ ఎన్ని ఉన్నాయి, ఎన్ని అప్పగించారు, దానిపై పక్కానివేదిక తదుపరి సమావేశంలో అందజేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ, ఆర్డీవో ఎంవీఎస్ లోకేశ్వరరావు, జాతీయ రహదారి అధికారులు గుల్షన్ కుమార్, రవి శేఖర్, తాహాశీల్దారులు తదితరులు పాల్గన్నారు.

## జిల్లాలో చేపడుతున్న పలు ఇంజనీరింగ్ శాఖల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

*- వచ్చే ఏడాది జనవరిలోపు పెండింగ్ పనులను పూర్తి చేయాలి*

*- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశం*

**పాడేరు,నవంబర్17, ప్రభాతవార్త**



జిల్లాలో చేపడుతున్న రోడ్డు నిర్మాణ, పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశ మందిరంలో జిల్లాలో జరుగుతున్న పలు ఇంజనీరింగ్ అభివృద్ధి కార్యక్రమాలపై రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ రాజ్, గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఆయన మాట్లాడుతూ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను త్వరితగతిన పూర్తి చేయాలని , గుంతలు పూడ్చాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణకు సంబందిత శాఖల అనుమతి వేగముగా లభించేలా సమన్వయంతో పనిచేయాలన్నారు. నూతనంగా నిర్మించే రహదారులకు ప్రతిపాదనలు తయారు చేయలన్నారు. సకాలంలో పూర్తి అయిన పనులకు నిధులు మంజూరు చేయాలన్నారు. పర్యాటక ప్రదేశాలను రోడ్లతో అనుసందానం చేసి పర్యాటక అభివృద్ధికి సహకరించాలన్నారు. చేపడుతున్న నిర్మాణాలను నాణ్యతలో చేపట్టాలని, పాత పనులను పూర్తి చేసిన గుత్తేధారులకు మాత్రమే నూతన నిర్మాణాలను చేపట్టే అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లాలో మూడు ఐటిడిఏ పరిధిలో పలు గ్రామాలలో జరుగుతున్న బిటి రోడ్ల, కాజ్ వే, రీటైనింగ్ వాల్, గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, భహుళ ప్రయోజక భవనాల నిర్మాణాల పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకంలో భాగంగా గ్రామ పంచాయతీలలో చేపడుతున్న గ్రామ పంచాయితీ భవన నిర్మాణాల పనులు వేగవంతం చేయాలన్నారు. పీయం జన్ మన్ పథకం ద్వారా చేపడుతున్న అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పంచాయితీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. శిధిలమైన భవనాల ప్రదేశములో కొత్త భవనాల నిర్మాణాల కొరకు ప్రతిపాదనలు తయారుచేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పివో తిరుమణి శ్రీ పూజ, రంపచోడవరం ఐటిడిఏ పివో స్మరణ్ రాజ్, చింతూరు ఐటిడిఏ ఇంచార్జ్ పివో శుభం నోఖ్వాల్, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి. ప్రసాద్, పలు శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## మెగా క్రిస్టమస్2025 వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**పాడేరు,నవంబర్17, ప్రభాతవార్త**




యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా క్రిస్టమస్2025 వేడుక డిసెంబర్ 13న అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఉంటుందని ఆ అసోసియేషన్ చీఫ్ రీమలి జాన్ తెలిపారు. సోమవారం పాడేరులో జిల్లా, పాడేరు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ల నాయకులతో కలసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో జరగనున్న ఈ వేడుకకు ఆయా ప్రాంతాలు, గ్రామాల్లోని క్రైస్తవులు పాల్గొనాలని ఆయన కోరారు. వాక్యోపదేశకులుగా రాజమండ్రి హోసన్నా మినిస్ట్రీస్ కు చెందిన అంతర్జాతీయ వర్తమానికులు, గాయకులు పాస్టర్ జాన్ వెస్లీ, ముఖ్య అతిథిగా విజయవాడ నుంచి ప్రొఫెసర్ కొడాలి విజయ్ కుమార్ పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఎం.బాబూరావు, టి. లక్ష్మణరావు, ఎస్.సాల్మన్, ఎం.డానియల్, సిహెచ్.జీవన్, యోబు, తిమోతి, సుధాకర్, యుసివైఎ ప్రతినిధులు కె.సుజిత్ మత్స్యలింగం, ఎం.స్టీవెన్ శ్రీనివాస్, డి.రవికుమార్, ఒ.జ్ఞానప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## గిరివిద్యార్థుల ఆరోగ్యం పై ఇంత నిర్లక్షమా...?

**- ప్రభుత్వయంత్రాంగం మొద్దు నిద్ర వీడాలి..**

**- అధికారులపై మండిపడ్డ వైసీపీజిల్లా అధ్యక్షులు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు**

**కొయ్యూరు, నవంబర్ 17 ప్రభాతవార్త**



ప్రస్తుత కూటమి ప్రభుత్వం గిరి విద్యార్థుల ఆరోగ్యంపై చిన్న చూపు చూస్తోందని పాడేరు ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు మండిపడ్డారు. మండలంలోని రాజేంద్ర పాలెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల 22 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు సోమవారం రాజేంద్రపాలెం ఆశ్రమ పాఠశాలను సందర్శించి అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించారు. విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను నిర్వీర్యం చేసి అంధకారంలో నెడుతూ, పరిపాలన చెయ్యడం దుర్మార్గమైన చర్యన్నారు. గత నెలలో కురుపాం నియోజకవర్గం గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారు 120 మంది విద్యారులు అస్వస్థతకు గురై 5 గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన విషయం మరవక ముందే మొన్నటికి మొన్న గూడెం కొత్త వీధి మండలం, జర్రెల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల సుమారు 50 మంది విద్యర్థులు ఆసుపత్రి పాలై వారి ఆరోగ్యం మెరుగుకాకుండానే ఇప్పుడు మండలంలోని రాజేంద్రపాలెం పాఠశాలలో సుమారు 22 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం చాలా దారుణమని అన్నారు. ఇలాంటి వరుస సంఘటనలు జరగడం వల్ల విద్యార్థుల తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలంటేనే తీవ్ర భయాందోళనతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పనుండి రాష్ట్ర ప్రజలకు గుడికి వెళ్లినా. బడికి వెళ్లినా తమ మాన, ప్రాణాలకు భద్రత కల్పించలేని దుస్థితిలో పరిపాలన చేస్తుందని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అంబటి నుకాలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బిడిజన అప్పారావు, మాజీ పార్టీ మండల అధ్యక్షులు జల్లి బాబులు, మాజీ సర్పంచ్ , మాజీ పీఏసీఎస్ చైర్మన్ సుమర్ల సూరిబాబు, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు ముసిలి నాయుడు, నర్సి కృష్ణ, సర్పంచ్ లు రాజు, చంద్రరావు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అచ్యుత్, పార్టీ నాయకులు రామ్మూర్తి, కోడా రాజబాబు, కాకర బాలరాజు, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషితో ఎపి పెట్టుబడుల పటంలో అగ్రస్థానం

**- సిఐఐ సమ్మిట్‌పై రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రశంసలు**

**పాడేరు, నవంబర్17, ప్రభాతవార్త**



విశాఖపట్నంలో జరిగిన 30వ సిఐఐ సమ్మిట్ ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ పెట్టుబడుల ప్రధాన కేంద్రంగా నిలబెట్టిందని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ సమ్మిట్ రాష్ట్ర అభివృద్ధిలో చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందన్నారు. చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ "సీఎం చంద్రబాబు దూరదృష్టి, మంత్రి నారా లోకేష్ డైనమిక్ నాయకత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ ఈ స్థాయి పెట్టుబడులను ఆకర్షించగలిగింది. 13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆమోదం పొందడం ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించబడనున్నాయి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలకు పరిశ్రమలను విస్తరించే దిశగా ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలు అభినందనీయం. మేడ్ ఇన్ ఏపీఖి బ్రాండ్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఈ సమ్మిట్ రాష్ట్ర భవిష్యత్తును మరింత బలోపేతం చేస్తోందనీ శ్రావణ్ పేర్కొన్నారు. సమ్మిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల రంగంలో కొత్త దిశలో అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్రను పెట్టుబడుల కేంద్రంగా తయారు చేయడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమన్నారు. అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంపై విశ్వాసం పెంచుకున్నాయి. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించడం అభినందనీయమన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ దేశంలో నంబర్ వన్ పెట్టుబడి గమ్యం అవడం ఖాయం అన్నారు. సమ్మిట్ ద్వారా భారీ పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించిన ప్రభుత్వం చర్యలను నాయకులు అభినందించారు. రాష్ట్ర అభివృద్ధిలో ఇది కీలక మలుపు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు, దారేలా సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకట రమణ రాజు, లైసాపల్లి సర్పంచ్ పార్వతమ్మ, లక్ష్మీపేట సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీపీ విజయరాణి, శితిదిళీ అధ్యక్షుడు దప్పోడి బుజ్జి, టీడీపీ నాయకులు భూషణరావు, మురళి, అచ్చిబాబు, మహిళా నాయకులు ద్రౌపతి కళావతి తదితరులు పాల్గొన్నారు.

## కలుషిత తాగునీరే ప్రధాన కారణం...!

**- ఆశ్రమ విద్యార్థినుల అస్వస్థతపై వైద్యాధికారిణి డా. స్నేహలత ప్రాథమిక అంచనా**

**కొయ్యూరు నవంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని రాజేంద్రపాలెం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు విరోచనాలు, వాంతులు, జ్వరం తదితర వ్యాధులకు లోనై అస్వస్థతకు గురవడానికి పాఠశాలలోని అపరిశుభ్రత, కలుషిత తాగునీరే కారణంగా తాము ప్రాథమికంగా అంచనా వేసినట్టు రాజేంద్రపాలెం పిహెచ్సి వైద్యాధికారిణి డా. స్నేహలత అభిప్రాయపడ్డారు. పాఠశాలకు చెందిన విద్యార్థినులు సుమారు ఏడుగురు వరకు ఈనెల 15 ఉదయం పి హెచ్ సి కి వచ్చి జ్వరం, వాంతులు, నీళ్ల విరోచనాలు, రక్త విరోచనాలు అంటూ ఒక్కొక్కరు ఒక్కో వ్యాధితో బాధపడుతున్నట్టు చెప్పడంతో తమ సిబ్బంది, సెకండ్ మెడికల్ ఆఫీసర్ జగదీష్ నాయక్ చికిత్స చేసి పంపించారని, మరలా అదే విద్యార్థులు సాయంత్రం పి హెచ్ సి కి వచ్చారని, అప్పుడు అనుమానం వచ్చి ఇద్దరిని రిఫర్ చేశామని వివరించారు. ఆదివారం ఉదయం నుండి బాధిత విద్యార్థుల సంఖ్య పెరిగిందని, వీరిని తమ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నామని వివరించారు. అయితే పాఠశాలను సందర్శించి, పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడిన అనంతరం దీనికి కారణం ఫుడ్ పాయిజన్ గా తాము భావించడం లేదని, ప్రైవేట్ కేకు తినడం ఇలా జరిగిందిఅనేది అవాస్తవమని తెలిపారు. పాఠశాలలో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం, ఆర్వో ప్లాంట్ లేక సాధారణ తాగునీరు పిల్లలు తాగడం, ఆ తాగునీటి కుళాయిలు కూడా డ్రైనేజీకి ఆనుకొని ఉండటం గుర్తించామని, కలుషిత తాగునీరు వలనే విద్యార్థులు వ్యాధులతో అస్వస్థకు గురయ్యారని తాము ప్రాథమికంగా అంచనా వేసి, ఉన్నతాధికారులకు కూడా నివేదించామని ఆమె వివరించారు. కార్యక్రమంలో డా. జగదీష్ నాయక్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నసంతర్పణ చేసిన జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్:

**పాడేరు,నవంబర్17, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్పస్వామి మాలధారణ చేసిన స్వాములకు, భక్తులకు గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్అన్న సమారాధన (భిక్ష) ఏర్పాటు చేసారు. అయ్యప్ప స్వాములకు తన వంతుగా సేవలందించిన చైర్మన్ సేవలకు విశేష స్పందన వచ్చింది. పాడేరు పట్టణంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా శ్రావణ్ కుమార్ అన్నప్రసాదం వడ్డించారు. భక్తుల సేవలో భాగంగా ఆయన అన్న సమారాధన కోసం ప్రత్యేకంగా విరాళం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముందుగా చైర్మన్ శ్రావణ్ కుమార్ స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులతో మాట్లాడి వారి యాత్ర సాఫల్యం కావాలని శ్రావణ్ ఆకాంక్షించారు. భక్తులు పాటించే నియమాచారాలు, భక్తి, శ్రద్ధ ప్రతి ఒక్కరికి ఆదర్శమని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు సునీల్, నాయుడు, ఉదయ్, అలాగే టీడీపీ నాయకులు భవాని, రాము, సాగర, సుబ్బారావు, పాండు రంగ స్వామి, మురళి, అచ్చిబాబు, కళావతి, ద్రౌపతి, మహేష్, ఆదిత్య, దామోదర్ రాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.






## విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



మండలంలోని గోడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు సోమవారం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక సి హెచ్ సి నేత్ర వైద్యురాలు కే. పావని పలువురు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అందులో 13 మంది విద్యార్థులకు కళ్ళజోడు అవసరమని గుర్తించి వారికి మూడు నెలలో ఉచితంగా కళ్ళజోడు ఇస్తామని తెలియచేసారు.అంధత్వాన్ని దూరం చేయడంలో విటమిన్ ఏ కలిగిన ఆహారం చిన్నతనం నుండి తినటం అలవాటు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య కుమార్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో భాగం పాఠశాల ఉపాధ్యాయురాలు షేక్ యాస్మీన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎమ్మెల్యే సుందరపు ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ

**ఎలమంచిలి ,నవంబర్ 17, ప్రభాతవార్త**



నియోజకవర్గం అచ్చుతాపురం ఎస్ టి పి ఎల్ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గృహం వద్ద అయ్యప్ప స్వామి మహా పడిపూజ సోమవారం రాత్రి కనులు పండుగ నిర్వహించారు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు భజన కార్యక్రమాలు నడుమున పడిపూజ ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కుటుంబ సమేతంగా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వగృహం నుండి భారీ ఊరేగింపుగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం వద్దకు చేరుకుని గురుస్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజవర్గం నలుమూలల నుండి వేలాదిగా అయ్యప్ప స్వాములు తరలివచ్చారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని అన్నారు.



## ఉత్సాహంగా మూడవరోజు గ్రంథాలయ వారోత్సవాలు..

**పాయకరావుపేట, ప్రభాతవార్త**



పాయకరావుపేట శాఖాగ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు ఉత్సాహంగా 3 వ రోజుకి చేరుకున్నాయి.గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు హాజరయ్యారు.ముందుగా చిన్నారులు పాఠకులకోసం నిర్వహించిన పుస్తకప్రదర్శనను ప్రారంభించారు.అనంతరం గ్రంథాలయోద్యమకారులకు ముఖ్య అతిధుల చేతులమీదుగా నివాళిలర్పించి వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పద్యపఠనం పోటీలను ఉద్దేశించి ముఖ్య అతిధిలు పెదిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను గ్రంథాలయాలలో నిర్వహించడంవలన మానసిక వికాసం, చదువుపట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు పద్యపఠనం తో కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించి పద్యపఠంపోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు తెలియజేశారు. ఈ పోటీలలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొనేటట్లు చేసిన గ్రంథాలరాధికారి వామాల లక్ష్మణరావును పలువురు పెద్దలు అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరక్టర్ విలియంకేరీ, ఉప సర్పంచ్ సర్పంచ్ భవానీ శ్రీనివాస్,మాజీ మార్కెట్ యార్ద్ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాస్, మాజీ జిల్లా ఉపాధ్యాయులు గొర్లె రాజబాబు, అప్పారావు, పెదిరెడ్డి శ్రీనివాస్, నారాయణరావు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, బొంది కాశీవిశ్వనాధం ,తెలుగుఉపాధ్యాయుడు,ఎస్.సీతారామ్మూర్తి,సీతారామయ్య,అచ్యుతరావు ఎన్.వి.ఎస్.ఆచార్యులు.తదితరులు పాల్గొన్నారు.

## రేబాకలో సామూహిక కుంకుమ పూజలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండలంలోని రేబాక గ్రామం గూడుపమ్మతల్లి ఆలయ సన్నిధిలో కార్తీకమాసం నాలుగో సోమవారం సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు ఘనంగా జరిగాయి. రేబాక, రేవెళ్ల, తిరుపతిపాలెం, రమణయ్యపేట, గుల్లిపాడు, ముకుందరాజుపేట, రమణయ్యపేట, జీ. జగన్నాధపురం, పీఎన్ఆర్పేట తదితర గ్రామాల నుంచి వందల సంఖ్యలో మహిళా భక్తులు తరలివచ్చారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు, గ్రామ పెద్దల 5. యువకుల ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఆర్ఎస్ఎస్ ఉత్తరాంధ్ర అర్చక పురోహిత విభాగ్ ప్రముఖ్ బంకుపల్లి సత్యనారాయణ, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలంతా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేశారు. సుమారు 3 వేలమందికి అన్నదానం చేశారు. ఎస్.రాయవరం మండలానికి చెందిన వేదపండితులు ఇరుకు సోంబాబు, అరుణ దంపతులు, గ్రామ పెద్ద సాదిరెడ్డి చిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక శివాలయం వద్ద భారీ అన్న సమారాధన.. తరలివచ్చిన భక్తులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కార్తీక మాసం నాలుగో సోమవారం సందర్భంగా మండలంలోని ఉపమాక శివాలయం వద్ద హెట్టిరో సంస్థ చైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి సారథ్యంలో తరలివచ్చిన భక్తులు ప్రజలు సహాయ సహకారాలతో ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు. సుమారు 5000 మంది వరకు ఈ అన్న సమారాధన కార్యక్రమానికి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా సహకరించిన వారికి ఆలయ నిర్వహకులతోపాటు హెటిరో సంస్థ ప్రతినిధులు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ,తదితరులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు పోటీలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని నక్కపల్లి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలవరోత్సవాలు పురస్కరించుకొని, సోమవారము గ్రంథాలయాధికారి గోవిందరావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సుజనాత్మకతను, మేధస్సును, వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

## అనధికారిక ఇసుక ర్యాంపులు..
# రోజుకొకటి పుట్టుకొస్తున్న పట్టించుకోని అధికారులు..

**ఎలమంచిలి, నవంబర్ 17, ప్రభాతవార్త**

ఎవరికైనా వ్యాపారం చేయాలంటే పెట్టుబడి లేకుండా డబ్బులు సంపాదించే వ్యాపారం ఇసుక వ్యాపారం. పట్టణంలోని అనధికారిక ఇసుక ర్యాంపులు రోజుకోటి వెలుగులోకి వస్తున్నాయి. ప్రస్తుతం గాజువాక బైపాస్ రోడ్‌లో బంకు సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక ర్యాంపును ఏర్పాటు చేశారు ఇక్కడ లారీలతో ఇసుకనునింపి ట్రాక్టర్లో రూపంలో ఇక్కడ విక్రయాలు మొదలు పెట్టారు. గత మూడు రోజుల నుండి విక్రయాలు జరుగుతున్న బోర్డు మాత్రం ప్రభుత్వ ఇసుక ర్యాంపు అని మాత్రం పెట్టారు, కనీసం అధికారులు ఎవరి అనుమతులతో ఇక్కడ ఇసుక ఉన్న నిల్వచేసి అమ్ముతున్నారని కూడా అడగలేదు, ఎట్టికెలకు అధికారులు ఇసుక నిల్వచేసి విక్రయాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు అందడంతో అధికారులు అక్కడకు వెళ్లి పరిశీలించగా అచ్యుతాపురం లోని ప్రభుత్వ ఇసుక ర్యాంపు నిర్వహిస్తున్నారని అక్కడ నుండి ఇక్కడికి తెచ్చి నిల్వచేసి విక్రయాలు చేస్తున్నామని అధికారులకు తెలపడంతో ఆగమేఘాల మీద అధికారులు ఇసుక నిల్వలను ఖాళీ చేయించే పనులు మొదలుపెట్టారు అంతేగాని ఉన్న ఇసుక నిల్వలను



నిలిపివేసి విక్రయాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి కానీ ఖాళీ చేయించడం ఏమిటి. దీనిపై విక్రయాలు జరుగుతున్న ప్రదేశం లో ఉన్న వ్యక్తిని సంప్రదించగా అచ్యుతాపురంలోని ఇసుక ర్యాంపు ఉన్నదని అక్కడినుండి తెచ్చి ఇక్కడ నిల్వ చేస్తున్నామని అధికారులు తక్షణం ఈ ప్రదేశాన్ని ఖాళీ చేయాలని ఆదేశించడంతో కాళీ




చేస్తున్నామని వదిలించారు. మరి అనధికారికంగా ఇసుక నిల్వచేసి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా వదిలివేయడమేమిటిని పలువురు ప్రశ్నిస్తున్నారు. పట్టణములో ఇది ఒక్కటే కాకుండా ఎక్కడపడితే అక్కడ ఇసుకను నిల్వచేసి ట్రాక్టర్ల ద్వారా విక్రయాలు జరుగుతూ ఉన్నాయి. వీటిపై కూడా అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఉపాధి హామీ గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోండి
### - సహాయ కార్మిక అధికారి సూర్యనారాయణ

**చోడవరం, నవంబర్ 17, ప్రభాతవార్త**



చోడవరం సహాయ కార్మిక అధికారి పరిధిలో చోడవరం, సబ్బవరం, కే కోటపాడు, దేవరపల్లి, వి మాడుగుల, బుచ్చయ్యపేట, రావికమతం, చీడికాడ మండలాలలో గల భవన నిర్మాణ కార్మికులందరూ ఉపాధి హామీ గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి పి సూర్యనారాయణ తెలిపారు గుర్తింపు కార్డుల కోసం ప్రతి కార్మికుడు, కార్మికురాలు యూనియన్ బ్యాంకు లో 110 రూపాయలు చెల్లించి లేబర్ ఆఫీసుకు సమర్పించాలని తెలియజేశారు ఈ కార్డుల వలన కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరిగిన ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందజేయబడుతుందని అలాగే వారి పిల్లల పెళ్లిళ్లకు, ప్రసవాలకు కూడా ఆర్థిక సహాయం అందజేయబడుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు సోమవారం ఉదయం చోడవరం తామరచెరువు వీధిలో ఉన్న ఉపాధి హామీ కార్మికులకు రిజిస్ట్రేషన్ కార్డ్స్ ఇవ్వడం జరిగిందని అలాగే ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## మండలంలో పలు ప్రాంతాల్లో కార్తీక మాసం వనభోజనాలు

**గొలుగొండ నవంబర్ 17, ప్రభాతవార్త**



కార్తిక సోమవారాల్లో ఆఖరి సోమవారం కార్తీక వనభోజనాలతో పలు గ్రామాల్లో సందడి నెలకొంది. ముఖ్యంగా కార్తీక మాసం ప్రాముఖ్యతను తెలిపరిచే వనభోజనాలకు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుని ఉంది. ఈ క్రమంలోనే ఆఖరి సోమవారం శ్రీ ఉమా ధార మల్లేశ్వర స్వామి, శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయంతో పాటు పలు గ్రామాలు జానకిరాంపురం, శ్రీరాంపురం, జోగుంపేట తుఫాను పలు గ్రామాల గ్రామస్తులు నిర్వహించిన వనభోజనాలు సందడిగా సాగాయి. దారమఠం భక్తులతో కిటకిటలాడింది. పిక్నిక్ సందడిగా సోమవారం దర్శనాలతో పాటు జలపాతాల వద్ద సందడి చేశారు. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించి అక్కడే వనభోజనాలు కావించడం ఎన్నో ఏళ్లగా వస్తున్న సంప్రదాయం. ఈ సాంప్రదాయానికి అనుగుణంగా గ్రామాల్లో అయితే వనభోజనాలకు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులను కూడా ఆహ్వానించి పక్తి భోజనాలు వడ్డించారు. ఆయా గ్రామాల ప్రజలు పెద్దలు పిల్లలు రోజంతా సంతోషంగా గడిపారు.

## చారిత్రాత్మక ఆలయంలో మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు,ప్రత్యేక పూజలు

**ఎలమంచిలి,నవంబర్ 17, ప్రభాతవార్త**



పవిత్ర కార్తీక మాసం ఆఖరి సోమవారం పట్టణంలోని కొత్తపేట చారిత్రాత్మక రామలింగేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్సీ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కమిటీ ప్రతినిధులు చలపతిరావుకు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రదక్షిణలు చేసి స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాధారణ భక్తులతో కలిసి మాజీ ఎమ్మెల్సీ చలపతిరావు స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో ఆలయ ఆవరణంతా సామాన్య భక్తుల తో రద్దీగా మారింది. ఆలయ పరిసర ప్రాంతమంతా భక్తుల శివనామస్మరణతో మారుమోగిపోయింది. అధిక సంఖ్యలో మహిళలు ఉపవాస దీక్షలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి పార్టీ నేతలు కరణం రవికుమార్. గొర్లె బాబురావు. కరెడ్ల మల్లికార్జునరావు. రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో ఉమ్మడి జిల్లాకు బంగారు పతకాలు


**చోడవరం, నవంబర్ 17, ప్రభాతవార్త**



ఈనెల 15 వ తేదీ నుండి 16 వ తేది వరకు కాకినాడ, సూర్య కళామందీర్ కళ్యాణమండపం లో రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, క్యాడిట్,సీనియర్ క్యోరుగి, పూమ్ సే తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీ లలో పాల్గొన్న ఉమ్మడి విశాఖ జిల్లా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరస్తు 28 బంగారు, ఎనిమిది రజిత, 12 కాంస్య పథకాలు సాధించినట్లు, ఉమ్మడి విశాఖ జిల్లా పైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, కోచ్ మురళీకృష్ణ సోమవారం తెలిపారు.ఈ ఛాంపియన్షిప్‌లో చోడవరం విద్యార్థులు ఆర్ రిషీతాంజాలి 2 బంగారు,రజతం, కొనా మేఘన బంగారు, కాంస్యం, సిహెచ్ చరణ్ తేజ,మండె మైత్రి సుదిప్యపాల్ కాంస్యం పతకాలు సాధించారన్నారు. అలాగే ఆరిలోవ సహస్ర స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు కొల్లిపార తన్విత్ ఉదయ్ 4 బంగారు, గండి కారుణ్య సంధీఫ్ 3 బంగారు, ఎ ధనుష్ 2 బంగారు, దిక్షిత రెడ్డి, యస్ జయంత్, బి రాఘవ, రుద్రక్ష రెడ్డిలు బంగారు పతకాలు సాధించారని, అనకా పల్లి విద్యార్థులు అట్టా చార్విక్,బి కార్తీక ,ఆర్ యస్ యస్ కిర్తీ బంగారు పతకాలు,వి కార్తీక, యమ్ కుందాన కాంస్య పతకాలు మణి తైక్వాండో అకాడమీ విద్యార్థులు 6 బంగారు, 3 రజతం,6 కాంస్య పతకాలు, రంగా తైక్వాండో అకాడమీ విద్యార్థులు 2 బంగారు, రజత పతకాలు, ఆర్యన్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు 3 బంగారు,3 రజతం,2 కాంస్య పతకాలు సాదించారన్నారు. పతకాలు సాదించిన క్రీడాకారుల ను,సీనియర్ కోచ్ లు శ్రీ భగత్, కొల్లిపర ప్రదీప్ కుమార్, కోచ్ లు గండి శేఖర్, సి హేచ్ ప్రసన్న మణి కుమార్, ఆర్ సాయి కుమార్ రాజ్ లు, జిల్లా ట్రెజరర్, నేషనల్ రీఫరీలు చవల చంద్రశేఖర్, రంగ, వాగ్దేవి, దూళం రమేష్, మేఘన భువనేశ్వరి లను తైక్వాండో ఫేడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ టి హర్ష వర్దన ప్రసాద్, ట్రెజరర్ లక్ష్మీనారయణ,చాంపియన్ షిఫ్ఆర్గనైజింగ్ సెక్రటరీ రాయడు శ్రీనివాసరావు, అబినందించారు.

## పండుగ వాతావరణంలో పార్టీ కమిటీలు ప్రమాణస్వీకారోత్సవం... ప్రగడ నాగేశ్వరరావు..

**ఎలమంచిలి, నవంబర్ 17, ప్రభాతవార్త**



నియోజకవర్గ అచ్యుతాపురం లోని శిల్పా లేఔట్ లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వన భోజన కార్యక్రమం, పార్టీ మండల, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి లాలం భవాని భాస్కర్, నియోజవర్గ పరిశీ లకులు బోండా జగన్నాథం,, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నియోజకవర్గంలోని అన్ని కమిటీల ప్రమాణస్వీకారం పండుగ వాతావరణం లో జరపడం ఎంతో ఆనందంగా ఉందని, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసిమెలిసి పనిచేసి రాబోవు రోజుల్లో స్థానిక సమస్య ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలిపే ధ్యేయంగా కలిసిమెలిసి పనిచేయాలని, కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీకి నష్టం జరగకుండా అందరం ఐక్యమత్యంతో కలిసి ముందుకు వెళ్దామని తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ఎక్కడా వదిలిపెట్టకుండా నియోజవర్గంలో ఎంతో మంది కార్యకర్తలు ఉన్నారని వారి స్ఫూర్తితో నే మనమందరం ముందుకు వెళ్దామని త్వరలోనే మరిన్ని నామినేటెడ్ పోస్టులు రానున్నాయని ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా కలిసి పని చేస్తామని, నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై త్వరలో అది నాకేత్వాన్ని కలుస్తామని అధినేత చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ అడుగుజాడల్లో నిరంతరం కలిసిమెలిసి పనిచేయాలని లోకేష్ ప్రవేశపెట్టిన మై టిడిపి యాప్ ఉపయోగించే కార్యకర్తల ప్రజల వద్దకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తులసిరాం, లాలం శ్రీ భరత్, పెంటకోట విజయ్, గొర్లె శివన్నారాయణ, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, బాధ్యతలు కార్పొరేషన్ డైరెక్టర్ బీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణ్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, శ్రీకాళహస్తి డైరెక్టర్ స్రవంతి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరీ విజయబాబు, సీనియర్ నాయకులు మెరుగు బాపు నాయుడు, కరణం రవికుమార్, కాంద్రకోట చిరంజీవి, ఆడారి జానకి, రాజాన నారాయణమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షులు పూర్తి ఇన్చార్జులు క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకత, వ్యాచరచన పోటీలు

**మాకవరపాలెం నవంబర్ 17 ప్రభాతవార్త**



మాకవరపాలెం శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ మేరకు సోమవారం స్థానిక శాఖగ్రంథాలయంలో 4వ రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, పద్యాల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గౌతమీ కళా సమితి వ్యవస్థాపకులు పి.రంగరాజు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత కళలను వెలికి తీసేందుకు గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ పోటీలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా శాఖాగ్రంథాలయ అధికారి చంద్రకళ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు కార్యక్రమం విద్యార్థులకు ఒక ప్రత్యేక అంశంపై వ్యాచారచన, పద్య పఠనంపై పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు నిద్దర శ్రీరామ్ మూర్తి, విశ్రాంతి ఉపాధ్యాయులు రఘు మాస్టారు, శేషగిరిరావు, పలువు గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో వ్యచరచన పోటీలు

**గొలుగొండ నవంబర్ 17, ప్రభాతవా ర్త**



గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గొలుగొండ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాచారచినా పోటీలు నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్, గురుకుల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనగా గ్రంథాలయ అధికారిని వరలక్ష్మి తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పోటీలను పర్యవేక్షించారు. వారం రోజులు పాటు జరిగే వారోత్సవాల్లో నిర్వహిస్తున్న వివిధ రకాలైన పోటీలు, వ్యాచారచనలు, క్విజ్ కాంపిటీషన్ తోపాటు వారోత్సవాల ప్రాముఖ్యతపై కూడా వివరించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారిని వరలక్ష్మి తెలిపారు. గ్రంథాలయాలను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు స్థానిక పంచాయతీ కార్యదర్శి పిడిఓ టీవీ రమణ, ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడ్ల వీధిలో కొత్త బోరు నిర్మాణం

**చోడవరం, నవంబర్ 17, ప్రభాతవార్త**



చోడవరం పంచాయతీ పరిధిలోగల యడ్లవీధిలో నీటి సమస్య ఉన్న కారణంగా స్థానిక శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు కు తెలుపుగా పరిష్కారం నిమిత్తం నూతన బోరును సోమవారం నిర్మించారు. స్థానిక టిడిపి నేతలు దగ్గరుండి బోర్ వేయించారు దీంతో ఈ వీధిలో నీటి సమస్య పరిష్కారం కాగలదని చెప్పారు. ఈ కార్యక్రమంలో చోడవరం టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎర్రం శెట్టి చిన్న, బొంతు దేవుడు బాబు, మాజీ ఎంపీటీసీ ఈర్లీ శ్రీను , మాదిరెడ్డి జోగు నాయుడు, గొర్ల సుధాకర్, కొట్టాన సత్తిబాబు నానబెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

Main tab page 8_Main tab page 8.qxd 11/17/2025 11:26 PM Page 1



# అన్న సమారాధన



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని చిన దొడ్డిగల్లు శ్రీ సత్తెమ్మ తల్లి గుడి ఆవరణలో నాలుగో సోమవారం సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.



శ్రీ సత్తమ్మ తల్లి ఆలయ కమిటీ ధర్మకర్త నడింపల్లి సూర్యనారాయణ రాజు , చిన దొడ్డి గల్లు గ్రామంలో చింతలపాటి రాజా వంశీ యుల ఆధ్వర్యంలో ఈ సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కొలివెయున్న శ్రీ సత్తమ్మ తల్లి ఆలయం వద్ద, కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో గ్రామ ప్రజలు, పరిసర ప్రాంత భక్తులు, అయ్యప్ప స్వామి భక్తులు, భవానీ భక్తులు, శివ భక్తులు ప్రసాదాలు స్వీకరించారు. ఈ సమారాధన కార్యక్రమంలో సామాజిక సేవా కార్యకర్త జి. సన్యాసిరావు ( నానాజీ) తోపాటు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో అభ్యుదయం సైకిల్ యాత్ర" ప్రారంభించిన ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజుమాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన

**చోడవరం, నవంబర్ 17, ప్రభాతవార్త**



మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడాన్ని లక్ష్యంగా చేసుకొని విశాఖపట్నం రేంజ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు జరుగుతున్న అభ్యుదయ సైకిల్ యా త్రసోమవారం చోడవరం చేరుకుంది. ఈ ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డిఎస్పి శ్రావణి, చోడవరం సిఐ అప్పలరాజు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా చోడవరం కళాశాల నుంచి పాత బస్టాండ్ మీదగా కొత్తూరు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం కొత్తూరు జంక్షన్ లో మనవహారం నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే దుష్పరిణామాలు నష్టాలు గురించి ఎమ్మెల్యే తో పాటు డిఎస్పి శ్రావణి వివరించారు. మాదకద్రవ్యాల నివారణలో సమాజం మొత్తం బాధ్యతతో ముందుకు రావాలన్నారు. సైకిల్ ర్యాలీలు యువతలో చైతన్యం నింపుతూ, డ్రగ్స్ ప్రమాదాలపై స్పష్టమైన అవగాహన సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయిస్తూ మాదకద్రవ్యాల దూరం అవసరాన్ని వివరించారు."యువతే శక్తి – అభివృద్ధి దిశగా అడుగు మాదకద్రవ్యాలకు"న్లో అనేదే నిజమైన విజయం"అన్నారు. డ్రగ్స్ దూరం.. అభివృద్ధి వైపు ప్రయాణం దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని, మీ శక్తి, ప్రతిభ, ఆత్మవిశ్వాసమే అభ్యుదయ భారతానికి బలమైన శక్తి అని డీఐజీ పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు యువతను నిశ్శబ్దంగా ఖాళీ చేసే శత్రువులని హెచ్చరించారు. ప్రస్తుతం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న"అభ్యుదయం సైకిల్ యాత్ర" లక్ష్నయ యువతను మాదకద్రవ్యాల ప్రమాదాల నుండి దూరంగా ఉంచడం, ఆరోగ్యవంతమైన, పురోగామి భవిష్యత్తు వైపు నడిపించడం యువత శారీరక, మానసిక ఆరోగ్యాలు, కుటుంబాలు, సమాజంపై మాదకద్రవ్యాలు చూపే తీవ్ర ప్రభావాన్ని వివరించారు. యువ తమాదకద్రవ్యాలకు ఏ పరిస్థితుల్లోనూ మద్దతు ఇవ్వకండి, అడ్డుకట్ట వేయండి.తప్పుదారిలో ఉన్న స్నేహితులను సరైన మార్గం వైపు నడిపించండి అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఎర్రంశెట్టి చిన్న, మాజీ జెడ్పిటిసి టిడిపి మండల అధ్యక్షులు మచ్చిరాజు, టిడిపి యువనేత సపరి కోటేశ్వరరావు, ర్నోగలి రమణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, హాస్పిటల్ కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, ప్రముఖ న్యాయవాది భాస్కర దాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలరాజు, సబ్ ఇన్స్పెక్టర్ కార్తీక్, సబ్ ఇన్స్పెక్టర్ జోగారావు, స్థానిక నాయకులు, బాలిక ఉన్నత పాఠశాల చైర్మన్ గుమ్మడి సత్య సత్తిబాబు, యువత, ప్రజలు పాల్గొన్నారు

# వారణాసిలో కాశీ విశ్వేశ్వరుని దర్శించుకున్న రాష్ట్ర హోంమంత్రి" అనిత "

**నక్కపల్లి, ప్రభాతవార్త**





కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వారణాసి చేరుకొని కాశీ విశ్వేశ్వరుని కుటుంబ సభ్యులతో కలసి దర్శించ ుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీ విశ్వేశ్వరుని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.

# అదృశ్యమైన విద్యార్థి రాజమండ్రిలో లభ్యం

**రాజవొమ్మంగి, నవంబరు 17, ప్రభాత వార్త**



ఈనెల 10 తేదీన రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ అశ్రమోన్నత పాఠశాల నుండి కన్పించకుండా పోయిన ఆరో తరగతి విద్యార్థి కొక్కుల సందీప్ (11) సం. సోమవారం రాజమండ్రిలో తమ సిబ్బంది, ఉపాధ్యాయులు పట్టుకోవడం జరిగిందని రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ తెలిపారు. మండల తహసీల్దారు సత్యనారాయణ ముందు విద్యార్థిని హాజరుపర్చి కుటుంబీకులకు అప్పగించడం జరిగిందని ఎస్. ఐ అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ శివకుమార్, ఇన్ ఛార్జి హెచ్. యం జంపా రాంబాబు, వార్డెన్ రాజబాబు, ఉపాధ్యాయులు పొట్టబోయిన రమణ, ముర్ల కృష్ణ పాల్గొన్నారు

# సూరంపాలెం వద్ద బైక్ ప్రమాదం..



**రాజవొమ్మంగి, నవంబరు 17, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలం సూరంపాలెం గ్రామ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన మోటార్ బైక్ ప్రమాదం అడ్డతీగల మండలం దాకోడు గ్రామానికి చెందిన సాగి పెద్ద సత్తిబాబుకు ఎడమకాలు విరగడంతో ప్రాథమిక వైద్యం చేసి రాజవొమ్మంగి పి.హెచ్. సి నుండి నర్సీపట్నం ఆసుపత్రికి రిఫర్ చేశారు. వాతంగి గ్రామంలో బిత్తరి చంటిబాబు ఇంటి వద్ద జరిగిన కార్యక్రమానికి వెళ్లి రాజవొమ్మంగి మీదుగా దాకోడు వెళ్లే ప్రయత్నంలో జాతీయ రహదారిపై వరి పంట పనులు వేయడంలో ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో నడిగట్ల గున్నమ్మ(40)సం, మొల్ల వరుణ్ (12) స్వల్ప గాయాలు కావడంతో స్టాఫ్ నర్స్ భవాని ప్రాథమిక చికిత్స చేశారు.

# ప్రజలకు సురక్షిత త్రాగునీటిని అందించాలి.ఎంపి.డిఓ

**రాజవొమ్మంగి, నవంబరు 17, ప్రభాతవా ర్త**

ప్రజలకు సురక్షిత త్రాగునీటిని అందించాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్ని పంచాయితీల కార్యదర్శులకు సూచించారు. సోమవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తో సమావేశం జరిగింది. ప్రతీ గ్రామంలో త్రాగునీటి పదకాలను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. త్రాగునీటి చేతిపంపులు సమస్య వస్తే వెంటనే తెలుపాలన్నారు. ప్రభుత్వ గృహ నిర్మాణాల ప్రగతి, చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి తేవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, హౌసింగ్ ఏ. ఇ అడపా శ్రీకాంత్, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలపై కూటమి నాయకుల అత్యవసర సమావేశం

**గూడెం కొత్తవీధి,నవంబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని రింతాడ పంచాయతీ రింతాడ గ్రామంలో పాడేరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు ఆధ్వర్యంలో మండలంలో 16 పంచాయితీల టిడిపి నాయకులు అత్యవసర సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కోసం ప్రతి పంచాయతీ నాయకులు అందరూ కలిసి టిడిపి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలనీ,వ్యక్తి గత విభేదాలు ఏమి పెట్టుకోవద్దనీ పార్టీలో అందరూ కలిసికట్టుగా పని చేసి గ్రామాల్లో సమస్య ఉంటే మాకు తెలియపరచలని సమస్యలను పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యో విధంగా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి,ఏఎంసీ డైరెక్టర్ మొట్టడం సరబన్న దొర,మండల క్లస్టర్ ఇన్చార్జ్ వడేల పాండురాజు,మామిడి నాగేంద్ర,దేశగిరి గోవిందరావు, గంగాధర్,సాగిన భీమేశ్వర పడాల్,జోగి పడాల్ 16 పంచాయతీల గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జానపద కళల అకాడమీ చైర్మన్ గంగులయ్యకు ఘనస్వాగతం

**గూడెం కొత్తవీధి,నవంబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని దారకొండలో జరిగే జనసేన పార్టీ కార్యక్రమ పర్యటనలో భాగంగా రాష్ట్ర జానపద కళల అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరి గంగులయ్యకు మండలంలోని రింతాడ జనసేన పార్టీ యువ నేతలు సాగిన బ్రహ్మాజీ పడాల్,మాచర్ల అనిల్ కుమార్, గబులంగి గణేష్ ఆధ్వర్యంలో రింతాడ,దుచ్చరపాలెం,ఏబులం సెంటర్లలో గంగులయ్యకు మంగళహారతులు ఇచ్చి, పూలమాలాలు వేసి, దుస్సాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు తరలివచ్చారు.

# జాతీయస్థాయి పోటీల్లో 22 పథకాలను సాధించిన ఏకలవ్య విద్యార్థులు

**రాజవొమ్మంగి, నవంబరు 17, ప్రభాతవార్త**



4వ జాతీయస్థాయి ఆటలు పోటీల్లో రాజవొమ్మంగి ఏకలవ్య ఇంగ్లీష్ మీడియం మోడల్ స్కూల్ విద్యార్థులు 22 పథకాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణారావు తెలిపారు. 4 జాతీయస్థాయి ఏకలవ్య ఆటలు పోటీలు ఒరిస్సా రాష్ట్రం రూర్కెలా ఈ నెల 11 తేదీ నుండి 16 తేదీ వరకూ జరిగాయి. ఈపోటీల్లో 49 మంది విద్యార్థినీ, విద్యార్థులు పోటీల్లో పాల్గొని రేజిలింగ్, వెయిట్ లిఫ్టింగ్, జూడో, తైక్వాండో పోటీల్లో మూడు బంగారు, 12 వెండి పథకాలు, ఏడు కాంస్యం పథకాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణారావు తెలిపారు. పథకాలను సాధించి పాఠశాలకు ఆదివారం రాత్రి చేరుకొన్న విద్యార్థినీ, విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. యం. మేఘ రౌతు, పి. మాణిక్యాలరావు, లోవసత్యన్నారాయణ, పి. డి. సంతోషికుమారి పాల్గొన్నారు.

# కార్తీక మాసం చివరి సోమవారంతో భక్తులతో కిక్కిరిసి నశివాలయాలు

**పాడేరు,నవంబర్17, ప్రభాతవార్త**



కార్తీక మాసం చివరి సోమవారం కారడంతో శివాలయాలు తెల్లవారు జామునే భక్తులు శివాలయాలకు చెరుకు శివునికి ప్రత్యేక అభిషేకాలు,పాలాభిషేకాలు,రుద్రాభిషేకాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో దర్శనానికి రావడంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి.దీంతో హరహర మహాదేవ శంభో శంకర..ఓం నమశ్శివాయ అంటూ భక్తుల శివనామ స్మరణతో మార్మోగాయి.పాడేరు పట్టణంలో ఉన్న గిరికైలాస క్షేత్రం శ్రీ ఉమానేలకంటేశ్వర స్వామి ఆలయం,శ్రీ త్రీలింగేశ్వర స్వామి ఆలయం,పాతపాడేరు శివాలయం,అలాగే పాడేరు శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువుదీరి ఉన్న శివుని దర్శనానికి కార్తీక సోమవారం చివరి వారం కావడంతో భక్తులు బారులు తీరారు.అలాగే భక్తులకు ప్రసాదంతో పాటు మహిళలకు పసుపు,కుంకుమ,గాజులను పంపిణీ చేశారు గిరికైలాస క్షేత్రం లో శ్రీ ఉమానీలకంటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు అలయ ధర్మకర్త కొట్ట గల్లి సింహాచలం నాయుడు పర్యవేక్షణలో ధర్మకర్త మండలి సభ్యులు రమాదేవి,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం,వైదేహి,ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, బాబురావు మాస్టర్ పోతురాజు,బాలన్న మాస్టార్,సాధనాల ఈశ్వరమ్మ,కొమ్మోజీ వెంకటరమణ,ధర్మారావు,రాజబాబు,గాయత్రి,ప్రభాకర్,సాగేని పెన్నట పడాల్,రమేష్ నాయుడు,కొనా శివ,మోహన్,బాలు, వేణుమ్మ,జ్యోతి,సత్యవతి పంపిణీలో పాల్గొన్నారు.

# 270 కిలోలు రేషన్ బియ్యం పట్టివేత


**రాజవొమ్మంగి, నవంబరు 17, ప్రభాతవార్త**



దూసరపాము గ్రామంలో సోమవారం రాత్రి అయితిరెడ్డి అప్పన్నబాబు ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 270 కిలోలు రేషన్ బియ్యాన్ని తమ సిబ్బంది పట్టుకోవడం జరిగిందని తహసీల్దారు అల్లు సత్యనారాయణ తెలిపారు. ఆర్. ఐ శాంతకుమారి, వీఆర్వో అన్నిక శ్రీనివాస్ పట్టుకొన్న బియ్యాన్ని దూసరపాము డిపో డీలర్ రాజ్యలక్ష్మీకు అప్పగించారు. ఎంపిటిసి నల్లా సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ

**అనంతగిరి, నవంబర్ 17: ప్రభాత వార్త**



మండలంలోని పలు పాఠశాలను రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయ్ భాస్కర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కొత్తూరు కేజీబీవి, శివలింగపురం ఆశ్రమ బాలురు పాఠశాలను తనిఖీ చేసి, విద్యార్థులకు సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం బొర్రా బాలురు పాఠశాల, టోకూరు ఆశ్రమ బాలికలు, అనంతగిరి బాలికలు1 పాఠశాలలకు వెళ్లి, పాఠ్య పుస్తకాలను చదివించి, సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

# ఏం తల్లి... ఆరోగ్యం ఎలా ఉంది...?

## - బాధిత విద్యార్థినులకు పరామర్శల వెల్లువ..!

**కొయ్యూరు నవంబర్ 17 ప్రభాతవార్త**



కలుషిత తాగునీటి వలనో, లేక ఫుడ్ పాయిజన్ వలనో స్పష్టత లేదు గాని, అస్వస్థతకు గురైన రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు పరామర్శల వెల్లువ కొనసాగుతోంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు వేరువేరుగా పరామర్శించి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని ఆరా తీస్తున్నారు. ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి, జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ విశాఖ కేజిహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థినులను వేరువేరుగా పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. ఇక రాజేంద్రపాలెం పిహెచ్సిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాష్ట్ర టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం, టిడిపి నేతలు కొర్రు రామమూర్తి, పోటుకూరి సన్యాసిరావు, కొర్రు పుల్లయ్య, బంటు లక్ష్మణ్, తదితరులు పరామర్శించి ఆరా తీశారు. కాగా తాసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జీడివి ప్రసాదరావు, స్థానిక వీఆర్వో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మోనిక కమల, ఏ టి డబ్ల్యూఓ క్రాంతి కుమార్ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ, ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నారు. రాజేంద్రపాలెం పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ స్నేహలత, డాక్టర్ జగదీష్ నాయక్, సిబ్బంది విద్యార్థులకు వైద్య చికిత్స అందించడంలో నిమగ్నమై, పరిస్థితిని ఎప్పటికప్పుడు వైద్యశాఖ ఉన్నతాధికారులకు నివేదిస్తున్నారు. కాగా సోమవారం ఉదయానికి 32 మంది వరకు ఉన్న భాధిత విద్యార్థులు, సాయంత్రానికి 42 కు చేరుకున్నట్టు తెలిసింది. కాగా వీరిలో ఆరోగ్యం మెరుగుపడిన వారిని డిశ్చార్జ్ చేయనున్నట్టు వైద్య అధికారులు తెలిపారు.

# చంద్రబాబు, లోకేష్ విధానాలతోనే రాష్ట్రానికి భారీగా పరిశ్రమలు

## - టిడిపి అరకు ఇన్చార్జి, ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర

**అరకు రూరల్, నవంబరు 17, ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయాత్మక విధానాలతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి భారీగా పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని తెలుగుదేశం పార్టీ అరకు ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. ఈనెల 14, 15వ తేదీల్లో రెండు రోజులపాటు విశాఖలో జరిగిన పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సు ద్వారా భారీ ఎత్తున పరిశ్రమల స్థాపనకు ఒప్పందాలు జరిగిన నేపథ్యంలో దొన్ను దొర సోమవారం అరకులోని ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సదస్సు ద్వారా 613 ఒప్పందాలు జరిగాయని రూ.13, 25,716 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ఈ పరిశ్రమలు స్థాపన జరిగితే 16,13,188 మంది ఉద్యోగాల రూపంలో ఉపాధి పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఇంత భారీ ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి రావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , నారా లోకేష్ పై ఉన్న నమ్మకమేనని అన్నారు. అంచనాలకు మించి పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ వైపు పరిగెత్తి రావడం చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అభివృద్ధికి మళ్లీ ట్రాక్ పైకి వచ్చిందని మరోసారి నిరూపితమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచిందన్నారు. ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటమే కాకుండా ఆంధ్రప్రదేశ్ పై గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించిందన్నారు. పెట్టుబడులకు ఏపీని గమనిస్తానంగా నిలపడంలో చంద్రబాబు మరోసారి తన ప్రావీణ్యాన్ని నిరూపించారన్నారు. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా మంత్రి లోకేష్ ప్రత్యక్షంగా కంపెనీలను గైడ్ చేశారన్నారు. జగన్ విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏ బి సి వంటి కంపెనీలు సైతం చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు, లోకేష్ అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఆకర్షితులై తిరిగి రాష్ట్రానికి వచ్చాయన్నారు. నాడు జీనోమ్ వ్యాలీ, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగజాలను హైదరాబాద్ కు తీసుకువచ్చి అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందించిన వ్యక్తి చంద్రబాబు అని నేడు ఆంధ్రప్రదేశ్ ను ఆ మాదిరిగా తయారు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రాంతానికో ప్రధాన పరిశ్రమను తీసుకొచ్చి అభివృద్ధిలో ముందు ఉంచుతున్నారని చెప్పారు. బొండాడ, ఆస్త్రా, అదాని జె ఎస్ డబ్ల్యు, టాటా, అయానా అగస్త్యవంటే కంపెనీలకు రాయలసీమ తీసుకొచ్చి హబ్ గా నిలిపారన్నారు. సమిట్ లో పవర్ సెక్టర్లో కుదుర్చుకున్న ఆధిక శాతం పెట్టుబడులు రాయలసీమకు రావడం రాయలసీమ అభివృద్ధి పై ముఖ్యమంత్రి ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుందన్నారు. శ్రీ సిటీ సౌత్ ఇండియాస్ మోస్ట్ ఇండస్ట్రియల్ క్లస్టర్ సీఎం చంద్రబాబు నిలబెట్టారన్నారు. ఈ సమావేశంలో టిడిపి డుంబ్రిగూడ మండలం అధ్యక్షులు ఆనందరావు, పి ఎ సి ఎస్సి చైర్మన్ రాము, నాయకులు పాంగి సుబ్బారావు, వనాది, నగేష్, సుబ్బారావు, భీమన్న తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు

**కొయ్యూరు నవంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని డౌనూరు పంచాయతీలో రెల్లలపాలెం. రొబ్బసింగి పాఠశాలల భవన నిర్మాణాలకు సోమవారం కోఆపరేటివ్ చైర్మన్ సుమర్ల సాంబశివరావు. సర్పంచ్ పొట్టిక భవాని. శంకుస్థాపన చేశారు. టిడిపి మండల కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ ఏ డబ్ల్యు ఈ నిధులతో ఒక్కో పాఠశాల భవన నిర్మాణానికి రూ.135000 నిధులతో భూమి పూజ చేశామన్నారు. కూటమి ప్రభుత్వంలో లోకేష్ విద్య కు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. మారుమూల గ్రామాలలో సైతం సిసి రోడ్లు, డ్రైనేజీలు, చెక్ డ్యాములు, పంచాయితీ బిల్డింగ్ లు మరెన్నో అభివృద్ధి పనులు ఈ ప్రభుత్వంలో జరుగుతున్నాయన్నారు కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గర్రంగి రాజేశ్వరి, పోకడ దేవి,ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి, ఉప సర్పంచ్ రాజబాబు,సురేష్ పట్నాయక్ ,పాడి వెంకటేష్. గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి వాహనాలు నిలుపుదలలో ఉంచితే చర్యలు.. ఎస్. ఐ శివకుమార్

**రాజవొమ్మంగి, నవంబరు 17, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా జాతీయ రహదారిపై రాత్రి వేళల్లో వాహనాలు పార్కు చేస్తే మోటార్ వెహికల్ చట్టం ప్రకారం జరిమానాను విధించి కఠినచర్యలు చేపడతామని ఎస్. ఐ శివకుమార్ హెచ్చరించారు. వాహనాలను జాతీయ రహదారిపై పార్కు చేయడం వల్ల ఈ శీతాకాలం సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. జాతీయ రహదారి పై పార్కు చేసిన వాహనాలు ఒకటి రెండుసార్లు జరిమానాను విధించ తర్వాత మళ్ళీ జాతీయ రహదారిపై రాత్రి వేళల్లో నిలుపుదలలోనే ఉంటే వాహనాలు సీజ్ చేస్తామన్నారు.



## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జస్వంత్ ఎంపిక

నెల్లిమర్ల, నవంబర్ 17, ప్రభాతవార్త

కర్నూలులో ఈనెల 21 నుంచి మూడు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి (అండర్ 17) కబడ్డీ పోటీలకు నెల్లిమర్ల ఎంజెపి ఏపీ బీసీ బాలుర (మత్స్యకార) గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థి వేచలపు జస్వంత్ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. కవిత సోమవారం తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జస్వంత్‌ను, ఆ బాలుడికి తర్ఫీదును ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ ఎం.రామలక్ష్మిని అభినందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీతాల కోసం "మహాత్ముని"కి వినతి..

గజపతినగరం, నవంబర్ 17, ప్రభాతవార్త



తమ పెండింగ్ జీతాలు కోసం నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న గజపతినగరం, పురిటిపెంట పంచాయతీ కార్మికులు సోమవారం మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపి అనంతరం వినతిపత్రం అందజేశారు. రెండు నెలల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని, జీతాలు చెల్లించే సద్బుద్ధిని అధికారులకు కల్పించాలని కోరారు. అలాగే పురిటిపెంటకు డంపింగ్ యార్డ్ కేటాయించాలని, కొత్తగా కార్మికులను వేసుకుంటే తమ కార్మిక కుటుంబాలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, చెత్త బళ్ళు, ట్రాక్టర్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.లక్ష్మి, నాగేశ్వరరావు, బి. కనక రాజు, బి.గోవింద, జి.కృష్ణ, ఎస్.కృష్ణ, డి.భాస్కరరావు, మహంకాళి, లక్ష్మీ ,యేసు, కోటి పాల్గొన్నారు.

### సమ్మె విరమణ

పంచాయతీ కార్మికులు వినతి పత్రం అందజేసిన కొద్దిసేపటికే ఒక నెల జీతం అధికారులు చెల్లించారు. రెండో నెల జీతం ఈ నెల 20వ తేదీ లోపు చెల్లిస్తామని అధికారుల హామీ ఇచ్చారని, ఈ మేరకు గజపతి నగరం, పురిటిపెంట పంచాయతీ కార్మికులు సమ్మె విరమిస్తున్నట్లు సోమవారం మధ్యాహ్నం తెలిపారు.

## ఎం.వీ.జీ.ఆర్‌లో ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం

విజయనగరం, నవంబర్ 17 ప్రభాతవార్త ప్రతినిధి




విజయనగరంలోని ఎం.వీ.జీ.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎ) లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, సివిల్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా 'మిశ్రమ పదార్థాలలో ఇటీవలి పురోగతులు: మోడలింగ్ను సమగ్రపరచడం, ప్రయోగాత్మక విధానాలపై ఆన్లైన్ ఎఫ్.డీ.పీ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మిశ్రమ పదార్థాలలో తాజా పురోగతుల గురించి అత్యాధునిక జ్ఞానాన్ని అందించడం, మెరుగైన ఇంజనీరింగ్ అప్లికేషన్ల కోసం మోడలింగ్ ప్రయోగాత్మక విధానాలను ఏకీకృతం చేయడ లక్ష్యంగా పెట్టుకుని ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ఐదు రోజులపాటు జరగనున్నది. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఐ.టీ రూర్కెలాలోని మెటలర్జికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.రాజేష్ కుమార్ ప్రస్టీ ముఖ్యతిథిగా హాజరయి ప్రారంభించారు. నిర్మాణం, తయారీ ప్రక్రియలను మెరుగుపరచడంలో మిశ్రమ పదార్థాల ప్రాముఖ్యతను ఎం.వీ.జీ.ఆర్ ప్రిన్సిపాల్ డా.వై.ఎం.సి.శేఖర్ వివరించారు.మిశ్రమ పదార్థాల రంగంలో వినూత్న పరిణామాలను స్వీకరించి పనిచేసే ఆలోచన దృక్పథం ఉండాలని ఆయన సూచించారు.ముఖ్య అతిథి ప్రొఫెసర్ డా. రాజేష్ కుమార్ ప్రస్టీ మాట్లాడుతూ, ఫైబర్-రీన్ఫోర్స్డ్ పాలిమర్లు, నానోకంపోజిట్లు మిశ్రమ పదార్థాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన ఫ్యాబ్రికేషన్ టెక్నిక్లు వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. మిశ్రమ పదార్థాలలో అభివృద్ధి చెందుతున్న ధోరణులపై విలువైన ఆలోచన పనితీరు ఉండాలని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 250 మంది అధ్యాపకులు, పరిశోధనా పండితులు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు. డా.రమ్యశ్రీ ముళ్ళపూడి (ఐ.ఐ.టీ హైదరాబాద్)బీ డా.డి.రవి ప్రసాద్ (ఎన్.ఐ.టీ, వరంగల్) డా.చందలూరి వినయ్ కుమార్, (ఎన్.ఐ.టీ తిరుచిరాపల్లి)బీ డా.బి.రవి కుమార్, (డి.జి.ఎం- చెట్టినాడ్ సిమెంట్)బీ డా.దినేష్ కుమార్ రాథోడ్, (ఎం.ఎన్.ఐ.టీ జైపూర్)బీ డా. నితిన్ శర్మ, (కె.ఐ.ఐ.టీ భువనేశ్వర్)బీ డా. కిషోర్ కుమార్ మహతో, (వి.ఐ.టీ వెల్లూరు) డా.కె.రాజేశ్వరరావు, (మాజీ ప్రొఫెసర్-ఎం.వి.జి.ఆర్) రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-నీటి పారుదల శాఖబీ డా. శుభం, (వి.టి.ఓ.ఎల్ ఏవియేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) ఈ 5 రోజుల కార్యక్రమంలో ఫైబర్-రీన్ఫోర్స్డ్ కాంపోజిట్ల కోసం క్యారెక్టరైజేషన్ పద్ధతులు, నానోకంపోజిట్ల కోసం ఫ్యాబ్రికేషన్ టెక్నిక్లు కాంపోజిట్ మెటీరియల్స్ యొక్క బాలిస్టిక్ పనితీరు వంటి వివిధ అంశాలపై నిపుణుల ఉపన్యాసించనున్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ సివిల్ ఇంజనీరింగ్ హెచ్.ఓ.డీ డా.ప్రవీణ్ కల్లా, సివిల్ ఇంజనీరింగ్ హెచ్.ఓ.డీ డా.మురళీ సాగర్ వర్మ సాగి, మెకానికల్ సివిల్ ఫ్యాకల్టీ ఎఫ్.డి.పి కోఆర్డినేటర్లు, డి సంతోష్ కుమార్, డా.జి.ప్రమోద్ కుమార్, బీ.వీ జోగారావు పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

### అవంతీస్‌లో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

గరివిడి నవంబర్,17 ప్రభాతవార్త



విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవడం తో పాటు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కరరావు అన్నారు. విజ్ఞాన, వికాసానికి పుస్తకాలు దోహద కారిగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు లైబ్రేరియన్ కె.క్రాంతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. తొలుత ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ డా.బాలభాస్కరరావు మాట్లాడుతూ పుస్తకం ఒక మంచి గురువు అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనాధికారి గరికపాటి అనిల్ కుమార్ వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పని గంటల పెంపుదల జీవోను వెంటనే రద్దు చేయాలి : ఐఎఫ్‌టీయు డిమాండ్

నెల్లిమర్ల, నవంబర్ 17, ప్రభాతవార్త



8 పని గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీఓ 23ని తక్షణమే రద్దు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేసినట్లు ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కళ్ల అప్పలసూరి, నెల్లిమర్ల జూట్ మిల్ కార్మిక సంఘం (ఇఫ్టు) అధ్యక్షుడు నామాల తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి మద్దిల అప్పలనాయుడు వివరించారు. వారు మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మొదటి స్థానం కోసం కార్మిక వేతనాలు, భద్రతలను హరిస్తూ చేసిన చట్టాలను తక్షణమే రద్దు చేయాలని అన్నారు.ఐఎఫ్‌టియు అనుబంధ నెల్లిమర్ల జూట్‌మిల్ కార్మిక సంఘం అధ్యక్షుడు నామాల తిరుపతిరావుతోపాటు యూనియన్ ప్రధాన కార్యదర్శి మద్దిల అప్పలనాయుడు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.మాధవ్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు వి.పార్వతి పాల్గొన్నారు.

## రాసి ఇచ్చిన ఆస్తి తిరిగి పొందవచ్చు : మెజిస్ట్రేట్ విజయ్ రాజ్‌కుమార్

గజపతినగరం నవంబర్ 17, ప్రభాతవార్త



తల్లిదండ్రులు తమ పిల్లలకు రాసి ఇచ్చిన ఆస్తులను తిరిగి పొందవచ్చునని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ. విజయ్ రాజ్ కుమార్ అన్నారు. స్థానిక కోర్టు ఆవరణను, పురిటిపెంటలో సోమవారం సీనియర్ సిటిజన్స్‌కు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, వృద్ధాప్యంలో తమ పిల్లలు తమ పట్ల నిర్లక్ష్యం చేసిన, సక్రమంగా చూడకపోయినా తల్లిదండ్రులు తమ రాసిచ్చిన ఆస్తులను ఆర్డీఓ కోర్టును ఆశ్రయించి సీనియర్ సిటిజన్స్ 2007 చట్ట ప్రకారం తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు, న్యాయవాదులు సాయి శేఖర్, సీఏ వాసు, రిటైర్డ్ ఉప విద్యాశాఖ అధికారులు అల్లు అప్పలస్వామి, సుబ్రహ్మణ్యం, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## జాతీయ ఖో ఖో పోటీలకు గరివిడి విద్యార్థి దివ్యశ్రీ ఎంపిక

గరివిడి నవంబర్,17 ప్రభాతవార్త



గరివిడి శ్రీ వేద జూనియర్ కళాశాలకు చెందిన బి.దివ్యశ్రీ అనే విద్యార్థిని జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైంది. డిసెంబర్ మాసాంతంలో మధ్యప్రదేశ్ లో జరగనున్న జాతీయ ఖో ఖో పోటీలకు తమ కళాశాల విద్యార్థిని ఎంపికవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుక్క రమేష్ నాయుడు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. కాగా ఇదే కళాశాలకు చెందిన విద్యార్థిని తేరిస్సా, బి.దివ్యశ్రీ, చనమల లావణ్య విజయనగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించి రజిత పతకం అందుకున్నారు. విద్యార్థుల ను ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ నాయుడుతో పాటు అధ్యాపకులు అభినందించారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన డిప్యూటీ డిఇఒ

మెరకముడిదాం, నవంబర్,17 ప్రభాతవార్త



మండలంలోని మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం చీపురుపల్లి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కె.వి రమణ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక అమలు తీరును పరిశీలించారు. మెనూ ప్రకారం ఎండిఎం అమలు పరచాలని, రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి వందరోజుల 10వ తరగతి యాక్షన్ ప్లాన్ అమలు గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం.చంద్రశేఖర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మన డబ్బులు- మన లెక్కలు అమలుకు చర్యలు

కొత్తవలస, నవంబర్,17 ప్రభాతవార్త



మండలంలోని ఉన్న 45 గ్రామ సంఘాలు అధ్యక్షులతో మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశం ఎంఎస్ ప్రెసిడెంట్ కె.శ్రీదేవి అధ్యక్షతన మండల వెలుగు కార్యాలయంలో సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానకు వెలుగు డి.ఆర్.డి.ఏ సంచాలకులు డాక్టర్ డి.రత్నకర్, సస్తాగత నిర్వాహణ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్స్ ఎ.సిరంజీవి, జె. లక్ష్మయ నాయుడు, స్త్రీనిధి పిజిఎం చిట్టిబాబు హాజరు అయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం జిల్లాలో ఉన్న 4 లక్షలు 32 వేల మంది మహిళా సంఘ సభ్యులకు అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డిపిఎం డాక్టర్ మూర్తి, ఏపిఎం వెంకటరమణ, సిసిలు పాల్గొన్నారు.



## సత్యరావు మాస్టర్‌ని సత్కరించిన ఎంపి కలిశెట్టి

మెరకముడిదాం, నవంబర్,17 ప్రభాతవార్త

2024 25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మెరకముడిదాం మండల విద్యార్థులను విమాన ప్రయాణం కల్పించిన గోపన్నవలస ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మరడాన సత్యారావుని విజయ నగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు సోమవారం కొండ దాడి గ్రామంలోఘనంగా సత్కరించారు. ఎంపీ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రేరణ కలిగించి, వారిలో పోటీ తత్వాన్ని పెంచి, పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించేందుకు సత్యారావు మాస్టారు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా సత్యారావు మాస్టారు మాట్లాడుతూ 2025 26 విద్యా సంవత్సరానికి గాను చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న నాలుగు మండలాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 10వ తరగతి విద్యార్థులకు విమాన ప్రయాణాన్ని కల్పిస్తానని ఎంపీ సమక్షంలో మాటిచ్చారు. దీంతో స్థానిక నాయకులు కె. త్రిమూర్తులు రాజు సత్యారావు మాస్టారుకు ఉన్న ఉదార స్వభావాన్ని కొనియాడారు.



## ప్రైవేటీకరణ విరమించకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు..

చీపరుపల్లి నవంబర్ 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణ విరమించుకోక పోతే ప్రజలే బుద్ధి చెపుతారు, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీ అన్నారు. సోమవారం చీపురుపల్లి పట్టణం పిల్లపేట వీధిలో మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా కోటిసంతకాల సేకరణ జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ అనంతరం గవర్నర్కి నివేదించి ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని కోరుతామన్నారు.ఎంపీటీసీ ప్రతినిధి ముల్లుపైడిరాజు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంతి ఉమా,గవిడి సురేష్, కంచుపల్లి అశోక్, సతివాడ అప్పారావు,సతివాడ అధిక్రిష్ణ, గంట్యాడబుజ్జి, ఇజ్జురోతు రమణ, కొణితలగొల్ల,మహిళలు,పెద్దలు,యువత పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పెంపుదల చేయడమే ఉల్లాస్ లక్ష్యం : ఎంపీడీవో సురేష్

చీపురుపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త



నిరక్షరాశులయిన మహిళలకు చదువుకున్న మహిళలు చదువు చెప్పడంతో పాటువారికి డిజిటల్ అక్షరాస్యతను ఆర్థిక అక్షరాస్యతను పెంపుదల చేయడమే ఉల్లాస్ అక్షర ఆంధ్ర ట్రైనింగ్ ప్రధాన ఉద్దేశం అని చీపురుపల్లి ఎంపీడీవో ఐ సురేష్ అన్నారు. సోమవారం చీపురుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ కార్యక్రమం వలన మహిళల్లో అక్షరాస్యత పెరుగుతుందని తద్వారా వారు అనేక కార్యక్రమాలను వినియోగించుకోవడానికి చదువు ఒక ఆయుధంగా మారుతుంది అని ఎంపీడీవో అన్నారు. ఏటీఎం ఎన్ అప్పలనాయుడు , డిప్యూటీ ఎంపీడీవో జి.అప్పలనాయుడు, డిజిటల్ లీటరసీ కో ఆర్డినేటర్, సీసీలు వీఏవోలు తదితరులు పాల్గొన్నారు.



## సమావేశ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన మీసాల

గరివిడి నవంబర్,17 ప్రభాతవార్త

గరివిడి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించనున్న సమావేశ భవనానికి మండల వైకాపా అధ్యక్షుడు, ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు సోమవారం భూమి పూజ చేశారు. 4 లక్షల వ్యయంతో భవనాన్ని నిర్మించనున్నారు. విద్యాభివృద్ధికి కృషి చేయడమే ద్యేయంగా పురోగిస్తున్నామని మీసాల పేర్కొన్నారు. గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి కొనిసి కృష్ణం నాయుడు, కొండపాలెం సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, యడ్ల అప్పారావు, వలిరెడ్డి లక్ష్మణ రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయిని నిర్మల, ఉపాధ్యాయులు ఏ.సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండలం లోని కోడూరు, శేరీపేట గ్రామాల్లో 15వ ఆర్థిక సంఘ నిధులతో రెండు మంచి నీటి బోర్లను ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వర రావు ప్రారంభించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు గేదెల ఆదినారాయణ, సన్యాసి రావు, జమ్ము కృష్ణ, గుడివాడ తమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సిఐఐ ఏపీ భాగస్వామ్య సదస్సులో పెట్టుబడుల ప్రవాహం:ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం, నవంబర్17, ప్రభాతవార్త:



చంద్రబాబు నాయుడు అహర్నిశలు రాష్ట్ర ప్రజల కోసం ఆలోచించే వ్యక్తిని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన సిఐఐ ఏపీ 30వ భాగస్వామ్య సదస్సులో పాల్గొని వచ్చిన ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ సారథ్యంలో జరిగిన సిఐఐ సదస్సుకు జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలు, ప్రతినిధులు కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో సుమారు 13 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలలోనే 613 ఒప్పందాలతో సుమారు 17 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. అయితే సీఎం ఈ లక్ష్యాన్ని 20 లక్షల కోట్లకు పెంచి రానున్న ఐదేళ్లలో 50 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారన్నారు. పార్వతీపురంలో ఐదు ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటుకు ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుంపకు పోటెత్తిన భక్త జనం

కొమరాడ, నవంబర్ 17, ప్రభాతవార్త


కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో గుంప సోమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం వేకువ జాము నుంచే నాగావళి, జంఝావతి నదుల సంఘమంలో స్నానాలు ఆచరించి సోమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అభిషేకాలు, పూజలు నిర్వహించారు. దీంతో పాటుగా మండలంలో పలు సైవ క్షేత్రాలలో కూడా భక్తులు పూజలు నిర్వహించారు. గుంప సోమేశ్వర స్వామి ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొమరాడ పోలీసులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కాలనీల మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

నెల్లిమర్ల, నవంబర్ 17, ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయతీ జరజాపు పేటలో జగనన్న కాలనీకి రూ.2.70 లక్షలతో మంజూరైన తాగునీటి బోరు ఏర్పాటుకు నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజిని, ఆ గ్రామానికి చెందిన వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు, గ్రామ పెద్దలు సోమవారం భూమి పూజ చేశారు. గత రెండేళ్ల కాలం నుంచి తాగునీటి సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వైస్ చైర్మన్ రామారావు పలువురు గ్రామ పెద్దలతో కలిసి జిల్లా కలెక్టర్‌ని కలిసి చేసిన అభ్యర్థన మేరకు ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు గృహ నిర్మాణ శాఖ ఏఈ పవన్ కుమార్ పరివేక్షణలో సోమవారం బోరు ఏర్పాటుకు ముహూర్తం నిర్మించారు. కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ, ఏఎంసి డైరెక్టర్ ఎంఎం నాయుడు, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ కాళ్ల సత్యవతి, గ్రామ పెద్దలు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, కాళ్ల రాజశేఖర్, మాత మురళీమోహన్, దోమ నాగర్జున, కమిషనర్ టీ. జై రామ్, గృహ నిర్మాణ ఏఈ పవన్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అంతర్ రాష్ట్ర రహదారిపై గోతులను పూడ్చి పెట్టండి..

కొమరాడ నవంబర్ 17 ప్రభాతవార్త

పార్వతీపురం నుంచి కూనేరు వరకు ఉన్న అంతర్ రాష్ట్ర రహదారిపై ఏర్పడిన గోతులను తక్షణమే పూడ్చి పెట్టాలని లేనిపక్షంలో ఆందోళనకు సిద్ధమవుతామని అంటూ సిపిఎం పార్టీ నాయకులు కొన్ని సాంబమూర్తి తెలిపారు.సోమవారం అంతరాష్ట్ర రహదారిపై ఏర్పడిన గోతులు వద్ద కూర్చొని ఆయన మాట్లాడుతూ ఈనెల 29లోగా రహదారిపై ఏర్పడిన గోతులను పూడ్చిపెట్టని యెడల 30న మండల కేంద్రం కొమరాడ లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామన్నారు యాడాదికాలంగా గోతులను పూడ్చి పెడతామంటూ కాలయాపన చేస్తున్న అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి గోతులను పూడ్చి పెట్టాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి : తహశీల్దారు శ్రీకాంత్

నెల్లిమర్ల, నవంబర్ 17, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని తహసిల్దార్ కే శ్రీకాంత్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పనిచేసే సిబ్బందికి సోమవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, రైతులతో మర్యాదగా వ్యవహరించాలని అన్నారు. తహశీల్దార్ శ్రీకాంత్‌తో పాటు మండల వ్యవసాయ అధికారి శ్రీలక్ష్మి, సిఎస్‌డి టి.శంకరరావు, వెలుగు ఏపీఎం సురేష్ పాల్గొన్నారు. సత్తివాడ పిఎసిఎస్ పరిధిలో సత్తివాడ, రామతీర్థం గ్రామాల్లోనూ కొండ వెలగాడ పిఎసిఎస్ పరిధిలో కొండవెలగాడ, కొండ గుంపాం గ్రామాల్లోనూ, మహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో బొప్పడాం, గుషిని గ్రామాల్లోనూ త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.

## పారమ్మకొండ శివ-పార్వతుల కళ్యాణంలో పాల్గొన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

పాచిపెంట, నవంబర్ 17 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గం ప్రజలు ఆరాధ దైవమైన పారమ్మ కొండ పై వెలసిన పార్వతీ పరమేశ్వరులు కళ్యాణానికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి హాజరయ్యారు. శివలింగానికి పాలాభిషేకం చేసి స్వామి వారి తీర్థప్రసాదలు స్వీకరించారు. నియోజకవర్గం ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆ దేవుని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులతో ఆమె కొద్దిసేపు ముచ్చటించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని భక్తులకు హామీ ఇచ్చారు.పారమ్మ కొండపై పార్వతీ పరమేశ్వరం దర్శించు కునేందుకు ఈ ప్రాంత ప్రజలు ప్రతి సోమవారం తొండపుతండాలుగా హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారు. మండల టిడిపి అధ్యక్షులు యుగంధర్, పాచిపెంట ఎంపీటీసీ సభ్యులు పి.ఉమా మహేశ్వరరావు సాలూరు పట్టణ టిడిపిఅధ్యక్షులు నిమ్మాది చిట్టి పట్టా టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25



## బట్రాజ్ సంఘం ఉపాధ్యక్షులకు ఘన సన్మానం..

శృంగవరపుకోట,నవంబర్17,ప్రభాతవార్త

కార్తీక మాసం సందర్భంగా విశాఖలోని విశాఖ బట్రాజ్ సంక్షేమ సంఘం (ఉత్తరాంధ్ర సమాఖ్య) ఆధ్వర్యంలో ఘనంగా వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా బట్రాజ్ సంఘం ఉత్తరాంధ్ర సమైక్య ఉపాధ్యక్షులు సీహెచ్ సీఎస్వీ రాజు అయిన సతీమణి అంజలీ దేవిని సంఘం పెద్దలు సభ్యులు సాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షులు వి.హరినాధరాజు మాట్లాడుతూ సంఘం సంక్షేమ అభివృద్ధి కోసం సంఘం పెద్దలు సభ్యులు అందరూ ఒకే తాటిపై నిలబడి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం సెక్రటరీ ఓంకారం రాజు, జాయింట్ సెక్రటరీ జివీ.వర్మ,ట్రెజరీ పి.మోహన్ రాజు, కమిటీ మెంబర్ ఎన్.రవికుమార్, ఆర్ఎస్.రాజు అలాగే విశాఖ, విజయనగరం,శ్రీకాకుళం, పార్వతీపురం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల నుంచి సుమారు 500పైగా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

రామభద్రపురం, నవంబర్17, ప్రభాతవార్త



రామభపురం నుండి సాలూరు రహదారిపై పూడివారి కల్లాల వద్ద ద్విచక్ర వాహనదారు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించడానికి రహదారి దిగి మరలా రహదారిపైకి వచ్చేటప్పుడు అంచుమీద వాహనం జారిపడి పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పెద హరిజన పేటకు చెందిన బొంగు లేటు గురువులు కుమారుడు బొంగు రవి (58 యస్సీ మాల) గాయపడినాడు. వెంటనే 108 అంబులెన్స్‌పై బాడంగి సిహెచ్సీకు తరలించినారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం విజయనగరం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారని, మృతుని భార్య గౌరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏయస్ఐ ఆర్ అప్పారావు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు చీపురుపల్లి మండలం కర్లాం కోళ్ల ఫారంలో పని చేస్తున్నాడని, భార్య పిల్లలతో కర్లం వెళ్లి తిరుగు ప్రయాణంలో వారిని బస్ ఎక్కించి తను ద్విచక్ర వాహనంపై సాలూరు వెల్తుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు.



## ఏఎంసీలో పత్తికొనుగోలు కేంద్రం ప్రారంభం : మంత్రి

సాలూరు, నవంబర్ 17, ప్రభాతవార్త

దేశం బాగుండాలంటే రైతులు బాగుండాలని అందుకే రైతేరాజు అని కూటమి ప్రభుత్వం నమ్ముతుందని అలాగే సీఎం చంద్రబాబు పాలనలో రైతు భరోసా ఇంకా పంటలకు మద్దతుధర కల్పిస్తుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం ఏఎంసీ మార్కెట్ యార్డ్ ఆవరణలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతు పత్తిసేకరణలో పారదర్శకత, సమయ పాలన, రైతులకు తగిన మద్దతుధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ, ఏడీ సత్యవతి, ఏఓ శిరీషా, డైరెక్టర్లు శశికళ, దేవి, ఆముదాల పరమేషు, గూడేపు యుగంధర్, గుల్లా వేణు, నిమ్మాది చిట్టి, ఏఎంసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

శృంగవరపుకోట,నవంబర్17,ప్రభాతవార్త

కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో మండలంలో ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. ఎస్.కోట పుణ్యగిరి శ్రీ ఉమా కోటి లింగేశ్వర స్వామి ఆలయానికి అత్యధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే మండల పరిధిలో ధర్మవరం శ్రీ సన్యాసేశ్వరస్వామి శివాలయానికి కూడా భక్తులు బారులు తీరారు.అదేవిధంగా తాటిపూడి, కొత్తూరు, వెంకటరమణపేట, గోపాలపల్లి, తిమిడి, రాజీపేట శివాలయాలకు కూడా భక్తులు, అయ్యప్పస్వామి, భవానీ మాలాదారులు తరలివచ్చి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం మీద కార్తిక మాసం ఆఖరి సోమవారం భక్తులతో శివాలయాలు కళకళలాడాయి.

## గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంచుకోండి..

రామభద్రపురం,నవంబర్17,ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ వారోత్స వాలు భాగంగా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వి.గోపాల నాయుడు గ్రంథాలయ అధికారిని శ్రీమతి సత్యవాణి ఆధ్వర్యంలో జరిగే పోటీలలో పాల్గొనమని సూచించారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని బాగా ఉపయోగించుకోవాలని, తద్వారా మంచి జ్ఞానం మనం పొందవచ్చని విద్యార్థులకు తెలిపారు. అనంతరం స్థానిక గ్రంథాలయ నిర్వాహకురాలు సత్యవాణి విద్యార్థులకు పలు రకాల పోటీలను గ్రంథాలయాల్లో నిర్వహిస్తామని, వాటిలో పాల్గొన్న వారందరికీ బహుమతి ప్రదానం ఉంటుందని మన గ్రంథాలయాన్ని మనం వినియోగించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కె.దాలి నాయుడు, చలపతి నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరాలు ప్రజలందరూ వినియోగించుకోవాలి..

పార్వతిపురం, నవంబర్17, ప్రభాతవార్త



ఉచిత నేత్ర వైద్య శిబిరాలు ప్రజలందరూ వినియోగించుకోవాలి జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలాల్లో ఉన్న సచివాలయంల పరిధిలో వున్న గ్రామాలలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలలో చేసిన నేత్ర పరీక్షలలో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్ డా.ప్రభాకరరెడ్డి ఆదేశాలమేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## శంభో... శంకర ...హర హర మహాదేవ..

గజపతినగరం, నవంబర్ 17( ప్రభాతవార్త)


కార్తీక ఆఖరి సోమవారం కావడంతో సోమవారం మండలంలోని శివాలయాలు, పలు దేవాలయాలు శివనామస్మరణతో మారు మ్రోగాయి. గజపతినగరం గ్రూపు దేవాలయాల్లో గల శివాలయం, అలాగే వెంకటాపురంలోని అభయ ఆంజనేయ ఆలయంలో గల మరకత శివలింగానికి సహస్ర లింగార్చన చేసి భక్తులు తమ స్వహస్తాలతో సహస్ర దీపలంకరణ చేశారు. అభయాంజనేయ ఆలయం ఎదుట శివలింగ ఆకారం చుట్టూ దీపాలంకరణ చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకోగా పూజారి రాంబాబు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే సంతతోటలో గల శివాలయం భక్తులతో కిటకిటలాడాయి.

## మావుడి సోదరులకు మాతృ వియోగం .. నివాళులర్పించిన మాజీ డిప్యూటీ సీఎం

మక్కువ నవంబర్ 17 ప్రభాత వార్త



వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పార్వతీపురం కురుపాం నియోజకవర్గాల పరిశీలకులు మక్కువ జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు, మక్కువ మండల వైయస్సార్సీపి అధ్యక్షులు మావుడి రంగు నాయుడు, మక్కువ పి ఏసీఎస్ మాజీ చైర్మన్ తిరుపతి నాయుడు లకు మాతృవియోగం కలిగింది. తల్లి మావుడి అరుణమ్మ (89) సోమవారం తెల్లవారు జామున వృద్ధాప్యంతో పాటు అనారోగ్య కారణాలతో మృతి చెందారు. మావుడి అరుణమ్మ భౌతికాయాన్ని సందర్శించి మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర నివాళులర్పించారు.



## పంట నమోదుకు సహకరించండి :వ్యవసాయాధికారిణి స్వాతి

వేపాడ, నవంబరు 17 ,ప్రభాతవార్త

రైతులందరూ పంట నమోదుకు సహకరించాలని మండల వ్యవసాయ అధికారిని స్వాతి కోరారు. మండలంలోని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి సోషల్ ఆడిట్ గ్రీవెన్స్ లు స్వీకరిస్తున్నామని రైతులంతా మీ పంట నమోదు వివరాలు మీ సచివాలయం, రైతు సేవా కేంద్రంలో చెక్ చేసుకొని, లేని రైతులు పంట నమోదు ప్రక్రియ కు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వం ఈ నెల 19వ తేదీన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రెండో విడత నిధులు రైతులు ఖాతాలో జమ చేయటానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

## నేటి నుంచి కుష్టువ్యాధిపై ఇంటింటి సర్వే

గరుగుబిల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త



కుష్టు వ్యాధి నిర్మూలనలో బాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సోమవారం నుంచి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు సర్వే చేపట్టడం జరుగుందని గరుగు బిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారి డాక్టర్ ఎన్ ఎం తిరుమల ప్రసాద్ వెల్లడించారు. మండల కేంద్రం లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. సోమవారం నుంచి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే సర్వే కార్యక్రమమును వచ్చే నెల 12వ తేదీ వరకు చేపట్టడం జరుగుతుందన్నారు.



## లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీకి సహకరించండి

టెక్కలి, నవంబర్ 17 ప్రభాతవార్త:

టెక్కలి కోర్టుల సముదాయంలో డిసెంబర్ 13వ తేదీ శనివారం జరగనున్న 'జాతీయ లోక్ అదాలత్'లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా అందరూ సహకరించాలని, రాజీ మార్గమే రాజ మార్గమని సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల తెలిపారు. ఈ లోక్‌అదాలత్‌కి సంబంధించి సోమవారం స్థానిక కోర్టుల పరిధిలోని న్యాయవాదులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో టెక్కలి కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఓం నమః శివాయ.! హర హర మహాదేవ!!



జలుమూరు, నవంబర్ 17 ప్రభాతవార్త

దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామిని కార్తీక మాసం చివరి సోమవారం భక్తులు తండోపతండాలుగా ఓం నమః శివాయ, హర హర మహాదేవ శంభో శంకర శివనామ స్మరణ చేస్తూ దర్శించుకునారు. వేకువజాము నుంచే భక్తులు క్యూలో ఉన్నారు. స్వామిని దర్శించుకున్న వారిలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు దంపతులు, విశాఖపట్నం రిటైర్డ్ జడ్జి వై.వీర్రాజు దంపతులు పేరు మీద గోత్రనామాలు చదివి పసుపు,కుంకుమ పూలతో పురోహితులు పూజలు చేశారు. ముందుగా వీరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికినట్లు ఈవో టి.ఏడుకొండలు తెలిపారు. శ్రీముఖలింగేశ్వర స్వామి ప్రాధాన్యతను ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుకు ఈవో వివరించి తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలకు తలెత్తకుండా ముందుగుండా అన్ని వసతులు కల్పించారు. క్యూలో నిల్చున్న భక్తులకు ఎండ తగలకుండా టెంట్లు వేస్తున్నారు. భక్తులకు సరిపడే రుచికరమైన ప్రసాదములు తయారుచేసి ఆన్లైన్లో అమ్మకం చేశారు. ముందు జాగ్రత్తగా బందోబస్తు విషయంలో నరసన్నపేట సీఐ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో సుమారు 50 మంది పోలీసు సిబ్బందితో తగు జాగ్రత్తలు తీసు కున్నారు. అచ్యుతాపురం వైద్యాధికారులు పూజారి సుజాత, ప్రసన్నలక్ష్మి, సిబ్బంది భక్తులకు వైద్య సేవలు అందించారు.



## ఘనంగా అంతర్జాతీయ విద్యార్థుల దినోత్సవం

కంచిలి, నవంబర్ 17 ప్రభాతవార్త

జ్ఞానార్జనలో మేమే ముందుండాలి మేము చెప్పిందే శాసనమంటూ 1939 సంవత్సరంలో చెక్ దేశంలో నాజీలచే పాఠశాలల్లో, విద్యాలయాల్లో చంపబడిన విద్యార్థులను, నిర్బంధ శిబిరాలకు పంపబడిన విద్యార్థులను గుర్తు చేసుకోవడానికి ఈ రోజును అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూరగాంలో జరుపుకున్నారు. 1939లో నాజీలు చేసే కుతంత్రాలను దాడులను సవివరంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యను ఆర్జించటంలో ముందుండాలని విద్యార్థులు అహర్నిశలు శ్రమించి క్రమశిక్షణతో కూడిన విద్యా బుద్ధులు నేర్చుకోవాలని ఉపాధ్యాయులు హితవు పలికారు. ఇందులో భాగంగా పదవ తరగతి చదువుతున్న హాసిని జడ గంటల రూపంలో హిందీ మాత్ర చిహ్నాలను జడగా అలంకరించి చిన్నారి విద్యార్థులకు తనలో ఉన్న జ్ఞానాన్ని పంచింది తన సృజనాత్మకతను చూసి ఉపాధ్యాయులు హర్షించారు. ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు, పాఠశాల సెక్రెటరీ చంద్రశేఖర్ పట్నాయక్, ఉపాధ్యాయులు కె.చలపతిరావు పి.కాంతారావు, నిరంజన్ ఖడంగా, టి.గణేష్, ఎస్.సోమేశ్వర రావులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం నిమిత్తం రూ.10వేలు సహాయం



కంచిలి, నవంబర్ 17 ప్రభాతవార్త:

కంచిలిలో వున్న శ్రీశ్రీశ్రీ రాధాక్రిష్ణ దేవాలయ అయ్యప్ప స్వామి సన్నిధానంలో నున్న 61 మంది అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం నిమిత్తం మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రాందాస్ 10వేలు ఆర్థిక సహాయం తన వంతుగా అందజేసారు. అయ్యప్ప గురుస్వాములు కొల్లి ఈశ్వరరావు, కొల్లి తాతయ్య, బొండాడ వైకుంఠరావు, దొక్కరి దాలయ్య, గణప దుర్యోధన, బల్లెడ రామారావు, చలమయ్య, కొల్లి పకీరు, సన్నిదాన స్వాములు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ నివారణ, నియంత్రణపై అడ్వకేసీ సమావేశం

కవిటి, నవంబర్ 17 ప్రభాతవార్త:

కవిటి మండలం బసవ కొత్తూరు గ్రామంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఏపీ శాక్స్ సహకారంతో జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సలహా మేరకు అడ్వకేసి మీటింగ్ నిర్వహించడం జరిగింది. జోనల్ సూపర్‌వైజర్ పి.సుధాకర్ మాట్లాడుతూ సిఎఫ్ఐ లింక్ వర్కర్ స్కీం గ్రామీణ ప్రాంతాల్లో హెచ్ఐవి ఎయిడ్స్ టిబి నిర్మూలన గూర్చి మరియు వివిధ సేవల గురించి వివరించడం జరిగినది హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదని అన్నారు. అలాగే సైబర్ నేరాలు అక్రమ రవాణా డ్రగ్స్ గంజాయి గురించి అవగాహన కల్పించారు. సచివాలయం సిబ్బంది విఆర్‌ఓ మాట్లాడుతూ పి.ఎం.కిషాన్ యోజన గురించి తెలిపారు. గ్రామ ఎంపీటీసీ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని తెలిపారు. ఆశ, ఏఎన్ఎం సుఖ వ్యాధులు గురించి తెలిపారు. సచివాలయం సిబ్బంది ఎం.ఎల్.హెచ్.పి, సర్పంచ్ వాసుదేవరావు, ఎంపీటీసీ సంతోష్ పట్నాయక్ పెద్దిరెడ్డి బసవరాముడు, సిఎల్‌డబ్ల్యూ జి.రవి మరియు ఆశ వర్కర్ జయమ్మ, అంగన్వాడి టీచర్ శారద, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మారుమ్రోగిన శివాలయాలు



ఎచ్చెర్ల, నవంబర్ 17 ప్రభాతవార్త

కార్తీక మాసం 4వ సోమవారం సందర్భంగా శివాలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. ఎచ్చెర్ల మండలం పొన్నాడ పంచాయతీ పాత పొన్నాడ గ్రామంలో శ్రీకాత్యాయని సహిత కాశీవిశ్వేశ్వర శివాలయంలో కార్తీక మాసం నాల్గవ సోమవారం ప్రత్యేక పూజలు ప్రధాన అర్చకులు మరియు హనుమత్ ఉపాశకులు రేజేటి చిట్ట వెంకటనారాయణమూర్తి పంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివమాలలు, అయ్యప్ప మాలలు, దేవీ మాలలు వేసిన స్వాములు, అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులతో శివ పార్వతుల తిరువీధి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తిరువీధి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఫలహారాలు అందజేశారు.



## బెల్లుపడ సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక

ఇచ్ఛాపురం, నవంబర్ 17 ప్రభాతవార్త:

బెల్లుపడ 13వ వార్డు పట్టణ సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షురాలుగా లోపింటి రోహిణి, ఉపాధ్యక్షురాలుగా ఆశి బాల, కార్యదర్శిగా లండ నీలవేణి, సంయుక్త కార్యదర్శిగా దుర్గాశి రమ్య, కోశాధికారిగా బడే మీనకుమారిలను ఎన్నుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, 13వ వార్డు తెలుగుదేశం ఇన్‌చార్జ్ రెయ్యి జానకిరావు, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు బర్లహైమా, తదితరులు పాల్గొన్నారు.

## 8 మంది ఎక్సైజ్ నిందితులపై బైండోవర్ కేసులు



ఇచ్ఛాపురం, నవంబర్ 17 ప్రభాతవార్త

స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 8 మంది పాత ఎక్సైజ్ కేసుల్లో నిందితులకు బైండోవర్ విధించినట్లు సీఐ పి.దుర్గా ప్రసాద్ చెప్పారు. మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ తహశీల్దార్ ఎన్.వెంకటరావు సమక్షంలో బైండోవర్ విధించారు. నిబంధనలు అతిక్రమిస్తే లక్ష రూపాయలు అపరాధ రుసుం విధిస్తామని, ఏడాది పాటు అమలులో ఉంటుందని చెప్పారు. అధిక ధరలకు మద్యం అమ్మితే 14405కు ఫోన్ చేయాలని కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : భానోజీనాయుడు




రణస్థలం, నవంబర్ 17 ప్రభాతవార్త:

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉమ్మడి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు సూచించారు. రణస్థలం గ్రామంలో గల మండల ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సోమవారం పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించా లని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సూచించారు. ఆడపిల్లలు మానసిక స్థైర్యం కలిగి ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చూసిన వెంటనే పాఠశాల ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులు తెలియపరచాలని సూచించారు. ఈ పరిశీలనలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి : డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్

రణస్థలం, నవంబర్ 17 ప్రభాతవార్త



మండల కేంద్రం జేఆర్ పురం పంచాయతీ అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని రణస్థలం డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రామసభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పనుల గుర్తింపు ప్రణాళిక ప్రక్రియ 2026-27 ఆర్థిక సంవత్సరం గ్రామసభ జె.ఆర్.పురం గ్రామపంచాయతీ గ్రామం సీతావలస గ్రామ సభలో పాల్గొన్న డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ జె.ఆర్.పురం పంచాయతీకి లక్ష ఇరవై వేల లీటర్ల తాగునీటి ట్యాంక్ మంజూరైందని అందుకు స్థలము కోసం రెవెన్యూ వారికి గతంలో లెటర్ పెట్టామని తెలిపారు. వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం నాలుగు సెంట్లు స్థలం అవసరమని జె.ఆర్.పురం పంచాయతీ నాయకులు స్థలం కేటాయించడంలో కీలకపాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, మాజీ ఎంపీపీ డీజీఎం ఆనందరావు, జేఆర్ పురం సర్పంచ్ బవిరి రమణ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో ప్రత్యేక పోటీలు



కొత్తూరు, నవంబర్ 17 ప్రభాతవార్త

నవంబర్ 26న జరగనున్న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తూరు మండల దళిత మహాసభ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పరిరక్షణ - దాని అవసర్యత అనే అంశంపై హై స్కూల్ విద్యార్థుల కోసం వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నారు. కడుము, బలద, కురిగాం, మాకవరం, మాతల, నివాగం హైస్కూల్స్‌ను దళిత మహాసభ అధ్యక్షుడు తొంపల తిరుపతి, ప్రధాన కార్యదర్శి పడాల నాగభూషణం తదితరులు సందర్శించారు. పోటీల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలను ఆయా పాఠశాల హెడ్‌మాస్టర్లకు సూచనలు ఇచ్చారని వారు తెలిపారు. ప్రథమ బహుమతులకు ఎంపికైన విద్యార్థుల జాబితాను నవంబర్ 22లోపు సమర్పించాలని స్కూళ్లను కోరారు. ఎంపికైన విద్యార్థులను నవంబర్ 26న జరగనున్న రాజ్యాంగ దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో సన్మానించి బహుమతులు అందజేయనున్నారు.

## పుస్తక పఠనంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



ఆముదాలవలస, నవంబర్ 17 ప్రభాతవార్త

విద్యార్థులు నిరంతరం పుస్తకాలను చదవడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన విశ్రాంతి ఉపాధ్యాయుడు తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. సోమవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా విద్యార్థులకు డిబేటింగ్ నేటి యువత కర్తవ్యం అనే అంశంపై పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతగా విశ్రాంతి ఉపాధ్యాయుడు తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ పుస్తకాల పట్ల ప్రతి ఒక్క విద్యార్థి ఆసక్తిని కనపరిచి ఉన్నత శిఖరాలతో పాటు మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. చాలామంది విద్యార్థులు ఈ గ్రంథాలయాల్లో చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సంపాదించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయుడు అంపోలు సూర్యారావు, చింతాడ రమణమూర్తి, గ్రంథాలయ అధికారి అన్నెపు కోటేశ్వరరావు, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.



## ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్‌కు 31 వినతులు

సీతంపేట, నవంబర్ 17 ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఏ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌కు 31 వినతలు వచ్చినట్లు ఐటీడీఏ ఇన్‌చార్జ్ ఏపీవో వెంకట గణేష్ తెలిపారు. సీతంపేట మండలం మల్లి కాలనీకి చెందిన సవర సుందరరావు నూర్పిడి యంత్రం మంజూరు చేయాలని తాడిపాయి గ్రామానికి చెందిన ఆరిక విజయలక్ష్మి డీకేటి పట్టా ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. మొగదారగూడ గ్రామానికి చెందిన సవర బంగారమ్మ క్యాన్సర్‌తో బాధపడుతున్నందున మెరుగైన వైద్యం ఇప్పించాలని బొడ్డపాడు గ్రామానికి చెందిన సురేష్ మెంథా తుఫాన్ కారణంగా కొట్టుకుపోయిన చెరువుగట్టును పూడ్చాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఉపాధి హామీ ఏపిడి శ్రీహరిరావు, డీపీయం రమణ, డీఈ నాగభూషన్, పశు సంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ రాధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం హయాంలో పల్లెల్లో అభివృద్ధి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.. రూ.3.80 లక్షలతో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సంతబొమ్మాళి, నవంబర్ 17 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం హయాంలో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి, కోటబొమ్మాళి ప్రధాన రహదారి పనులు రూ.3.80 లక్షలతో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో పల్లెల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధికి బాటలు పడుతున్నాయి. రహదారుల రూపు రేఖలు మారుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచు కోలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం పల్లెలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రాధాన్యత నిస్తోందని, అందులో భాగంగానే మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో మంత్రి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు జీరు భీమరావు, బాడాన రమణమ్మ, రెడ్డి అప్పన్న, కూచెట్టి కాంతారావు, మెండ అప్పా రావు, అట్టాడ రాంప్రసాద్, చల్ల జగ్గారావు, అల్లు రమేష్, పప్పు కృష్ణారావు,పలువురు కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాలలో 'ముస్తాబు'ను అమలు చేయాల్సిందే




వీరఘట్టం, నవంబరు 17 ప్రభాతవార్త

మండలంలోని ప్రతి పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 'ముస్తాబు' కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేయాల్సిందేనని మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఆనందరావు అన్నారు. సోమవారం విక్రమపురం, చిట్టపులివలస పాఠశాలలను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి పాఠశాలలో ముస్తాబుకు అవసరమయ్యే వస్తువులను ఏర్పాటు చేయాలని, వీటి ద్వారా విద్యార్థులకు మంచి అలవాట్లను నేర్పించాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరిలోనూ వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరమని విద్యార్థులకు ఇప్పటినుండే వాటిని అలవాటు చేయాలని ఆయన అన్నారు. చదువుతోపాటు, ఆరోగ్యం కూడా ఎంతో అవసరమని ఆయన చెబుతూ పాఠశాలల పరిసరా లను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. చిట్టపులివలస పాఠశాలలో విద్యార్థులకు అమలు చేస్తున్న ఐడెంటి కార్డులు ఎంతో ఆలోచింపజేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కార్డులో ఒకవైపు విద్యార్థి వ్యక్తిగత వివరాలు, మరోవైపు వారు భవిష్యత్తులో ఏ వృత్తిలో రాణించాలనుకుంటున్నారో అందుకు సంబంధించిన ఫోటోను ఏర్పాటు చేయడం పాఠశాల ప్రధానోపాధ్యాయుని ముందుచూపుకు నిదర్శనమని ఆయన కొనియాడారు. దీనివల్ల విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి తాము అనుకున్నది సాధించేందుకు వీలుపడుతుందని ఎంఈఓ అన్నారు. అంతేకాకుండా పాఠశాల యూనిఫామ్ కూడా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఏర్పాటు చేయడంతో పాఠశాల పనితీరు ఎంతో బాగుందంటూ కితాబిచ్చారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తాం : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, నవంబర్ 17 ప్రభాతవార్త:



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజాసమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు అందాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి. త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతలు పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరిగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుంగా అధికారులు పనిచేయాలని సూచించారు.



## మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా సహాయ కమిషనర్

కోటబొమ్మాళి, నవంబర్ 17 ప్రభాతవార్త:

స్థానిక రెడ్డిక వీధిలో ఉన్న శ్రీ మల్లేశ్వర స్వామిని జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ బి.ఆర్.వి.వి. ప్రసాద్ పట్నాయక్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ ఆయనకు ఘనంగా స్వాగతం పలికి ఆలయ విశిష్టతను ఆయనకు వివరించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు.


## విశాఖ సిఐఐ సమ్మిట్‌పై ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రశంసలు

పాతపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త:



విశాఖపట్నంలో జరిగిన 30వ సిఐఐ సమ్మిట్ ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ పెట్టుబడుల ప్రధాన కేంద్రంగా నిలబెట్టిందని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ ఈ సమ్మిట్ రాష్ట్ర అభివృద్ధిలో చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, మంత్రి నారా లోకేష్ డైనమిక్ నాయకత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ ఈ స్థాయి పెట్టుబడులను ఆకర్షించగలిగిందన్నారు. సుమారు 13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు ఆమోదం పొందడం ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించబడనున్నాయన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలకు పరిశ్రమలను విస్తరించే దిశగా ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలు అభినందనీయమన్నారు. మేడ్ ఇన్ ఏపి బ్రాండ్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఈ సమ్మిట్ రాష్ట్ర భవిష్యత్తును మరింత బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల రంగంలో కొత్త దిశలో అడుగులు వేస్తోందని ముఖ్యంగా ఉత్తరాంధ్రను పెట్టుబడుల కేంద్రంగా తయారు చేయడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ చేస్తున్న కృషి వల్లే అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంపై విశ్వాసం పెంచుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త





## కోట దుర్గమ్మ ఆలయంలో చోరీ

### పోలీసులకు సవాల్ విసురుతున్న దొంగలు .. వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

వీరఘట్టం, నవంబరు 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలో తరచూ దొంగతనాలు జరగడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఒక ఇంట్లో దొంగతనం చేసి 24 గంటలు కాకముందే మరో చోరీకి పాల్పడి పోలీసులకు సవాల్ విసురుతున్నారు. దొంగలు తాజాగా ఆదివారం రాత్రివీరఘట్టం శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో దొంగలు తాళాలు పగలగొట్టి అమ్మవారి మెడలోని తులము బంగారు పుస్తెల ఆభరణము, రెండు తులాల వెండి చైనుతో పాటు హుండీని ఎత్తుకెళ్లిపోయారు. సీసీ కెమెరాలు ధ్వంసం చేసి ఆధారాలు లేకుండా బీభత్సం సృష్టించారు. ఆలయ అర్చకులు గంగాధర్ మహా పాత్రో ప్రతిరోజు రాత్రి 8 గంటలకు తాళాలు వేసి ఉదయం ఐదున్నర గంటలకు తాళాలు తీయడం ఆనవాయితీ. అయితే యదావిధిగా సోమవారం ఉదయం ఆలయానికి రాగా తాళాలు పగలగొట్టి తలుపులు తీసి ఉండడంతో పోలీసులకు సమాచారాన్ని ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న వెంటనే ఎస్సై జి కళాధర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని చోరీ ఎలా జరిగిందన్న దానిపై ఆరా తీశారు క్లూస్ టీం ఆలయానికి చేరుకుని నిశితంగా వివరాలను సేకరించారు. ప్రశాంతంగా ఉన్న మండల కేంద్రం వీరఘట్టంలో వరస దొంగతనాలు జరుగుతుండడం తో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. గెంబలివీధి సమీపంలో మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్న తంగుడు నరసింహమూర్తి ఇంట్లో శనివారం దొంగలు దూరి 8 తులాల బంగారం 20 తులాల వెండి వస్తువులను దొంగలించుకు పోయారు. అలాగే మరుచటి రోజే ఆదివారం రాత్రి కోటదుర్గమ్మ ఆలయంలో చోరీ జరగడంతో వీరఘట్టం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. దీని కారణంగా ప్రజలు తీవ్ర భయాందోళ నలకు గురవుతున్నారు. ఆలయ అర్చకులు గంగాధర్ మహాపాత్రో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు మండల కేంద్రంలో పోలీసులు గట్టి నిఘాను ఏర్పాటు చేసి నేరాలు అదుపు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.





### వరుస దొంగతనాలపై ఎమ్మెల్యే జయకృష్ణ ఆరా:

మండల కేంద్రం వీరఘట్టంలో వరుస దొంగతనాలపై ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆరా తీశారు. ఈ దొంగతనాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ఇదే విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలంటూ ఎస్పీని కోరారు. ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా గట్టి నిఘాను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఎస్పీని కోరారు. స్థానిక పోలీస్ శాఖ కూడా రాత్రుళ్ళు గస్తీలను ముమ్మరం చేసి నేరాలను అదుపు చేయాలని సూచించారు.

## ద్విచక్ర వాహనానికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

పాతపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త:



పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని కోటగుడ్డి కాలనీకి చెందిన ఆర్.రాంబాబు యొక్క హోండా షేడ్ ద్విచక్ర వాహనానికి ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధం అయ్యింది. రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మధుసూదన రావు మీడియాకి తెలిపారు. ఈ ఘటనలో మరో ద్విచక్ర వాహనం పాక్షికంగా దెబ్బతిన్నది.

## బ్యాక్ లాగ్ ఖాళీల స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్ పొడగింపు : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, నవంబర్ 17 ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతులకు కేటాయించిన బ్యాక్ లాగ్ ఖాళీల స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్ పొడిగించినట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ సోమవారం తెలిపారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ 31 మార్చి 2026 వరకు పొడిగించినట్లు తెలిపారు. అర్హత ఉన్న విభిన్న ప్రతిభావంతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. దీంతో పాటు డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్‌స్ బిఎస్సి నర్సింగ్ కోర్సెస్ కాంపిటేట్మెంట్ అథారిటీ కోటా సీట్లలో జాయిన్ అయ్యేందుకు ఈనెల 15వ తేదీ నుంచి ఆన్లైన్ ద్వారా అప్లికేషన్లు 18వ తేదీ వరకు అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే రవికుమార్ సూచించారు.

## అన్నదాన కార్యక్రమానికి రూ.10వేలు విరాళం అందించిన ఎమ్మెల్యే

పాతపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త:



మండలంలోని సోద గ్రామంలో శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయ 22వ వార్షికోత్సవ మహోత్సవానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు సోమవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు హాజరయ్యారు. శ్రీ నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా నిరంతరం గా జరుగుతున్న ఈ వార్షికోత్సవాలు గ్రామ ప్రజల ఐక్యత, విశ్వాసం, భక్తి, సేవాభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ఎస్టీ కమీషన్ చైర్మన్‌ని కలిసిన బరండి గోపాలరావు



పాతపట్నం, నవంబర్ 17 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డిని సోమవారం శ్రీకాకుళం జిల్లా గిరిజన ఐక్యవేదిక సంఘ నాయకులు బరండి గోపాలరావు విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిసారు. పాతపట్నం మండలంలోని గిరిజన ప్రాంతాల గూర్చి చైర్మన్ దృష్టికి తీసుకొని వెళ్ళారు.

## ప్రభుత్వ నిర్ణయం ప్రజా వ్యతిరేకం : రెడ్డి శాంతి

### ఎమ్మెల్యే మామిడి గోవిందరావుపై రెడ్డి శాంతి విమర్శల దండయాత్ర

కొత్తూరు, నవంబరు 17 ప్రభాతవార్త:



కొత్తూరు మండలంలోని గూనబద్ర పంచాయతీ కంత మానుగూడలో వైఎస్సార్సీపీ అధ్వర్యంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకం గా రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యు రాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఘాటైన వ్యాఖ్యలతో సంచలనం రేపారు. ఆమె ప్రస్తుత ఎమ్మెల్యే మామిడి గోవిందరావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లా డుతూ, వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో మెడికల్ విద్యను కల్పిస్తూ ఆరోగ్యరంగాన్ని బలోపేతం చేసిందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేట్ చేతుల్లోకి ఇవ్వాలన్న నిర్ణయం ప్రజలకు అన్యాయమని, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ కోటి సంతకాల ఉద్యమానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న గిరిజనులు మాట్లాడుతూ, ప్రస్తుతం రేషన్ బియ్యం పొందడానికి పది కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్లాల్సి వస్తోందని తమ సమస్యలను రెడ్డి శాంతికి వెల్లడించారు. ఈ సందర్భంగా రెడ్డి శాంతి మాట్లాడుతూ ఎన్నికల అనంతరం గిరిజన గ్రామాల దిశగా ప్రస్తుత ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ముఖం కూడా చూపలేదని ఆరోపించారు. ప్రజా సమస్యలను పక్కనపడేసి, భూములు, ఇసుకలపై దృష్టిపెట్టి అధికారాన్ని వసూళ్ల వేదికగా మార్చేశారని ఆమె తీవ్రంగా విమర్శించారు. ప్రజా సేవ అనే రాజకీయ ధ్యేయాన్ని మరచిపోయి, కొందరు నేతలు స్వప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తున్నారని కూడా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సవర సావిత్రి, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు గండివలస ఆనందరావు, చింతాడ సూర్యనారాయణ, అగతముడి నాగేశ్వర రావు, ఎంపీటీసీ వనుము లక్ష్మినారాయణ, నాగేంద్ర, నగేష్ తదితర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.